పురాణములు

# మత్స్య మహాపురాణము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# మత్స్యమహాపురాణము

రచయిత:

విద్వాన్ కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారు

విజయవాడ

పబ్లిషర్సు:

వేంకట్రామ అండ్ కో.,

విజయవాడ - మద్రాసు

1952

[ కాపీరైటు రిజిష్టర్డు ]

# కృతిసమర్పణమ్

శ్రీ గురుమూర్తే! కాంచీ
కామాక్షీకామకోటిపదనిలయే
కలయే భవతీ మరుణాం
కరుణాం దరహాసచంద్రికాభరణామ్. ౧

ఆంధ్రీకృత పారాశర
సర్వపురాణార్థసూక్తిసైరంధ్రీ
బ్రహ్మపురంధ్రీ శ్రయతే
శ్రుతిశేఖరశేఖరీభవద్భవదంఘ్రిమ్. ౨

ధీమందరేణ మమ సాత్యవతేయ సూక్తి
క్షీరాబ్ధి మంథనవిధా భవతః కటాక్షాత్
పాత్రే కృతం భగవతో భవతః పురస్తాత్
నీతం నవం మమ వచో నవనీత మస్తు. ౩

శ్రీమ న్నివేశిత మిదం భవతః కరాబ్జే
ప్రీత్యా గృహాణ మయి నిత్య మనుగ్రహాయ
నిత్యోత్సవాయ నిఖిల శ్రిత వత్సలాయ
వ్యాసోక్తి సార రసికాయ నమో నమ స్తే. ౪

శిశిరకరకిశోర స్మేరకోటీర కోటీ
వశిజన హృదయాంతః కాసుమారామవాటీ
నిజ శిశు వదనాబ్జన్యస్త కర్పూరవీటీ
జయతు శివవధూటీ శ్రీగురుః కామకోటీ. ౫

—: ఇతి శివమ్ :—

# ప్రశంస

3760

ఆదరమొప్ప వ్యాసుని దయామృతవర్షము తెల్గుసీమ నా
నాదిశలందు నందుకొన, నాకృషికిం దగు దోహదంబుగా
మోదముతోడ ముద్రణముఁ బూని, యొనర్చెను వ్యాసపూజ ని
య్యాదరవంశరత్నము కృతీశు ననుగ్రహపాత్ర మయ్యెడున్.

వ్యాసపవిత్రభారతి పదాబ్జములన్ మకరందధార ను
ల్లాసముతోఁ బదేండు లవిలంబముగా రుచుచూచి మాతృభా
షాసరణిన్ మహాజనవశంవదముం బొనరించునట్టి నా
తో సరిగా శ్రమంపడు బుధున్ మన వెంకటరాయు నెన్నెదన్.

ఐహిక మాముష్మిక మ
వ్యాహతి సరిపోలు కొండ మని నాతో, దా
సోఽహమని వ్యాసభారతి
కీహాంగును గూర్చు సుకృతి నీతని నెంతున్.

ఆచంద్రార్కము వ్యాసవాణి యిది యి
    య్యాంధ్రావనిన్ బొల్చు న
ట్లాచంద్రార్కము నీదరాన్వయుల దీ
    వ్యద్భోగభాగ్యాయురు
త్కృష్టైశ్వర్యము చంద్రశేఖరయతీం
    ద్రు ప్రాభవాశీర్వచ
శ్రీచర్యన్ బొలుపూని, నాకృతికిఁ బూ
    ర్తిన్ గీర్తిఁ జేకూర్చుతన్.

ప్రక్కిలంక
మకాం: బెజవాడ

కల్లూరి వెంకట సుబ్రహ్మణ్యదీక్షితులు.

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| ప్రార్థనాదికము | 1 | పూరువంశప్రశంస | 102-104 |
| కథాప్రారంభము | 3 | కర్మయోగప్రశంస | 104 |
| మహామత్స్యావిర్భావము | 4 | పురాణసంఖ్య | 105 |
| సృష్టిక్రమము | 6 | ఉపపురాణములు | 108 |
| ప్రతిసృష్టి | 20 | అగస్త్య చరిత్రము | 109 |
| పితృగణములు | 21 | గ్రహయజ్ఞము, గ్రహస్వరూపము | 112 |
| దాక్షాయణి చరిత్ర | 22 | భారతవర్ష ప్రశంస | 113 |
| దేవస్థానములు నూటయెనిమిది | ,, | పురూరవుడు రూపవంతుడగుట | 114 |
| పితృలోకము:- సోమపథము | 25 | త్రిపురోపాఖ్యానము | 115 |
| విభ్రాజములు | 26 | యజ్ఞములందు పశుహింస తగునా? (త్రేతాయుగ విమర్శ) | 125 |
| మరీచి గర్భములు, కామదుఘములు | ,, | ద్వాపరయుగ స్వరూపము | 128 |
| మానసలోకము | ,, | కలియుగ స్వరూపము | 129 |
| శ్రాద్ధము పితరులకు ముట్టునా ? ఎట్లు ? | 29 | తారకాసుర చరిత్ర | 130 |
| | | కుమారస్వామిజననము | 134 |
| కౌశికకుమారులు పితృదేవతల నర్చించి మోక్షము పొందుట | 30 | ఆడివధ | 138 |
| | | వీరకుని శాపము | 138 |
| పితృప్రీతికరములయినతీర్థములు | 34 | కుమారసంభవము | 140 |
| సోమవంశ చరిత్ర | 39 | ప్రవరానుకీర్తనము, భృగువంశము | 142 |
| బుధ జననము | 43 | | |
| కచ దేవయాని | 45-62 | అంగిరోవంశము | 145 |
| యయాతి | 63-68 | అత్రివంశము | 148 |
| యయాతి-అష్టకసంవాదము | 68-74 | అత్రియొక్క మఱియొకవంశము, విశ్వామిత్రవంశము | ,, |
| ఆశ్రమధర్మవివరణము | 75-78 | | |
| యయాతిపుణ్యగతి కేగుట | 79-83 | కశ్యపవంశము | 150 |
| కార్తవీర్యార్జునుడు | 83 | వసిష్ఠవంశము | 151 |
| శుక్రాచార్యప్రతాపము | 85-96 | పరాశరవంశము | 153 |
| యదువంశ పరంపర, గౌతమునిచరిత్ర | 96-101 | అగస్త్యవంశము | 154 |
| | | ధర్మవంశము | 155 |

| | | | |
|---|---|---|---|
| రాజధర్మ ప్రకరణము, సహాయ సంపత్తి వృక్షౌషధాదిసంగ్రహణము | 156 | గృహపరిసరవృక్షములు | 204 |
| రాజధర్మానుకీర్తనము | 169 | గృహనిర్మాణమునకుఁ గావలసిన కలప తెచ్చుట | 208 |
| దైవమా? పురుషకారమా? ఏది ప్రధానమైనది? | 173 | ఆయవినిర్ణయము | 209 |
| ఉపాయప్రశంస – సామము | ,, | భవిష్యత్కలియుగ రాజవంశావళి | 211 |
| భేదోపాయము | 174 | మగధలో బృహద్రథ వంశీయుల క్రమము | 213 |
| దానోపాయము, దండోపాయము | 176 | ప్రద్యోతవంశము | 214 |
| శాంతిపౌష్టిక విధానము | 180 | శిశునాగ (క) వంశము | 215 |
| అద్భుత శాంతివిధానము | 183 | మౌర్యవంశము | 216 |
| గ్రహయజ్ఞము, లక్షహోమము | 194 | శుంగవంశము | 219 |
| కోటిహోమము | 195 | సరియైన శుంగవంశ క్రమము | ,, |
| దేహస్పందనఫలము | 196 | కాణ్వవంశము | 221 |
| వాస్తు కల్పము | 198 | ఆంధ్రరాజులు | 223 |
| గృహారంభసమయము | 199 | ఆంధ్రభృత్యవంశము | 225 |
| భూపరీక్ష | ,, | సప్తర్షిమండల చలనమునుబట్టి కూడ రాజవంశముల కాలనిర్ణయము | 230 |
| ఏకాశీతిపదవాస్తు నిర్ణయము | 200 | కల్పముల పేరులు | 234 |
| చతుశ్శాలాది స్వరూపము | 201 | (1) ఏకాశీతి పదవాస్తుచక్రము | |
| స్తంభమాన నిర్ణయము | 202 | (2) అయిదురకముల యిండ్ల పరిమాణముల చక్రము | |
| ద్వారములు | 203 | | |


## మత్స్యపురాణ పరిశిష్టము


| | | | |
|---|---|---|---|
| తులాపురుష దానవిధి | 1 | అశ్వరథదానము | 14 |
| దిక్పాలపూజ | 3 | పంచలాంగలకదానము | 15 |
| హిరణ్యగర్భదానము | 6 | భూదానము | 16 |
| బ్రహ్మాండదానము | 7 | విశ్వచక్రదానము | 17 |
| కల్పపాదపదానము | 9 | మహాకల్పలతాదానము | 18 |
| గోసహస్రదానము | 11 | సప్తసాగరదానము | 20 |
| కామధేనుదానము | 12 | రత్నధేనుదానము | 21 |
| హిరణ్యాశ్వదానము | 13 | మహాభూత ఘటదానము | 22 |



శ్రీ శ్రీ శ్రీ కాంచీ కామాక్షి కామకోటి పీఠాధీశ్వర
జగద్గురు శంకరాచార్యవర్య
శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీపాదః.

వీచు వాతంబున కుట్టూతలూఁగుతఱి నీ మోడను నాకొమ్మున నిలుపుదువుగాక. అవ్వేల లయసమయంబు గడచిన నీచరాచర సృష్టికి నీ వధినేతవయి, ప్రజాపతి వనం బగగి, కృతయుగారంభమున మన్వంతరాధిపతిత్వంబు వడసి దేవపూజ్యుండ వయ్యెదవు" అని యనుగ్రహము సూపె.

అంతట మనువు మత్స్యముంగని యంతర్లలయ మెప్పు డగును ? భూతముల నెట్లు రక్షింతును ? అన నతండిట్లనియె. నేడు మొదలుగ నూరు సంవత్సరములు వానలు కురియవు. కరవు వచ్చును. సూర్యుని కిరణములు మిగుల దారుణములయి, కణకణలాడు నిప్పులవలె నుండును వాని వేడిమి తగిలిన వెంటనే యల్పసత్త్వము లన్నియు మలమల మాడిపోవును. బడబానలము విజృంభించును. పాతాళమునుండి సంకర్షణుని నోట వెడలిన విషాగ్నియు, శివుని మూడవకంటి మంటయు నేకమై ముల్లోకములు క్షోభించును భూమి భస్మప్రాయమగును. ఆకాశము వేడిమిచే నుడికిపోవును. నక్షత్రమండలముతోఁ గూడ జగమెల్ల నశించును. సంవర్తము, భీమనాదము, ద్రోణము, చండము, వలాహకము, విద్యుత్పతాకము, శోణము నను ప్రళయమేఘము లేడును. వర్షించి సముద్రము లేకమై పోవును. అప్పుడు నే నొసంగిన యీ వేదనౌక నధిష్ఠించి, సత్త్వబీజముల నం దెక్కించి నా యొసంగిన యోగరజ్జువుచే నా శృంగంబున వానిం బంధింపుము. దేవతలు నశించినను నీ వొక్కఁడవు నశింపవు. సోమసూర్యులు నేను బ్రహ్మ నర్మదానది మార్కండేయమహర్షి శివుఁడు

వేదములు పురాణాదివిద్యలు నీవును నియ్యంతరలయంబున నిలిచియుందుము. ఈ చాక్షుషమన్వంతరాంతమున నీవు సృష్టికిఁ బూనుకొన్నతఱి వేదములం బ్రవర్తింపఁ జేయుదును. అనిపలికి యమ్మత్స్యమూర్తి యంతర్ధాన మొందెను. మనువును వాసుదేవ మహిమచే లభించిన యోగ మభ్యసించుచు నుండఁగాఁ బ్రళయ మరుదెంచుటయు కొమ్ముతో జనార్ధనుండు మీనాకృతి ధరించి ప్రత్యక్ష మయ్యెను. సర్పము రజ్జురూపమై దరికి వచ్చి యోగమార్గమున సర్వభూతములను నింపి యోడను మత్స్యశృంగమున బంధించెను. తాను నద్దానిపై నధిష్ఠించెను. ఆభూతప్రళయము గడువ మనువునకు యోగశాయియను మత్స్యమూర్తి యీపురాణము వచించెను. సృష్టి స్థితిలయంబులును వంశచరితము భువనపరిమాణము, దానధర్మవిధియు, శ్రాద్ధకల్పమును, వర్ణాశ్రమవిభాగమును, ఇష్టాపూర్తవిధియు, దేవతాప్రతిష్ఠయు మొదలుగ సర్వధర్మములను వ్యాఖ్యానింపు మని మనువడిగెను. మత్స్యమిట్లనియె.

## సృష్టిక్రమము

మహాప్రళయ మయినతరువాతఁ జీకటులావరించి సర్వ జగమును నిద్రపోయి నట్లుండెను. అప్పటిస్థితి యిట్టిదని యూహించుటకుఁ గాని తెలిసికొనుటకుఁ గాని వీలుగాదు. దానికొక లక్షణము లేదు. స్థావరజంగమాత్మకమయిన జగత్తంతయు నగోచరమై యుండెను. అంతట పుణ్యకర్మములకు మూలమును అవ్యక్తుఁడు నగు స్వాయంభు వవతరించి యీ

చీకటుల హరించెను. అతఁడతీంద్రియుఁడు అవ్యక్తముకంటె బరుఁడు. అణువును, మహాత్మును, సనాతనుఁడు నగు నారాయణుఁడే స్వేచ్ఛముగ నావిర్భవించి స్వాయంభు వనంబరగె. అతఁడు ధ్యానమొనరించి జగమ్ము సృజింపనెంచెను. అతని మొదటిసృష్టి ఆపస్సులు. అందు బీజమును సృజించెను. అది సువర్ణ రజత మయమైన యండ మయ్యెను. అది పదివేల సూర్యులప్రభ గలిగి యుండెను. అది పుట్టుటకు వేయి వత్సరములు పట్టెను. మహాతేజస్వి యగు నా స్వాయంభువు విచిత్రమహిమ గలవాఁడు గావున తాను సృష్టించినదాని యందుఁ దానే ప్రవేశించెను. అట్లు సర్వవ్యాపియగుటచే నాతనికి 'విష్ణువు' అను నామము సార్థక మయ్యెను. అం దాభగవంతుఁడు సూర్యరూపుఁ డయ్యెను. మొట్టమొదటి రూపమది యగుటచే నాదిత్యుఁ డను పే రొందెను. బ్రహ్మ మనఁ గా వేదము. దానిం బఠించుటచే బ్రహ్మ యయ్యెను. అయ్యండము రెండుగా నొనరించి, దివమ్మును, భూమిని గావించెను. అతఁడు దిక్కుల నొనరించెను. నడుమ శాశ్వత మైన వ్యోమమును నిర్మించెను. జరాయువు మేరుముఖ పర్వతములయ్యెను. ఉల్బము మెఱుపులగూడిన మేఘమండల మయ్యెను. అయ్యండమునుండి నదులు, పితరులు, మనువులు, సప్తసముద్రములు జనించెను. అతఁడే సృష్టికారణమగు ప్రజా పతి యయ్యెను. అతని తేజమువలననే మార్తాండు డుదయించెను. అండము మృతమయి జనించినవాఁడు గావున నతనికి మార్తాండుఁ డనుపేరు సార్థకము. రజోగుణమయమైన రూప

ముతో నాతఁడు చతుర్ముఖుండై పితామహుఁడనం బరగె. దేవతలు, అసురులు, మనుజులు నను వారితోఁడి యీ జగత్తు నతఁడే సృజించెను.

బ్రహ్మకు నాల్గుముఖము లేల కలిగెను ? బ్రహ్మ వేత్తల కెల్ల నగ్రేసరుఁడగు బ్రహ్మలోకముల నెట్లు సృజించెను ? అని మను వడుగ మత్స్య మిట్లనియె. బ్రహ్మ తొలుత తపం బొనర్చె. అంగోపాంగములతో పదక్రమములతో వేదము లావిర్భవించెను. బ్రహ్మ సర్వశాస్త్రములకును మును ముందు పురాణమును స్మరించెను. అది శతకోటి ప్రవిస్తరము. పవిత్రమైన యీ వాఙ్మయము నిత్యము. అవ్వల నతని ముఖములనుండి వేదములు వెడలినవి. మీమాంసయు, నెనిమిది ప్రమాణములు కల న్యాయమును జనించినవి. సంతాన వాంఛ వేదముల నభ్యసింప నభిలాషగొనిన యతనిమానసమున మానసపుత్రు లుదయించిరి. మరీచి, అత్రి, అంగిరస్సు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, ప్రచేతసుఁడు, వశిష్ఠుడు, భృగువు, నారదుఁడు నను పదిమందియు బ్రహ్మ మానసమున జనించినవారు. అవ్వల నతనికి శరీరమునందు తల్లి లేకయే జనించినవారు కలరు. కుడి బొటనవ్రేలినుండి దక్ష ప్రజాపతి, స్తనాగ్రమునుండి ధర్ముఁడు హృదయమునుండి మన్మథుఁడు, కనుబొమల నడిమినుండి క్రోధుఁడు పెదవి నుండి లోభుఁడు, బుద్ధినుండి మోహుఁడు, అహంకారము నుండి మదుఁడు, కంఠమునుండి ప్రమోదుఁడు, కంటినుండి మృత్యువు, అరచేతినుండి భరతుఁడు, నను తొమ్మండ్రుు

కొడుకులును, ఒక్క కన్యకయు జనించిరి. మను విట్లడిగెను. బుద్ధినుండి మోహము జనించె నంటివి. అహంకార మనంగా క్రోధమేకదా! బుద్ధియనంగానేమి? అన మత్స్యమిట్లనియె. సత్త్వరజస్తమోగుణములు మూడు. వీని సామ్యావస్థకే ప్రకృతి యనిపేరు. దీనినే ప్రధాన మని కొందరు, అవ్యక్త మని కొందరు పిలుతురు. ఈ ప్రకృతియే ప్రజాసృష్టిని చేయును. వికారముచేయును, సత్త్వాది గుణక్షోభముచే ముగ్గురు దేవతలు పుట్టిరి. మూర్తి యొక్కటియే కాని దాని భాగములు మూడుగా బ్రహ్మ విష్ణు మహేశ్వరు లుదయించిరి. సవికార మయిన ప్రధానమునుండి మహత్తు దానినుండి యహంకారము దానినుండి బుద్ధివశములయిన జ్ఞానేంద్రియములు చెవి, చర్మము, కన్ను, జిహ్వ, ముక్కు అనునివి వరుసగా జనించెను. వాయువు, ఉపస్థ, చేయి, కాలు, నోరు నను కర్మేంద్రియములు కూడ బుద్ధినుండి జనించినవే. శబ్దము, స్పర్శ, రూపము, రసము, గంధము, ఉత్సర్గము, ఆనందనము, ఆదానము, గతి, ఆలాపము నను నివి యీ యింద్రియముల వ్యాపారములు. కర్మబుద్ధిగుణములు రెండును గలమనస్సు పదునొకండవది. ఇంద్రియములయొక్క యవయవములయి సూక్ష్మములయిన శబ్దాదులను తన్మాత్రలందురు. ఆ బ్రహ్మ యొక్క శరీరముతోడి సంబంధమువలన శరీరము జనించెను. శరీరములోనున్న జీవుని శరీరి యందురు. బ్రహ్మ సృష్టిచేయ గోరి మనస్సును ప్రేరిపింపగా సృష్టివికార మేర్పడెను. శబ్ద తన్మాత్రనుండి శబ్దగుణకమయిన యాకాశ ముదయించెను. ఆకాశవికృతివలన వాయువు శబ్దస్పర్శగుణములు రెండును

కలదియై జనించెను. స్పర్శతన్మాత్రనుండి వాయువికృతి వలన రూపతన్మాత్రనుండి తేజస్సు జనించెను. అది శబ్దస్పర్శ రూపములను మూడుగుణములు కలది. తేజోవికృతివలన రస తన్మాత్రనుండి నీరు జనించెను. అది శబ్దస్పర్శరూపరసములను నాల్గుగుణములు కలది. సకల రసవికృతివలన గంధతన్మాత్ర నుండి శబ్దస్పర్శరూపరసగంధములను నైదుగుణములుకల భూమి జనించెను. ఇందు బుద్ధి గొప్పది. పురుషుఁడు పంచ వింశకుఁడై (ఇరువదియైదవాఁడై) యీ యింద్రియములచే సంపాదింపఁబడిన (పాపపుణ్యరూపములగు) ఫలము ననుభవిం చును. అతఁ డీశ్వరేచ్ఛ కధీనుఁడై జీవుఁ డని పిలువఁబడును. ఇట్టిరువదియారు తత్త్వములతోఁగూడిన శరీరము 'షడ్వింశకము' అనంబడును. సంఖ్యావశమునఁ దెలుపఁబడిన యీ శాస్త్రము సాంఖ్య మని కపిలాదులచే వర్ణింపఁబడెను. ఇట్టి తత్త్వాత్మకమైన శరీరమును సృజించిన తరువాత సావిత్రిని హృదయమందునిలిపి జపింపగా న్బ్రహ్మయొక్క దేహములో సగము స్త్రీ రూప మయ్యెను, సగము పురుషరూప మయ్యెను. ఆస్త్రీ శతరూప యని పేరొందె. ఆమెనే సావిత్రి, సరస్వతి, గాయత్రి, బ్రహ్మాణియనియు నందురు. బ్రహ్మ తనదేహము నుండి జనించిన యామెను దనకూతురుగా భావించెను. ఆమెను జూచి కామపరవశుండై ఆహా! ఏమిసౌందర్యము! ఎంత చక్కనిరూపము! అని మోహించెను. వశిష్ఠాదిమహర్షు లామెను మాచెల్లెలు చెల్లె లని యాక్రోశించిరి. ఆమెముఖము చూచుటకంటె బ్రహ్మ వేఱొకటి యెఱుంగ కుండెను. ఆమె జన్మించినతోడనే యతనికిఁ బ్రణామ మొనరించి యొదిగి

నిలువంబడెను. మఱియు నాసుందరి యాతనికిఁ బ్రదక్షిణ మొనరించెను. ఆమెరూపు చూడఁగోరియు నాతఁడు కుమారులం గని సిగ్గుపడెను. అత్తఱి నాతనికి వరుసగా నాల్గుదెసల నాల్గుముఖము లావిర్భవించెను. సృష్టికై యతఁడు చేసిన తపస్సు సర్వము నాశన మయ్యెను. కూతురును సంగమింపవలెననుకోరికచే నిట్లు వ్యర్థుఁ డయ్యెను. అందువలన నూర్ధ్వముగా నైదవముఖము జనించెను. బ్రహ్మ తనకుమారులను సృష్టిచేయుఁ డని ప్రేరేప వారందులకు వెళ్ళిపోయిరి. అవ్వల నవ్విశ్వయోని కామాతురుఁడై శతరూపను కమలగర్భమున సంగమించెను. అట్లు నూరేండ్లు గడచెను. ఒకానొకసమయమున నామెకు మనువు జనించెను. అతఁడే స్వాయంభువుఁడు. అతనికి విరాట్టని పేరు. ఆ మహాపురుషుని రూపగుణసామ్యము వలన నీతనికి అధిపురుషుఁ డను పేరుగల్గెను. ఆ స్వాయంభువునువునకు వైరాజులు, స్వాయంభువులను పేర స్వారోచిషాదులు బ్రహ్మస్వరూపులు పదునల్గురు జనించిరి అందు నీవేడవవాఁడవు. (వైవస్వతమనువు అన్నమాట).—

మను విట్లడిగెను. దేవా! పుత్రికతో సంగమముకంటె ఘోరమున్నదా? బ్రహ్మ కది పాపము గలిగింపలేదా! ఆమె యందుఁ గన్న సంతాన మందరు సగోత్రులేకదా! వారిలో వారి కన్యోన్యము వివాహాదిసంబంధము లేర్పడెంగదా! అది ధర్మవిరుద్ధముకాదా! నా సంశయము వారింపు మన మత్స్య మిట్లనియె. ఈ యాదిసృష్టి రజోగుణసంభవమగు దివ్యసృష్టి. ఇది అతీంద్రియేంద్రియము, అతీంద్రియ శరీరకము. దివ్యజ్ఞాన,

సంభవము. దివ్యతేజోమయము. మాంసచక్షుష్కులగు మనుజు లిది గ్రహింప నేరరు. పాముదారి పాములకును పక్షులదారి పక్షులకును, దెలియునట్లే దివ్యుల మార్గము దివ్యులే, యెఱుంగఁగలరు. దేవత లొనరించు మంచిచెడుగులు శుభాశుభ ఫలముల నీయవు. కాన నరులు దేవతల వర్తనముం గూర్చి చర్చింపఁదగదు. అదియుం గాక సర్వవేదములకు నధిష్ఠాత చతుర్ముఖుఁడు. కావున గాయత్రి యాతని కంగ భూతురాలు. అమూర్తమైనను మూర్తిమత్తయినను నది మిథునం బనంబడును. బ్రహ్మ యున్నచోట సరస్వతి, సరస్వతి యున్నచోట బ్రహ్మయు నుండక తప్పదు నీడ లేక యెండ కనిపించనియట్లు గాయత్రి లేని బ్రహ్మ కనిపింపడు. వేదరాశియే బ్రహ్మ తదధిష్ఠానదేవత సావిత్రి. కాన సావిత్రీ గమనంబున బ్రహ్మ కేపాపమును లేదు. అయినను బ్రహ్మ కూతునుం గూడినందులకు లజ్జించి, మన్మథుంగని "ఒరీ! నన్నుగూడ నీ పుష్పబాణములచే బాధించితివే! ఇట్టిపాపముచే నిన్ను త్వరలో శంకరుండు దహించును పొమ్మని శపించెను. ఆ శాపమునకుఁ దపించి కాముఁడు పితామహా! నన్నిట్లు సృజించినది నీవే. దేహధారుల యింద్రియములను సంక్షోభింప జేయుమనియు స్త్రీ పురుషుల కన్యోన్యానురాగముదయింపఁజేయు మని యాజ్ఞాపించినది నీవేకదా! ఇందు నాదోషంబు లేశంబును లేదు. నాయెడఁ బ్రసన్నుండవగు మని ప్రార్థించెను. బ్రహ్మ యుం గరుణించి, నాబలంబు గొని బలరాముఁడు వైవస్వతమ న్వంతరమున నవతరించును. అతఁడు ద్వారకాపట్టణమునవసించి రాక్షసుల సంహరించును. అతనియంతవాఁడగు నతని సోదరు

నికిఁ గుమారుఁడవై జన్మింతువు. అంతట సర్వసుఖముల ననుభవింతువు. అవ్వల భరతవంశముచివర వత్సరాజునకుఁ గుమారుఁడవై భూతప్రళయముదాక విద్యాధరుల కధిపతివై సర్వసుఖములంది నాదరికి వచ్చెదవు. అన పుష్పబాణుండు శోకహర్షమ్ముల నడుమ నిలిచి తన దారిం జనియె. మనువిట్లనియె. యదు వెవఁడు ? అతని వంశమున మన్మథుఁడు జనించుటయు, రుద్రుని కంటిమంటలో నతఁడు బూది యగుటయు, భరతవంశచరిత్ర విశేషములును తెలుపుము. అన విని మత్స్య మిట్లనియె. బ్రహ్మ శరీరార్ధభాగమునఁ బుట్టిన శతరూపకు, రతి, మనస్సు, తపస్సు, బుద్ధి, మహత్తు, దిక్కు, సంభ్రముడు నను నేడ్వురు కొడుకులు బుట్టిరి. మరీచ్యాది బ్రహ్మమానస పుత్రులవలన లోకము జ్ఞానమయ మయ్యెను. బ్రహ్మ యా వెనుక త్రిశూలధారి యగు వామదేవుని, సనత్కుమారుని సృజించెను. వామదేవుండు ముఖమునుండి బ్రాహ్మణులను, బాహువులనుండి రాజులను, తొడలనుండి వైశ్యులను, పాదములనుండి శూద్రులనుం గాంచెను. మెఱుపులు, పిడుగులు, మేఘములు, ఇంద్రధనుస్సు, ఛందస్సులు, పర్జన్యునిం గూడ యతఁడు సృజించెను. ఈశ్వరుండు సాధ్యగణములను, త్రినేత్రుల నెనుబదినాల్గుకోటులను సృజించెను. వారికి జరామరణములు లేకుండెను. వామదేవుఁడు నట్లే జరామరణశూన్యులం గనెను. బ్రహ్మ యతనింజూచి, పుత్రా! సృష్టి యనగా శుభాశుభమిశ్రమము. అదే ప్రశస్తము. కాని యిట్టి జరామరణములు లేని సృష్టి సృష్టికాదు. వలదని వారించెను. ఇటు బ్రహ్మచే నివారింపఁబడి యూరక కూరుచుండుటచేతనే

యతనికి స్థాణు వనుపేరు సార్థకంబయ్యె. స్వాయంభువ మనువు తీవ్రతపం బొనర్చి "అనంతి" యను సుందరింబరిణయమై ప్రియవ్రతోత్తానపాదులను కుమారుల నిర్వురం బడసెను. ఉత్తానపాదుఁడు ధర్ముని కూఁతురును, చతురురాలు నగు సూనృత యను సుందరియందు అపశ్యతి, అపస్యంతుఁడు, కీర్తిమంతుడు ధ్రువుఁడు నను కొడుకులం గనెను. ధ్రువుఁడు మూఁడు వేలేండ్లు తప మొనర్చి ధ్రువమండల మను దివ్యస్థాన మధిష్ఠించెను. ఆ ధ్రువుని పురస్కరించుకొని సప్తర్షులున్నారు. మనుపుత్రిక ధన్య యనునది ధ్రువునివలన శిష్టునిం గనె. ఆ శిష్టుని కగ్నికన్య యగు సుచ్ఛాయయందు కృపుఁడు, రిపుంజయుఁడు, వృత్తుఁడు, వృకుఁడు, వృకతేజసుఁడు నను పుత్రులుదయించిరి. బ్రహ్మదౌహిత్రి యగు వీరిణియందు రిపుంజయుఁడు చక్షుస్సుంగాంచె. ఆ చక్షుస్సు వీరణుని కుమార్తెయందు మనువుం గాంచె. అతఁడు రాజపుత్రి యగు నడ్వలయందు ఊరువు, పురువు, శతద్యుమ్నుఁడు, తపస్వి, సత్యవాక్కు, హవిస్సు, అగ్నిష్టుత్తు, అతిరాత్రుఁడు, సుద్యుమ్నుఁడు, అభిమన్యుఁడు నను పదిమంది గనియె.

ఆగ్నేయి యూరువువలన అగ్ని, సుమనసుఁడు, ఖ్యాతి, క్రతువు అంగిరస్సు, గయుఁడు అనువారిం గాంచె. పితృకన్య యగు సునీథ వేనునిం గాంచెను. దుష్టుఁడగు వేనుని మథింపగా పృథుచక్రవర్తి జనించెను. అతని కుమారులిద్దరు. అందంతర్ధానుఁ డనువాఁడు శిఖండినియందు మారీచునిం గనెను. హవిర్ధానుఁ డాగ్నేయి యగు ధిషణయం దార్వురం గాంచెను,

వారు ప్రాచీన బర్హిస్సు, నాంగుఁడు, యముఁడు శుక్రుఁడు బలుఁడు, శుభుఁడు ననువారు. ప్రాచీనబర్హిస్సు ప్రజాపతి యయ్యెను. అతనివలనఁ బెక్కురు ప్రజలుగల్గిరి. సముద్రుని కూతురగు సవర్ణయం దతఁడు ప్రాచేతసులనువారిం గనెను. వారు ధనుర్వేదపండితులు. వారి తపస్సువలన వృక్షము లన్నియు పెంపొందినవి.

అగ్ని దేవతలయాజ్ఞచే వానిం దహించెను. వారికి సోమకన్యయగు మారీష భార్యయయ్యెను. వారి యనుగ్రహ ముచే నామె దక్షుని గనెను. ఆమె దక్షునితర్వాత వృక్షము లను, ఓషధులనుగాంచెను. చంద్రవతియను నదినింగూడగనెను. సోమాంశమైన యాదక్షుని కెనుబదికోట్లు పుట్టిరి. అతనికి ద్విపా దులు బహుపాదులు, వలీముఖులు, శంకుకర్ణులు, కర్ణప్రావర ణులు, అశ్వముఖులు, ఋక్షముఖులు, సింహముఖులు, శ్వాన ముఖులు, వరాహముఖులు, ఒంటెముఖముకలవారు నగు మ్లేచ్ఛులు జనించిరి.

సూతుం డిట్లనియె. ప్రాచేతసుఁడైన దక్షునికిఁ బూర్వము సంకల్పమువల్ల, చూపువల్ల, స్పర్శవల్ల, సృష్టియయ్యెను. అతని తరువాత మిధునమువల్ల సంతానము కల్గుచున్నది.

అతడు దేవర్షిపన్నగులం గనెను, కాని వారివల్ల సృష్టివృద్ధి పొందలేదు. అవ్వాలమైధునముచే నైదువేలమందిం గనెను. నారదుఁడు వారితో భూమియొక్క ప్రమాణము తెలిసి కొనివచ్చి యాపైన సంతానముం గనుఁడనెను. వారు దాని యంతు తెలియువలెనని పోయిరి. కాని నేటికిని తిరిగిరారైరి. వారికి

హర్యశ్వులనియుఁ బేరుగలదు, వారుపోగా దక్షుఁడు వైరిణి యందు వేయిమందిని సుతులఁగాంచెను. వారికి శబలులని పేరు. నారదుఁడు వారినిగూడ వెనుకటివిధముగానే పంపివేసెను. వారును దమయన్నలదారిం జనిరి కాని తిరిగి రారైరి. అవ్వల దక్షుఁడువైరిణియందు కన్యలం గనెను. అందు పదిమందిని ధర్మునికి (యమునికి) పదుముగ్గురను గశ్యపునికి, నిరువది యేడుగురను సోమునికి నల్గుర నరిష్టనేమికి, నిద్దరను భృగు కుమారునికి, నిద్దఱిని కృశాశ్వునికి, నిద్దఱి నంగిరస్సునకు నిచ్చెను. ధర్మునిభార్యలు మరుత్వతి, వసువు యామి, లంబ, భానువు, అరుంధతి, సంకల్ప, ముహూర్త, సాధ్య, విశ్వ అను వారు. విశ్వకుమారులు విశ్వేదేవులు. సాధ్యకొడుకులు సాధ్యులు. మరుత్వతి బిడ్డలు మరుత్వంతులు, వసుసూనులు వసువులు. భానువుసుతులు భానవులు. ముహూర్తకుమారులు ముహూర్తకులు, లంబపుత్రులు ఘోషులు. యామి కొడుకు నాగవీథి. అరుంధతికి భూతలసంభూతుడు జనించెను సంకల్పకు సంకల్పుఁడు పుట్టెను. వసువుకుమారు లెనమండ్రు. సర్వ వ్యాపకులు. ఆపుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, ధరుఁడు, అని లుఁడు, అనలుడు ప్రత్యూషుఁడు, ప్రభానుఁడు అని వారిపేర్లు. (అష్టవసువులనఁగా వీరే) ఆపునికుమారులు శాంతుఁడు, దండుఁడు, శాంబుఁడు, మణివక్త్రుఁడు ననువారు. వారునల్గురు యజ్ఞ రక్షణముచేయు నధికారులు. ధరునికుమారులు ద్రవిణుఁడు, హవ్యవాహుఁడు. హరికూఁతురు కల్యాణినికి ధరునివలన ప్రాణ, రమణ, శిశిర, మనోహరు లనువారు గల్గిరి. అనలుఁడు శివయను నామెయంద మనోజవుఁడు, అవిజ్ఞాతగతి యను

నిర్వురు బిడ్డలఁగాంచెను. వారగ్నితో సమముగు లక్షణములు కలవారు. అగ్నిపుత్రుఁడగు కుమారస్వామి రెల్లుకాడయందు జనించెను. (శరజన్ముఁడు) అతని తమ్ములు శాఖుఁడు, విశాఖుడు, నైగమేయుఁడు ననువారు. కుమారుఁడు కృత్తికలార్వురచేత పెంపఁబడుటచేఁ గార్తికేయుఁడనియు పేరుపొందెను. ప్రత్యూషునికి ఋషివిభువు, దేవలుఁడు ననువారు గల్గిరి. ప్రభాసునికి దేవశిల్పియు ప్రజాపతియు నగు విశ్వకర్మ జనించెను. ప్రాసాదములు, భవనములు, ఉద్యానములు, ప్రతిమలు (విగ్రహము లన్నమాట) భూషణాదులు, తటాకములు, ఉద్యానములు, కూపములు మొదలగు వాని నిర్మింపగలవాఁడతఁడే. అజైకపాత్తు, అహిర్బుధ్న్యుఁడు, విరూపాక్షుఁడు, రైవతుఁడు, హరుఁడు, బహురూపుఁడు, త్ర్యంబకుఁడు, సురేశ్వరుఁడు, సావిత్రుఁడు, జయంతుఁడు, పినాకి అను ఏకాదశరుద్రులు, గణాధిపతులునై మనసువల్ల జనించిరి. వీరందరు త్రిశూలధారులు. వారి కుమారు లెనుబదినాల్గు కోట్లు. అక్షయులని వారిపేరు. వీరందరు సురభి (కామధేను) గర్భమున జనించిరి. పుత్రపౌత్రులతో వీరు సర్వదిక్కులందు రక్షణచేయుదురు.

కస్యపునికి, అదితి, దితి. దనువు, అరిష్ట, సురస, సురభి, వినత, తామ్ర, క్రోధవశ, ఇర, కద్రువు, విశ్వ, ముని యను వార్లు భార్యలు. చాక్షుషమన్వంతరమున తుషితులను పేరు గలవారు వైవస్వతమన్వంతరమున ద్వాదశాదిత్యులని పేరొందిరి. వారు ఇంద్రుఁడు, ధాత, భగుఁడు, త్వష్ట,

మిత్రుఁడు, వరుణుఁడు, యముఁడు, వివస్వంతుఁడు, సవిత, పూష, అంశుమంతుఁడు, విష్ణువనువారు సహస్రకిరణులు, కశ్యపుని కదితియందు వీరు జనించిరి. కృశాశ్వుఁడను ఋషికి దేవప్రహరణులనువారు జనించిరి. వీరు ప్రతిమన్వంతరమందును దేవగణములను పేర్కొందిన విప్రులు. ప్రతికల్పమునందును బుట్టుచు లయము పొందుచుందురు. కశ్యపునికి దితియందు హిరణ్యకశిపుఁడు, హిరణ్యాక్షుఁడు జనించిరి.

హిరణ్యకశిపునికి ప్రహ్లాదుఁడు, అనుహ్లాదుఁడు, సంహ్లాదుఁడు, హ్లాదుఁడు ననువారు గల్గిరి. ప్రహ్లాదుని కాయుష్మంతుఁడు శిబి, బాష్కలుఁడు, విరోచనుఁడు పుట్టిరి. విరోచనుని కుమారుఁడు బలి. బలికి బాణుఁడు మొదలుగ నూర్వురు కొడుకులు గల్గిరి. ధృతరాష్ట్రాది నామములు వారివి. బాణునికి వేయి బాహువులుండెను. అతఁడు సర్వాస్త్రసంపన్నుఁడు. బాణుని తపస్సునకు మెచ్చి శూలధారియై శంకరుఁడు వాని పట్టణమునఁ గాపుకాయును. బాణుఁడు మహాకాలత్వమును అనగా శివసామ్యము నందినవాఁడు. హిరణ్యాక్షునికి, ఉలూకుఁడు, శకుని, భూతసంతాపనుఁడు, మహానాభుఁడు ననువారు గల్గిరి. వీరి పుత్రపౌత్రులు డెబ్బదియేడు కోట్లుండిరి. వారందరు మహాబలులు, మహాకాయులు, బహురూపులు. ధనువు విప్రచిత్తి మొదలుగ నూర్వురు సుతులంగాంచెను. (వారి పేర్లు చాలగలవు) ఈ దానవులందరు హిరణ్యపురమున నుండువారు. విప్రచిత్తి సింహిక యనుదానియందు సైంహికేయులం గాంచెను. హిరణ్యకశిపుని మేనల్లుండ్రు పదుముగ్గురు, వ్యం

సుఁడు, కల్పుఁడు, నలుఁడు, వాతాపి, ఇల్వలుఁడు, నముచి, శ్వాసృపుఁడు, అజనుఁడు, నరకుఁడు, కాలనాభుఁడు, పరమాణుఁడు, కాలవీర్యుఁడు ననువారు. సంహ్లాదుని కుమారులు నివాతకవచులనువారు. శివకృపవలన నర్జునుఁడీమహావీరుల సంహరింపఁగల్గెను. మారీచునివలన తామ్ర, శుకి, శ్యేని, భాసి, సుగ్రీవి, గృధ్రిక, శుచి యను నార్వురు పుత్రికలం గనెను. వీరివలనఁ బక్షిసంతానము వృద్ధిచెందెను. సుగ్రీవి మేకలు, గుఱ్ఱములు, ఒంటెలు, గాడిదలు మొదలగునవానిం గాంచెను. వినతకు, గరుడుఁడు పుట్టెను, సౌదామని యను మెఱుపు వినత సంతానమే, సంపాతి, జటాయువు, అనువారు అరుణుఁడు (అనూరుఁ డను సూర్యరథసారథి) అనువాని కుమారులు. సంపాతి కొడుకులు బభ్రువు శీఘ్రగుఁడు. జటాయువు కొడుకులు కర్ణికారుఁడు, శతగామి సారసుఁడు, రజ్జువాలుఁడు, మేరుండుఁడు అనువారు. సురసకు సర్పసహస్రములు గల్గెను. కద్రువకు సహస్రశిరస్కులగు సర్పసహస్రములు గల్గెను. అందు ముఖ్యు లిరువదియొక్క మంది. శేష, వాసుకి, కర్కోట, శంఖ, ఐరావత, కంబల, ధనంజయ, మహానీల, పద్మ, అశ్వతర, తక్షక, ఏలాపుత్ర, మహాపద్మ, ధృతరాష్ట్ర, వలాహక, శంఖపాల, మహాశంఖ, పుష్పదంష్ట్ర, శుభానన, శంకురోమ, బహుల, వామన, పాణిన, కాపిల, దుర్ముఖ, పతంజలులను పేర్లుగలవారు. వీరి సంతాన మనంతము. జనమేజయుని సర్పయాగమునఁ జాలవరకు నశించెను. క్రోధవశ యనునది, క్రోధవశులను రక్షస్సులం గాంచెను. వారందగు

కోరలుగలవారు. భీముఁడు వారందరిని నశింపఁజేసెను. సురభి కశ్యపునివలన గోమహిషములను, రుద్రగణమును గాంచెను. ముని మునిగణముం గాంచెను. అరిష్ట కిన్నరులం గాంచెను. ఇరతృణవృక్షలతాగుల్మములం గనెను. విశ్వ యక్షరక్షస్సులను కోట్లకొలదిగఁ బడసెను. కశ్యపునివలన దితి నలుబది తొమ్మండ్రు మరుత్తులం గాంచెను. వారందరు దేవతల కిష్టులు.

దితి వశిష్ఠాదిమును లుపదేశించిన మదనద్వాదశీవ్రతము చేసి మరుత్తులం బడసెను. అదియొక అధ్యాయమున (7 వది) వర్ణితము.

## —• ప్రతి సృష్టి •—

పృథుచక్రవర్తి సార్వభౌమ పట్టాభిషేకము పొందెను. అపుడు హిరణ్యగర్భుఁడు చంద్రుని, ఓషధులకు, యజ్ఞవ్రతములకు, తపస్సులకు, నక్షత్ర, తారా, ద్విజ, వృక్ష, గుల్మ, లతాసమూహాన కధిపతిం గావించెను. ఆపస్సులకు వరుణుని, ధనములకు, రాజులకుఁ గుబేరుని, సూర్యులకు విష్ణుని, వసువుల కగ్నిని, ప్రజాపతులకు దక్షుని, మరుత్తులకు శక్రుని, దైత్య దానవులకుఁ బ్రహ్లాదుని, పితరులకు యముని, పిశాచ, రక్షః పశు, భూత యక్షో ఖేతాళులకు శూలపాణిని, పర్వతములకు హిమవంతుని, నదులకు సముద్రుని, గంధర్వ విద్యాధర కిన్నరులకుఁ జిత్రరథుని, నాగులకు వాసుకిని, సర్పములకు తక్షకుని, దిగ్గజముల కైరావతమును, పక్షులకు గరుత్మంతుని, గుఱ్ఱముల కుచ్చైశ్శ్రవమును, మృగములకు సింహమును,

గోవులకు వృషభమును, వనస్పతులకు వృక్షమును నధిపతులం గావించెను. అదిగాక తూర్పుదిశకు సుధర్ముని, దక్షిణమునకు శంఖపదుండను సర్వేశ్వరుని, పడమటిదెసకుఁ గీర్తిమంతుని, ఉత్తరదిశకు హిరణ్యరోముని, దిగధిపతులం గావించెను. ఇప్పటికి వారా దిక్కులందు 'రక్షణ' మిచ్చుచున్నారు. చాక్షుషమన్వంతరము తరువాత వైవస్వత మన్వంతరమున సూర్యవంశ్యుఁడగు పృథుచక్రవర్తి ప్రజాపతి యగును.

అవల మన్వంతరములు, మన్వంతరాధిపతులనుగురించి ప్రశ్నింపగా సూతుఁడు చెప్పెను. (చూడుఁడు నా మార్కండేయ పురాణము) పిమ్మట పృథివియని పేరు పృథుచక్రవర్తి వలనఁ గలిగినట్లు వివరించెను. అవల సూర్యవంశచరిత్ర యందు సూర్యుని తగణిపట్టుట బుధచరిత్ర వర్ణితములు [అవి నా బ్రహ్మ పురాణమునఁ జూడవచ్చును.]

## పితృగణములు

స్వర్గమున పితృగణము లేడుగలవు. అందు మూడు గణముల వారి కాకారములు లేవు. నాల్గు గణములు మూర్తిమంతములు. వైరాజుని సంతతివారు మూర్తి లేనివారు. వీరు యోగభ్రష్టులై యుత్తమలోకములందు వసించి, బ్రహ్మకల్పము పిమ్మట మరల జనింతురు. వారల వెనుకటి సాంఖ్యయోగమును స్మరించి పునరావృత్తిరహితశాశ్వత బ్రహ్మలోకము నందుదురు. కావుననే యోగులగు బ్రహ్మవాదులనే శ్రాద్ధములందుఁ బూజింపవలయును.

## దాక్షాయణి చరిత్ర

దక్షునికిఁ గుమార్తెయై దక్షాధ్వరధ్వంసమొనర్చి హిమవంతుని కుమార్తెగా జనించిన దాక్షాయణిచరిత్ర యిటు పైన వర్ణింపఁబడినది. దాక్షాయణి యగ్నిప్రవేశముం జేసిన తరువాత దక్షుఁడామెను బ్రసన్నురాలిం గావించుకొని, తాను రుద్రునియెడఁ గావించిన యపరాధము క్షమింప వేడుకొనెను. ఆమె యనుగ్రహించి, నన్ను నీ వారాధింపుమని తెలుపగా, నిన్ను సేవించుటకు స్థానమేమని దక్షుఁడు ప్రశ్నించెను. దేవి యిట్లనియె. ఎల్లపుడు నెల్లభూతములందు నెల్లలోకములందు నన్ను జూడవచ్చును. నేను లేని దేశకాలము లేదు. అయినను సిద్ధి గలుగుటకు నేనుండు కొన్నిస్థానములఁ దెల్పెదను.

## దేవీస్థానములు నూటయెనిమిది

కాశియందు విశాలాక్షి, నైమిశమున లింగధారిణి, ప్రయాగమున లలిత, గన్ధమాదనమున కాముక, మానసమున కుముద, విశ్వేశ్వరమునవిశ్వ, విశ్వకయందు 'మా', ఇచ్ఛయందు మదనోత్కట, గోమన్తమున గోమతి, మందారమునఁ గామచారిణి, చిత్రరథమున మదోత్కట, హస్తినాపురిని జయన్తి, కన్యాకుబ్జమున గౌరి, మలయపరత్వమున రంభ, హిమవంతమున నంద, గోకర్ణమున భద్రకర్ణిక, స్థానేశ్వరమున భవాని, బిల్వకమున బిల్వపత్రిక, శ్రీశైలమున మాధవి, భద్రేశ్వరమున భద్ర, వరాహశైలమున జయ, కమలాలయమున

కంబళ, పుష్కరమున పురుహూత, కేదారమున మార్గదాయిని, రుద్రకోటియందు రుద్రాణి, కాళంజరగిరిమీద కాళి, మహాలింగమున కపిల, మకుటమున మకుటేశ్వరి, సాలగ్రామమున మహాదేవి, శివలింగమున శివప్రియ, మాయాపురియందు కుమారి, లలితమున సంతత, ఉత్పలాక్షమున సహస్రాక్షి, మహోత్పలమున హిరణ్యాక్షి గయయందు మంగళ, పురుషోత్తమక్షేత్రమున విపుల, విపాశయందు అమోఘాక్షి, పుణ్డ్రవర్ధనమున పాటల, సుపార్శ్వమున నారాయణి, త్రికూటమున భద్రసుందరి, విపులమున విపుల, మలయపర్వతమున కల్యాణి, కోటితీర్థమున కోట్యక్షి, మాగధవనమున సుగంధ, కుబ్జామ్రమున త్రిసంధ్య, గంగాద్వారమున రతిప్రియ, శివకుండమున సునంద, దేవికానదీతటమున నన్దిని, ద్వారవతియందు రుక్మిణి, బృందావనమునరాధ, మధురయందు దేవకి, పాతాళమున పరమేశ్వరి, చిత్రకూటమున సీత, వింధ్యమున వింధ్యనివాసిని, సహ్యపర్వతమున ఏకవీర, హరిశ్చంద్రమున చంద్రిక, రామతీర్థమున రమణ, యమునయందు మృగావతి, కరవీరమున మహాలక్ష్మి, వినాయకమున రుమ, వైద్యనాథమున ఆరోగ్య, మహాకాళమున మహేశ్వరి, శుక్లతీర్థమున అభయ, వింధ్యగుహాయందు స్మృతి, మాండవ్యమున మాండవి, మహేశ్వరపురమున స్వాహా, ఛాగలాండమున ప్రచండ, అమరకణ్టకమున చండిక, సోమేశ్వరమున వరారోహ, ప్రభాసమున పుష్కరావతి, సరస్వతీతీరమున దేవ

మాత, సముద్రతీరమున మత, మహాలయమున మహాభాగ, పయోష్ణమున పిఙ్గలావతి, కృతశౌచమున సింహిక, కార్తికేయమున యశస్కరి (లేక శాంకరి), ఉత్పలావర్తకమున లోల, సింధుసంగమమున సుభద్ర, సిద్ధవనమున లక్ష్మి, భరతాశ్రమమున అనఙ్గ, జాలంధరమున విశ్వముఖి, కిష్కింధపర్వతమున తార, దేవదారువనమున పుష్టి, కాశ్మీరమండలమున మేధ, హిమవంతమున ఉమాదేవి (భీమాదేవి యని పాఠాంతరము) వస్త్రమున వస్త్రేశ్వరి, కపాలమోచనమున శుద్ధి, అవరోహణమున కాయాదేవి, శంఖద్వారమున ధ్వని, పిండారకమున ధృతి, చంద్రభాగయందు కళ అచ్ఛోదమున శూలధారిణి, వైణయందు అమృత, బదరియందు ఊర్వశి, ఉత్తరకురుదేశములందు ఓషధి, కుశద్వీపమున కుశోదకి, హేమకూటమున మన్మథ, కుముదమున సత్యవాదిని, అశ్వత్థమున వందనీయ, వైశ్రవణాలయమున విధి, వేదవదనమున గాయత్రి, శివసన్నిధిలో పార్వతి దేవలోకమున ఇంద్రాణి, బ్రహ్మాంగము నసరస్వతి, సూర్యబింబమున ప్రభ, మాతృకలో వైష్ణవి, పతివ్రతలలో అరుంధతి, రామలయందు (చక్కనివారిలో నన్నమాట) తిలోత్తమ, చిత్రమున బ్రహ్మకళ, సర్వశరీరధారులలో శక్తి. ఈనూటయెనిమిది నామములు శివసన్నిధిని తదియ అష్టమి యను తిథులయందుఁ బఠించిన బహుపుత్రులు గలవారగుదురు.

## —♦ పితృలోకములు - ౧ సోమపథము ♦—

మారీచనందనులైన పితరులు వర్తించులోకములకు సోమపథములని పేరు అగ్నిష్వాత్తులను లోకములు యజ్వలుండునవి. అచ్ఛోదయనునది వారిమనసునందు జనించిన కన్యక. ఆ పితృదేవతలు నిర్మించిన యచ్ఛోదమను సరస్సును కలదు. అచ్ఛోదయనుకన్య వేయియేండ్లు తపమ్మొనర్చిన పితరులు వరమిచ్చుటకు వచ్చిరి. వారిలో నమావసుడనువానిం గని యామె మోహించె అందుచే నామె యోగభ్రష్టురాలై భూమిపైఁ బడిపోయెను. అమావసు వామెయెడ నభిలాష లేకుండెను. అతనిపేర నాతిథి కమావాస్య యను పేరుకలిగెను. ఆతిథి పితరులకు ప్రీతికరమయ్యె. అచ్ఛోద తన చెఱుపునకు సిగ్గిలి, తలవంచికొని, పరితపించుచుండ, పితరులు, ఓ బాలా! స్వర్గమున దివ్యశరీరముచేఁ జేయుకర్మ మా శరీరముతో డనే యనుభవింపవలయును. దేవతాకర్మ మపుడే ఫలించును. మనుజులు మరణించి యనుభవింతురు. ఇరువదియెనిమిదవ ద్వాపరమ్మున నీవు మత్స్యయోనియందు బుట్టుదువు. పితరుల యెడ దోస మొనర్చినదానవగుట నీకు నీచకులంబు సంప్రాప్తమగును. వసురాజునకు కూతురయ్యెదవు, పరాశరుని వీర్యమున బదరీవనసహితం బయిన ద్వీపమ్మున విష్ణువునే కుమారునిగాఁ బడయుదువు. అతఁడే బాదరాయణుండు నాఁ బరగి వేదముల విభజించును. సముద్రముయొక్క యంశమైన శంతనుని క్షేత్రమగు నీయందతఁడు విచిత్రవీర్యుఁడు, చిత్రాంగదుఁడు నను కుమారులం గాంచును. సత్యవతియని నీపేరగును.

పిమ్మట పితృలోకముఁ జేరి, అష్టకారూపిణివై ఆయురారోగ్య భాగ్యములను నెల్లకోరికలను నిచ్చెదవు. అటుపిమ్మట యెప్పటి యట్ల యచ్ఛోదయను నదివై యుండెదవు. అని వారేగిరి. ఆమె యా ఫలము ననుభవించె.

—◊ ౨ విభ్రాజములు ◊—

ఇవిగాక దివంబున విభ్రాజములను మంచికాంతిగల వేరొండు లోకములున్నవి. అందు బర్హిషదులను పితరులున్నారట. వారిని దేవాసురగంధర్వాప్సరోగణము, యక్షరక్షోగణమును నర్చింతురు. బర్హిషదులు సంకల్పమాత్రముచే ఫలము నిత్తురు. శ్రాద్ధములను బెట్టిన పుణ్యాత్ములిచ్చోట విహారమందిరములందు విహరించుచుందురు. బర్హిషదులు భక్తానుగ్రహకారకులు. వీరి మానసకన్య పీవరి యను దివంబునఁ బ్రఖ్యాతి గన్నది. ఈ యోగిని, యోగమాత. ఆమె తపస్సుచేయగా హరి ప్రసన్నుఁడైన, యోగశక్తిని, చక్కనిరూపును, జితేంద్రియుండగు భర్తను గోరెను. విష్ణుమూర్తి యనుగ్రహించి, యోగాచార్యుఁడు, వ్యాసభగవానునికుమారుఁడు నగు శుకుఁడు నీభర్త యగునని యె. నీవు కృత్వియను యోగిని కుమార్తెగాఁగలవు. ఆమెను పాంచాలరాజున కిచ్చి వివాహము చేయుము. ఆమె బ్రహ్మదత్తుఁడను సుతునింగాంచును. యోగసిద్ధిగలదై యామె 'గో' నామము ధరించును. కృష్ణుఁడు, గౌరుఁడు, ప్రభువు, శంభుఁడు నను కుమారులు కూడ నీకుఁ గల్గెదరు. వారందరు మహాత్ములు. పరమోత్తమపదము నందుదురు. అవ్వల నీప్రియునితో మోక్షమందెదవు, వశిష్ఠ

సుతులు మానసు లనువారు ధర్మాత్ములు. జ్యోతిర్భాసులను లోకములం దుందురు. శ్రాద్ధదాత లచట నానందింతురు. సర్వకామసమృద్ధము లయిన 'విమానము లెక్కి యెల్లరు విహరింతురు. ఇంక భక్తివరులయిన విప్రులమాట వేరే చెప్పవలయునా ? వారికుమార్తె గోవు. ఆమె శుకుని భార్య. సాధ్యులకీర్తిని పెంపొందించునది.

## —• 3 మరీచి గర్భములు •—

సూర్యమండలమున మరీచి గర్భములను మఱికొన్ని లోకములున్నవి. అంగిరసుని కుమారులగు హవిష్మంతు లున్నారు. తీర్థశ్రాద్ధముల నాచరించినవా రచట వినోదింతురు. వారు క్షత్రియుల పితృదేవతలు. వీరి మానసపుత్రిక యశోద. అంశుమంతునిభార్య. పంచజనుని కోడలు. దిలీపునితల్లి. భగీరథుని పితామహి.

## —• కామదుఘములు •—

కామదుఘములను మఱికొన్ని లోకములు గలవు. సుస్వధలను పితృదేవత లందుం గలరు. కర్దమప్రజాపతి కుమారులు పులహాంగజుల దాయాదులు నగు ఆజ్యపు లందు వసింతురు. వారిని వైశ్యులు ధ్యానచేయుదురు. శ్రాద్ధదాతలు, తండ్రులు, తల్లులు, సోదరులు, అక్కచెల్లెండ్రు, స్నేహితులు మొదలగువారిని పదివేల జన్మములనాటివారినిగూడ యీ లోకమునం జూడంగల్గుదురు. ఇచటిపితరుల మానసపుత్రి విరజ. ఆమె నహుషుని భార్య యయాతికిం దల్లి. బ్రహ్మలోకమును బొంది యామె యోగాష్ట యయ్యె.

## మానసలోకము

ఇంక నాల్గవ పితృగణమును దెల్పెదను. బ్రహ్మాండము
నకు మీఁద మానసలోకము లున్నవి. అందలి పితరుల మాన
సికకుమారి నర్మద. అచట సోమపులను పితరులు శాశ్వతులై
నివసింతురు. ధర్మమూర్తులగు వారు స్వధకు పుట్టినవారు.
బ్రహ్మభావమును బొందిన యోగులు. సృష్ట్యాది కార్య
ములుచేసి యిపుడు మానసమున నున్నారు. వారి కూఁతురు
నర్మద యొక నది. దక్షిణాపథమున బ్రవహించుచు నామె
లోకపావనియై యున్నది. వారిచేతనే మనువులు ప్రజాసర్గ
మునందు నియుక్తులయిరి. వారి యనుగ్రహముచేతనే
యోగసంతానముం బడయుటకు పితృదేవతానిమిత్తము శ్రాద్ధము
లేర్పడినవి. వారికి వెండిపాత్రగాని వెండితోఁ గూడిన పాత్ర
గాని స్వధాపూర్వముగా నొసంగినచో వారు తృప్తి వహింతురు.
అగ్నిషోమాత్మకులయిన వారికిఁ దృప్తిగల్గింపవలయును. అగ్ని
లేనిచో, విప్రునిహస్తమందుఁగాని, నీటియందుగాని, మేక
చెవిలో, ఆవుచెవిలోఁగాని, గోశాలలోఁగాని, నీటిదరినిగాని వారి
కర్చనచేయవలయును. పితృదేవతల కాకాశము స్థానము,
దక్షిణదిక్కు వారిది. వారికి ప్రీతికరమైన వస్తువులు, ద్వేష్య
ములయిన వస్తువులు ధర్మశాస్త్రములో విస్తరించి పేర్కొనఁ
బడినవి. పితృదేవతల కధిపతి రవి. ఇది పుణ్యము, పవిత్రము,
ఆయుష్యము నైన పితృదేవతాచరిత్రము కీర్తింపఁదగినది.
ఇటుపై శ్రాద్ధకల్పము వర్ణింపఁబడినది.

## —◆ శ్రాద్ధము పితరులకు ముట్టునా? ◆—

ఋషు లిట్లనిరి.

మానవు లీలోకమునఁ జేయు హవ్యకవ్యములు పితృలోకమున నున్నవారి కె ట్లందుచున్నవి. వీనిం గొంపోవు వాఁ డెవఁడు? మనుజుఁడైన బ్రాహ్మణుఁడు భుజించినను, అగ్నిలో హోమముచేసినను, శుభాశుభ స్వరూపు లగు పితరులు దాని నెట్లు భుజింతురు? సూతుం డిట్లనియె. పితరులను వసువు లనియు, పితామహులను రుద్రు లనియు, ప్రపితామహులను ఆదిత్యులనియుఁ బిలుతురు. ఈ విషయము వేద వాక్యము తెలుపుచున్నది. పితరుల పేరును, గోత్రమును హవ్యకవ్యముల నాయా పితరుల కందించుచున్నవి. శ్రాద్ధ మంత్రములను శ్రద్ధను భక్తిపూర్వకముగాఁ బ్రయోగింప వలయును. ఈ పితృపితామహప్రపితామహులకు అధిపతులయి అగ్నిష్వాత్తాదులు నియమింపఁబడియున్నారు. దేశము, కాలము గోత్రము, పేరు అనునవి జన్మాంతరము పొందిన జీవులనుగూడ తృప్తిపఱచును. తండ్రి చనిపోయి దేవుఁడైనచో ననఁగా నతని శుభకర్మ విశేషముచే దేవలోకమున కేగినచో వానికుమారుఁడు శ్రాద్ధమునందుఁ బెట్టిన యన్నము అమృతమై వాని కందును. అతఁడు దైత్యులజన్మ మొందినచో భోగరూపముగ వాని కందును. పశువై పుట్టినచో గడ్డిగా మారి వాని కందును. సర్పమై జనించెనా వాయువై యది వానికి ముట్టును. యక్షుఁడైనచోఁ బాన మగును. రాక్షసుఁడై పుట్టెనా మాంసరూపము నొందును. దనుజుఁడై పుట్టెనా వానికిఁ బెట్టిన శ్రాద్ధాన్నము

'మాయ' యగును. ప్రీతత్వమే మిగిలియుండెనా రక్తమయి యాహారముగ నందును. మనుష్యజన్మము వచ్చెనా అన్నపాన ములరూపములో నానాభోగరసమైయందును, రతిశక్తి, చక్కని స్త్రీలు, భోజనపదార్థములు, భోజనముచేయు శక్తి, వైభవము లతోఁగూడిన దానశక్తి. చక్కదనము ఆరోగ్యము నను నివి యన్నియు 'శ్రద్ధాపుష్పము' అనఁబడును. (అనఁగా శ్రద్ధతో శ్రాద్ధము పెట్టినవారికి చెప్పినలాభములు కలుగు ననిభావము) శ్రాద్ధఫల మన్ననో బ్రహ్మసమాగమము. (బహ్మజ్ఞానసంపత్తి శ్రాద్ధముభక్తితోఁ బెట్టినందువలనఁ గలుగుఫల మని భావము) ఆయువును, పుత్రులను, విద్యను స్వర్గమును, మోక్షమును, సర్వసుఖములను, రాజ్యమునుగూడ తృప్తులైన పితరులు. తమ సంతతి వారి కొసంగఁగలరు. మున్ను కౌశికునికుమారు లైదు జన్మములలో, విష్ణువుయొక్క పరమోత్తమస్థానమును (మోక్షమును) బొందిరని వినఁబడుచున్నది. (శ్రుతియం దున్నదని భావము.)

ఋషు లడిగిరి. కౌశికునిసంతాన ముత్తమయోగమును గడించి యేదుజన్మములలోనే యెట్లు కర్మక్షయము పొందిరి ? (మోక్షము పొందిరి ?) సూతుం డిట్లనియె.

## —♦ కౌశిక కుమారులు పితృదేవతల నర్చించి మోక్షము పొందుట ♦—

కురుక్షేత్రమునఁ గౌశికుఁ డను మహర్షి యుండెను, వారికి స్వసృపుడు, క్రోధుఁడు, హింస్రుడు, పిశునుఁడు, కవి, వాగ్దుష్టుఁడు, పితృవర్తి యను నేడ్వురు సుతు లుండిరి.

వారెల్లరు గర్గునికి శిష్యులు. వారి తండ్రి చనిపోగా వర్షములు లేక దుర్భిక్షము పట్టెను. గర్గుని యాజ్ఞచే వారొకగోవును గాచుకొనుచు నరణ్యమునందుండి క్షుద్బాధ నాపుకొనలేక శ్రాద్ధమను పేరుపెట్టి గోవును చంపిరి. సోదరు లందరిలో పితృవర్తియను నేడవవాఁ డిద్ద రన్నలను పితృస్థానమునందును, ముగ్గురను పితృస్థానమునందును కూరుచుండబెట్టి, ఒక్కని నతిథిని గావించి, తాను శ్రాద్ధము పెట్టువాఁడుగా నేర్పడి సమంత్రకముగా తద్దినము పెట్టెను. ఆవును పెద్దపులి మ్రింగెనని వంచించి, దూడను గురువున కప్పజెప్పిరి. ఈ విధముగా నా యేడుగురును నా గోవును భక్షించి, తుదకు చనిపోయి, బోయవాండ్రయి దాశపురంబున జన్మించిరి. పితృపూజా ఫలముచే వారికి జన్మాంతరస్మరణము మాత్రము లభించెను. దానిచే వారీ జన్మమున విరాగులై నిరాహారులై చనిపోయి, కాలంజర మను పర్వతమున శివునిముందు మృగములై జనించిరి. అచ్చటకూడ పూర్వజన్మస్మృతి పొంది నిరాహారులై చనిపోయి, మానససరస్సున చక్రవాకములై యోగులై జనించిరి. అపుడు సుమనుఁడు, కుముదుఁడు, శుద్ధుఁడు ఛిద్రదర్శి, సునేత్రికుఁడు, సునేత్రుఁడు, అంశుమంతుఁడు, నను పేరులతో, పేరులకుఁ దగిన వర్తనముతో యోగివరులై విలసిల్లిరి.

అందు ముగ్గురు యోగభ్రష్టులైరి. వారిలో పితృవర్తియను వాఁడు ఒక యుద్యానమున స్త్రీలతో క్రీడించుచున్న విభ్రాజమానుఁడను నొక పాంచాలరాజును జూచి, రాజ్యకాముఁడై రాజై పుట్టెను. మఱి యిద్దరు, మంత్రిత్వముపై నాసచేసి

మంత్రికుమారులై అయోధ్యాపురిలో నిషాదులైరి. నలుగురు మాత్రము బ్రాహ్మణులై జనించిరి. విభ్రాజమానుని కుమారుఁడైన పితృవర్తి బ్రహ్మదత్తుఁడను పేరు నొంది రాజయ్యె. కండరీకుఁడు, సుబాలకుఁడు ననుపేర తక్కిన యిర్వురును మంత్రికుమారులైరి. బ్రహ్మదత్తుఁడను రాజు, సర్వశాస్త్ర విశారదుఁడై యోగియై, జంతువులయు, పక్షులయుఁ, భాషణము నెఱుంగఁగలవాఁ డయ్యెను. అతనిభార్య దేవలునికూతురు సంనతి యని పేరొందె. తొలుతటి జన్మంబున కపిల. పితృకార్యనియుక్త యగుటచే బ్రహ్మవాదినియై జనించె. ఒకనాఁడా భార్యతో బ్రహ్మదత్తుం డుద్యానమున కేగి, మన్మథాకులమైన కీటమిథునము మాటలాడుకొనుచుండగా వినెను. ఒక కీటము, ఆడుచీమను బ్రతిమాలుచు నిట్లనుచుండెను. ఓభామినీ! నీతోసీడైన యంగన కానిపింపదు. నడుము సన్నము, పిరుదు సువిశాలము. విశాలమైన వక్షముచేఁ బ్రాకెదవు. మేను బంగారుచాయగలది. అల్లన నందముగా పలుకుదువు. చక్కగనవ్వుదువు. బెల్లము పంచదార యన్న ప్రేమగలదానవు. నేను భుజించినఁగాని భుజింపవు. నేను స్నానముచేసినఁగాని స్నాన మాడవు. నే నెటకేని దూరమరిగిన దీనురాలై యుందువు. బెదరించిన భయ మందెదవు. నే డేలనో కోపమూని యున్నావు" యనగ, నాడుచీమ, మోదకచూర్ణ ముంగొని, మఱొక్కతెకిచ్చి నన్నువీడి వెళ్ళితివనిపలికె. అప్పుడు మగచీమ, పోలికను బట్టి పొరబడి మఱొక్కతెవలదగుల్కొంటి. ఇఁక నెన్నడు నిట్టి కానిపనిచేయనని పాదములంటి, అనుగ్రహింపుమని కోరిన నది ప్రియుని లాలించె. ఇది బ్రహ్మదత్తు

డెటిగి,చక్రి యనుగ్రహమునఁ దన కేర్పడిన యీ జంతుభాషా జ్ఞానమున కచ్చెరువంది వెళ్ళిపోయెను. అని తెల్పిన ఋషులు నూతునిం గని యాతని కా రుతజ్ఞానము కలుగ కారణమేమి ? ఆ చక్రవాకములు నాలుగు నేమయ్యె? తెలుపుమన నతఁడు వారి కిట్లనియె.

ధృతిమంతుడు, తత్త్వదర్శి, విద్యాచండుడు, తపోత్సుకుఁడు అను పేరులతో తక్కిన నలుగురును, ఒక వృద్ధవిప్రునికి కుమారులై జనించిరి. పుట్టగానే తపస్సునకు లేచిపోవుదమని వారేగుచుండ, దరిద్రుఁడగు నన్నువదలి మీరేగుట ధర్మము కాదని వారించె. వారప్పు డతనికి.

"యేవిప్రముఖ్యాః కురుజాంగలేషు
దాశా స్తథాదాశ పురే మృగాశ్చ
కాలంజరే స ప్తచ చక్రవాకా
యేమానసే తేవయ మత్రసిద్ధాః"

అను శ్లోకముం జెప్పి ఇది యీ పాంచాల రాజుకడ జదువుడు. అతడు పుష్కలమైన ధనమిచ్చునని తెల్పి వెళ్ళిపోయిరి.

వృద్ధబ్రాహ్మణుఁడు. సర్వభూత రుతజ్ఞుడైన దేవదత్తుని కడకటిగె అతని భార్య నీకీ రుతజ్ఞాన మెట్లు కలిగెనని యడిగిన, తెలిపి, ఆమె నమ్మకున్న హరియే యీమెకు సాక్ష్యమిచ్చు గాకయని యేడురాత్రులు నియమమున సమాధిబూని యున్నతటి స్వప్నమున కేశవుడు కానిపించి, నేఁడొక వృద్ధ బ్రాహ్మణుడు నీకు దర్శనమిచ్చును. అతనివల్ల నశేషము తెలియునన నందులకు వేచియుండగా, భార్యతోఁగూడిన

యతనిముందు పై శ్లోకము వినిపించుచు నొక వృద్ధవిప్రుండు కానిపించె.

దేవదత్తుండా శ్లోకము వినగనే, జాతిస్మరత్వము పొంది జన్మాంతరస్థితి గ్రహించెను. అతనిమంత్రులును తమ చరిత్ర మెఱింగికొనిరి. యోగవిభ్రష్టులమై, కర్మబంధనమునం జిక్కి చెడితిమని విలపించి, యా రాజును మంత్రులును నా విప్రునికి పుష్కలముగా ధనమిచ్చి,విష్వక్సేనుఁడను తన కుమారుని రాజ్యమునఁ బట్టముగట్టి మానససరోవరమునసోదరులెల్లరు గలిసికొనిరి. సంనతి యిట్టిపనికి నేను కారణమైతినని తపింప, నీ యనుగ్రహమ్మునకదా, నేను పూర్వజన్మ జ్ఞానము పొందితి నని, యభినందించెను. ఆవల నా యేడ్వురును యోగమూని బ్రహ్మరంధ్రమునుండి, పరమపదము జేరికొనిరి. ఇట్లు. కౌశిక కుమారులు ఆయువును. ధనమును, విద్యను, స్వర్గమును, మోక్షమును, సుఖమును పొందిరి. పితృదేవతలు తృప్తులై నరులకు, సతులను రాజ్యమునుగూడ యిత్తురు. ఈ పితృ మాహాత్మ్యమును విన్నవారును, వినిపించినవారు, పఠించిన వారు, కల్పకోటి శతములు బ్రహ్మలోకమున సుఖింతురు. అని యతఁడు తెల్పిన ఋషులు హర్షించి శ్రాద్ధవిధానము సమగ్రముగా నానతిమ్మని వారిని వేడికొనిరి.

## —♦ పితృప్రీతికరములయిన తీర్థములు ♦—

గయ మొట్టమొదటి పితృతీర్థము. అందు దేవదేవుఁడగు పితామహుఁడు నివసించుచున్నాఁడు. పితృదేవతలు తమకు భాగముకోరి "పెక్కుమంది కుమారులు కావలయునని

కోరుచు అందొక్కడైన గయకు వెళ్ళునా?" లేక అశ్వమేధము చేయునా, లేక నల్లని వృషభమును వదలునా? అను గాధను గానము చేయుచుందురట. రెండవది కాశీ క్షేత్రము. అవిముక్తకమను నాక్షేత్రసన్నిధానముచే భుక్తి ముక్తులు రెండును గలుగును అట్టిదైన విమలేశ్వరము, ప్రయాగ మాధవస్వామితో గూడిన వటేశ్వరము (అక్షయవటము) గొప్పపితృస్థానము. అందు విష్ణువు యోగసమాధియందున్నవాడు. దశాశ్వమేధఘట్టము. గంగాద్వారము, నంద, లలిత, మాయాపురి, మిత్రపదము, కేదారము, గంగాసాగరము, బ్రహ్మసరస్సు, శతద్రూనదిలోని మడుగు, నైమిశము, నుత్తమపితృతీర్థములు. శూలధారియై యజ్ఞవరాహమూర్తి యవతరించిన 'గోమతీ'తీర్థ మత్తమము. అందు కాంచన ద్వారమున్నది. హరుడు పదునెనిమిది బాహువులతో నందు వెలసియున్నాడు, హరిచక్రముయొక్క నేమి (అంచు) విడిపోయినచోటునకు నైమిశారణ్యమను పేరుగల్గినది. ఆది సర్వోత్తమమైన పితృస్థానము. అచటగూడ వరాహ స్వామివారిదర్శన మగుచుండును. అదిచూచినవాడు నారాయణస్థానము పొందును. జనార్దనుడు నృసింహాకృతి ధరించి వెలసిన పుణ్యతీర్థము. 'కృతశౌచము' అనునది గలదు. అవ్వల ఇక్షుమతి. గంగాసంగమము, కురుక్షేత్రము, సర్వదేవ వంద్యమగు సరయూనది, ఇరావతీనది, యమున, దేవిక, కాళి, చంద్రభాగ, దృషద్వతి, వేణుమతి, వేత్రవతి యను నదులుత్తమ పితృతీర్థములు. శ్రాద్ధమునకు కోటిగుణితములు. జంబూమార్గము చాలగొప్పది, ఇప్పటికి సంయు దారి

కనిపించునఁట. నీలకుండము, రుద్రసరస్సు, మానససరోవరము, మందాకిని, అచ్ఛోద, విపాశ, సరస్వతి, పూర్వమిత్రము, వైద్యనాథము, క్షిప్రానది(శిప్రా) మహాకాలము, కాలంజరము వంశోద్భేదము, హరోద్భేదము, గంగోద్భేదము, భద్రేశ్వర మను విష్ణుక్షేత్రము, నర్మదాద్వారము, ననునవి గయలో పిండమువేసినంత పుణ్యమునిచ్చు తీర్థములు. వీనిని స్మరించిననే చాలును. ఇఁక శ్రాద్ధము పెట్టినఁగలుగులాభము చెప్పవల యునా ? ఓంకారము, కావేరి, కపిలోదకము, చండవేగానదీ తీరము, అమరకంటకము, కురుక్షేత్రముకంటె నూరురెట్లు ఫలము గలవి. స్నానాదులనంతఫలదములు. శుక్రతీర్థము, సోమేశ్వరము ననునవి సర్వరోగహరములు. శతకోటిఫలద ములు. కాయావరోహణమను క్షేత్రమున శ్రాద్ధము. దానము, హోమము, స్వాధ్యాయము ననునవి చేసిన ననంతఫలము లభిం చును. చర్మణ్వతినది, గోమతి, వరణ, ఔశనసతీర్థము, భైరవము, భృగుతుంగము, గౌరీతీర్థము, వినాయకతీర్థము, భద్రేశ్వరము, పాపహరము, తపతీనది, మూలతాపీపయోష్ణి, పయోష్ణీసంగ మము, మహాబోధి, పటల, నాగతీర్థము, అవంతిక, వేణానది (కృష్ణవేణ్ణానదులలో నొకటి), మహాశాలము, మహారుద్రము, మహాలింగము, దశార్ణానది, శతరుద్ర, శతాహ్వ, విశ్వ పదము, అంగారవాహిక, శోణము ఘర్ఘురము నను రెండు నదములు కాలికానది, వితస్తానది యను నీ తీర్థములు స్నాన దానముల కర్హములు. ఇటఁజేయు శ్రాద్ధము లనంత ఫల మొసంగును. ద్రోణి, వాటనది, ధారాసరిత్తు, క్షీరనది, గోకర్ణము, గజకర్ణము, పురుషోత్తమము, ద్వారక, కృష్ణ

తీర్థము, అర్బుద, సరస్వతి, మణిమతి, గిరికర్ణిక, ధూతపాప తీర్థము, దక్షిణసముద్రము ననునవి యుత్తమపితృతీర్థములు. మేఘకరమను తీర్థమున విష్ణుమూర్తి శార్ఙమను విల్లుపూని యవతరించియున్నాఁడు. మండోదరీతీర్థము, చంపానది, సామల నాథము, మహాశాలనది, చక్రవాకము, చర్మకోటము, జన్మే శ్వరము, అర్జునము, త్రిపురము, సిద్ధేశ్వరము, శ్రీశైలము, శంకరతీర్థము, నారసింహము, మహేంద్రము, శ్రీరంగము, ననునవి దర్శనమాత్రముచే ననంత ఫలదములు. తుంగభద్రా నది, భీమరథి, భీమేశ్వరము, కృష్ణవేణ్ణా (కృష్ణానదియని, కృష్ణవేణీయని నేటివాడుక), కావేరి, కుట్మలానది, గోదావరి, త్రిసంధ్య, త్ర్యంబకము ననునవి కోటిగుణితములు. వీనిని స్మరించినఁ జాలును. పాపములు నశించును.

శ్రీపర్ణి. తామ్రపర్ణి, జయ, మత్స్యనది, శివధారము, భద్రతీర్థము, పంపాతీర్థము, రామేశ్వరము, ఏలాపురము, అంగభూతము, ఆమర్దకము, అలంబుషము, ఆమ్రాతకేశ్వరము, ఏకాంభకము, గోవర్ధనము, హరిశ్చంద్రము, కృపుచంద్రము, పృథూదకము, సహస్రాక్షము, హిరణ్యాక్షము, కదలీనది, రామాధివాసము, సౌమిత్రిసంగమము, ఇంద్రకీలము, మహానాదము, ప్రియమేలకము, ననునీ తీర్థములందు సర్వదేవతలు నుందురు. బాహుదానది, సిద్ధవనము, పాశుపతతీర్థము, పార్వతికానది, యనునవి గొప్పవి. గోదావరినదిలో వేయిలింగము లున్నచోటు, జామదగ్న్య తీర్థమనునది చాలగొప్పది. అప్స రోయుగ మనునది చాలగొప్పది. సహస్రలింగము, రాఘవేశ్వరము, సేంద్రఫేన యనునదియు పుణ్యములు, సేంద్రఫేన

యొద్దనే మున్ను ఇంద్రుఁడు ముచిని సంహరించి, పతితుఁడై తపస్సుచేసి స్వర్గము చేరెను. పుష్కరము, సాలగ్రామము, సోమపానము, ననునవి ముఖ్యములు. సోమపానమునందు వైశ్వానరాలయమున్నది. సారస్వతము, స్వామితీర్థము, మలందరానది, కౌశికి, చంద్రిక, వైదర్భ, వైరానది, ప్రాఙ్ముఖియైన పయోష్ణి, ఉత్తరముఖియైన కావేరి, జాలంధరగిరి, లోహదండము, చిత్రకూటము, గంగానది వింధ్యపర్వతముతోఁ కలిసిన చోట కుబ్జామ్రము, ఊర్వశీపులినము, సంసారమోచనము, ఋణమోచనము, అట్టహాసము, గౌతమేశ్వరము, వసిష్ఠతీర్థము హారీతము బ్రహ్మావర్తము, కుశావర్తము, గాయత్రీర్థము, పిండారకము, శంఖోద్ధారము, ఘంటేశ్వరము, బిల్వకము, నీలపర్వతము, ధరణీతీర్థము, రామతీర్థము, అశ్వతీర్థము, వేదశిరస్సు, ఓఘవతీనది, వసుప్రదము, ఛాగలాండము, అనునవి యుత్తమ పితృతీర్థములు. బదరి, గణతీర్థము, జయంతము, విజయము, శక్రతీర్థము శ్రీపతితీర్థము, దైవతకము, శారదాతీర్థము, భద్రకాలేశ్వరము వైకుంఠము, భీమేశ్వరము అనునవి పితృతీర్థములలోఁ గొన్ని తెల్పితిమి. కోట్లకొలదిగానున్నవాని నన్నిఁటిని దెల్పఁ దరముగాదు. మఱియు సత్యమొకతీర్థము, వర్ణాశ్రమ వ్యవస్థయొక తీర్థము. మూఁడేసిముహూర్తములవంతున ప్రాతఃకాలము, సంగవకాలము, మధ్యాహ్నము, అపరాహ్ణము, సాయహ్నమునని యైదుభాగములుగా పగలుజరుగుచుండును. ఇందు మధ్యాహ్నకాలము పితృప్రీతికరమయిన కాలము, సాయంకాలము రాక్షసప్రీతికరమయిన కాలము, అప్పుడు శ్రాద్ధము పెట్టరాదు, పగటిని బదునైదుభాగములు చేయగా, నం

దెనిమిదవ ముహూర్తము కుతపకాలమనంబడును, మధ్యాహ్నమున సూర్యుడు మందగించును గాన, మధ్యాహ్నకాలమునకు ముందు (ఆరంభకాలము) శ్రాద్ధమున కుత్తమము. మధ్యాహ్నము, ఖడ్గపాత్రము (ఖడ్గలోహముతోఁజేసిన పాత్రమన్నమాట) నేపాలకంబళము, రూప్యము (వెండి) దర్భలు, తిలలు, గోవులు, దౌహిత్రుడు (కూతురుకొడుకు) నను నీ యెనిమిదియు కుతపములనంబడును. 'కు' అనగా కుత్సితము, పాపము, దానిని తపింపఁజేయునవి గాన పైవానికి 'కుతపము' అనుపేరు వచ్చినది. కుతపకాలము దాటినతర్వాత నాల్గు ముహూర్తములును శ్రాద్ధమున కుచితములు. విష్ణుదేహము నుండినల్లనువ్వులు, కుశలు జనించినవి. కాన శ్రాద్ధమునం దివి ప్రశస్తములు. ఇవి శ్రాద్ధరక్షణము చేయును. తీర్థశ్రాద్ధము వేళ, నీటిలో నిలబడి 'తిలోదకాంజలి' దర్భలు హస్తమున ధరించి యివ్వవలయును. శ్రాద్ధకాలమున నొక్కచేతనే తర్పణము చేయఁబడును. కాని తీర్థశ్రాద్ధమున రెండుచేతులతోఁ దర్పణము చేయవలయును. మత్స్యమూర్తి చెప్పిన యీతీర్థశ్రాద్ధప్రకరణము విన్నవారు వినిపించినివారు శ్రీమంతులగుదురు. ఇది సర్వపాపహరము, అలక్ష్మీనాశకము, పవిత్రము.

## —♦ సోమవంశ చరిత్ర ♦—

ఋషు లడిగిరి:—

సోముఁడు పితురులకధిపతి యెట్లయ్యెను? వాని వంశమునందలి రాజులచరిత్ర తెలుపుమన సూతుం డిట్లనియె.

బ్రహ్మచేత సృష్టికార్యమందు నియుక్తుఁడై, అత్రి తీవ్రతప మొనర్చెను. ఆనందకరమును, జగత్క్లేశముల వారించునదియు, బ్రహ్మవిష్ణు సూర్యరుద్రులతో నంతర్గూఢమై యతీంద్రియమై, శాంతి గూర్చునట్టి యొకానొక తేజస్సు తపోమహిమచే నతని నేత్రమునందు గోచరించెను. ఉమాపతి యుమాదేవితో నా తేజస్సునం దెనిమిదవ భాగముచే నధిష్ఠించియుండెను. అందుచే నా శిశువునకు సోముఁడను పేరువచ్చెను. జలములందుఁ బుట్టిన యా తేజస్సు మహర్షి నేత్రములనుండి క్రిందికిఁ గారెను. అత్తఱి నా తేజస్సుచే నెల్లవిశ్వము వెన్నెలతో నిండెను. ఆ తేజస్సును దిక్కులు స్త్రీరూపము ధరించి గ్రహించినవి. అందుచే వారికి గర్భమయ్యెను. మూడువందల సంవత్సరములు గర్భమును వారు మోసిరి. కాని తుదకు మోయఁజాలక విడిచిపెట్టిరి. బ్రహ్మ యా తేజస్సు నొకటిగాఁగూర్చి యొక యువకునిగాఁ జేసెను. అతఁడు సర్వాయుధములను ధరించియుండెను. వేయి గుఱ్ఱములుకల వేదశక్తిమయమైన రథముమీఁద నా బాలు నుంచి తన లోకమునకుం గొంపోయెను. అచట బ్రహ్మర్షు లందరు పితరులు, గంధర్వులు, దేవతలు, ఓషధులతోఁగూడి యతనిని దమ ప్రభువునిగా వరించిరి. సోమదేవతాకములయిన మంత్రములచే నాతనిని నుతించిరి. ఆ స్తోత్రముచే నతఁ డత్యధిక తేజస్వి యయ్యెను. ఆ తేజఃపుంజమునుండి దివ్యములయిన యోషధులు పుట్టెను. వానిదీప్తి రాత్రులం దధికమగుట కదియే కారణము ఓషధీశుఁడని,ద్విజరాజనియు నాతనికిఁ బేరులు గల్గుట కిదియే కారణము. వేదతేజస్సుయొక్క సారమేయీ

చంద్రమండలము. ఇది శుక్లపక్షమందు వృద్ధిపొంది, కృష్ణపక్షమున క్షీణించును. ప్రాచేతసుడు (దక్షుడు) వాని కిరువదియేడ్వురు కుమార్తెల నిచ్చెను. అవ్వల కొన్ని వేలపద్మసంవత్సరములు తపస్సుచేసి విష్ణుమూర్తి యనుగ్రహముచే నింద్రలోకము జయింపగల శక్తిని వరించెను. "నాయింట జరుగు రాజసూయమునందు దేవతలు ప్రత్యక్షముగా హవిర్భాగముల భుజింపవలయును. నా యజ్ఞమునకు రాక్షసులు రాకుండ శివుడు పాలింపవలయు" నని కోరెను. విష్ణుమూర్తి యంగీకరించెను. అత్రి హోతయయ్యెను. భృగుమహర్షి యధ్వర్యుండయ్యెను. బ్రహ్మ యుద్గాత యయ్యెను. విష్ణువు బ్రహ్మత్వమును స్వీకరించెను. సనకాదిబ్రహ్మర్షులు సదస్యు లయిరి. చమసాధ్వర్యులు విశ్వేదేవులు పదిమందియు నైరి. ముల్లోకములు ఋత్విగ్దక్షిణగా నిర్ణయించెను యాగము పూర్తియై యవభృథస్నానము చేసియున్న యా సోముని దివ్యసౌందర్యమునకు మోహితలై తొమ్మండ్రుదేవతాస్త్రీలతనిం గామించిరి. విష్ణుని విడిచి లక్ష్మియు, కర్దముని త్యజించి సినీవాలియు, విభావసుని దాటి ద్యుతియు, ధాతనుబాసి తుష్టియు, ప్రభాకరుని గాదని ప్రభయు, హవిష్మంతు నొల్లనని కుహువును, జయంతు డక్కరలేదని కీర్తియు, మారీచ కశ్యపుని వలదని వసువును, నందీశ్వరు నుల్లంఘించి ధృతియు, సోముని మోహించి వెంబడించిరి. సోముడును వారిని స్వభార్యలట్లు కామించెను. ఇట్లపచరించిన సోము నాయా దేవతలు శాపములచేగాని శస్త్రాస్త్రములచేగాని యేమియుం జేయజాలకపోయిరి. చంద్రుడు తన తేజములచే నెల్లదెసలు

వెలిగించుచు, నఖండైశ్వర్యసంపన్నుఁడై సప్తలోకాధి పతిత్వమున రాజిల్లెను.

ఒకనాడు దేవగురుండగు బృహస్పతిభార్య తార సర్వాభరణభూషితయై, సర్వాంగసుందరియై, సవిలాసముగ నుద్యానవిహారము చేయుచుండగా సోముండు గని మోహ వివశుఁడై జుట్టుపట్టుకొని యొకానొక యేకాంతప్రదేశమున కుం గొంపోయెను. ఆతని రూప సంపదకు వివశయై యామెయు నాతనితోఁ గ్రీడించెను. అతఁడామెను దనయింట నే చిరకాల ముంచికొని యనుభవించియు తృప్తిగనఁడయ్యెను. బృహస్పతి, ప్రియావియోగమునకుఁ దపించియు, శస్త్రాస్త్రము లచేఁగాని, అగ్నిచేఁగాని, విషముచేఁగాని వానిం దహింప లేఁడయ్యె. శాప మతనియెడ నిచ్చుటకుఁగూడ శక్తి చాలద య్యెను. మన్మథవశుఁడై తుదకు నా భార్యను నాకిమ్మని చంద్రుని యాచించెను. కాని వాఁడీయ ననెను. బ్రహ్మాది దేవత లందరిచేతఁ జెప్పించిన నంగీకరింపకుండెను. తుదకు వామ దేవుఁ డనఁబడు శివుఁడు కోపమువచ్చి, ధనుర్ధరుఁడై చంద్రుని మీఁదకునడచెను. అయ్యిర్వుర పోరాటముచే ముల్లోకములును సంక్షోభించెను. రుద్రుఁడు బ్రహ్మశిరోనామకాస్త్రమును, సోముఁడు సోమాస్త్రమును బ్రయోగించిరి. అయ్యస్త్రముల తీవ్రతకు జగత్ప్రళయము కానున్నతఱి బ్రహ్మ మధ్యవర్తియై "లోకక్షయము చేయకుము. పరస్త్రీ హరణము మహాపాపము అది చాలక యుద్ధము చేయుదువా? నీవు సహజసౌమ్యుఁడ వయినను, కృష్ణపక్షమున పాపగ్రహ మయ్యెదవు. సిగ్గు లేదా? చాలుచాలు నిఁకనైన బృహస్పతి భార్యను బృహస్పతి

కిమ్మనెను. ఎట్టకేలకు శశి యామెను గురున కొసంగెను, అతండును కుదుటఁబడిన సంసారమునకు హర్షించి స్వగృహమ్మున కేగెను.

## —♦ బుధజననము ♦—

అవ్వల తార గర్భముందాల్చెను. సంవత్సరముకాగానే ద్వాదశాదిత్యులవలె వెలుఁగువాడును, దివ్యపీతాంబరధరుఁడును, దివ్యాభరణధారియు, చంద్రునిపోలికవాఁడు నగునొక్క కుమారుఁ డుదయించెను. అతఁడు అర్థశాస్త్రపండితుఁడు గజశాస్త్రమునకుఁ బ్రవర్తకుడు. రా జనగాఁ జంద్రుఁడు, వాని పుత్రుఁడు రాజపుత్రుఁడు. అతఁడు రచించినది గజవైద్యము కాన దానికి 'రాజపుత్రీయము' అను పేరు ప్రఖ్యాతమయ్యెను. ఆతడే బుధుఁడన నొప్పెను. వాని జన్మోత్సవమునకు బ్రహ్మాది దేవతలు బృహస్పతియింటికి వచ్చిరి. తారను బిలిచి వీఁ డెవనికి గలిగినాఁడని పృచ్ఛసేసిరి. అది మిగుల సిగ్గుపడి యేమియు ననక తలవంచికొనియుండెను. వారు తఱిమి తఱిమి యడుగగా నెట్టకేలకు సోముని వాఁడనెను. సోముఁడు హర్షించి యూ బాలు నెత్తుకొనెను. బుధుఁడని నామకరణముచేసి రాజ్యమిచ్చెను. బ్రహ్మ వానికి గ్రహసామ్య మొసంగెను. ఆ బుధుఁడు ఇలాదేవియందు పురూరవునింగాంచెను. అతఁ డశ్వమేధములు నూరు గావించినవాఁడు. అతఁడు విష్ణునిం గూర్చి తపమొనర్చి సప్తద్వీపాధిపతిత్వముఁ బడసెను. కేశి మొదలగు రక్కసులం జీల్చి చెండాడెను. వానికి 'ఊర్వసి' భార్యయయ్యెను. కీర్తి యుతనికి నిరంతరము వింజామరలు వీచుచుండెను. ఇందుచేఁ

డర్థాసనమిచ్చెను. ధర్మార్థకామములను సమముగాఁ భాగించెను.
ఒకనాఁడు ధర్మార్థకామములు లాకారము దాల్చి యాతని కడకు
రాగా ధర్మము నెడ నించుక హెచ్చుగాఁ బూజ సమర్పించెను.
అర్థకామము లందులకుఁ గోపించెను. అర్థము, నీవు లోభగుణ
ముచే నశింతువు గాక యనెను. కామము, నీవు గంధమాదనమునఁ
గుమారవనమున నూర్వశీవియోగము పొంది పిచ్చివాఁడ
వయ్యెదవనెను. ధర్మముమాత్రము నీకు దీర్ఘాయువు గలుగును.
నీ సంతతి యాచంద్రార్కము నుండు ననియె. అతఁడు దినదిన
మింద్రదర్శనము కేగుచుండెను. ఒకనాఁడు దక్షిణదిశగా
రథముమీఁద సూర్యునితోఁ గూడ పోవుచు, కేశియను రాక్ష
సుఁడు చిత్రలేఖ, ఊర్వశి యను దేవతాస్త్రీలను లాగుకొని
పోవుచుండగాఁ జూచి, వానిం జయించెను. వాఁడు
దేవతలతో సంధిసేసికొని యూర్వశి నింద్రుని కిచ్చి
వేసెను. అదిమొదలు పురూరవున కింద్రుఁడు స్నేహితుఁ
డయ్యెను. సర్వలోకాతితత్వమును, బలమును, ఊర్జస్సును,
యశస్సును, లక్ష్మిని అనుగ్రహించెను. భరతునిచే వీని కీర్తిని
గానము చేయించెను. ఆ చరిత్రకు లక్ష్మీస్వయంవరము అని
పేరు. మేనక, ఊర్వశి, రంభయును భరతుఁడు రచించిన
యీ కథ నభినయించిరి. ఊర్వశి లక్ష్మివేషము వేసికొని యీ
చరిత్ర గానముచేయుచు నర్తనముచేసెను. అత్తరిని కామవశు
రాలయి యతనియెడ మనసుపడి భరతుఁడు బోధించిన యభి
నయశాస్త్రమంతయు మఱచిపోయెను. భరతుం డందులకుఁ
గోపించి, పురూరవునిబాసి, తీఁయాకారముదాల్చి యేబది
యైదేండ్లు భూలోకమునఁ జరింతువని యూర్వశిని, పిశాచ

మగుదువని పురూరవుని శపించెను. శాపాంతమున నూర్వశి పురూరవునియందెనమండ్రు కుమారులం గనెను. వారు ఆయువు, దృఢాయువు, అశ్వాయువు, ధనాయువు, ధృతి మంతుఁడు, వసువు, శుచివిద్యుఁడు, శతాయువు ననువారు. దివ్యబల సంపన్నులు. ఆయువునకు నహుషాదు లైదుగురు పుట్టిరి. నహుషుని కుమారులలో యయాతి యనువాఁడొకఁడు. యయాతి సంతానములలో యదువు, తుర్వసువు ననువారు ప్రసిద్ధులు. వారు దేవయాని బిడ్డలు. యయాతిభార్య శర్మిష్ఠ యందు ద్రుహ్యుఁడు, అనుఁడు, పూరువు జనించిరి. వారిలో యదువు పూరువునను వారిద్దరు వంశవృద్ధికరులైరి. యయాతి ముసలితనము రాగా, కుమారులం జూచి నా ముదిమి మీరు తీసికొని మీ యౌవనము నా కిండు, నాకీ లోకసుఖములపై నాశ తీరలేదని యడిగెను. పూరు వందుల కంగీకరించెను. మిగిలినవా రొప్పక శాపముఁ బొందిరి. తండ్రి యనుగ్రహముచే పూరువు వంశవృద్ధి నొందెను.

## కచ దేవయాని

మున్ను దేవాసురు లైశ్వర్యమునకై తగవులాడిరి. దేవతలాంగిరసుని (బృహస్పతిని) పౌరోహిత్యమున కర్థించిరి. అసురు లుశనసుని (శుక్రుని) వరించిరి. ఆయిరువురు బ్రాహ్మణులుకూడ తగవులాడుకొనుచుండిరి. దేవతలు చంపినరాక్షసులను శుక్రుఁడు మృతసంజీవనీవిద్యచే బ్రతికించుచుండెను. బృహస్పతి యావిద్య యెఱుంగఁడు కాన తెల్లఁబోవుచుండెను. దేవతలు జడిసి, బృహస్పతి కుమారుఁడగు కచుని శుక్రునికడ

విద్య నేర్చికొనిరమ్మని పంపిరి. కచుడు శుక్రునికడ కేగి బ్రహ్మచర్యముచేసి నీవిద్యలను గ్రహింతునని ప్రణామములు చేసెను. శుక్రాచార్యుఁడును "బాలకా! నీవు చెప్పినమాటల కంగీకరించెదను. నీవు బృహస్పతికుమారుఁడవుగాన నే నర్చింపఁదగినవాఁడవు. కాన నిన్నర్చించెదను. నిన్ను సత్కరించిన మీ తండ్రిని సత్కరించినట్లు కాఁగలదు." అని శుక్రుఁడు పల్కెను. కచుఁడు యథావిధిగ వ్రతనిష్ఠుఁడై శుక్రుని, వాని ప్రియపుత్రికయగు దేవయానిఁగూడ యారాధించుచు విద్యలను నేర్చుచుండెను. దేవయాని యావనప్రాదుర్భావము నందుచుండెను. ఆమెను సంతోషింపఁజేయుటకుఁ గచుఁడు పాటలుపాడుచు, వాద్యములు మేళవించుచు, నృత్యమొనర్చుచు నిరంతరము గురుపుత్రికను రంజింపఁజేయుచుండెను. ఫలపుష్పాదులచే నామెను తృప్తిపఱచుచుండెను. దేవయానిగూడ, వ్రతాచరణపరుఁడై, నియమశీలియైయున్న యాబాలునితోఁబాటు పాడుచు నాడుచు నేకాంతమున వాని ననుసరించి సంచరించుచుండెను. ఇట్లు అయిదువందల సంవత్సరములు జరిగెను. ఒకనాడు రాక్షసులు వానిం జూచి ఘోరక్వ యడవిలో నావులు కాచుచుండగా వానింజంపి, ముక్కముక్కలుగాఁ గోసి తోడేళ్ళకుం బారవైచిరి. గోవులు సాయంకాల మొంటరిగా నిల్లుచేరెను. దేవయాని చూచి, "తండ్రీ! నీ వగ్నిహోత్రముచేసి చాలసేపైనది. సూర్యుఁడాయ స్తంగతుఁ డయ్యెను. గోవులవెంట మన గోపాలకుఁడు రాలేదు, కచుండెక్కడ? నిజముగాఁ జంపఁబడియో, పట్టుకొనఁబడియో యుండును. అతఁడు లేకున్న, నేను

జీవింపఁజాలను. నిజముచెప్పుచున్నాను.” అని పలికెను. “రారా! రారా! యని పిలిచి యిపుడే మృత సంజీవనీ విద్యచే వానిం దెప్పించెదను. అమ్మా! ఊరడిలు” మని యతఁడు పిలువగా కచుం డరుదెంచి గురునకు నమస్కరించి నిలువంబడెను. తాను జంపఁబడిన వార్త గురున కెఱింగించెను. అవ్వల మరల దానవులు వానిం జంపి పొడిచేసి కల్లులోఁగలిపి శుక్రునిచేఁ ద్రావించిరి. దేవయాని మఱల మొఱ్ఱపెట్టెను. శుక్రుఁడు బిడ్డంజూచి అమ్మా! ఏడువకుము. సామాన్య మర్త్యులవలె మనము దైవకృతమున కేడువవచ్చునా? చూడు నా ప్రభావమువలన బ్రహ్మ (వేదము) బ్రాహ్మణులు, ఇంద్రాది దేవతలు, వసువులు, అశ్వినీదేవతలు, అసురులు, సర్వజగత్తు స్వాధీనము కాఁగలదు. పోయినవాఁడు పోయెను. వానిం జీవింపఁజేయుటకు శక్యముకాదు. జీవింపఁజేసినను మఱల వానిం జంపుచునే యుందురుగదా!” యని యోదార్చెను. దేవయాని విని, అంగిరసుని మనుమఁడు తపోనిధియగు బృహస్పతి గన్నకొడుకు, ఋషివంశమునఁ బుట్టిన సుందరుఁడు కచుఁడు. అట్టివానింగూర్చి యేల యేడ్వకుందును? అతఁడు బ్రహ్మచారి, తపస్వి కర్మరతుఁడు, దక్షుఁడు. నా కనురూపుఁడైన ప్రియుఁడు. నేనును వాని మార్గముంబట్టికొని పోయెద నని వాపోయెను. శుక్రుఁడు దేవయాని యా రూపముంగని సంరంభించి, “అకటా! రాక్షసులు నాయెడ పగఁబట్టిరి. నాశిష్యు నూరక మఱిమఱి చంపుచుండిరి. లోక ‘మబ్రాహ్మణ’ము కావలెనని యెంచిరి. ఈ పాడుపనిచే వాఁడు చచ్చినం జచ్చుగాక! ఈ ఘోరమైన బ్రహ్మహత్య వీరిం గాల్పకేమాను?

అని యతఁడు సంజీవనీ విద్యను బ్రయోగించి పిలువగా కచుఁ డాతని జఠరమునుండి ప్రత్యుత్తరము పలికెను. అంత శుక్రుఁడు వత్సా ! నా కడుపులో నెవకు ని న్నుంచినాఁడు ? అన, కచుఁడు రక్కసులుచేసిన పని యెల్ల వివరించెను. అంత నయ్యసురగురుఁడు నాగర్భముం జీల్చినఁగాని యీతఁడు బయిటికిరాఁడుగదా ! అమ్మా ! దేవయాని నేనున్న నితఁ డుండఁడు. ఇతఁ డుండవలెనన్న నేను నీకు దక్కను. ఏమందు వన, దేవయాని, తండ్రీ ! ఈ రెండువిధములలో నేదైన నాకు దుఃఖము తప్పదు. ఏమిచేయుదు నని విలపించెను. అంత శుక్రుఁడు "ఓయీ ! బృహస్పతి కుమార ! నిజముగా నీవంద గాఁడవు. నీ సౌందర్యమిప్పుడు సార్థకము. దేవయానికి నీయెడ నింతవలపు గల్గినది. నీవు కచుఁడనుపేర నింద్రుఁడవే కాకు న్నచో నా మృతసంజీవనీవిద్యను బడయుము. నాయుద రముంజొచ్చినవాడు బ్రాహ్మణుఁడు గాకున్న నింకొకఁ డివ్వ లకు రాఁజాలఁడు. కాన యీ విద్యను బడయుము. నాకు బుత్రుడవైనా కడుపుచించుకొని వెలికిరమ్ము. పిమ్మట న న్నీ విద్యాప్రభావముచే బ్రతికింపుము. గురుకృపచే గడించికొన్న యీవిద్యను మఱల యెవ్వరికివ్వవలయునా యని యెదురు చూచితిని. నీవు లభించితివి." అన, కచుం డావిద్య నాతని వలన గ్రహించి, వాని గర్భమునుండి వెలువడి, పూర్ణిమయం దొక హిమవత్పర్వత శృంగమ్ముచాటునుండి వెలువడివచ్చు చంద్రబింబమ్ము నా వెలింగె. అవ్వల నాకచుఁడు గుప్పగూలిన వేదరాశియగు గురువర్యుని తన విద్యాప్రభావముచే నుజ్జీవింపఁ జేసిప్రణమిల్లి, చేతులు మొగిచి "గనులకెల్లగనివైు,

వర[ప్రదుఁడై, యర్చనీయుఁడై,హిమవన్నగంబువలె వెలుంగు గురువుగు నాదరింపనివాం[డు నిలువ నీడగానక, కడకు పాపలోకములం గూలుదురు"అనిపలికెను. అటమీఁదశుక్రుఁడు సురాపానదోషముచే చైతన్యము దప్పి ఘోరమైన చిత్త [భ్రంశము పొందితి నని గమనించి, తన యొడలు తానెఱుం గక కచుని [దావిన విధం బరసి, కుపితుఁడై లేచి, వి[ప్రులకు హితవుచేయవలెనని యెంచి, "ఎవ్వండేని మూర్ఖుఁడైయుండక కల్లు[దావెనేని యీనాఁడు మొదలు ధర్మచ్యుతుఁడై [బహ్మ హత్యాపాపియై యిహమందును పరమందును.గర్హితుండగును. [బ్రాహ్మణధర్మమునకు నే నీహద్దును నిర్ణయించుచున్నాను. [బ్రాహ్మణులు, గురుభక్తులు, దేవతలు, దానవులు నీ మాట వినుండు" అని పలికి, [ప్రభావసంపన్నుఁడగు శుక్రుఁడు, తపో నిధులకు నిధియగు నయ్యసుర గురుండు, నిగూఢ మగు నాలో చనచేసి పాపమునకొడిగట్టిన దానవులం జూచి యిట్లనియె. ఓరీ! మూర్ఖులారా! ఇప్పుడు మీకు చెప్పుచున్నాను వినుఁడు. వీఁడు కచుఁడు. నా సన్నిధి నివసించి, యిన్నాళ్లు పరిచర్య యొనర్చి, నా వలన ననల్పప్రభావమగు నీ మృతసంజీవనీ విద్యవడసి బ్రాహ్మణుఁడై బ్రహ్మవిద్యాసంపన్నుఁడై నాయంత వాఁడైనాఁడు" అట్లుపై కచుఁడు వేయేండ్లు గురుసన్నిధి నివ సించి గురుననుమతి వడసి దేవలోకమునకుఁ జనవలయునని యనుకొనెను.

వ్రతసమాప్తి చేసికొని, గురుననుజ్ఞవడసి యమరలోక మునకుఁ బోనుత్సహించు సురగురుకుమారు సుకుమారుం గని దేవయాని, "అంగిరసుని మనుమఁడవు. బృహస్పతి కనుంగు

బిడ్డవు. ఉత్తమ వంశము, ఉత్తమ ప్రవర్తన కలవాడవు. విద్యాప్రభావము, తపఃప్రభావముచే నెంతయు రాణించుచున్నావు. ఇంద్రియ నిగ్రహముకూడ కలిగియున్నావు. నా తండ్రి యాంగిరసుఁడు ఋషి, యఖండ కీర్తి సంపన్నుఁడు, నా కెంత మాన్యుఁడో, మీ తండ్రి బృహస్పతి నాకంత మాన్యుఁడు, మఱిమఱి పూజ్యుఁడు ఇదంతయుం దెలిసి నేనిపుడు పలుకు పలుకుల గ్రహింపుము. నీవు వ్రతస్థుడవై, నియమములోనున్నతఱి నేను నీయెడ నెట్లు వర్తించితినో యెఱుంగుదువు. విద్యలు పూర్తిచేసికొనిన నీవు నీయెడ భక్తురాలనైయున్న నన్ను విడిచిపోఁదగవు మంత్రపురస్సరముగా నన్ను బాణిగ్రహింపుము'' అని కోరెను. కచుఁడిట్లనియె. దేవయానీ ! మీ తండ్రి నా కెట్లు పూజనీయుఁడు మాననీయుఁడో నీవును నట్లు నాకు పూజ్యురాలవు, శుక్రుని ప్రాణసుతవు. గురుపుత్రి వగుటచే నీవు నాకు ధర్మమున ననుసరించి మాన్యవు. కాన నీవు నన్ను గామింపఁ దగదు. దేవయాని విని వెండియు నిట్లనియె.

*పలుమారులు నీ వసురులచేఁ జంపఁబడినపుడు నీయందు నే నెట్టి ప్రీతిఁ జూపితినో నీవే జ్ఞాపకము చేసికొనుము. స్నేహమునందును, అనురాగమునందును నీయెడ నేనుజూపిన యత్యుత్తమభక్తిని యెఱింగియు, ధర్మజ్ఞుఁడవైయుండి నీయెడల సక్తురాలయియుండి యెట్టి యుపరాధము చేయని నన్ను విసువ

---

* గురుపుత్రస్య పుత్రో వై నతు త్వమసి మే పితుః
తస్మాన్మాన్యశ్చ పూజ్యశ్చ మమాపిత్వం ద్విజోత్తమ
మూలము. అధ్యా 27 శ్లో 9

భావము అర్థముకాలేదు.

న్యాయముకాదు. నావిని కచుండు, "కూడని పనియందు
నన్ను నియోగించుచున్నావు భామినీ! నాయెడ ననుగ్రహము
చూపుము. గురుపుత్రికవైన గౌరవార్హవగు నీవు శుక్రుని
గర్భమున నున్నట్లే నేను నాతని కడుపున వసించి పునర్జన్మ
మెత్తితిని! నీవు నాకు ధర్మము ననుసరించి చెల్లె లగుదువు.
సుఖముగా నున్నాను. నీయెడఁ గోపము నాకు లేదు. నిన్ను
సెల వడుగుచున్నాను. పోయివచ్చెదను. నాదారి శుభంబగు
గాక! ధర్మమునకు విరోధముగాని తెఱంగున నన్ను జ్ఞాపక
ముంజేసికొనుచుండుము. జాగరూకవై నిత్యము నాగురు నారా
ధింపుము" అని బ్రతిమాలెను. దేవయాని, "నీవు దైత్యులచేఁ
జంపఁబడినపుడు నా వల్లభుఁడ వని తలంచి రక్షించితిని. ధర్మ
కామార్థపరురాలనగు నన్ను గాదంటివి గావున, నీవు మాతండ్రి
కడ గ్రహించిన యీ విద్య ఫలింపదు" అనెను, కచుఁడు,
"గురుపుత్రివని నిన్ను గాదంటినిగాని నీయెడ దోషముండుటచే
గాదు. గురువగు శుక్రాచార్యులచే నభ్యనుజ్ఞఁగొనియున్నాను.
నీ యిచ్చవచ్చినట్లు శపింపుము. ఋషిప్రోక్తమగు ధర్మము
ననుసరించి పల్కితిని. నేను శపింపవలయువాఁడనుగాను.
కల్యాణీ! కామపరవయి యీ కార్యమునకు దిగితివి. కాన నీ
కామము సిద్ధింపదు. ఋషిపుత్రుండెవ్వఁడును నిన్ను జేపట్టఁడు.
నీ మాటవలన నాకు విద్యయు ఫలింపదు, కాని నే నుపదేశిం
చినవాని కిది ఫలించితీరును. పోనిమ్మా" అని దేవయానిం
బలికి కచుఁడు దేవలోకమున కేగెను. ఇంద్రాదిదేవత లాతని
రాక తెలిసి బృహస్పతిని సత్కరించి కచునకు స్వాగత మొసం
గిరి. పెక్కురీతులం గొనియాడిరి.

కచుం డట్లు విద్యాసంపన్నుండై వచ్చినతరువాత నింద్రుడు రాక్షసులపై దండయాత్రసాగించుటకు సర్వసన్నాహములు చేయుచుండెను. ఒకనాడు చైత్రరథమునందు స్త్రీలందరు జలక్రీడ లాడుచుండగా, వారి వలువలన్నియు నింద్రుడు వాయురూపుఁడై కలిపివైచెను. నీరు వెడలివచ్చి వారిలో వృషపర్వునికూతురు శర్మిష్ఠ దేవయానిచీర గట్టుకొనెను. అందులకు దేవయాని కినిసి, గర్వితయై "ఓసే! రాక్షసీ! నాకు శిష్యురాలవై యుండి నా వస్త్రమేల కట్టుకొంటివే. ఆచారదూరవగు నీకు శ్రేయస్సు కలుగ"దనెను. శర్మిష్ఠ విని, నీ తండ్రి నా తండ్రిని నిలుఁబడియున్నను, కూరుచున్నను పరుండినను వెంబడించి పొగడుచుండునే. క్రింద నిలువఁబడి వినయముతో మఱిమఱి యడిగి తెలిసికొనునే. నీవు యాచకుని కూతురవు. నే నో దాతబిడ్డను. నీవు స్తోత్రపాఠకుని కుమార్తెవు. నేను స్తోత్రపాత్రుని కూతురను. నీ కాయుధములు లేవు. నే నాయుధములుగలదానను. ఓసీ! భిక్షుకీ! నామీఁదఁ గోపపడెదవేమే! నీతో సరిగ తగవాడు వానిం గాంచెదవుగాక! నేను నిన్ను లెక్కచేయను. అని శర్మిష్ఠ తెల్లబోయి చూచుచు నాచీరపై ముచ్చటబడియున్న దేవయాని బట్టుకొని యొక నూతిలోఁ బడవైచి తన పురమ్మున కరిగెను. కోపవేగమున నొడలుమఱచి, శర్మిష్ఠ దేవయాని చచ్చిన దనుకొని తిరిగి చూడనైనచూడక లేచిపోయెను. అవ్వేళ నహుషకుమారుఁడగు యయాతి, వేటాడి యలసి దప్పికగొని యానూతికడకు వచ్చెను. అట్లువచ్చి యా పాడు నూతిలో నీరుగానక యం దగ్నిశిఖవలె వెలుంగు నక్కన్యకం

గాంచెను. చూచిచూడగానే, యా దివ్యాంగనను మధురాతి మధురములగు పలుకల ననునయించి, సుముఖీ! ఎవ్వతెవీవు యౌవనమందున్నావు. నీకిట్టి దశరాగతంబేమి? ఎవరికూతు రవు. ఈపాడునూతిలో నేలపడితివి? అని యడిగిన దేవయాని తన కథ సర్వము వినిచి యిదిగో నా కుడిబాహువు చాచితిని, చేఁగొని యుద్ధరింపుమనియె. అతఁ డామె బ్రాహ్మణకన్యంగాఁ దెలిసి కుడిచేయిచాచి, యా కూప... వెలువడందిగిచి, యామె కడ సెలవుపుచ్చుకొని స్వపురంబునకుఁ జనియె దేవయాని గడచిన వృత్తాంతమంతయుఁ దన తండ్రియగు శుక్రాచార్యులకు నివేదించెను, శుక్రుఁడు క్రోధమూర్తియై శర్మిష్ఠచేసిన యా కార్యమంతయు విని అమ్మా! నీవు స్తోత్ర పాఠకుని బిడ్డవుకావు. స్తుతిపాత్రుని దుహితవు. నహుషకుమారుఁడు, వృషపర్వుండును నా యీశ్వరబలమును తెలిసినవాఁడే యని యోదార్చెను,

మఱియు శుక్రుండు దేవయానితో నిట్లనియె. దేవయాని! ఎవ్వఁడు పరుల దూషణములను సైరించునో వాఁడు సర్వమును జయింపఁగలఁడు. ఎవఁడు ద్రిక్తమైన కోపమును గుఱ్ఱము నట్లు లొంగదీసికొనఁగలఁడో వాఁడే సరియైన 'శాంతు' అని చెప్పఁబడును ఎవఁడు క్రోధము నక్రోధముచే శమింపఁ జేయునో వాఁడు సర్వమును జయించినవాఁడే. ఎవఁడు పెంపొం దుచున్నకోపము నోరిమిచే పాము కుబుసమును విడిచినట్లు విడుచునో యతఁడే పురుషుఁ డనుట కర్హుఁడు. ఎవఁడు ధర్మ భావనచేసి, మిక్కిలి యోరిమిగలిగి యుండునో, యుడుకుఁగల వానితోఁ బాటుడుకుమోతుకాకుండునో యతఁ డర్థమను

పురుషార్థమును సంపాదింపఁగలవాఁడు. నూరుసంవత్సరములు ప్రతిమాసమశ్వమేధము చేసినవానికెంత సుకృతములభించునో యంతకంటెను క్రోధములేనివాఁడు మిక్కిలి సుకృతవంతుఁడు. మగపిల్లలు నాడపిల్లలు బుద్ధి లేక తగవులాడుకొన్నట్లు ప్రాజ్ఞులు చీటికిమాటికిఁ దగవులాడుకొనుట తగదు. అదివిని దేవయాని యిట్లనియె. తండ్రీ! నేను జిన్నపిల్లనైనను గార్యాకార్యముల నెఱుంగుదును. కోపమువచ్చినప్పుడు, అతివాదమునందును, గార్యములయొక్క బలాబలము లర్థముచేసికొన్నదాననే. భావి శ్రేయస్సుకోరినవారు శిష్యులైయుండి, యశిష్యులవలె నవిధేయుఁడై వర్తించిన పుడాతప్పు సహింపఁదగినదికాదు. దుర్వర్తనులతోఁ గలిసిమెలిసియుండుటకు నా మన సొప్పదు. ఉత్తమ ప్రవర్తనము, ఉత్తమవంశము లేని దుర్బుద్ధులతోఁగలిసి బుద్ధిమంతుఁడు చరింపఁడు. అగ్ని యరణిం దహించినట్లు, వృషపర్వుని కూతురు శర్మిష్ఠ యాడిన ఘోరమైన మాటలు నా హృదయమును దహించుచున్నవి. ప్రజ్వలితమైన శత్రు వైభవముమీఁద నాధారపడి, యెవఁడేని, వన్నెయువాసియుండక్క జీవించునేని యంతకంటెఁ గష్ట మింకొకటి యుండదు. ఇట్లామె పలికిన శుక్రుఁడు కుపితుఁడై వృషపర్వునికడకేగి యిట్లనియె. అధర్మము వెంటనే గోవువలె ఫలింపదు. పలుమారు లావృత్తమై మూలముతోఁగూడ పెల్లగించును. తాను, కుమారులు, మనుమలు మొదలగువారు చేయు పాపము దెలిసికొన కూరకున్నవాఁడు ధర్మార్థకామములకు దూరుఁడగును. గురుఁడనగు నేను భక్షించిన నా శిష్యుఁడు కచుఁడెట్లు నా మరణమునకుఁ గారణమయ్యెనో, తలిదండ్రులు

తమ బిడ్డలు చేసిన పాపమును దిగమ్రింగి యూరకొన్నచో నది వారి నాశనమునకుఁ గారణమగును. నాయింటనుండి నాకు శుశ్రూష చేయు కచునిజంపి, నా కుమార్తెను జంపించినంతగా నా కపచారము తలపెట్టితివి. కాన నీ దొంగతన మిపుడు గ్రహించితిని. నిన్నిపుడే వదలిపెట్టుచున్నాను. నీకూతురు చేసిన తప్పు నుపేక్షించితివి. అనిన విని వృషపర్వుండు "భార్గవా! మీ యెడ దోసము లేదు. మీ రనృత మాడరని యెఱుంగుదును. సత్యధర్మములకు నీ వాధారభూతుఁడవు నన్ను వదలి నీవేగి తివేని యిప్పుడే సముద్రములో దిగెదను" అన, శుక్రాచార్యుడు; సముద్రమునం బడుదువు గాక! లేక ఓ రాక్షసులారా! దిక్కులవెంట పారిపొండు! నా ప్రియకుమారికకు జరిగిన యీ పరాభవము నేను సహింపను. మీ యోగక్షేమముల కోరినవాఁడను. కాన నా కుమార్తెను దేవయాని ననుగ్రహింపఁజేసికొనుఁడు. నావిని వృషపర్వుండు, శుక్రాచార్యా! రాక్షసప్రభువుల సర్వైశ్వర్యములకు నీశ్వరుఁడవు నీవే యన, నట్లైన మా దేవయానికి విన్నవించికొని యామెను బ్రసన్నురాలిం గావించుకొనుఁడని యాదేశించె. "వృషపర్వుండు దేవయానికడ కేగి యనునయించినంత నామె, వేయిమంది కన్యకలతో శర్మిష్ఠ నాకు దాసియై యుపచరింపవలయును. అత్త వారింటికి నే నేగినపుడుకూడ నన్నామె వెంబడించి రావలయును" అని తెలిపెను. వృషపర్వుం డంగీకరించి దాసిని రావించి దేవయాని కర్పించెను. శర్మిష్ఠయు తన తండ్రి పంపున శ్రేయస్సునకు భంగము కలుగునేమో యను భయముతో, దేవయానికి సేవచేయుట కంగీకరించి, వెంటనే యామె

వెంట బయలుదేరెను. దేవయానియు నేను స్తోత్రపాఠకుని కూతురను, నా తండ్రి యాచకుఁడు. నీవు స్తుతిపాత్రుని బిడ్డవు. నీ తండ్రి దాత. రాజాధిరాజు కదా! నీవు నాకెట్లు దాసి వయ్యెదవే ? యని యెత్తిపొడిచిన నది సైరించి, యేమన్న నందువుగాక ! నాజ్ఞాతులకు సుఖముకాలయునని నీకు నేను బరిచర్యఁ జేసెదను దేవయానీ! అంగీకరింపుమని తొంటి యాగ్రహముదక్కి వేఁడుకొనెను. దేవయాని సంచితసించి తండ్రితోఁ దాను జాల సంతసించితిననియు, నతని విజ్ఞానము విద్యాబలమును నమోఘమనియుం గొనియాడి స్వగృహమ్ము నకుం జనియె.

అంతటఁ గొంతకాలమునకు దేవయాని వేయిమంది పరిచారికలతో తన్నుసేవింప వనవిహారంబు వెడలి, ఫలంబులు భక్షించుచు, తేనెలానుచు, పువ్వులంగోయుచు, విలసించుచున్న తఱి నహుషకుమారుఁ డగు యయాతి వేటకై యేగుదెంచెను. దివ్యభూషణములం దాల్చి దేవకన్యకయట్లుండి దేవయాని శర్మిష్ఠపాదము లొత్తుచుండఁ జూచి మీ యిద్దరి పేరేమని యడిగెను. దేవయాని సర్వముం దెలిపి తనకు శర్మిష్ఠ పరిచర్యచేయు కారణము విశదపఱచెను. యయాతి బ్రహ్మచర్యముచేసి వేదము సాంగముగా విని గ్రహించితిని నేను రాజకుమారుఁడను. రాజును. వేటకై వచ్చి దప్పికగొని నీరాసించి వచ్చితిననియె. దేవయాని వేయిమంది పరిచారికలతో, శర్మిష్ఠతో నీ యధీనురాలయ్యెదను. నీకు శుభంబగుగాక. నన్ను బాణిగ్రహింపు మనియె. యయాతి, బాలా ! మీరు బ్రాహ్మణులు. నేను క్షత్రియుఁడను. కాన నిన్ను

వివాహము చేసికొన నస్వాహసముగాను అనిన, దేవయాని క్షాత్రము బ్రహ్మసంపన్నము, బ్రహ్మాశ్రయము, వేద సంపన్నము, వేదము నాశ్రయించినది యన్నమాట) నీవు ఋషివి. ఋషికుమారుడవు" అన యయాతి, ఒకే శరీరమునఁ బుట్టియు నాల్గువర్ణములు నాలుగు విధములయిన ధర్మములు, నాలుగు విధములయిన యాచారములు గలవి. అందు బ్రాహ్మణుఁ డుత్తముఁడు అనెను. దేవయాని, నహుషాత్మజా ! ఇంతకు మున్ను నాచేయి పట్టికొన్న మగవాఁడు లేఁడు. నీవే మున్ను పట్టుకొంటివి. కాన నిన్నే నేను వరించితిని. మానవతినగు నన్నింక నే పురుషుఁడు స్పృశింపఁగలఁడు ? అన యయాతి, తెలిసికొన నేర్చునేని, బ్రాహ్మణుఁడు కుపితుఁడైనచో, విష జ్వాలలం గక్కు క్రూరసర్పముకంటెఁ గ్రూరుఁడగునన, దేవయాని యదెట్లని ప్రశ్నించిన సర్ప మొక్కనినే కఱువఁ గలదు. శస్త్ర మొక్కనినే చంపఁగలదు. కాని బ్రాహ్మణుఁడు కోపించెనేని, రాష్ట్రములతో పురములతోఁగూడ సమూలము దహింపఁగల్గును. నీతండ్రి దుర్ధర్షుఁడు. అతఁ డీయకున్న నిన్ను నేను వివాహ మాడఁజాల ననెను. దేవయాని, చెలికత్తెచేఁ దండ్రికిఁ గబురుచేసిన, నతఁడు దర్శన మొసంగెను. రాజు వందన మొనర్చి కృతాంజలియై నిలువఁబడియుండెను. శుక్రుఁడత నితో మృదుమధురముగా నిట్లనియె. యయాతీ ! నా కుమారిక నిన్ను వరించెఁగదా! నేనును నీ కీమెనిచ్చెదను. ఈవర్ణసాంకర్య ముచేఁబాపముపొందెదనని భయపడెదవేని నీకాపాపము లేకుండ నేను జేసెదను. ఈమె నుద్వాహము కమ్ము. అనల్పమైన ప్రీతి

గలుగును. ఇదే శర్మిష్ఠ వృషపర్వునికూతురు. దీనింగూడ నీవు గైకొని పూజింపుము. కాని యీమెతో నీవు సంగమింపకుము. అని శాసించిన యయాతి శుక్రునికిఁ బ్రదక్షిణ మాచరించి యనుజ్ఞ వడసి స్వపురమ్మున కరిగెను.

యయాతి దేవయాని నంతఃపురమునం దుంచి యామె యనుమతితో శర్మిష్ఠనశోకవనమున నొక్క సౌధమునఁ బ్రవేశింపఁ జేసెను. అవ్వల పెక్కు సంవత్సరములు దేవయానితోఁ గ్రీడించి యానందము నందెను. దేవయాని కొక కుమారుఁడు గూడ కలిగెను. ఇట్లు వేయి సంవత్సరములు గడచిన తరువాత నెలప్రాయమున నున్న శర్మిష్ఠ, ఋతుకాల మరుగుదెంచిన తమకించి, అక్కటా! ఋతుకాలమైనది. నాజన్మము వ్యర్థ మయ్యెఁగదా! ఏమిచేయుదును? ఏమిసుఖమందితిని! దేవయాని పురుడుకూడ పోసికొన్నదే. అది రాజు నడిగినట్లే నేనును బుత్రఫలము నిమ్మని యర్థించెదను. అని నిశ్చయించి, శర్మిష్ఠ ధర్మజ్ఞురాలు కావున, ధర్మపరుఁడైన యా రాజు దర్శనము లభించునా? వాంఛ తుదముట్టునా? యని యెదురు సూచుచు నుండె. ఒకనాడు తలవని తలంపుగా యయాతి యశోకవన మధ్యమున విహరించు శర్మిష్ఠ జగన్మోహనమగు నాకారముం గని యాశ్చర్యపడెను. ఆమెయు నతని కెదురేగి, దోసిలొగ్గి రాజా! సోముఁడుగాని, చంద్రుఁడుగాని, వాయువుగాని, యముఁడుగాని, వరుణుఁడుగాని నీ యింటనున్న యబలను జూడఁ గలఁడా! రూపముచే, పుట్టుకచే, నడవడిచే నా యోగ్యత నీ వెఱుంగనిదికాదు. నాతోఁగూడి విహరింపు

మని యర్థించెద నను గ్రహింపుమనియె. బాలిక ! నీ యోగ్యత నే నెఱుంగుదును. నూదిమొనయంతైన నీవు ధర్మము తప్పినదానవుగావు. శుక్రుఁడు మున్నె శర్మిష్ఠతో సమాగమముచేయరాదని శాసించినాఁడు" అని పలికిన శర్మిష్ఠ రాజా ! స్త్రీలయెడలను, వివాహములందును, ప్రాణము విత్తము, మానము సమూలము నశించునప్పుడు నీ వైదు సమయములందు నాడినమాట తప్పినను దోసంబు గలుగదు. సాక్ష్యమడిగిన తఱి నసత్యముమాడిన వారు దోషులగుదురు. ఒక్క ప్రయోజనము గలుగుతఱి నన్‌ృతమాడుటవలన దోషము కలుగును, (ఇచట బహుప్రయోజనములు గలవన్నమాట.) అన, యయాతి సర్వభూతములకు రాజు ప్రమాణభూతుఁడు, అతఁడు మాటదప్పెనేని నశించును. బహుప్రయోజనము లున్నను గూడ యసత్యమాడుటకు నా కిష్టములే దనెను. శర్మిష్ఠ "రాజా ! తన భర్తయు సఖురాలిభర్తయు నొక్క వరుసవారందురు. నా చెలికత్తెకు నీవు పతివిగావున నాకును బతివి కాదగుదువు" అన యయాతి, అడిగినవానికి లేదనక యిచ్చుట నావ్రతము. నీవో నాతోడిపొందు యాచించు చుంటివి. ఏమిచేయుదును ? తెల్పుమన, శర్మిష్ఠ నన్నధర్మము నుండి కాపాడి, ధర్మమును నిర్వహింపుము. నీవలనసంతానము వడసి యీ లోకమున ధర్మము నాచరింతును. భార్య, సేవకుఁడు, కుమారుఁడు ననువా[illegible] ముగ్గురు నిర్ధనులు. యజమాని యెవరివశమగునో వారును వారి వశమగుదురు. కాన దేవయానికి వశ్యురాలనైన నేను నీకు వశ్యురాలనైనట్లే;

ఆమెతోఁబాటు నేనును నీకు భరింపఁదగినదానను. అనిన విని రాజు శర్మిష్ఠ పలికిన పలుకులు నిజమని యంగీకరించి యామెను బూజించి ధర్మమును నిశ్చయించెను. అవ్వల నొండొరులు కలిసి చరించిరి. వార్షపర్వమున (శర్మిష్ఠ) గర్భవతియై దేవకుమారునివంటి తేజస్వియగు కుమారునిం గనెను.

శర్మిష్ఠ కుమారిం గనెనని దేవయాని విని, యంగనా! కామపరతంత్రవై యేల యిట్టిపాపమునఁ గొడిగట్టితివే? యని యడిగెను. శర్మిష్ఠ వేద విద్యాసంపన్నుఁడు మహానుభావుఁడగు నొక్క ఋషి వచ్చిన నేను ధర్మబద్ధమైన కామమును యాచించితిని. నేను న్యాయముదప్పి కామచారిణి నైనదానం గాను. ఈ బాలకుఁడు నాకును ఋషికిని జనించినవాఁడు. నిజము చెప్పుచున్నాను. శర్మిష్ఠా! ఇది యిట్లగునేని నాకు నీమీఁద కోపము లేదు. బ్రాహ్మణశ్రేష్ఠునివలన నీకు సంతానలాభమయ్యెనేని మంచిదే. కాని యాశోభనము నిజమగునేని యా విప్రుని కులగోత్రనామము లెవ్వియో వినవలయునని కుతూహలపడుచున్నాను. చెప్పవే? యని దేవయాని యడిగిన నోజస్సుచేతను, దేజస్సుచేతను సూర్యునివలె వెలుంగుచున్న యమ్మునిం జూచినతోడనే యపన్నియు నడుగుటకు నాకు శక్తి చాలదయ్యెను. ఇట్లాసుందరు లిర్వురును విస్రబ్ధముగా దెలియనాడుకొని, యొకరింజూచి యొకరు నవ్వికొనిరి. అవ్వల శర్మిష్ఠ, యా రాజర్షివలన ద్రుహ్యుఁడు, అనువు, పూరువు నను ముగ్వురు కుమారులం గనెను. ఒకనాడు దేవయాని యయాతితో హరితవనమునకు వెళ్లెను. అందు దేవ

కుమారు లట్లాడుకొనుచు, చనవుగలిగి వర్తించు కుమారులం గని యాశ్చర్యపడి, యాయాతితో నృపాగ్రణీ! ఈ పిల్ల లెవరు? సురకుమారులట్లు మోహనులై యున్నారు. వర్చస్సు చూచినరూపము చూచినను నిన్ను బోలియున్నాడు. ఇట్లు రాజును బ్రశ్నించుచునే యా బాలకులంగని, నాయనలార! మీ పేరేమి? గోత్రమేమి? మీ తండ్రి బ్రాహ్మణుడగునా సత్యము తెలుపుడు. వినవలయునని యెంతో కుతూహల పడుచున్నాను" అనెను. వారు చూపుడు వ్రేలిచే రాజును జూపించుచు, తమ తల్లి శర్మిష్ఠయని పలికిరి. ఇట్లు పలుకుచు వారందరు యయాతి దగ్గరకు జేరిరి. దేవయాని దగ్గరనున్నదని రా జాబాలకులను లాలింప కూరకుండెను. ఆ బిడ్డ లేడ్చుచు శర్మిష్ఠదరి కేగిరి. రాజునెడ వారుచూపిన ప్రణయమును గని, యందలి యథార్థ మవగతము చేసికొని దేవయాని శర్మిష్ఠతో నా యధీనమందుండి, నా క ప్రియమైన పని యొనర్చితివే నీ వెనుకటి యాసురస్వభావము పోలేదు. భయములేదా? అని పలికెను. శర్మిష్ఠ ఋషు లేది న్యాయమని పలికి రట్లే నేను వర్తించితిని. న్యాయమునుబట్టి ధర్మమునుబట్టి ప్రవర్తించిన దానం గావున నేను భయపడను. నీ వెప్పుడు రాజును వరించితివో యప్పుడే నేనును వరించితిని. సఖురాలి భర్త తనకు భర్త కాదగునని ధర్మము తెలుపుచున్నది. నీవు బ్రాహ్మణివి, జ్యేష్ఠవు, శ్రేష్ఠురాలవు. కాన నాకు బూజ్యురాలవు. నీవల్లనే యీ రాజర్షి నాకును బూజ్యతరుండైనాడు. ఆ సంగతి నీ వెఱుంగవా? అనెను. దేవయాని విని, రాజా! ఇక నే

నిటనుండను. నాకప్రియ మాచరించితివి. అని కన్నీరు పెట్టుచుండ్వరతో శుక్రునికడ కరుగుచున్న దేవయానింగని రాజు, తొట్రుపడుచు, బ్రతిమాలుచు నామెను వెంబడించెను. క్రోధారుణితలోచన యగు నమ్రానలోచన యశ్రులోచనుండగు రాజుతో నించుకయు మాటలాడకయే పోయి యచిరకాలమున శుక్రునిం జేరి నమస్కరించి యెదుట నిలిచెను. యయాతియు నా భార్గవునకు వందనమొనర్చి పూజించెను. దేవయాని "తండ్రీ! అధర్మమే ధర్మమును జయించినది. క్రిందు మీఁదై మీఁదు క్రిందైనది. వృషపర్వునికూతురు శర్మిష్ఠయను దుష్టురాలోకతె యున్నదికదా! దానియందీ రాజు ముగ్గురుకుమారులం గాంచినాఁడు. దౌర్భాగ్యురాల నగు నాకిద్దరు కొడుకులు పుట్టిరి. ఇదిగో చెప్పుచున్నాను. ఈ రాజు ధర్మజ్ఞుఁడని విఖ్యాతికెక్కినవాఁడు, కాని మర్యాద దాటినాఁడు." అని పలికెను. శుక్రుడు విని, మహారాజా! నీవు ధర్మము నెఱింగియు నీకప్రియమైన యధర్మము నాచరించితివి. కాన నిన్ను ద్వరలో ముదిమి యావరింపనున్నది. దానిం గెలువఁజాలవు. పొమ్మనెను. యయాతి, ఋతుకాలమున కామ మభ్యర్థించిన యంగనను గాదని తోసిపుచ్చిన పురుషుఁడు భ్రూణహత్యాపాపము నందునని బ్రహ్మవాదులు పల్కుదురు గదా! ఋతుమతి రహస్యమందు సంగమమర్థించిన నాకోరిక తీర్చకున్న నధర్మమని పండితులందరు చెప్పుదురు. ఇట్టివెన్నో కారణముల నరసి యధర్మమగునని బెదరి శర్మిష్ఠను గలిసితిని. అని ప్రత్యుత్తర మిచ్చెను. శుక్రుఁడు, రాజా! నీవు నా యధీనుఁడవు. మిథ్యా

చోర మొనర్చుట దొంగతన మగును. నిన్ను క్షమింపవీలుగా దని యాగ్రహించి పలికెను. వెంటనే యయాతిని ముదిమి యావరించెను. యయాతి బ్రాహ్మణోత్తమ! దేవయానితోఁ గ్రీడించుతఱి నాకీ యౌవనము చాలదని యనిపించుచున్నది. నా యెడఁ బ్రసన్నుఁడవై యింతలో నీ జరాభారము నాకుఁ గలుగ నీకుమని యర్థించెను. శుక్రుఁడు వెంటనే ప్రసన్నుఁడై, నృపతీ! నామాట తిరుగదు. కాని కావలెనన్న నీ ముదిమి నింకొకనికి సంక్రమింపఁ జేసికొను మనియె. యయాతి భృగూద్వహా! నా కుమారులలో నెవఁడు నాకుఁ దన యౌవనమిచ్చునో వాఁడు రాజ్యమును, పుణ్యమును, కీర్తిని గాంచున ట్లనుగ్రహింపు మనియె. శుక్రుఁడట్లేయగుఁగాక! నన్ను ధ్యానించుచు నీవు వర్తింతువేని నీకుఁ బాపము కలుగదనెను. నీకు ముదిమి నొసంగిన నీ కుమారుఁడును రాజగును. ఆయుష్మంతుఁడగును. కీర్తివంతుఁ డగును. బహుసంతానవంతుఁడగు ననెను.

యయాతి శాపవశమున ముసలితన మొంది, జ్యేష్ఠ కుమారుఁడు నుత్తముఁడు నగు యదువుం గని, యౌవనము నెడఁ దృప్తి కలుగలేదు. కాన నీ యౌవనము నాకిత్తువా? యనెను. యదువు నెరసిన గడ్డముతో, నవయవములన్నియు శిథిలములు కాగా, ముడుతలుపడిన మేనితో, నీరసించి, యేవగింపుకొలుపు నాకారముతో నందరిచే నవమానింపఁ బడుట నా కిష్టము లేదు. నాకంటెఁ బ్రియుతములు పెక్కుమంది కుమారులు నీకుఁ గలరుకదా! వారి నడుగుమనియె. అంతట యయాతి, నా హృదయముచుండి జనించితివి, అయినను

నీ వయస్సు నా కిచ్చుట కిష్టపడవైతివి. కాన నీ సంతానము మేనమామల సంబంధమైన పాపముచే దుష్టులగుదురు గాక! యనిపలికె. తుర్వసుంగని, వేయియేండ్లు పూర్తికాగానే నీ యౌవనము నీ కిచ్చివేయఁగలను నీవైన నంగీకరింపుమనియె. కామభోగములను,బలరూపములనుఁ, బుద్ధిమానములనునశింపఁ జేయు వృద్ధత్వము నా కక్కఱలేదని తుర్వసుండనియె. యయాతి విని ఓరీ! నీకు సంతానము లేకపోవుననియె. నీవు ప్రతిలోమజాతులకు, మాంసాహారులకు, సంకీర్ణులకు, దొంగలకు రాజు వయ్యెదవని శపించెను. గురుభార్యాసంగమముచేసి పశుపక్ష్యాది జన్మములనంది, పశుస్వభావులయి యున్న మ్లేచ్ఛులలో జనింతు వనియె. ఇట్లు పలికి తుదకు శర్మిష్ఠ జ్యేష్ఠ కుమారుఁడగు ద్రుహ్యునింగని యౌవన మడిగెను. ముదిమి నొందినవాఁడు, రాజ్యమును, గజాశ్వరథ వైభవమును, సుందరాంగనలను బొందజాలఁడు. రాగము నశించిపోవును. కాన నాకు జర వలదనెను. యయాతి నీ కోరిక సిద్ధింపదని, పడవలలోఁ దిరుగుచు, తెప్పలమీఁద నీదుచు రాజ్యభోగివను పేరొందక, నీ వంశముతోఁగూడ నామరూపములు లేక పోయెదవనియె. అవ్వల ననువను కుమారు నడిగిన నతఁడును, ముసలివాఁడు పసిపిల్లవానివలెనయి, యశుచియై, యెట్లో కూడు కుడుచుచు, నగ్నిహోత్రాదులు సేయనేరక దీనుఁడగును గాన నా కది వలదనియె. యయాతి వానిగని నీవు వలదన్న ముదిమివలని దోషములన్నియు నిప్పుడే కాంతువు. నీ సంతానము యౌవనమునం దుండగానే నశింతురు. అగ్నులు

జెడి నీవును నశింతువనియె. అవ్వేళ పూరునింగని, యందరి కంటె నుత్తముఁడవు, నాకుఁ బ్రియతముఁడవు కాన నీవు నా కోర్కెను జెల్లింపుమనెను. వెంటనే పూరు విట్లనియె. తండ్రీ! నీవు మహారాజవు. నీయాన దలదాల్చి తప్పక నీ ముదిమిం దీసికొందును. నా ప్రాయము నీ కిప్పుడే యిచ్చెద ననియె.

అంతట యయాతి మహావ్రతమైన శుక్రాచార్యులను స్మరించి, మహాత్ముఁడైన తన పుత్రునియందు తన ముదిమిని సంక్రమింపఁ జేసెను. పూరుని ప్రాయమునొంది వివిధ భోగ ములను యథేచ్ఛగా ననుభవించెను. కాలానుగుణముగ నుత్సా హానుగుణమున నిచ్చవచ్చినట్లు, ధర్మవ్యతిక్రమము లేకుండ సర్వసుఖముల ననుభవించెను. దేవతలను యజ్ఞములచేతను, శ్రాద్ధములచేఁ బితరులను, దీనుల నభిలాషలచేతను, బ్రాహ్మణుల నడిగిన పదార్థములచేతను సంతృప్తిపఱచెను. అతిథుల కన్నపానము లర్పించెను. శూద్రులను దర్పము చేతను, దొంగలను దండనముచేతను స్వాధీనముచేసి కొనెను. ధర్మరంజనముచేయుచుఁ బ్రజల నాదరించెను. దేవేం ద్రునివలె నాతఁడు యౌవనముచే రాణించెను. విషయ ముల వెంటఁజరించుచున్న నతఁడు ధర్మమునకెంతయు విరుద్ధ ముసేయక యుత్తమసుఖభాజనుండై యుండెను. ఇట్లు వేయి యేండ్లు సులభముగా గడచిపోయెను. కాని యాతనికి ఖేదము తప్పలేదు. ఆతఁడు, కాలమును, నిమిషములతోఁ గూడ లెక్క వేసికొనుచు, నిక యౌవనమువదలి ముదిమి

నొందవలసిన సమయమాసన్నమైనదని యెఱింగి, పూరుంగని యిట్లనియె. కుమార! కామోపభోగము లనుభవించినకొలఁది హెచ్చుహెరుగునేకాని తగ్గవు. అగ్నిలో హవిస్సు వేసినకొలఁది హెచ్చుహెరుగుట ప్రత్యక్షముకదా! పుడమింగల ధాన్యము, బంగారము, పశుసంపద, స్త్రీలు మొదలయినవాని యనుభవ మిఁకచాలునని యెవ్వనికి ననిపింపదు. కాన వివేకము తెచ్చుకొని శమశీలుఁడై తుదకు సుఖవిముఖుండు కావలెను. నాయనా! నీవలన సర్వసుఖము లందితిని. తృప్తి చెందితిని. నీకు శుభంబు గలుగుఁగాక! నీయౌవనము నీవు తీసికొనుము. దీనితోఁబాటు రాజ్యము నీవే తీసికొనుము. నీవొకఁడవే నా ప్రియంబు నాచరించినబిడ్డవు. ఈ యయాతి వచనములచే బూరువు తన యౌవనము నొందెను. యయాతి ముదిమిం గాంచెను. పూరువునకుఁ బట్టాభిషేకము చేయుతఱి, బ్రాహ్మణోత్తములు రాజా! శుక్రుని మనుమఁడు దేవయాని కుమారుఁడు నగు జ్యేష్ఠుని యదువుం గాదని, పూరునకు రాజ్య మెట్లిచ్చెద వనిరి. యయాతి, విప్రులారా! నాయాజ్ఞను బాలింపని కుమారులు నాకుఁ బుత్రులనఁదగరు. ఇది సత్పురుషు లొప్పినమతము. తలిదండ్రులమాట శిరసావ హించు వాఁడొక్కఁడే పుత్రశబ్దవాచ్యుఁడు. తక్కినవారందరు నన్ను పరాభవించినవారే. ఒక్కపూరువే నామాట జవదాటని వాఁడు. శుక్రుఁడుకూడ యింతుల కంగీకరించి వర మిదివరకే యిచ్చియున్నాఁడు. కాన వీనికే రాజ్యార్హత గలదనెను. ప్రకృతివర్గ మీ వాదము నంగీకరించిరి. శుక్రుఁడిచ్చిన వరము

వలన నిట్లు జరుగఁదగునేకాని ప్రత్యుత్తరముతోఁ బనిలేదనిరి. అంతటఁ బూరునకుఁ బట్టాభిషేకము జరిగించి యయాతి వనవాసమున కేగెను. యదు సంతానము యాదవులనపేర వృద్ధి నందిరి. తుర్వసుని సంతానము యవనులయిరి. ద్రుహ్యుని సంతతి భోజులయిరి. అనువువంశము మ్లేచ్ఛులయిరి. పూరుని వంశము పౌరవ మయ్యెను. ఈ వంశమున వేయి సంవత్సరములు గడచిన తరువాత పూరువంశమని పేరొందెను.

ఇట్లు సుతునికి రాజ్యము వప్పగించి యయాతి, విజితేంద్రియుండై వానప్రస్థధర్మమును బాలించినపిమ్మట స్వర్గస్థుఁ డయ్యెను. కొలది కాలములోనే యతని నింద్రుఁడు స్వర్గము నుండి క్రిందికిఁ ద్రోసివైచెను. కాని యతఁడు భూమిమీఁదఁ బడిపోలేదు. అంతరిక్షమందు నిలిచెను. అక్కడినుండి మరల వసుమంతుఁడను రాజుతో, నష్టకునితోడను ప్రతర్దనునితోడను శిబిచక్రవర్తితోడను సభలో సమావేశమయి యామీఁద మరల స్వర్గమునకు వెళ్ళినట్లు వినికిడి. అనవిని శతానీకుండు శౌనకునిగని, మహాత్మా ! యయాతివంటి యుత్తమప్రభువు స్వర్గమునకేగియు, నటనుండి త్రోయఁబడి, మరల స్వర్గమున కేగుటకుఁ గారణమేమి ? అని యడిగిన శౌనకుండిట్లనియె. ఇహమునందును, బరమునందును సంపూర్ణఫల మిచ్చునదియు సర్వపాపహారంబును నగు యయాతి పుణ్యచరిత్ర నీకుఁ జెప్పుచున్నాను వినుము. యయాతి వానప్రస్థుఁడుండై శిలోంఛవృత్తులచే జీవించుచు, నీరుగ్రోలియు, వాయువు భక్షించియు, పంచాగ్నిమధ్యంబున తప మొనర్చెను. వాయు

మ్యాత్రాహారియై యొంటికాలిమీఁద నిలిచి భగవద్ధ్యాన పరుండయ్యెను. అంతట తనవెలుంగుచే దెసలెల్ల వెలిగించుచు స్వర్గమున కేగెను.

శౌనకుండిట్లనియె. దేవసిద్ధసాధ్యమరుద్వసుప్రభృతులగు మహానుభావులు పూజింప నా యయాతిచక్రవర్తి స్వర్గమునందుండి యటనుండి బ్రహ్మలోకముదాక సంచారము చేయుచున్నట్లు వింటిమి. ఒకనాఁ డింద్రుఁ డతనింగని "ఓయీ! యయాతీ! నీ కుమారుఁడు నీ ముసలితనముం గొనెనుగదా! అతనికి నీవు రాజ్యమిచ్చి యేమిపల్కితివి? యథార్థము తెల్పుమని యడిగెను. యయాతి "మంత్రిసామంతాదుల యనుమతిని దీసికొని పూరునిరాజ్యమునందుంచి యిట్లంటిని. గంగాయమునానదులమధ్యప్రదేశము నీ రాజ్యము. ఇది భూమండలమునకు మధ్యభాగము. నీవు దీనికిఁ బ్రభువవు. నీ తరువాత నీ సోదరులు రాజులగుదురు. కోపికంటె నకోపనుఁడుత్తముఁడు. ఓరిమిగలవాఁ డది లేనివానికంటె నుత్తముఁడు కోపములేనివాఁడు కోపియైనవానిని దనయోరిమిచేత దహింపఁ జేయఁగలఁడు. అంతియగాదు, కోపియైనవానిపుణ్యము నతఁడు పొందును. ఇతరుల నొప్పింపరాదు. పరుషము పలుకరాదు. ఇతరులను నీచులనుగా భావింపరాదు. ఏమాటలవలన నితరులు నొచ్చుకొందురో, బాధపడుదురో యట్టిమాట పలుకరాదు. ఇతరుల నొప్పించుచు నీచములు, నిందలు పలుకు మనుష్యుఁడతిదరిద్రుఁడు. (అలక్ష్మీకుఁడు) అట్టివాఁడు తన ముఖమునందు నిబద్ధుఁడైన నిర్ఋతిని వహించియున్నవాఁడు. ఎవఁడో

రిమిగల్గియుండునో వానికి ముందును వెనుకను సత్పురుషులు రక్షకులయి యుందురు. కఠినవాక్యములు ములుకులై ఒకరికి మూడురోజులు నొప్పిగలిగించి, వెనుదిరిగి వానిం బ్రయోగించినవాని మర్మములను భేదించును. కాన యుక్తాయుక్త వివేచనముగలపండితుఁ డొరులమీఁద వానిని బ్రయోగింపఁడు. మైత్రి, దానము, మధురభాషణము నను వీనికంటె నుత్తమ సంవననము మఱొక్కటి లేదు. కాన మధురముగా భాషింపవలయును. పరుషముగా మాటలాడ రాదు. పూజ్యులను బూజింపవలెనేకాని యెన్నఁడును నొవ్వఁబలుక రాదు. శాపమీయరాదు. ఇంద్రుఁ డిట్లనియె. యయాతీ! నీవు తపస్సంపన్నుఁడవు కదా! నీతోఁ దుల్యులగు వారెవ్వరో తెల్పుము. అన యయాతి యిట్లనియె. దేవతలలో, మనుష్యులలో, గంధర్వులలో మహర్షులలో నా తపస్సునకు సమానమైన దేదియుఁ గనిపింపదు. ఇంద్రుఁడు విని, ఓయీ! పాపపుణ్యులలోఁ దరతమ ప్రభావము గమనింపక నాకు సరిలేరని యంటివి కాన నీ వీ పుణ్యలోకములం జిరకాలము నిలువవు. క్రిందికిఁ బడుదువనియె. యయాతియు, దేవర్షి, గంధర్వ నర సంఘమును నే నవమానించితినని యీ స్వర్గలోకము నాకు క్షీణమయి పడినఁ బడుదుఁగాక! సత్పురుషుల నడుమఁ బడ వలయునని మాత్రము నేను గోరుచున్నాననియె. ఇంద్రుఁడు సాధుసంఘముననే పడుదువు. అందువలన మఱల ప్రతిష్ఠం బొందెదవు. ఈ సంగతి తెలిసియు నీతో సములగు నుత్తములు లేరని యితరుల నవమానింపకు మనియె. అంతట యయాతి

స్వర్గమునుండి క్రిందికి జారలుచుండెను. ధర్మమార్గ రతుకుండు రాజర్షి శ్రేష్ఠుండునగు అష్టకుండా రాజర్షింగని యిట్లనియె. "ఇంద్రాగ్నులట్లు వెలుంగుచు నడివయస్సుతోనుండిన నీవు మేఘ మండలమ ట్లాకాశమునందు జరించుచు గ్రహముల నడుమ రాణించు సూర్యునివలె భాసించుచు నేలమీఁదఁ బడి పోవుచున్నావు. నీవు పడుఁటచూచి యిటనున్న దేవలోకము లన్నియుఁ గ్రిందికిఁ గూలిపోవునా యనిపించుచున్నది. దేవ మార్గమున సంచరించు నఖండప్రకాశుఁడవగు నిన్నును, నీ ప్రభావమును గమనించి, నీ యీ పతనమునకుఁ గారణము తెలిసికొనుటను మేమందరము నిటకు వచ్చినారము. నిన్ను మేము గొప్పవారమని గర్వించి యడుగుట లేదు. నీవును మమ్ముల నడుగలేదు. నీ చక్కని రూపుచూచి నీ వెవ్వరి వాఁడవు ? ఎందులఁ కిచటవచ్చితివి ? అని మాకు ముచ్చటయై యడుగుచున్నాము. బలారియైన యింద్రుఁడుగూడ సత్పు రుషుల సన్నిధి నున్నంతసేపు నినోర్ర్వఁజాలఁడు. నీ కేమియు నపకృతి చేయజాలఁడు. కాన భయము, విచారము, మోహ మును విడిచిపెట్టుము. సుఖదూరులయిన వారికి సత్పురుషు లాధారమగుదురు. నీ కిపుడు సమావేశమయిన మేమందరము స్థావరజంగమాత్మకమైన లోకమున కధినేతలము. నీవు సత్పు రుషులయి నీకు సదృశులు నయిన వారియందు నిలిచియు న్నావు. నీ కేమియు లోపమురాదు. అగ్ని సంతాపమునకుఁ బ్రభువు. భూమి బీజములు మొలకెత్తుట కాధారము. సూర్యుఁడు వెలుఁగున కధీశుఁడు. సాధువుల కభ్యాగతుఁడు ప్రభువు." అనిరి.

యయాతి విని, నేను నహుషుని కుమారుఁడను. పూరుని తండ్రిని. సర్వభూతముల నవమానించిన కతమున సురలోకము నుండి పతనము నందుచున్నాను. వయసులో నేను మీకంటెఁ జాల పెద్దవాఁడను. కావున మీకు నమస్కరింపను. విద్య, తపస్సు, పుట్టుక అనువానిచే ద్విజుఁడు వృద్ధుఁడగును. అన విని యష్టకుఁడు "రాజా! నేను వయస్సుచే పెద్దవాఁడనంటివి. విద్యాతపోవంశములచే వృద్ధులు ద్విజులనియుం దెలిపితివి. ఇదెట్లు సంగతమగుననియె. యయాతి. విరుద్ధకర్మములొనర్చిన పాపమగును. వారితోఁగూడిన లోకము పాపలోకము. సత్పురుషులు వారి ననుసరింపరు. వారికిఁ బ్రతికూలముగా మాటలాడుదురు. నాకుఁ జాలసొమ్ముగలదు. ఇదంతయు నేనుసంపాదించుట వలననే వచ్చినది. యని యనుకొనని యతఁడు ధీరుఁడు. జీవలోకమున జరుగు లాభాలాభములన్నియు దైవాధీనములు. దైవముబలీయమని యెరింగి సుఖముగాని దుఃఖముగాని పొందినపుడు పొంగక క్రుంగక యున్నవాఁడే ధీరుఁడు. అష్టకా! నేను భయభ్రాంతుఁడనుగాను. నా మనస్సులో నెట్టితాపముం గలుగదు. బ్రహ్మవ్రాసినది తప్పదు. స్వేదజాదులు, రాళ్ళు, గడ్డి, కట్టెలు మొదలయిన వికూడ ప్రారబ్ధక్షయము కాగానే తమతమ ప్రకృతిని బొందును" అని పలుకగా విని యష్టకుండు తనకు మాతామహుఁడును, గుణవంతుఁడు నగు యయాతిని మఱల యిట్లు ప్రశ్నించెను. రాజా! క్షేత్రజ్ఞునివలె నీవు మాటలాడుచున్నావు. కాన నీ వేయే లోకములయం దెన్నెన్ని నాళ్ళెట్లనుభవము పొందితివో తెలుపుమన యయాతి యిట్లు

పలికెను. నేను సార్వభౌమపదవినంది యచటినుండి యుత్తమ
లోకముల కేగితిని. అందు తొలుత వేయిద్వారములుగలదియు
నూరుయోజనములు విశాలమయినదియు నగు నింద్రలోకమున
కేగితిని. అవ్వల జరామరణ శూన్యమగు బ్రహ్మలోకమున
కరిగితిని. అటఁగూడ వేయియేండ్లుంటిని. ఆ దేవసదనములందు
నాతోఁ దుల్యులగు పుణ్యాత్ములు పెక్కురచేఁ బరివేష్టితుఁడనై
యానందించితిని. అవ్వలనందనవనమున కామరూపినై పెక్కేం
డ్లుంటిని. అచట నప్సరసలను, పుణ్యపరిమళములు సుందర
ములు, సుపుష్పితములు నగు కల్పవృక్షములను గాంచితిని.
అవ్వల దేవదూతయొకఁడువచ్చి భయరూపుఁడై గట్టిగా
ప్లుతస్వరముతో 'ధ్వంస' (నశింపుము) అని బిగ్గరగా పలికినట్లు
విన్నాను. ఇంతే నా తెలిసినది. అవ్వల నన్నుగూర్చి దేవతలు
జాలిపడి పలికిన మాటలను గూడ వింటిని. సత్పురుషుల
నడుమ పడున ట్లనుగ్రహింపుఁడని వారిని గోరితిని. వారు
తెలిపిన యీయజ్ఞభూమిలో హావిర్వాసనా వాసితమైన యీ
పవిత్రస్థానమునఁ బడితిని.

అష్టకుఁ డిట్లడిగెను, రాజర్షీ ! నీవు నందనవనమునందు
పెక్కేండ్లుండి క్రిందికిఁబడుటకుఁ గారణమేమి ? యయాతి యిట్ల
నియె. ధనము పోయినతరువాత ధనికుని జ్ఞాతి సుహృద్బంధు
జనము విడిచినట్లు పుణ్యముపోయిన తరువాత మనుజుని దేవ
తలు వెంటనే విడిచిపెట్టెదరు. అష్టకుం డడిగెను. స్వర్గమున
పుణ్యక్షయమందిన వారెట్లు మోహావశులై జారి యెచటఁ
బడుదురు ? క్షేత్రజ్ఞుఁడవుగాన నిన్నడుగుచున్నాను. యయాతి

ఘణ్యామయి పోయినవారు భూమిమీఁద, గ్రద్దలు, నక్కలు మొదలయినవాని మాంసము తినుటకై కూలిపోవుదురు. కాన పాపము చేయరాదు అనియె. అష్టకుఁడు; పాపులు గృధ్రాది జన్మము లెత్తుటయు, గర్భవాసము చేయుటయు నెట్లు జరుగును ? అన యయాతి, పురుషుని రక్తము, రేతస్సు, పుష్పరసమునందుఁగలిసి, స్త్రీయొక్క రజస్సుతోఁగలిసి, గర్భమగును. వనస్పతులందును, నోషధులందును, నీటను, వాయువులోను, భూమియందును, అంతరిక్షమునందును జెదరి యది చతుష్పాత్తులు, ద్విపాత్తులు మొదలగు జీవకోటి గర్భవాసమునందును. అన నష్టకుఁ డడిగె. జీవుఁడు గర్భమునందు మఱియొక శరీరమును స్వీకరించునా ? లేక తన యిచ్ఛానుసారమైన శరీరము తనంతనే స్వీకరించునా ? సంశయము వారింపుము. యయాతి వాయువు, పుష్పరసముతోఁగూడి గర్భమునకుఁ గారణమైన రేతస్సు నాకర్షించును. ఆ వాయు వా గర్భమునందంతమాత్రపు పని కధికారము వహించి యా గర్భమును వృద్ధిపొందించును. ఆ శిశువుపుట్టి, మేనుపొంది, నామరూపములంది, శ్రోత్రాదీంద్రియముల వ్యాపారములను గ్రహించి క్రమముగాఁ బెద్దవాఁడగును. అష్టకుఁడనియె. పురుషుఁడు దహింపఁబడి, పూడ్చఁబడి, మఱిమఱి యెన్నోవిధముల రూపనాశనము చేయఁబడియు (అభావమయ్యును) తిరిగి స్వరూపము నెట్లు పొందుచున్నాఁడు ?

ఈ విచిత్రము తెల్పుమననిట్లు వివరించెను. ఓయీ ! జీవుఁడు ప్రాణములను విడిచిన వెంటనే నిద్రపోయినవానివలెనయు

తన చేసిన పాపపుణ్యములను బురస్కరించుకొని పాపపుణ్యా యోనులను జేరుకొనును. ఆయాపాపములయొక్క తారతమ్యా మునుబట్టి, పురుగులు, పక్షులు గూడ నగుచుందురు. ఆవివర మెంతయేనిగలదుకాని నాకుం జెప్పవలయునని లేదు. అష్టకుఁడు ప్రశ్నించెను. ప్రభూ! ఏ పుణ్యముచేసి జీవుఁడు తపస్సు, విద్య మొదలయినవానిచే నుత్తమమైన జన్మమందును? దేనిచే నుత్తమగతి నందును? అన యయాతి - తపస్సు దానము, శమము, దమము, (హ్రీః సిగ్గు) ఆర్జవము (ఋజువర్తనము) సర్వభూతదయ అను నీ యేడును స్వర్గద్వారము లందురు. ఈ తపఃప్రభృతిసాధనసంపత్తియంతయు తమఃప్రాయమైన మానముచే (నేను గొప్పవాఁడనయితినను గర్వముచే) నాశనము నందును. చదివి, తానే పండితుఁడ ననుకొని, తన విద్యచే నితరుల కీర్తిని హింసించినవాఁడు శాశ్వతమైన యుత్తమగతి నందఁజాలఁడు. వానికి బ్రహ్మఫలము సిద్ధింపదు. అనగా బ్రహ్మజ్ఞానము లభింపదన్నమాట. ఈ లోకములో నాలుగు పను లితరులకు భయంకరములు. తనకును భయంకర ములే. అవి యేవియనిన, మానాగ్నిహోత్రము, మాన మౌనము, మానాధ్యయనము, మానయజ్ఞము. అనగా నెదుటి వాఁడు మెచ్చుకొనవలెనని చేయు అగ్నిహోత్రము; మౌనము, చదువు, యజ్ఞము ననునవి విపరీతఫలమిచ్చునన్నమాట. ఇట్టిపనులు చేయువారిని జూచిన ప్రజలు భయభ్రాంతులుకూడ యగుదురు. తుదకుం జేసినవాఁడు క్రూరములయిన లోకముల నందుదునని లోలోన బెదరిపోకమానఁడు. గౌరవసత్కారమంది

సంతసింపఁగూడదు. అవమానము నంది తపింపఁగూడదు. సత్పురుషులు సత్పురుషులనే పూజింతురు. అసాధువులు సాధుస్వభావము నెన్నటికిని బొందరు. ఇది తెలిసి యీయవలెను. యజ్ఞముచేయవలెను. అధ్యయనము చేయవలెను అని వింటిని. వీని కభయములని పేరు. ఇవి నిత్యము నాచరింపఁదగినవి.

అష్టకుఁ డిట్లనియె. గృహస్థుఁడు, భిక్షువు, వానప్రస్థుఁడు మొదలయినవారి ధర్మములెవ్వి? యయాతి యిట్లనియె. అధ్యయనమునకుఁ బిలువఁబడినవాఁడు, గురుశుశ్రూషాపరుఁడు, గురువుకంటె మున్నే మేల్కొన్నవాఁడు గురువుకంటెఁ దర్వాత నిద్రపోయినవాఁడు, మృదుస్వభావుఁడు, దాంతుఁడు, ధైర్యశీలుఁడు, అప్రమత్తుఁడు, అధ్యయనరతుఁడు. నగు బ్రహ్మచారి యుత్తముఁడు. ధర్మలబ్ధమయిన ధనముచే యాగములు చేయుట, అతిథిపూజ, దానగుణము, ఒరులివ్వని వస్తువును దీసికొనకుండుట యనునిది పౌరాణికమయిన గృహస్థోపనిషత్తు. తన శక్తిచేఁ దాను జీవించుట, పాపదూరుఁడగుట, ఇతరులకిచ్చుట, పరులకుఁ దాపముగల్గింపకుండుట, యను లక్షణములుగల్గి, యాహారాది నియమములు గల్గి, యరణ్యమున వసించు ముని (వానప్రస్థుఁడు) యుత్తముఁడు. శిల్పముచే జీవింపక, యిల్లువాకిలి విడిచి, ఇంద్రియములు గెల్చి సర్వకర్మవిముక్తుఁడై లఘ్వాహారియై, ఏకాంబరి (ఒక్కటే వస్త్రముకలవాఁడై) యైనవాఁడు భిక్షువు. ఏ రాత్రి తానభిమానించిన కామవశులైన జనముకు దూరము చేసికొనునో యా రాత్రియే యతఁడరణ్యా

ముం జేరి నియమవంతుఁడు కావలెను. అనగా నేక్షణములో భార్యా పుత్రాదులయెడ విరాగము పొందునో యా క్షణము లోనే ప్రవ్రాజనము (సన్యాసము) చేయవలెనన్నమాట" అరణ్యావాసియై తన శరీర ధాతువులను విడిచినవాఁడు. (సన్యసించి శరీరత్యాగము చేసినవాఁడన్నమాట) పదిమంది పూర్వులను, పదిమంది తరువాతి వారిని తన జ్ఞాతులను నతో నిరువదియొక్కమందిని దరింపజేయఁగలఁడు. అష్టకు డిట్లనియె. దేవా! మునులెందరు? మౌనము లెన్ని రకములు? అరణ్యము నం దున్నవానికి గ్రామమును, గ్రామమున నున్నవాని కరణ్యము ను పృష్ఠభాగమున నెట్లుండును? భావము వివరింపు మన, యయాతి, యరణ్యవాసియగు ముని గ్రామ్యములయిన వాని నుపయోగింపరాదు. అట్లుపయోగింపకుండుటయే యరణ్యవాసికి గ్రామము వెనుకఁబడుటయని తాత్పర్యము. అగ్నులు లేనివాఁడై, యిల్లు వాకిలి లేనివాఁడై, గోత్రధర్మములు లేనివాఁడై, కౌపీనముమాత్రము గట్టుకొని, జీవనసాధనమైన భోజనమే చేయుచున్నవాఁడై, గ్రామమున నున్నచో వాని కరణ్యము వెనుకఁబడియుండును. అనఁగా నట్టి ధర్మము నాచరించువాఁడు గ్రామములో నున్నను, అరణ్యములో నున్నవానికంటె గొప్పవాఁడే యని భావము. ఎవఁడు కోరికలు విడిచి, కర్మములు విడిచి, యింద్రియములను ముడిచి, మౌనము పట్టునో యమ్మౌని సత్వరసిద్ధి పొందును, దంతముల దోముకొని, గోళ్లుత్రుంచుకొని. ఎల్లప్పుడు స్నానమొనర్చి. అలంకరించు

కొని, మలినుఁడయ్యు, నిర్మలినమైన బ్రహ్మధ్యానమున నుండిన యమ్ముని నెవ్వఁడర్చింపకుండును ? తపస్సుచేఁ గృశించి, చిక్కి మాంసము, ఎముకలు, రక్తము క్షీణించి, ద్వంద్వాతీతుఁడై మౌనము వహించిన ముని యీ లోకమును జయించి, పరమును జయింపఁగలఁడు. ఎవఁడు గోవువలె నోటితో నాహారము వెదకునో వానికి లోకము సర్వము స్వాధీనమగును. అతఁడు అమృతత్వమును బొందఁగలఁడు. ఆకలిబాధ తీర్చుకొనుటకే యాహారము గొనుంగాని, జిహ్వా చాపల్యమువలన నాహారము గొనఁడని తాత్పర్యము.

అష్టకుఁ డిట్లడిగెను. గృహస్థ సన్యాసులను నిద్దరును బందెము వేసికొని చంద్రసూర్యులట్లు పరుగెత్తుచున్నారు కదా ! ఇందెవరు మున్ముందుగా దేవాత్మభావము పొందఁ గలరు. తెల్పుమనియె. [చంద్రసూర్యు లిద్దరును సృష్టి కాధార భూతులయినట్లే, గృహస్థు, జ్ఞాని యను వారిద్దరు నాధారభూతులని తెలుపుటకు చంద్ర సూర్యుల యుపమాన ముచెప్పబడినది.] యయాతి పలికెను. ఆ యిర్వురిలో కామ జయమొంది, భిక్షువై గ్రామమువెంట తిరుగు సన్యాసి యుత్త ముఁడు. ముందు మోక్షము పొందఁగలవాఁడు. దుర్లభమైన దీర్ఘాయువును బొందికూడ యీ దీర్ఘాయుర్దాయము నా కెందు కని వికృతినొంది, తపించి, మఱిమఱి తన తపోనిష్ఠ వదలక చేయునో యతఁ డుత్తముఁడు. నీచమైన పనులన్నిఁటిని నపథ్య మని పిలుతురు. ఎవఁడు ధర్మబుద్ధితోఁ గాక యధర్మబుద్ధితో ధర్మముచేయునో వాఁ డసమర్థుఁడు. అట్లుగాక ధర్మబుద్ధితో

ధర్మము నాచరించుట ఆర్జవ మనంబడును. అట్టి తపస్సు పవిత్రమైనది. అట్టి సమాధి యుత్తమము. అనగా నితరులను మోసగించుటకు తపస్సమాధి పట్టినవాఁడు కుత్సితుఁడనియు, కేవల పరమార్థబుద్ధితో తపస్సమాధి నాచరించినవాఁడు ఋజుశీలుఁడనియు భావము. కొన్నికొన్ని సిద్ధులు గలిగిన తరువాత లోకమునకు వానిం బ్రదర్శించి వక్రబుద్ధులగు మునులు యోగభ్రష్టు లగుదురని యభిప్రాయము.

అష్టకుఁ డిట్లడిగెను. ఎవరు నిన్ను బంపిరి ? నీవు యువకుఁడవై హారములందాల్చి, సుందరుఁడవై, చక్కని వర్చస్సుతోఁ గానవచ్చుటకుఁ గారణమేమి ? ఎక్కడనుంచి నీవు వచ్చితివి. ఎక్కడికేగెదవు ? తెలుపుమన యయాతి యనియె. ఈ భౌమమను నరకమున కేతెంచుచున్నాను. నా పుణ్యము సన్నగిల్లి గగనమునుండి భూమికిదిగఁ ద్రోయఁబడితిని. మీరడిగినదానికిబదులు పలికి నేను గ్రిందికిఁబడిపోయెదను. కాన లోకపాలురు బ్రహ్మజ్ఞులగు వారందరు త్వరగానడుగుఁడు. ఇంద్రునివలన సత్పురుషులలోఁ బడునట్లు వరము పొందితిని. దానికి ఫలముగా మీతో సాంగత్యము లభించినది అనెను. అష్టకుఁడిట్లనియె. రాజా ! నీవు క్షేత్రజ్ఞుడవు కాన యడిగెదను. నాకంతరిక్షమునందా ! ద్యులోకమునందా ? పుణ్యలోకము లెందున్నవి ? యయాతి; రాజసింహా ! పుడమిమీద గోవులు, అశ్వములు, అరణ్యజంతువులు, పక్షులు సంచరించుచున్నంత కాలము నీకు ద్యులోకమునం దుత్తమగతులున్నవి యనెను. అష్టకుండనియె. రాజా ! నాకున్నలోకముల నన్నింటిని నీ

వాక్రమింపుము. నీవు పడిపోవద్దు, నేను నా పుణ్యగతులను నీ కిచ్చివేయుదును. అనిన యయాతి ఓయీ! నావంటివాఁడు బ్రహ్మవేత్తయగు బ్రాహ్మణుఁడు దానము పట్టఁడు. మునుపు నేను బ్రాహ్మణుల కిచ్చినవాఁడనుగాని పుచ్చుకున్నవాఁడను గాను. అబ్రాహ్మణుఁడైనవాఁడును, వీరునిగన్న బ్రాహ్మణ భార్యయును, దైన్యముచే జీవింపరాదు. ఎన్నఁడును జేయనిపని నేను జేయఁజాలను. ఉత్తమకార్యమేదో తెలిసికొనఁదలఁచితిని అవ్వల ప్రతర్దనుండిట్లడిగెను. ఓ సుందరాకార! నాకంతరిక్షము నందో, ద్యులోకమునందో, పుణ్యలోకము లెక్కడున్నవి! యన యయాతి, రాజా! నీకు మధుచ్యుతములు, ఘృతవంతములు విశోకములునను లోకములు గలవు. ఒక్కొక్కదానియం దేడేసివందలరోజులు విహరింపఁగల వన, ప్రతర్దనుఁడు, నా లోకములు నీ కిచ్చెదను. అందు విహరింపుమనియె. యయాతి విని, నీతో సమమయిన తేజస్సుగలవాఁడను. నేను రాజునై పుట్టి మరియొక రాజువలన యోగక్షేమముల నపేక్షింపను. దైవవశమున నాపదలోఁ జిక్కుకొన్న రాజు పరిజ్ఞాతయై యుండి దైన్యమునొంది నీచకార్యము చేయరాదు, యశస్కరమైన ధర్మమార్గమును గురించి యాలోచించుచు, నెల్లపుడు తపోధర్మమును భావించుకొనుచు ధర్మబుద్ధియైన నావంటివాఁడు నీచమైన యిట్టి పనిఁగొడంబడఁడు. ఎవ్వరును నెన్నఁడును జేయనిది నేను జేసిన శ్రేయస్సు గలుగునా? యనిన వసుమంతుఁ డతనింగని యిట్లనియె.

మహాత్మా! ఔషదశ్వినగు నేను వసుమంతుఁ డను పేరుగలవాఁడ నడుగుచున్నాను. నా కంతరిక్షద్యులోకములం

ఎక్కడనైన పుణ్యలోకము లున్నవా? యన యయాతి సూర్యుఁడు వెలుంగునంతవరకు నంతరిక్షమునందును, భూమి మీఁద సర్వదిశలందును నీకు నుత్తమలోకములున్నవి. అవి నీకొఱకు యెదురుచూచుచున్నవి. అనిన వసుమంతుఁడా లోకములను నీ కిచ్చెదను. ఒకవేళ దానము పట్టుట దోషమగునేని గడ్డిపోచతోనైన విలువగట్టి పుచ్చుకొనుమనియె. యయాతి శిశువునై యున్నపుడు గూడ నే నాడుచు పాడుచునైన వ్యర్థమైన క్రయవిక్రయ వ్యాపారము చేసి యెఱుంగను. అనిన వసుమంతుఁడు రాజా! నీకు నేను దానముచేసెదను. నీవుఁ గొనుట కిష్టములేనిచో నూరక తీసికొనుము. నేను వానిని మరల వాంఛింపను. అవి నీవే యనియె. అంతట శిబి యిట్లనియె. ఉశీనరుని కుమారుఁడను శిబిచక్రవర్తిని. అంతరిక్షద్యులోకములలో నాకున్న పుణ్యగతులు నీవే తీసికొనుము. యయాతి, ఓయీ! నీవు వాక్కుచేఁగాని, హృదయముచేఁగాని యాచకునికి లేదని యవమానించి యెఱుంగవు. కాన నీకుద్యులోకమున స్వనవంతములు విద్యుద్రూపములు నను నుత్తమ లోకములున్నవి. నేను నీ యొసంగినది గ్రహించుటకాని, క్రయమునకుఁ దీసికొనుటగాని యంగీకరింపఁజాలను. కాన శిబీ! నీ మాట గాదనక తప్పదనియె. అంతట అష్టకుఁ డిట్లనియె. ఓయీ! యయాతీ! మామా ప్రత్యేకములయిన పుణ్యలోకములను విడివిడిగా స్వీకరించుటకు నీ కిష్టము లేకపోవునేని, యందరమును మొత్తముగాఁగూడి మా మా పుణ్యగతులను నీ కొసంగెదము. మేము నరకమున కేగెదము.

అనుగ్రహింపుమన యయాతి, సత్యదృష్టిగలవారు, సత్పురుషులు కాన మీ కర్తవ్యమైనట్లు మీరు పలికితిరి. సరికాని నేను మాత్రము నా చేసికొన్న పుణ్యమునలనఁ గలుగు గతి తప్ప యితరుల పుణ్యగతులను స్వీకరింప నొల్లను. నేను స్వీకరింపక పోయినను, పుణ్యగతిప్రదానమువలన మీకుఁగలుగఁబోవు సుకృత మనంతఫలదమగునుగాక యనియె. అష్టకుఁడిట్లడిగెను. ఇవిగో రథము లైదు కనిపించుచున్నవి. బంగారముచేఁ దయారు చేయబడినవి. చాలయెత్తుగా నున్నవి. అగ్నిజ్వాలలట్లు ప్రకాశించుచున్నవి. ఇవి యెవరివి ? యయాతి యిట్లనియె. ఇవి మీవి నావియును. మనమందరము నివి యెక్కి వెళ్ళవము అనియె. అష్టకుఁడు రాజా ! ఎక్కుము. గగనమార్గమున సంచారము సాగింపుము. మేమును నీవెంటవత్తుమనియె. యయాతి, నే నొక్కఁడనేకాదు మనమందరము స్వర్గమునకు వెళ్ళవలసినవారమే. ఇదిగో యీ స్వర్గమార్గము విరజస్కమై (నిర్మలమై) కనిపించుచున్నది యనియె. శౌనకుం డిట్లనియె. ఇట్లు వారు మాటలాడుకొని యారథముల నెక్కి తమ కాంతులచే దిశల వెలిగించుచు ద్యులోకమున కేగిరి. అష్టకుఁ డిట్లడిగెను. నా మిత్రుఁ డింద్రుఁ డొక్కఁడే యీ మార్గమున వెళ్ళగలవాఁడు. ఇప్పుడు శిబి మహావేగమున నిట ప్రయాణము చేయుచున్నాఁడే. కారణమేమన. యయాతి, దేవయానమున కెంతటి ద్రవ్యము దానముచేయవలయునో యంతయు నితఁడు చేసినవాఁడు. కాన స్వర్గమార్గమునఁ బ్రయాణించుట కితఁ డర్హుఁడయ్యెను. దానము, శౌచము, సత్యము, అహింస, శ్రీ,

తితిక్ష, సహత, ఆనృశంస్యము మొదలగు నుత్తమలక్షణము లీ రాజునందున్నవి. కాన యీతఁడీ రథమెక్కి ప్రయాణము చేయుచున్నాఁడనియె. అన శౌనకుఁ డిట్లనియె. అష్టకుండు తన మాతామహుఁడును, ఇంద్రతుల్యుఁడునగు యయాతిం గని వెండియు నిట్లడిగెను. రాజా! ఒక్కటి యడుగు చున్నాను. నిజము తెల్పుము. నీ వెవఁడవు? ఎటనుండి వచ్చితివి? ఎట్లు వచ్చితివి? నీవు చేసినంత సుకృతమును బ్రాహ్మణుఁడు కాని క్షత్రియుఁడు కాని, యీ లోకమునఁ జేసియుండఁడు'' అన యయాతి, నేను నహుషుని కుమారుఁడను, పూరుని తండ్రిని, సార్వభౌముఁడను. నావారికి గుహ్యమైన మంత్రము తెలుపుచున్నాను. మీకు నేను మాతామహుఁ డను. ఈ సర్వమహీమండలమును జయించి సర్వసమృద్ధ మయిన దీనిని బ్రాహ్మణుల కొసంగితిని. చక్కనివి పవిత్రము లు నగు గుఱ్ఱములు పెక్కింటిని దానమిచ్చితిని, దేవతలు పుణ్య భాజను లట్లు మెచ్చికొనిరి. అన్న సమృద్ధమయిన భూమిని, గోవులను, బంగారమును, ధనములను, ఏనుఁగులను, గుఱ్ఱము లను, కోట్లకొలఁది, అర్బుదములకొలఁది యిచ్చితిని. సత్య వ్రతముచే నాకు ముల్లోకములు సుప్రకాశము లయి యున్నవి. నే నెన్నఁడు వ్యర్థవాక్యము పలికి యెఱుంగను. సాధువులు సత్యమును బూజింతురు. అష్టకా! ప్రతర్దనుఁడు వసుమం తుఁడు, శిబి అను వీరలతో సత్యము తెల్పుచున్నాను. దేవ తలు, మునులు, లోకములు, సత్యమునే పూజింపవలసి యున్నారు. ఇది హృదయములోని మాట. ఎవఁడు మన స్వర్గ

గతినిగూర్చి నిజముగా జరిగిన యీ కథ నసూయచే నెవ్వాఁడై బ్రాహ్మణసభలో వినిపించునో యాతఁడు మనతో సాలోక్యమందు ననెను. శౌనకుం డిట్లనియె. రాజా! ఇట్లుత్తమ మిత్రులగు మనుమలవలన తరింపఁజేయఁబడి యయాతి యిహముం బాసి స్వకృతసుకృతముచే స్వర్గమునుజేరెను. నహుష కుమారుఁడు యయాతివంశము పౌరవవంశము, అందు జనించివాఁడవగుటచే నీ కీవంశకథ తెల్పితి ?

## —♦ కార్తవీర్యార్జునుఁడు ♦—

శతానీకుండనురాజు శౌనకునివలన మిగులసంతసించెను. ఋషులు సూతునింగని, యయాతివంశము తెలుపుమనిరి. సూతుండు యదువు మొదలుగ విస్తరిల్లిన వంశచరిత్ర తెలిపెను. వారిలోఁ గృతవీర్యుని కుమారుఁడు కార్తవీర్యార్జునుఁడు. అతనికి వేయి బాహువులుండెను. అతఁడు సప్తద్వీపములకుఁ జక్రవర్తి యయ్యెను. కాంచనయూపములు, కాంచన వేదికలతో నతఁడు సర్వయజ్ఞము లాచరించెను. నారదుఁడాతని యజ్ఞమునం దాతని కీర్తిని గానము చేసెను. అతఁడు యోగ సంపన్నుఁడు. యోగ దృష్టిచేతనే దొంగలను గనిపెట్టువాఁడు. అతని రాజ్యకాల మెనుబదియైదు సంవత్సరములు. అతఁడే పశుపాలకుఁడుగా, అతఁడే క్షేత్రపాలకుఁడుగా, అతఁడే వర్షము గురియించు పర్జన్యుఁడుగానయి తన యోగశక్తిని వివిధరూపములఁ బ్రకాశింపఁజేసెనఁట. ఇతఁడు కర్కోటక కుమారుఁడైన నాగునిగెల్చి మాహిష్మతీపట్టణమం దుండెను. రావణుని మాహిష్మతీ పట్టణమున బంధించెను. అవ్వల రావణునితండ్రి

పులస్త్యబ్రహ్మ యితనిఁ బ్రతిమాలుకొని కుమారుని విడిపించు కొనెను. హేమతాలవనవనమును గాల్చివేయగా నితనియెడ నాపవుఁడనుముని కోపించి, ఓయీ! నీ వేయిచేతులు ఖండించి, యొక బ్రాహ్మణుడు తపస్వి, నీ బలమునెల్ల నశింపఁజేయును, నిన్ను జంపునని శపించెను. పరశురాముఁడు వానిపాలిఁటి మృత్యువై యవతరించెను. కార్తవీర్యార్జునుని నామ సంకీర్తన ముదయము లేవగానే చేసినవానికి ద్రవ్యనాశము కలుగదు, నష్టద్రవ్యలాభమును గలుగును. ఈతని జన్మవృత్తాంతము తెలిపినను, విన్నను స్వర్గలాభము కలుగును.

ఋషులడిగిరి. కార్తవీర్యుఁడు ప్రజారక్షకుఁడని విని యున్నాము. అట్టివాఁడాపవుని యాశ్రమవనమును దహించు టకుఁ గారణమేమి? విస్తరముగఁ దెల్పుమన, సూతుం డిట్లనియె. సూర్యుఁడు బ్రాహ్మణవేషము ధరించివచ్చి నాకుఁ దృప్తికరమైన భోజనము పెట్టుము. స్థావరమైన యాహారము కోరెను. తేజస్సుచేఁగాని, బలముచేఁగాని స్థావరములను దహిం చుటకు శక్తి చాలదు. కావున నీకొక నమస్కారము చేసెద నని కార్తవీర్యార్జునుఁడనియె. అంతట భాస్కరుఁడు, ఓయీ! నీయెడల సంతోషించితిని. నీకు సర్వతోముఖములు, నక్షయ ములు, నా తేజస్సుతోఁ గూడికొన్నవియునగు నుత్తమము లయిన బాణముల నొసంగెదను. వానిచే నీ స్థావరజగత్తును శోషింపఁజేయఁగలవు. స్థావరములను దహించుటచేనాకుఁ దృప్తి కలుగుననియె. రాజంగీకరించెను. సూర్యదత్తములగు నా శరజాలమును బ్రయోగించి, గ్రామములను, ఆశ్రమములను,

పల్లెలను, పట్టణములను, జక్కని తపోవనములను, ఉపవనములను భస్మముచేసివైచెను. ఇట్లు నాల్గుదిక్కులను నాశనము చేసెను. ఈ సమయమున నాపవుఁడను మహర్షి పదివేలయేండ్లు దకమధ్యస్థుఁడై తపము చేయుచుండెను. అమ్మహాముని తపస్సు చాలించి కన్నులు తెఱచిచూడగాఁ దన యాశ్రమమంతయు నర్జునునివలన దగ్ధమయినట్లు గనుఁగొనెను. వెంటనే కార్తవీర్యార్జునుఁడు మున్ను నేను దెలిపినట్లు శపించెను. [అనగా నీ చేసిన దుష్కరమైన కర్మము నోరుండు హరించుననియు, నీ వేయిచేతులు ఖండించి, తపస్వి బ్రాహ్మణుఁడు నగు భార్గవుఁడు పరశురాముఁడు నిను సంహరించుననియు శాపము] ఆ పైన క్రోష్టువంశక్రమము వివరింపఁబడినది మూలము 45, 46 అధ్యాయములు. కృష్ణునివంశము, కుంతి జన్మవృత్తాంతము మొదలయినవి వర్ణింతములు.

సూతుండిట్లనియె. విష్ణుమూర్తి దివ్యమూర్తిని విడిచి మనుష్యులయం దవతరించును. బలిచక్రవర్తి కాలమున దేవాసురుల కపూర్వమైన మైత్రికలుగును. అవ్వల రెండు పక్షములకు సుదారుణమైన యుద్ధములు కలుగును. భృగుశాపనిమిత్తముగా విష్ణు వప్పు డవతార మెత్తును. దాయనిమిత్తముగ దేవాసురసంగ్రామములు పండ్రెండు జరుగును. వాని పేరులు వరుసగా, దెలిపెదను. నారసింహము, వామనము, వరాహము అమృతమథనము, తారకామయము, ఆడీబకము. త్రైపురము, అంధకము, వృత్రాసురవధ, ధ్వాత్రము, హాలాహలము, కోలాహలము, హిరణ్యకశిపుడు నరసింహావతారమూర్తిచే సంహ

రింపఁబడెను. వామనుఁడు బలిని బంధించెను. హిరణ్యాక్షుఁడు ద్వంద్వయుద్ధముచేసి మడిసెను. అప్పుడు వరాహమూర్తి కోరచే సముద్రము రెండుగాఁ జీల్చబడినది. అమృతమథనమున నింద్రుఁడు ప్రహ్లాదుని జయించెను. ప్రహ్లాదుని కుమారుఁడు విరోచనుఁ డింద్రునిమీఁదఁ బగగొని, తారకామయ సంగ్రామమునం దింద్రునిచేతిలోఁ జచ్చెను. అంధకాసురయుద్ధమున శంభునిచే దానవులు, పిశాచులు, అసురులు పెక్కుమంది చచ్చిరి. హాలాహలమున వృత్రుఁడు మడిసెను. విప్రచిత్తియను దనుజుడు తమ్మునితోఁగూడ యోగవిద్యచే ధ్వజరూపమున డాగియుండగా విష్ణు సహాయముచే నింద్రుఁడు వానిని సంహరించెను. కోలాహలమున దైత్యదానవులను జయించి వృషభమూర్తియైన యీశ్వరుండు దేవతాపరివృతుండై ప్రకాశించెను. ఈపండ్రెండుసంగ్రామములు చండామర్కులను రాక్షసగురువుల యజ్ఞమునందు జరిగెననియు, యజ్ఞాంతమునం దవభృథస్నానముచేసి వారిద్దరు దేవతలకు గనిపించిరనియుం గలదు. ప్రహ్లాదుని యనంతరము, త్రిలోకాధిపత్యము దేవేంద్రునికి సంక్రమింపగా, శుక్రాచార్యుఁడు దేవపక్షమునం జేరెను. రాక్షసు లదిచూచి, శుక్రాచార్య! మమ్ము వదలి నీవు వెళ్ళినచో దిక్కుగానము. మేము పాతాళమునకుఁబోయి డాగెదము. అనియాక్రందించిరి. శుక్రుఁడు వారినోదార్చి మంత్రములు, ఓషధులు, రసములు, ధనము మొదలయినసర్వస్వము నాదగ్గరనేయుండును. నాల్గవవంతు దేవతలకుఁజెందినం జెందుగాక! నా సర్వస్వముమీకే యిత్తును, అనిరహస్యముగా

దెలిపెను. ఈరహస్యమును దేవతలు గ్రహించి శుక్రుండు పోయి తన విద్య సర్వమును చదివింపకమునుపే రాక్షసులలోఁ దలగలవారి నెల్ల సంహరింతమని పోయి వారిని జంపనారంభించిరి. దానవులంతట శుక్రుని శరణొందిరి. అప్పుడు శుక్రుఁడాలోచించి ; దేవతలారా! వామనాకారము ధరించి ముల్లోకము లాక్రమించి విష్ణుమూర్తి బలిని బంధించినాఁడు. జంభుని జంపినాఁడు. విరోచనుఁడు చచ్చినాఁడు. పండ్రెండు మహాసంగ్రామములందు రాక్షసులెందరో హతులైనారు. ఇఁక మిగిలినవారు కొద్దిమంది. కావున మీరు పగచాలించి యీయున్నవారిని బ్రతుకనిండు. నేను మీకు నీతులను బోధించెదను నిలువుండు. తరువాత శంకరునిగూర్చి తపమ్మొనరింపఁ బోయెదను. అతనినుండి యుత్తమమంత్రశక్తులను సంపాదించి వత్తును. అప్పుడు మీరు దేవతల నెదుర్కొనవచ్చును. అప్పుడు మీకు జయముకలుగునని బోధించెను. ప్రహ్లాదుండంతట దేవతలతో అయ్యా! మే మాయుధములను బట్టము. నారలు గట్టుకొని యడవులలో తపము చేసికొందుము. కాన యుద్ధము వలదని వారించెను. దేవతలు ప్రహ్లాదుని వచనముల నమ్మి యూరకుండిరి. శుక్రుఁడు తపోనిష్ఠగొని తన తండ్రియాశ్రమము నుండి, తనరాక కెదురుచూడుఁడని దానవులకు సందేశమిచ్చి తాను శంకరు ననుగ్రహింపఁ జేసికొన్నంత శంభుఁడు, ఓయీ! నీవు తలక్రిందుగ నిల్చి తపమ్మొనర్పుము. నీ శిరస్సునందు బ్రహ్మరంధ్రమునుండి పొగవచ్చుదాక నీవట్లు నిష్ఠ సలుపుము. అట్లు చేయుదువేని సర్వమంత్రములు నీకు వశము

లగునని యె. శుక్రుడట్లు ఘోరనిష్ఠలోఁ బ్రవేశించెను. దేవత లభ్యంతర మెఱింగి, బృహస్పతితోఁగూడ యాయుధము నెత్తి రాక్షసులపైకి నడచిరి. అంతట దానవులు బెదరి బెదరి గుమిగూడి, "ఆయుధము దింపినాము. అభయము నిచ్చి గురువు తపస్సునకేగినాఁడు. దేవత లాలోకువగని పెట్టి మీఁదికి వచ్చిరి. జయింపఁజాలము. ఇఁక దిక్కెవ్వఁరు ? శుక్రుని తల్లిని శరణొందుదము" అని యాలోచించి దానవులు శుక్రాచార్యుని తల్లిపాదములంబడిరి. ఆమె, భయపడకుఁడు. నా సన్నిధినే యుండుఁడు. మీకే భయము గలుగదని శరణిచ్చెను. కాని దేవతలా మెదరికి పరువిడి రాక్షసుల బాధింపఁజొచ్చిరి. అత్తఱి నామె కుపితయై ఓరీ! మూర్ఖులార! ఇంద్రునితోఁ గూడ మిమ్మందర మట్టుపెట్టగలను, అని యోగశక్తిచే నింద్రుని కాలుచేయి యాడకుండ స్తంభింపఁజేసెను. దేవత లది చూచి భయభ్రాంతులై పారిపోయిరి. విష్ణుమూర్తి యింద్రుని దనలోఁ బ్రవేశింపుమని చెప్పెను. అది చూచి శుక్రమాత కోపించి, ఓరీ! విష్ణునితోఁగూడ నిన్ను దహించెదను జూడుము నా తపోబల మనియె. అంత విష్ణువును నింద్రుఁడును నామె తీవ్రతకు గడగడలాడిపోయిరి. ఎట్లు తప్పించుకొందుమని కలఁతపడిరి ఇంద్రుఁడు విష్ణునితో వెంటనే యీమెను సంహరింపుము, లేనిచో మనలను బ్రతుకనీయదు. నామాట యెట్లున్నను, నీవుకూడ చిక్కుకొంటివని మఱిమఱి యవమానితుఁడనై తపించుచున్నానని యె. విష్ణుమూర్తి త్వరపడి యామెశక్తి దుస్సహమయి తోఁచి, భయముపడి చేయునది లేక స్త్రీ వధ

కూడదని యెఱింగియు దారి గానక కటారి యెత్తి యామె తల నఱికివైచెను. ఘోరమైన యా స్త్రీవధ చూచి, భృగుమునీశ్వరుండు క్రోధమూర్తియై భార్యావధకు కారణమైన విష్ణు నిట్లు శపించెను. ఓరీ! స్త్రీవధ పాపమని యెఱింగియు, చేసితివిగాన నీ వేడుజన్మములు మనుష్యుడవై పుట్టెదవు. ధర్మము నశించి, యధర్మము వృద్ధిచెందినపుడెల్ల నీవు మనుజలోకమున జన్మించి ధర్మరక్షణము చేయుచుండుము. అని శపించి తన భార్య శిరస్సు తీసికొనివచ్చి మొండెముతోఁ గలిపి, "నేను ధర్మము సమగ్రముగ నాచరించిన వాఁడనేని, యాడినమాట తప్పనేని, యా ధర్మముచే, యా సత్యముచే, జీవింపు"మని చల్లని నీరు ముఖమునఁ జల్లిన నాయిల్లాలు నిద్రనుండి మేల్కొని నట్లు ప్రాణములంబడసి లేచి కూర్చుండెను. సర్వభూతములు బాగుబాగని యెల్ల దిశలందుఁ బ్రశంశించినవి. ఈ కథయద్భుతమై దేవతలకుఁ బ్రాణోపకారిగను, దానవులకు సుఖకారిగను బరిణమించెను. ఇంద్రుఁడు దీనికి సంక్షోభించి చేయునది లేక తనకూతురగు జయంతిం బిలిచి యిట్లనియె. కుమారీ! ఈ శుక్రుఁడు తీవ్రవ్రతము సేయుచున్నాడు. వీనికి భయపడుచున్నాను. నీవేగి మృదుమధురములగు విలాస వచనములచే వానిని వశపఱచుకొనఁగలవా? మనోహరములగు మాటలచేతను, సపర్యలచేతను వానిని లోఁగొనఁ గలవేని నాకుఁగావలసినది లేదు. నిన్నాతనికిచ్చివైచితిని. పొమ్మనియె. జయంతియుం దండ్రిమాట కెదురాడక శుక్రుఁడు ఘోరతపముచేయుచున్న యెడకుఁజని, యొకానొక యక్షునిచేఁ దలక్రిందుగాఁ గూల్పఁబడి స్వరూపధ్యాననిష్ఠుఁడై

శల్యమాత్రావశిష్టుఁడై పొగ గ్రమ్మియున్న శుక్రాచార్యు నిం గని మధురమధురముగా నాతనింగొనియాడి, తన కరకమలములచే నాతని మేనొత్తుచు, శీతలోపచారములు సేయుచు పెక్కేండ్రు పరిచర్య లొనరించె. ధూమవ్రత మొక వేయియేండ్లకు పూర్తియై శంకరుఁడు వరముకోరుకొమ్మని యాదేశించెను. మఱియు నిట్టిఘోరమైన వ్రతముఁ జేసినవారింకొకరు లేరు. తపస్సుచేత, బుద్ధిచేత, పాండిత్యముచేత, బలముచేత, తేజస్సుచేత, నీవొక్కఁడవే దేవతలందరిని గెలువఁజాలుదువు. ఈ రహస్యమెవ్వరికిం దెలుపకుము. నీవు సర్వాధికుఁడవయితివి. అని తెలిపి కృపామూర్తి యగు శంభుం డతనికి ప్రజాధిపతిత్వము ధనాధిపతిత్వము, అవధ్యత్వము ననుగ్రహించె. ఇట్లు పరమేశ్వరునివలన వరములు వడసిన తరువాత నతని మేను పులకరింప భక్తిరసప్రవాహమున నను కొనకుండ నతని నోట నిట్లు శంకర స్తవము ప్రాదుర్భవించె. అతఁడట్లు తలక్రిందుగానేయుండి శివుని వినుతించెను. [చూడు శివస్తుతి అధ్యాయము 47] వినయ వినమితుండై బాష్పపరిప్లుతుఁడై భక్తి పరిపుష్టముగ నిట్లు వినుతించి, యీ స్తోత్రమున నీ సమగ్రరూపముం వర్ణింపలేనైతినేని యగుంగాక ! నీ భక్తుఁడను బ్రహ్మణ్యమూర్తీ ! నన్నను గ్రహింపుమని శంకరుని వేడుకొన నమ్మహాదేవుఁ డాతని మేను తన కరకమలంబు నందాకి, ప్రీతుఁడై సంపూర్ణదర్శన మొసంగి యచటనే యంతర్ధానమయ్యెను. అట్లు మహేశ్వరుండు సన శుక్రుండు, తన కిన్నాళ్లును బరిచర్యచేయు సుందరివంకఁ గనుఁగొని, సుందరి ! ఎవరిదానవు. ఎవ్వతెవు. నేను దుఃఖించిన దుఃఖం

చుచు, తపోనిష్ఠఁబూని నన్నేల సేవించుచుంటివి. నీ భక్తికిని, నీ శమదమాదిగుణసంపత్తికిని జిత్తమున మెచ్చితిని. నీ కేమి కావలెను ? నీ కోరిక యేమో తెల్పుము. ఎంత కష్టమైనను నీ కోరిక సమకూర్చెదను. అన విని జయంతి, తపోధన ! నీ వెఱుంగనియది కలదే ? నా హృదయము నీ కవగతమే. అన శుక్రుఁడు, దివ్యదృష్టిచే దాని మనోగతంబరసి, భామినీ ! నాతోఁ బది సంవత్సరములు రమింపవలయుననికదా నీ వాంఛ. అట్లే యగుంగాక ! మా యింటికిఁ బోవుదమురమ్మి అని తోడ్కొనిపోయి యామెను బాణిగ్రహించి, మాయాశక్తిచే సర్వభూతములకును గనిపింపక యామెతోఁ బది సంవత్సర ములు క్రీడించెను. అసురులు తమ గురుని యింటికేగి దర్శింపఁ బోగా నందాతఁడు కానరాఁడయ్యె. బృహస్పతి యీ రహస్య మెఱింగినవాఁడు కావున, ఇంద్రుని ప్రోత్సాహముచే, శుక్రుని వేషము వేసికొని యసురులను దనయొద్దకు రమ్మని పిలిచెను. వారును దరికివచ్చిరి. వారికి విద్యలనేర్పెదనని మోసగించెను. అవ్వల శుక్రునికి దేవయాని జనించెను. అప్పటికిఁ బదేండ్లు గడచినవి. అంతట శుక్రుఁడు తన శిష్యులగు నసురకోటిచే యజ్ఞములు చేయింపవలయునని తలంచెను. దేవీ ! నాకు యాజ్యులు (యజ్ఞము చేయింపవలసినవారు) రాక్షసులు. వారిని జూడఁబోయెదనని జయంతితోఁ బలుకగా నామె సంచలించి, వెలవెలవోయియు, నతనింగని, భక్తుల నాదరింపుము. ఇది సత్పురుషుల ధర్మము. కాన దానికి లోపముసేయకు మని యనుమతించెను. అంతట శుక్రుండేఁగి చూచినంతట, తన రూపము వహించి బృహస్పతి యసురులకు గురువై వారిని

వంచించిన సందర్భము గ్రహించి ఓయీ ! నేను శుక్రుడను. హరుని సంతుష్టిపరచి వచ్చితిని. మీరు సురగురునిచే వంచితులైతిరనెను. ఆమాటవిని రాక్షసులువిస్మయముపడియొకడుకూర్చుండియున్నవాఁడును, నొకఁడు నిలువబడియున్నవాఁడునుగనున యిద్దరి శుక్రులనుజూచి కంగారుపడి, మోహితులై నిజము తెలియరైరి. శుక్రుఁడు వారింగని, మీకు నే నాచార్యుడను. ఇతఁడు దేవతల కాచార్యుఁడు. నన్ననుసరింపుఁడు. వీనిం ద్యజింపుడనియె. కాని దానవులు నమ్మరైరి. అది గని తపోధనుఁడును, బుద్ధిశాలియునగు బృహస్పతి యించుకయుఁ జలింపక ధైర్యముతో వారింగని "నేను మీ గురువగు శుక్రుడను. వీఁడు దేవగురువగు బృహస్పతి. నా రూపుగొని మిమ్ములను మోహింపఁజేయు చున్నాడు" అనెను. అసురులందరు గుమిగూడి యొక్క మాటగా నిట్లనిరి. "ఇతఁడు మనలను బది సంవత్సరములనుండి శాసించుచున్నాఁడు. ఇతఁడు సమర్థుఁడు. మనకు గురు వితఁడే." అని యభినందించి మ్రొక్కికొని చిరకాలాభ్యాసవశమున మోహితులై యతనినే గురువుగా గ్రహించిరి. అంతియగాక యా దానవులు గ్రుడ్లెఱ్ఱచేసి కుపితులై "మాకు హితుండగు గురుఁడీతఁడు. నీవు పొమ్ము. మాకు నీవు గురువవుకావు. భార్గవుఁడుకానిమ్ము, అంగిరస్సు కానిమ్ము, ఎవఁడైననేమి ? మాకీతఁడే యాచార్యుఁడు. ఇతని యాజ్ఞతో వర్తింతుము. కావున మంచిది. నీవు వెంటనే వెళ్ళిపొమ్ము," అని పలికి బృహస్పతినంటియుండిరి. అంతట శుక్రుఁడు కోపవశుఁడై పరాభవమోర్వలేక ఓరీ! నేను దెలియఁజెప్పినను వినక, నన్ను సేవింప

కున్నారు కావున సంజ్ఞాహీనులై (మతిభ్రష్టులై) యవమానము నందుదురుగాక! యని వారల శపించి తనదారిం దాను జనియెను. శుక్రుని శాపమునకు గురియైనతోడనే కృతార్థుఁడై బృహస్పతి యయ్యసురులకు నిజరూపమును జూపి యంతర్ధానమయ్యెను. ఆ వెనుక దానవులు విభ్రాంతులై అయ్యో! మోసపోయితిమి. బృహస్పతి మనల ముందును వెనుకను గూడ కొట్టిపోయినాఁడు. ఇప్పుడు దిక్కు లేదు. అని పరితపించి, ప్రహ్లాదుని ముందిడుకొని శుక్రాచార్యుని సన్నిధికి పరుగెత్తిరి. తలలు వాంచికొని నిలువఁబడిన శిష్యుల నాతఁడు చూచి, మెత్తిపాడిచెను. ప్రహ్లాదునితోఁగూడి, దుఃఖించుచు, కన్నీళ్ళు గార్చుచు, "గురూత్తమ! నీ భక్తులము. నిన్ను సేవించువారము. నీవు కనఁబడనిచుప్పుడు, మోసమువలన బృహస్పతిని సేవించితిమి. ఒడలెఱుంగక పొరపాటు చేసితిమి మమ్మిప్పటి యట్లనుగ్రహింపనేని పాతాళమున నణంగిపోయెదము. అని వాపోయిరి. శుక్రుఁడు దయతలఁచి, భయపడకుఁడు. పాతాళమునకు పోనక్కర లేదు. విధి బలవత్తరము. కానున్నది కాక మానదు. పోయిన తెలివి మఱల మీకు వచ్చునుగాక! దేవతల జయించినమీఁదటనే పాతాళమునకు వెళ్ళుదురుగాక! నా ప్రసాదముచే మీకు ముల్లోకములు వశములగును. ఇది దేవతలకు త్తమదశాకాలము. బ్రహ్మ వీరికింతదనుక చెప్పినాఁడు. సావర్ణికమున మీకు మరల రాజ్య లాభమగును. నీ మనుమఁడు బలి లోకేశ్వరుఁడు కాఁగలఁడు. విష్ణువు చెప్పియున్నాఁడు. ఈశ్వరుఁడు నాతోడను నిట్లే చెప్పెను. కాలవశుఁడై భూతముల కదృశ్యుఁడై యాతఁడున్నాఁడు. నీకు బ్రహ్మ

మరియొక వరము నిచ్చియున్నాఁడు. నీవు నసురులతోఁ బాటుగ నిరుత్సాహివై యున్నావు. నీతో నిజము చెప్పుటకు వీలు లేదు. బ్రహ్మ నన్ను జెప్పవలదని నిషేధించినాఁడు. ఇదిగో వీరిద్దరు నాశిష్యులు. బృహస్పతియంతవారు. దేవాసురులేకమై వచ్చిన నోర్వఁగలవారు. అని శుక్రుఁడు దెలుపఁగా నసురులు సంతుష్టులై ప్రహ్లాదునితోఁ గూడ వెళ్లిపోయిరి. అప్పల దేవతలను యుద్ధమునకుఁ బిలిచిరి. ఘోరమైన దేవాసుర సంగ్రామము ప్రవర్తించెను. శుక్రశాపముచే చండామార్కులు దేవతలలోఁ గలియుటచే నసురులు పరాజితులైరి. విష్ణుమూర్తి ధర్మప్రణాశమైనపుడెల్ల యవతరించి యసుర సంహార మొనర్చి ధర్మ స్థాపన చేయుచుండెను. కాలముచెడి వచ్చిన కతన నసురులు ప్రహ్లాదుని యాలోచనలోఁ గూడ నిలువరైరి. అందుచేవారు సామాన్యమనుష్యుల చేతిలోఁగూడ చత్తురనిముద్న బ్రహ్మయే చెప్పియుండెను. చాక్షుషాంతరమున దేవతలు యజ్ఞారంభముచేయగా నారాయణాంశమవతరించెను. వైవస్వతాంతరమున బ్రహ్మ పురోహితుడయ్యెను. నరసింహావతారము రెండవది. అందు రుద్రుఁడు పురోహితుఁడయ్యెను. మూఁడవ యవతారము వామనావతారము. ధర్ముఁడు పురోహితుఁడయ్యెను. ఈ మూఁడును దివ్యసంభూతులని పేరొందినవి. మిగిలిన యేడు సంభూతులును మానుషములు. అవి నారాయణునికి శాపవశమునఁ గల్గిన యవతారములు. మొదట త్రేతాయుగమున జతుర్థాంశమున దత్తాత్రేయుడయ్యెను. అతనికి మార్కండేయుఁడు పురోహితుఁడు. పదునేనవ త్రేతాయుగమున నుత్తంకుఁడను పురోహితుడు కలిగి

మాంధాతచక్రవర్తియై యవతరించెను. అది యైదవ యవతారము. పందొమ్మిదవ త్రేతాయుగమున విశ్వామిత్రుఁడు పురోహితుఁడుగా సర్వక్షత్రియ నాశకుఁడై జమదగ్నికుమారుఁడైన పరశురాముఁ డవతరించెను. వశిష్ఠుఁడు పురోహితుఁడుగా నిరువదినాల్గవ త్రేతాయుగమున రాముఁడవతరించెను. ఇతని దేడవయవతారము. ఎనిమిదవయవతారమున నిరువది యెనిమిదవ ద్వాపరమునఁ బరాశరునివలన విష్ణువు వేదవ్యాసుఁడై యవతరించెను. అతనికి జాతూకర్ణుఁడు పురోహితుఁడు. తొమ్మిదవదానియందును బుద్ధుఁడై యవతరించెను. దేవసుందరరూపమున నాతఁడు జనించెను. అతనికి ద్వైపాయనుఁడు పురోహితుఁడు. ఆ యుగములోనే యుగసంధికాలములోనే పారాశర్యుఁడు పురోహితుఁడుగాగల విష్ణుయశస్సనువానికి కల్కి యవతరించెను. కల్కికి యాజ్ఞవల్క్యుఁడు పురోహితుఁడుగా నుండును. నాస్తికులను నశింపఁజేయును. అతని కాయుధధారులయిన బ్రాహ్మణులు వేలకొలదిమంది సహాయులయి యుందురు. అప్పుడు బ్రహ్మద్వేషులగు శూద్రరాజుల నందరిని నాశనము చేయును. ఇరువది యెనిమిదవ యుగమున కల్కిమూర్తి సైనికులతో శూద్రులను, వృషలులను వెదకివెదకి చీల్చి చెండాడును. సర్వభూతప్రకోపముచేయును. వాయ్వాదిభూతములు విజృంభించునన్నమాట, సముద్రావధియగు పుడమిలో నధార్మికులగు వారినందరిని సంహరించి చరితార్థుడై ప్రజలను సమృద్ధిమంతులుగానొనర్చును. పిమ్మట ప్రజలు తమంత తామకస్మాత్తుగాఁ గుపితులై యొండొరులను జంపుకొందురు. అవ్వల కల్కిమూర్తి యంతర్ధాన మందును. అవ్వల రాజులు నశింతురు. ప్రజలు

రక్షణ లేక యొండొరుల బాడిచికొని ప్రజలు నిరాధారులై దుఃఖితులయ్యెదరు. పురములను, బట్టణములను విడిచి, పెద్ద పిన్న భేదము నశించి, ఆశ్రమధర్మములు చెడి, వర్ణవిభాగము నశించి నశించెదరు. గ్రామములందుఁగూడ నన్నవిక్రయము జరుగును. (పూటకూటిండ్లు బయలుదేరును.) రాజవీధులలో వేదము లమ్మఁబడును. స్త్రీలు మానము నమ్ముకొందురు. హ్రస్వదేహులు స్వల్పాయుష్కులు బహుబాధాపీడితులు నయి ప్రజ లడవులపాలగుదురు. నదులు, పర్వతములు, నాశ్రయించి, దుంపలు, ఆకులు, పండ్లును దినుచు, పట్టలు, చర్మములు గట్టుకొని యొండొరులను బాడిచుకొని చచ్చుచు నుత్పాతాములకువశులై, స్వల్పధనులై కలిసంధ్యాంశమున క్షీణించి క్షీణించి, కలియుగముతోపాటు నశింతురు. ఇట్లు కలియుగావసానము కాగా కృతయుగారంభమగును. యదువంశ ప్రసంగమున విష్ణుమశస్సును వర్ణించుపట్టున దేవాసుర చరిత్రము తెల్పితిని.

యదువంశమున తుర్వసుని పరంపర వర్ణింపబడినది. ఆ వరుసలో సుతపుఁడని వాని కుమారుఁడు బలి పుట్టెను. అతఁడు మహాయోగి. వంశము క్షీణించుచున్నదని యెఱింగి, సంతానము నిల్వవలయునని తాను స్వయముగా మనుష్య జన్మ మెత్తెను. అతని కుమారు లైదుగురు. అంగుఁడు, వంగుఁడు, సుహ్మఁడు, పుండ్రుఁడు, కలింగుఁడు బ్రాహ్మణుని. కతని క్షేత్రమునందుఁ భార్యయందు సంతానము కల్గెను. వారు బ్రాహ్మణులైన వంశకర్తలైరి. బలికి బ్రహ్మ వర మిచ్చెను. మహాయోగిత్వమును కల్పాంతమువర కాయువును,

అజయ్యత్వమును, ఉత్తమ ధర్మబుద్ధియు, మూడుకాలములను జూడఁగలశక్తియు, సంతానప్రాధాన్యమును, ధర్మయుద్ధ జయమును తత్త్వదర్శనమును చాతుర్వర్ణ్యసంస్థాపనము ననునవి బ్రహ్మవరప్రసాదలబ్ధములగు శక్తులు, అనిన విని మునులనిరి. బలిచరిత్ర వినవలతుము, అతని పట్టమహిషి యెవరు? అతని కెన్నవ కుమారుఁడుగా ఋషిపుట్టినాఁడు. అతని మహిమ సమగ్రముగ తెలుపుము, అనిన సూతుం డిట్లనియె. ఉశిజుఁడను ఋషి పండితుండొకఁ డుండెను. అతని భార్య మమత. ఉశిజుని యన్నయగు బృహస్పతి తమ్ముని భార్యను గామించెను. ఆమె మరడింగని "నేను గర్భిణిని. గర్భస్థుఁడగు నీశిశువు కోపింపఁగలఁడు. ఈ శిశువు సాంగోపాంగముగ వేదముల పఠించుచున్నవాఁడు. నీవో యమోఘరేతస్కుఁడవు. ఈ సమయము గడచిన తరువాత నీ యిష్టము చెల్లించుకొనవచ్చును" అనిన, నఖండతేజశ్శాలియగు బృహస్పతి యెంతటి మహాత్ముఁడైనను కామవశుఁడైఁ మనస్సును బట్టుకొనలేకపోయెను. అకాముకయైన యామెతో నతఁడు ధర్మాత్ముఁడయ్యు నొడలు తెలియక కలిసికొనను, అతఁడు రేతస్సును విడుచుచుండగా లోనున్న శిశువు "ఓ తండ్రీ! బృహస్పతీ (వాచస్పతీ) ఇందిద్దరికిఁ జోటులేదు. నీవమోఘవీర్యుఁడవు. ఇంతకు ముందే నే నిందుంటిని. అనిన బృహస్పతి కోపించి. యన్న కుమారుడైఁన యాశిశువును శపించెను. ఇట్టికాలమున గర్భమందుండియు నన్నవలదను చున్నావుగాన నీవు దీర్ఘమైన తమస్సులో (అంతులేని చీఁకటిలో) ప్రవేశింతువుగాక! యనెను. ఆ శిశువు

దీర్ఘతముఁడనుపేర జన్మించెను. అతఁడూర్ధ్వరేతస్కుఁడు. అఖండకీర్తివంతుఁడునై యుండెను. బృహస్పతియంత టియోజోవంతుఁడై యుండెను. అతఁడు భ్రాతయాశ్రమమున నివసించుచుండెను. వాని పినతండ్రికొడుకు వాని పోషణముచేసెను, ఒకనాడు తనంతట తానుగా నొక వృషభ మాతనిదరికి వచ్చెను. అది సురభియను కామధేనువుబిడ్డ. యజ్ఞార్థము తెచ్చికొన్న దర్భలవంకకది పోవుచుండెను. దీర్ఘతముఁడు దాని కొమ్ములుపట్టుకొని కదలకుండ నిలిపివేసెను. ఆవృషభము తండ్రీ! నీయంతబలవంతు నింతకు మున్నెన్నఁడు నేను జూడలేదు. నన్నువదలి పెట్టుము. నీయెడఁ బ్రీతుఁడనైతిని. వరమిచ్చెదను. కోరుకొమ్మనెను. దీర్ఘతముఁ డదివిని బ్రతికియుండగా నన్నువదలించుకొని పోనేరవు. నీ వితరుల సొత్తుదినుదానవు, నిన్ను విడువ ననియె. వృషభమిట్లనియె. నాయనా! మాకు దొంగతనము, పాతకము ననునవి లేవు. భక్ష్యాభక్ష్యములు, పేయాపేయములు లేవు. ద్విపాత్తులకు (మనుజులకు) సర్వధర్మములు చెప్పఁబడియున్నవి. మేము చతుష్పాత్తులము. కార్యాకార్యములు, గమ్యాగమ్యములు మాకు లేవనెను. అది విని దీర్ఘతముఁడు తొట్రుపడి, గోధర్మమిది యని యెఱింగి, దానిపట్టు వదలి యథాశక్తిగా నన్నపాన మొసంగి యనుగ్రహింపఁ జేసికొనెను. అట్లది యనుగ్రహించి వెళ్ళిపోగా నాఋషి భక్తియుక్తుఁడై గోధర్మమును మనస్సున నిలిపి గోనిష్ఠ కలవాఁడై యుండెను. అప్పాల తన తమ్ముఁడు గౌతముఁడను వాని భార్య నతఁడు సంగమింపఁ గోరెను. ఆమె యవమానింపగా నతఁ డెద్దువలెఁ బ్రవర్తించి యామెచేసిన పరాభ

వము సహింపఁడయ్యెను. గోధర్మము ననుసరించి తనకు కోడలివరుసదియైన మరదలిని గామించెను. ఆమె చేతు లడ్డము పెట్టి బలవంతముగా వాని నాపెను. ముందు జరుగఁబోవు విషయము నాతఁడు తెలిసికొని యామె తన మహిమచే నిట్లనియె. ఓయీ! మానవధర్మవిపర్యయముగా నిట్లు నీవు చరించుచున్నావు. కూతురువరుసదానను. నీకు గమ్యాగమ్యములు తెలియవు. గోధర్మము ననుసరించియున్నావు. దుష్టుఁడవగు నిన్ను వదలివేసెదను. నీ కర్మము నీవనుభవింతువు. అని యొక కట్టెపై నెక్కించి సముద్ర మందో గంగలోనో వదలివేసెదను. నీవు గ్రుడ్డివాఁడవు. ముసలివి కావున నింతమాత్రము నీకు సహాయపడెదను. అని వానిని మోసికొని పోయి ప్రవాహమునఁ బారవైచెను. అందు గొట్టుకొనిపోవు నతనిదరికి బలిచక్రవర్తి వచ్చిచూచి, వానిని దీసికొనిపోయి యతఃపురము నందుంచి, భక్ష్యభోజ్యములచేఁ దృప్తిపఱచి సంరక్షించెను. అతఁడు సంతసించి బలికి వరమిత్తుననియె. బలిచక్రవర్తి సంతానముగోరి "నాక్షేత్రమునందు ధర్మార్థతత్త్వజ్ఞులయిన కుమారులను బుట్టింపు"మని యాతని నర్థించెను. ఆ దేవర్షి యట్లే చేయుదుననియె, బలి తన భార్యయగు సుధేష్ణ యను దాని నాతనికడ కంపెను. ఆమె వానిని గ్రుడ్డివానిగా ముసలిగా నెఱింగి వెళ్ళదయ్యెను, అది వేఱొక స్త్రీని దాసీని పంపెను. ఆమెయందా ఋషి కాక్షీవంతుఁడు మొదలగు వారిని శూద్రులను గనెను. బలి యిట్లనియె. ఋషిధర్మములందు నిపుణులును, సర్వసమర్థులును, బ్రహ్మవాదులును శుచిమంతులు నగు నక్కుమారులనుగని వీరు నాకుఁ బుట్టినవారని

బలి పలికెను. కాదు నాకుఁ గలిగిరని దీర్ఘతముఁ డనెను. సుధేష్ణ చేసినపని యిది యని తెలిపెను. బలి సుధేష్ణ చేసిన వేషమునకు దానిని భయపెట్టెను. మరల యామెను సర్వాలంకారయుత నొనర్చి ఋషిదగ్గరకుఁ బంపెను. దీర్ఘతముఁ డామెను గని ఉప్పుగలిసిన పెరుగుతోడను, తేనెతోడను గలిసిన నాశరీరము నాపాదమస్తకముగ నాకుము. అసహ్యించు కొనకుము. నీవు కోరినకుమారులను గాంచఁగలవని తెలిపెను. అతఁడు చెప్పినట్లెల్ల యామె చేసెను. కాని యపానస్థానమును మాత్రము వదలిపెట్టెను. అతఁడును, దానిఁగని. అపానము లేనివాఁడు నీకొక కుమారుఁడు ముందు కలుగు ననెను. ఆమె మహాభాగ! నా చేసిన సేవకు సంతసించితివి. యథాశక్తిగ నేను మీ మాట చెల్లించితిని. నా కిట్టి యపకారము చేయుట దగదు. దయచూడుము. అని వేడుకొనెను. నీ యపరాధము వలననే యిట్లేర్పడినది. కాన నేను చేసినదేమియు లేదు. నీకుఁ గుమారుఁడు ఫలమివ్వఁడు. మనుమఁడు నీ కుత్తమఫలము సమకూర్చును.దీర్ఘతముని యంశమున సుదేష్ణకు అంగ,కళింగ, పుండ్ర,సుహ్మ,వంగనామకులైదుగురుకుమారులు బలిచక్రవర్తికిఁ గలిగిరి. దీర్ఘతముని ప్రభావమున వారికి బ్రాహ్మణ్యము సిద్ధించెను. అవ్వల మనుష్యస్త్రీయందు వతనికి సంతానము కలిగిరి. దీర్ఘతముని సురభి గాంచి యిట్లనియె. నీవు గోధర్మమును బరిపాలించితివి. నీ భక్తికి మెచ్చితిని. కావున నీయొక్క తమస్సును (అజ్ఞానమును) ఆఘ్రాణించి తొలఁగించెదను. నీ యందు బార్హస్పత్యమయిన పాపమున్నది. నీ ముదిమిని మృత్యువును, తమస్సునుగూడ మూర్కొని తొలఁగించెదను.

అని వెంటనే యాతనిని వాసనచూచి యా దోషములను హరించెను. అంతట నమ్ముని ఆయుష్మంతుఁడు, వపుష్మంతుఁడు చక్షుష్మంతుఁడు నయ్యెను. గోవుచే హరింపఁబడిన తమంబుగలవాఁడగుటచే నతఁడప్పటినుంచి గౌతముఁడన నొప్పెను. కాక్షీవంతుఁడు తండ్రితో గిరివ్రజమున కేగి, తండ్రితోఁబాటు చిరకాలము తపమాచరించి, శూద్రివలనఁ గలిగినశరీరమును త్యజించి బ్రాహ్మణ్యము నొందెను. తండ్రి యక్కుమారుని గొనియాడి దేహమువీడి బ్రహ్మలోకమున కరిగెను. కాక్షీవంతుఁడు బ్రాహ్మణ్యమునొంది వేయుమంది కుమారులం గనెను. వారు కౌష్మాండులు గౌతములునని ప్రఖ్యాతిగాంచిరి. దీర్ఘతముని యొక్కయు, బలిచక్రవర్తియొక్కయు సమావేశము వారి సంతతినిగూర్చి తెల్పితిని. బలి తన యైదుగురు పుత్రులవలనఁ గృతార్థుఁడై యోగమాయతోఁగూడి, సర్వభూతములకు నదృశ్యుఁడై యుండెను. అంగుఁడు మొదలుగాఁగల యతని కుమారుల వంశపరంపర విస్తారమయ్యెను. లోమపాదుఁడతనివంశములోనివాఁడే. అతని కుమార్తె శాంత. ఆమెకు ఋష్యశృంగునకు వివాహమయ్యెను. ఋష్యశృంగుని యనుగ్రహముచే చతురంగుఁడు దాశరథియై జనించెను. చతురంగుని కుమారుఁడు పృథులాక్షుఁడు. వాని కుమారుఁడు చంపుఁడు. వారిపట్టణము చంప. దీనికి పూర్ణభద్రుని ప్రసాదముచే హర్యంగుఁ డుదయించెను. వీరి పరంపరలో సత్యకర్మయను వాని కధిరథుఁడను సూతుఁడు గల్గెను. అతఁడే కర్ణుని పెంచిన వాఁడు.

పూరువు కుమారుఁడు జనమేజయుఁడు. వాని వంశము సువిస్తృతమయ్యెను. ఆ పరంపరలో వాఁడే దుష్యంతుఁడు. వాని కుమారుఁడు భరతుఁడు. అతని వంశమునాఁకే భారతులు. భరతుని కుమారులు [illegible] మరుత్తులు బృహస్పతికుమారుఁడైన భరద్వాజుని భరతుని కుమారునిగా సంక్రమింపఁ జేసిరి. ఈ భరద్వాజుఁడే దీర్ఘతముఁడు. దీర్ఘతముని కథ యిదివరకే వర్ణితము. బృహస్పతియు మమతయు విడచివెళ్లిన యీబాలుని యమరులు కరుణించి కొని వచ్చి పుత్రార్థియై యజ్ఞముఁ జేయుచున్న భరతుని హవిర్భాగములకు మెచ్చి అతని కా కుమారు నిచ్చిరి. ఆబాలునికి వితనుఁడనియు పేరుగలదు. ఆ భరద్వాజునకు బ్రాహ్మణులు క్షత్రియులునగు సంతానము పెక్కుమంది గలిగిరి. అందుఁ గొందరు బ్రాహ్మణత్వమును బొందిరి. వారి వంశము లనంతములుగాఁ బెరిగినవి. అ వంశపరంపరలలో కురువను చక్రవర్తి పుట్టెను. ఆతఁడు భూమిని పెక్కుసంవత్సరములు దున్నుచుండగా నింద్రుఁడు భయపడి వానికి వరమిచ్చెను. ఆ క్షేత్రము కురుక్షేత్రమని ప్రసిద్ధికెక్కెను. ఆపరంపరలో ప్రతీపుఁడను రాజునకు దేవాపి, శంతనుఁడు బాహ్లికుఁడను ముగ్గురు పుత్రులు కల్గిరి. శంతనుఁడు మహావైద్యుఁడు. అతఁడు కృశించి రోగగ్రస్థుఁడైనవానిని జేతులతో దాకగనే యువకుఁడగుచుండెను. అందుచేతనే శంతనుఁడనుపేరతనికి సార్థకము. అతని వంశము

నందు ధృతరాష్ట్రపాండురాజులు, విదురుఁడును జనించిరి ద్రౌపది ధర్మరాజువలన ప్రతివింధ్యుని, భీమునివలన శ్రుతసేనుని, అర్జునునివలన శృతకీర్తిని, సహదేవునివలన శృతకర్మని, నకులునివలన శతానీకుని గాంచెను. భీమునకు హిడింబియందు ఘటోత్కచుని, కాశియందు సర్వగుని గాంచెను. సహదేవుఁడు మాద్రియను భార్యయందు సుహోత్రుఁడనువానింగనెను. నకులుఁడు కరేణుమతియను నామెయందు నిరమిత్రునింగనెను. అర్జునుఁడు సుభద్రయం దభిమన్యుంగాంచెను. ధర్మరాజు దేవకియందు ఔధేయుఁడను కుమారునింగాంచెను. అభిమన్యుని కుమారుఁడు పరీక్షిత్తు. పరీక్షిత్తు కుమారుడు జనమేజయుడు. అతడు వాజసనేయకుని బ్రహ్మగా నియమించుకొనెను. వైశంపాయనుఁడతనిని శపించెను. ఓరీ! నీ మాట ప్రపంచమున నిలువదు. నీవుజీవించియుండగనే క్షత్రియయాజకులు అనగా క్షత్రియునిచేత యజ్ఞము చేయింపగలవారుండ రని శపించెను. అది జరిగెను. జనమేజయునికి శతానీకుడు. అతనికి సోమకృష్ణుఁడు కలిగిరి. ప్రస్తుతము మీరుచేయు సత్రయాగమూ సోమకృష్ణుని పరిపాలనా సమయమునందే జరుగుచున్న దని తెలిపి సూతుండు శౌనకాదులకు భవిష్యద్రాజచరిత్రముఁను తెలుపఁబోఁడంగెను మఱియు క్షేమకుఁడను రాజువరకు బ్రహ్మ క్షత్ర వంశములు కలియుగములో నిలిచి యుండున నెను.

## —• కర్మయోగ ప్రశంస •—

సూతుండిట్లనియె. లోక మేకార్ణవమయినపుడు మత్స్య మూర్తి మనువునకు కర్మయోగము, సాంఖ్యము నుపదేశించెను. అది వినిపింతునని ఋషుల కిట్లనియె. జ్ఞానయోగము కంటెఁ గర్మయోగము ప్రశస్తము. దానినుండియే జ్ఞాన ముదయించును. కర్మహీనునికి జ్ఞానము కలుగదు. ధర్మమూలము వేదము. వేదవేత్తల యాచారముకూడ ధర్మమునకుమూలమే. ఆత్మగుణము లెనిమిది. అవి సర్వభూతదయ, క్షాంతి, ఆర్త రక్షణము, అసూయలేకుండుట, అంతర్బాహ్యశౌచము, అనాయాసములయినకార్యములందు మంగళాచరణము, ద్రవ్యములందు కార్పణ్యములేకుండుట, పరదారధనాదుల యందు కోరికలేమి అనునవి. ఈ గుణములు కలిగి శ్రుతిస్మృతి ప్రోక్తమగు క్రియాయోగము గలిగెనేని దాని మూలమున జ్ఞానయోగము తనంతనే సిద్ధించును. కర్మయోగము లేక జ్ఞాన యోగ మెవ్వనికిని గలిగినట్లు లేదు. బ్రహ్మ, విష్ణువు, సూర్యుఁడు, వృషభవాహనుఁడు (శంకరుఁడు) అష్టవసువులు, పదునొకండుగురు గణాధిపతులు, లోకపాలురు పితరులు, మాతృదేవతలు అను వీరు చరాచరములయందుఁ గూడియున్న విభూతులు. బ్రహ్మ, విష్ణు, సూర్య, శంకరులు నలుగురు సర్వమునకు మూలము. ఈ నలుగురసమిష్టికి అవ్యక్తాధి

పతిత్వము గలదు. ఈ నలుగురను నభేదముభావించి పూజించు నేని, చరాచరమంతయుఁ బూజింపఁబడినట్లే. బ్రహ్మాదులకుఁ బరంధామమయినది వేదము. వేదాధిష్ఠానమగు 'పూష'యను దేవత పూజనీయము. ఈ దేవతలను, అగ్నిముఖమునఁగాని, ద్విజముఖమునఁగాని పూజింపవలయును. దానవ్రతోపవాసాదులు పూజాసాధనములు.

## — పురాణసంఖ్య —

సూతుండు శౌనకాదులకుఁ జెప్పెను. సర్వశాస్త్రములకు ముందుఁ బురాణమును బ్రహ్మ స్మరించెను. అనంతర మాతనినాల్గుముఖములనుండి వేదములు ప్రవర్తించెను. కల్పాంతరమునఁ బురాణమొక్కటియే శతకోటి ప్రవిస్తరమై యుండెను. లోకములు దగ్ధములయినపుడు వాజిరూపధరుండనై (గుఱ్ఱమునై) వేదములను, వేదాంగములను, న్యాయమును, మీమాంసను, ధర్మశాస్త్రమును గ్రహించి మత్స్యాకారము నొంది యీ లోకమున కనుగ్రహించితిని. కాలక్రమమున నింత పెద్దగ్రంథమును గ్రహింపలేరని నేనే వ్యాసుఁడనై ప్రతిద్వాపరమందును బురాణములను నాల్గులక్షల శ్లోకసంఖ్యతోఁ బదునెన్మిదిగా విభాగించితిని. ఇప్పటికిని దేవలోకమున నూరుకోట్ల గ్రంథమున్నది. దానియర్థము నాల్గులక్షల శ్లోకములచే సంక్షేపింపఁ బడియున్నది.

## —◆ మహా పురాణములు ◆—

| పేరు | ఎవరెవరికిఁ దెల్పిరి | శ్లోకసంఖ్య | దానవిధి | సమయము | ఫలము |
|---|---|---|---|---|---|
| బ్రాహ్మము | బ్రహ్మ, మరీచికి | ౧౩౦౦౦ | జలధేనువుతో | వైశాఖ పూర్ణిమ | బ్రహ్మలోకము |
| పాద్మము | | ౫౫౦౦౦ | సువర్ణ కమలముతో | జ్యేష్ఠ మాసమున | అశ్వమేధ ఫలము. |
| వైష్ణవము | వశిష్ఠుఁడు పరాశరునికి | ౨౩౦౦౦ | నువ్వులతో | | |
| | | | ఘృతధేనువుతో | ఆషాఢ పూర్ణిమ | వరుణలోకము |
| వాయవీయము | వాయువు చెప్పినది | ౨౪౦౦౦ | గుడ ధేనువుతో | | |
| | | | వృషభముతో | శ్రావణ పూర్ణిమ | శివలోకము |
| భాగవతము | | ౧౮౦౦౦ | బంగారు సింహాముతో | భాద్రపద పూర్ణిమ | పరమపదము |
| నారదీయము | నారదుఁడు | ౨౫౦౦౦ | ధేనువుతో | ఆశ్వయుజ పూర్ణిమ | పునరావృత్తి రహిత స్థానము. |
| మార్కండేయము. | మార్కండేయుఁడు పక్షులతో | ౯౦౦౦ | బంగారు ఏనుగుతో | కార్తిక పూర్ణిమ | పౌండరీక ఫలము |
| ఆగ్నేయము | అగ్ని వశిష్ఠునికి | ౧౬౦౦౦ | బంగారు పద్మముతో | | |
| | | | తిల ధేనువుతో | మార్గశీర్ష పూర్ణిమ | సర్వక్రతు ఫలము |
| భవిష్యము | బ్రహ్మ మనువునకు | ౧౪౫౦౦ | బెల్లపు కుండతో | పుష్య పూర్ణిమ | అగ్నిష్టోమ ఫలము |
| బ్రహ్మవైవర్తము | సావర్ణి నారదునకు | ౧౮౦౦౦ | | మాఘ పూర్ణిమ | బ్రహ్మలోకము |
| లైంగము | అగ్నిలింగ మధ్యమందుండి శివుడు | ౧౧౦౦౦ | తిల ధేనువుతో | ఫాల్గున పూర్ణిమ | శివసారూప్యము. |

| పేరు | ఎవరెవరికి చెప్పిరి | శ్లోకసంఖ్య | దానవిధి | సమయము | ఫలము |
|---|---|---|---|---|---|
| వారాహము | విష్ణువు భూమితో | ౨౪౦౦౦ | బంగారు గరుడపక్షితో తిల ధేనువుతో | చైత్ర పూర్ణిమ | విష్ణులోకము |
| స్కాందము | కుమారస్వామి | ౮౧౧౦౦ | బంగారు శూలముతో | మీనమాసమున | శివపదము |
| వామనము | బ్రహ్మ | ౧౦౦౦౦ | | శరదృతువులో విషువత్తునాడు | విష్ణులోకము |
| కూర్మము | కూర్మరూపి జనార్దనుడు | ౧౭౦౦౦ | బంగారు కూర్మమూర్తితో | అయనములయందు. | గోసహస్రదాన ఫలము |
| మాత్స్యము | మత్స్యమూర్తి మనువునకు | ౧౪౦౦౦ | బంగారు మత్స్యమూర్తితో ధేనువుతో | విషువమున | సర్వభూమండల దానఫలము. |
| గారుడము | కృష్ణుడు గరుడునకు | ౧౭౦౦౦ | బంగారు హంసలతో రెండు బంగారు కంబళీములతో | వ్యతీపాతమున | సిద్ధి శివలోకము వేయి రాజసూయ యాగముల ఫలము |
| బ్రహ్మాండము | బ్రహ్మ | ౧౨౨౦౦ | బంగారు ధేనువుతో | | బ్రహ్మలోకము |

—•••—

## ఉ ప పు రా ణ ము లు

| | | |
|---|---|---|
| నారసింహము (పద్మాంతర్గతము) | నరసింహస్వామి | ౧౮౦౦౦ |
| నందీశ్వరపురాణము | కుమారస్వామి | |
| సాంబపురాణము (భవిష్యాంతర్గతము) | | |

ఆదిత్యపురాణము, మరియొకటి కలదు. కాని యిది పదునెన్మిదిపురాణములలోఁ జేరినదికాదు. పురాణము లన్నియు బ్రహ్మ, విష్ణు, రుద్రుల మహిమను జెప్పుచున్నవి. పురాణములు సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశచరితము నను పంచలక్షణములు కలిగియున్నవి. ధర్మార్థ కామమోక్షములను వివరించుచున్నవి. సాత్త్వికపురాణములు విష్ణు మహిమను, రాజసపురాణములు బ్రహ్మ మహిమను, తామసపురాణములు, అగ్ని, శివుల మహిమను వర్ణించు చున్నవి. సంకీర్ణములయిన పురాణములు సరస్వతి, పితృదేవతల మహిమను దెల్పుచున్నవి. సర్వపురాణోపబృంహకముగా భారత మను నితిహాసమును లక్షగ్రంథముగా వ్యాసులు రచించిరి. రామాయణము శతకోటిప్రవిస్తరమై దేవలోక మందున్నదానిని వాల్మీకిమహర్షి నారదోపదేశమువలన రచించెను. ఇట్లు పురాణేతిహాసకావ్యరూపమయిన యీ యార్షవాఙ్మయమంతయుఁ జేరియయిదులక్షల ఇరువదియైదు వేల గ్రంథమయియున్నది. ఈ పురాణప్రశంస దేవర్షిపితృప్రీతికర

మయి విన్నవారలకు, చదివినవారలకు ననంతఫలదాయకము విలసిల్లుచున్నది. ఇటుపై దానధర్మ వ్రతోపవాసాది విశేషములు వర్ణితములు. చూ మూలం. ౫౪ అ. ౬౩ అ - వరకు.

## —♦ అగస్త్యచరితము ♦—

భూర్లోకము, భువర్లోకము, స్వర్లోకము, మహర్లోకము, జనోలోకము, తపోలోకము, సత్యలోకము, నని సప్తదేవలోకములు ప్రసిద్ధములు. వీని కధిపతియగుట యెట్లు? ఇహలోకమున చక్రనిరూపము, ఆయుర్దాయము, సౌభాగ్యము, లక్ష్మీప్రసన్నత యెట్లు కలుగు నన మహేశ్వరుఁడు నారదుని కిట్లనియె. ఇంద్రుఁడు మున్ను వాయువును దోడిచ్చి యగ్నిని రాక్షసదహనమునకుఁ బ్రోత్సహించెను అత్తఱి నెల్ల యసురులు దగ్ధులైరి. కాని తారకాసురుఁడు, కాలదంష్ట్రుఁడు, కమలాక్షుఁడు పరావసువు, విరోచనుఁడు ననువారు యుద్ధమునుండి పారిపోయి సముద్రమున డాగిరి. అగ్నిమారుతములు వారినేమియుఁ జేయఁజాలక యూరుకొనిరి. అదిమొదలా రాక్షసులు దేవమునిసంఘములను మనుష్యులను, జంగమభూతము లన్నిటిని బీడించుచు సముద్రముం జొచ్చుచుండిరి. ఇట్లు జలదుర్గమాశ్రయించి యవ్వీరులు పంద్రెండేండ్లు ప్రబలులై చరించిరి. ఇంద్రుఁ డగ్నిని వాయువును బిలిచి, మీరిద్దరు నీ సముద్రము నింకించి వేయుఁడన, వారు, "ఇదిచాలా ధర్మవిరుద్ధము అనేక జీవకోటి కాశ్రయమైన యీ సముద్రమును నశింపఁ జేయరాదు. పాపమగునన నింద్రుఁడు మిక్కిలి కంపితుఁడై దేవతలకు

ధర్మాధర్మములవలని ఫల మంటదు. విశేషించి మీ యిద్ద రుష్మ ప్రభావసంపన్నులు, నామాట గాదంటిరి. కావున మీ రిద్దరు నొక్కటే శరీరమునొంది మునిరూపధరులై యహింసాది వ్రతము ననుష్ఠించువారై మనుష్యలోకమున సంచరింతురు గాక యని శపించెను. మనుష్యజన్మనొందిన యగస్త్యుడను మునివై నీవు సంద్రమును ద్రాగినపుడు నీకు మరలవాయువుతో బాటు దేవత్వము వచ్చునని యగ్నింగూర్చి యింద్రుడు పలి కెను. ఇట్టిశాపముచే వారు భూమిపైగూలి కుంభమునుండి మనుజులై జనించిరి. మున్ను విష్ణువు ధర్మునికుమా రుడై గంధమాదనమున దీవ్రతపంబొనర్చెను. అతని తపోనిష్ఠ చెడుచుట కింద్రుడు మన్మథుని వసంతుని నప్సరో గణము తోడిచ్చిపంపెను. వారి విలాసముల కించుకయు హరి సంచలింపడయ్యెను. అందులకు మన్మథాదులు విషాద మొందిరి. వారి నోదార్పవలయునని నారాయణుడు తన తొడనుండి త్రిలోకమోహినియగు నొక కామినిని సృష్టించెను. ఆమెయే యూర్వశియని ప్రసిద్ధిగాంచినది. ఆమెంగని మిత్రుడు మోహించెను. ఆమె యతనికడ కేగుచుండగా వెంటబడి వరుణుడామెచీరకొంగు పట్టుకొనెను. కాని యామె వరుణు నింగని "నేను మున్ముందు మిత్రునిచే వరింపబడితిని." అన వరుణుడు, "నీ చిత్తము నాయందుంచి మిత్రునితో సంగ మింపు"మని కోరిన నది యందుల కొప్పుకొనెను. మిత్రుడది యెఱింగి ఓసీ! నీవు వేశ్యావృత్తితో వర్తించితివి గాన మనుష్యలోకమున సోమసుతుండగు బుధునికుమారుని (పురూరవుని) బొందుమని శపించెను. మిత్రావరుణులు జల

కుంభమునఁ దమ వీర్యము నుంచిరి. అందుండి యిద్దరు ఋషు
లుదయించిరి. ఒకనాడు నిమియను రాజు వారితో జూద
మాడుచుండగా వశిష్ఠమహర్షి విచ్చేసెను. నిమి యామహర్షిని
బూజించుట యెఱుంగఁడయ్యెను. దానికి వశిష్ఠుండు కోపించి
దేహములేనివాఁడ వయ్యెదవు. (విదేహుఁడవు) అని శపించెను.
ఆ రాజుకూఁడ వశిష్ఠు నట్లే శపించెను. అన్యోన్యశాపహతులై
వారిద్దరు బ్రహ్మను శరణొందిరి. బ్రహ్మయాజ్ఞచే నిమి, నేత్ర
ములయందు నివసించెను. అందువలన నిమేషములు (ఱెప్ప
పాట్లు) ఏర్పడెనఁట. వశిష్ఠుఁడు జలకుంభమున వసించెను.
అందుండి తెల్లనివాఁడై నాల్గుబాహువులు కల్గి జపమాలయు
కమండలువుం దాల్చి అగస్త్యుఁ డనుపేర శాంతాత్ముఁడైన
ఋషిశేఖరుఁడుగా నుదయించెను. మలయపర్వతమున
వైఖానసవిధానమున భార్యతో దుష్కరమైన తపంబొనర్చెను.
కొంతకాలమునకుఁ దారకాసురునిచే బీడింపఁబడుచున్న
లోకము ననుగ్రహింపనెంచి సముద్రమునంతనుఁద్రాగివైచెను.
అంతట శంకరాదు లతనికి వరము లిచ్చిరి. అతఁ "డిర్వదినైదు
కోట్ల బ్రహ్మకల్పములుదాక దక్షిణపర్వతమార్గమున వైమా
నికుఁడనై సంచరింతును. నా విమానోదయముకాగానే (అగ
స్త్యోదయసమయమునన్నమాట) నన్ను బూజించినవాఁడు
సప్తలోకాధిపతియగు"నని వరమడిగెను. దేవత లట్లే యనుగ్ర
హించిచనిరి. అందుచే నగస్త్యోదయమం దర్ఘ్యమీయవలయునని
శాస్త్రములు తెల్పుచున్నవి. అగస్త్యార్ఘ్యవిధానము వర్ణితము
(చూ. 61 అధ్యా. 44 శ్లో - 54 వరకు) ౬౧ అధ్యాయము
నుంచి ౧౧౨ వరకు వ్రతవిశేషములు వర్ణితములు.

గ్రహయజ్ఞము — గ్రహస్వరూపము — శాంతకాముఁడు

గ్రహయజ్ఞము చేయువిధానము 93 అధ్యాయమున వర్ణితము. నిష్కాముఁడై యీ యజ్ఞము చేసినవాఁడు విష్ణుపదమందునని కలదు. 94 అధ్యాయము గ్రహస్వరూపము నిట్లు వర్ణించుచున్నది.

సూర్యుఁడు : పద్మాసనుఁడు, పద్మహస్తుఁడు, పద్మగర్భము నందలి రంగువంటి కాంతిగలవాఁడు, ఏడుగుఱ్ఱములు ఏడుపగ్గములు గలవాఁడు. రెండు భుజములు కలవాఁడు.

చంద్రుఁడు : తెల్లనివాఁడు, తెల్లనివస్త్రములు ధరించినవాఁడు తెల్లని వాహనములు కలవాఁడు, గదాపాణి. వరదుఁడు.

కుజుఁడు: రక్తమాల్యాంబరములం ధరించువాఁడు, శక్తి, శూలము, గద, ధరించువాఁడు, నాల్గుబాహువులు కలవాఁడు, తెల్లని రోమములు కలవాఁడు. వరదుఁడు.

బుధుఁడు: పసుపుపచ్చని మాల్యములు నంబరములు ధరించువాఁడు. కొండగోగుపువ్వువంటిరంగుగలవాఁడు, (కర్ణికారము) ఖడ్గము, చర్మము, గద, ధరించువాఁడు సింహవాహనుఁడు. వరదుఁడు.

గురుఁడు: పసుపు పచ్చనివాఁడు, నాల్గు భుజములు కలవాఁడు దండధరుఁడు, అక్షమాల కమండలువు ధరించువాఁడు. వరదుఁడు.

శుక్రుఁడు: తెల్లనివాఁడు. నాల్గుభుజములుకలవాఁడు, దండ

ధరుఁడు. వరదుఁడు. అక్షమాల కమండలువు ధరించు వాఁడు.

శని: ఇంద్రనీలమురంగు గలవాఁడు, శూలధరుఁడు. వరదుఁడు. గ్రద్దనెక్కినవాఁడు. విల్లు బాణములు ధరించినవాఁడు.

రాహువు: భయంకరముఖుఁడు, ఖడ్గము, చర్మము, శూలము ధరించువాఁడు. నీలవర్ణపుసింహాసనమున నుండువాఁడు.

కేతువు: ధూమ్రవర్ణులు. రెండు బాహువులు కలవారు. గదా ధరులు, వికారముఖులు, గృధ్రాసనులు, కేతువులు (ఈ గ్రహము బహువచనముగా వర్ణితము. కారణము గమనార్హము.) గ్రహములన్నిటికిఁ గిరీటములుండ వలెను. ౧౦౮ అంగుళములు పొడవుండవలెను.

## —♦ భారతవర్ష ప్రశంస ♦—

'భారతవర్షమున స్వాయంభువాదులు పదునల్గురు మనువులు ప్రజాసృష్టి కావించిరి అని వింటిమి. ఇందలి విశేషము తెలుపుఁడన లోమహర్షణి యిట్లనియె. ఈ వర్షమునందు మనువు భరించుటవలన, సృష్టించుటవలన భరతుఁడని పేరొందెను. అతనిపేరిట నిది భారతవర్షమని నిరుక్తినందినది, ఇందుఁ దప్ప వేరొకచోట కర్మాచరణము లేదు. ఈ వర్షము తొమ్మిది భాగములుగా నున్నది. ఇంద్రద్వీపము, కశేరువు, తామ్రపర్ణి గభస్తిమంతము, నాగద్వీపము, సౌమ్యము, గంధర్వము, వారుణము, సాగరావృతమైనమరియొకటి గలదు. ఈ తొమ్మిదవద్వీపము దక్షిణోత్తరములుగా వేయి యోజనములు పొడవు గలది. దీని విస్తీర్ణము పదివేలయోజనములు. కుమారి

మొదలు గంగాప్రవాహముదాక నిది విస్తరించియున్నది. (కుమారి యనఁగా గన్యాకుమారియే కావచ్చును.) దీని చివర మ్లేచ్ఛులు, తూర్పుపడమరలచివర యవనులు కిరాతులు నివసింతురు. చాతుర్వర్ణము లిందు నడుమ నివసించును. యజ్ఞములు, వాణిజ్యమును నిందలివృత్తులు. ధర్మార్థకామములు వీరి పురుషార్థములు. స్వకర్మాచరణము వీరి ధర్మము. ఆశ్రమధర్మముల కిది స్థానము. దీనిం జయించినవాఁడు 'సమ్రాట్టు' అని బిరు దందును. ఇందు సప్తకులపర్వతము లున్నవి. గంగాదినదు లున్నవి. కురుపాంచాలాదిదేశము లున్నవి.

## ♦ పురూరవుఁడు రూపవంతుఁడగుట ♦

ద్విజగ్రామమునఁ బురూరవుఁడను పేర బ్రాహ్మణుఁడుండెను. అతఁడు ద్వాదశియం దుపవసించి జనార్దను నర్చించి రాజ్యవైభవము వడసెను. కాని యతఁడు కురూపియగుటచేఁ బ్రజలాతనియెడ ననురాగము చూపరైరి. అందుల కతఁడు రాజ్యము మంత్రుల కిచ్చి, ఐరావతీనదీతీరమున నున్న వనమునఁ దపంబుచేయుట కేగెను.

♦ అందు హైమవతీనదిం గాంచెను. దేవేంద్రుఁడందు విహరించుచుండును. అందప్సరోగణములు గంధర్వులతోఁ

♦ అప్సరోవిహారము, హిమవన్నగవర్ణము, అందలి వృక్షజాతుల పేర్లు చాలా మనోహరముగా వర్ణితములయి యున్నవి. "మన్మథస్య శరాకారై స్సహకారై ర్మనోరమైః." ఇది మచ్చు.

చూడుడు, అధ్యా 116, 117-120.

గూడి సౌందర్యమదమత్తులై వసించుచుందురు. పురూరవుఁడు సురనదీతీరమునఁ బ్రయాణించి మార్గశ్రమ మపనయించు కొనుచు హిమపన్నగంబునకుఁ జనెను. కాముకుల కగమ్య మును నిష్కాములకు సుగమ్యమునగు నా నగరాజము నా రాజు దరిసి మిక్కిలి యానందించెను. ఐరావతీనది పుట్టినచోటి కతఁడేగి యందు నానావిధవృక్షజాతమును దిలకించెను. అత్రి నిర్మించిన యాశ్రమ మందుఁ గలదు. అం దాతఁడు తపము నారంభించెను. అందప్సరసలు గంధర్వులతో నొనరించు క్రీడావిహార మత్యద్భుతము. పురూరవుఁడందు నిరాహారియై తీవ్రతపోనిష్ఠనుండగా నొకనాటి రాత్రి స్వప్నమున నేటిరాత్రి గడచి, రేపు నీ వత్రిమహర్షి సమాగమ మంది కృతకృత్యుఁడ వయ్యెదవని వినిపించెను. ప్రాతఃకాలమున నతఁడు స్నానాదు లొనర్చి జనార్దనధ్యానపరుండై యున్నంతట నత్రిసందర్శన మయ్యెను. అతనివలన నాతఁడు రూపవంతుఁడై కృతార్థతఁ గాంచెను.

## —♦ త్రిపురోపాఖ్యానము ♦— (129 అధ్యా)

మాయలకు జనకుఁడైన మయాసురుఁడు శత్రువులవలన నోడిపోయి తపస్సుఁజేసెను. వానికి సహాయులుగా విద్యున్మాలి తారకాసురుఁడు గూడ తీవ్రతపంబొనర్చిరి. బ్రహ్మ వారియెడల ప్రసన్నుఁడయ్యెను. త్రిపురనిర్మాణమునకు వర మిమ్మనిరి. బ్రహ్మ యనుగ్రహించెను. నూరేసియోజనములు నిడివిలో నొక్కొక్కపురము విస్తరించిరి.

మయుఁడు ప్రాకారములను, గోపురములను, రథ్యలను

ఉపరథ్యలను, అంతఃపురములను, రుద్రాయతనమును తటాకములను, వాపీకూపములను, సరస్సులను, ఆరామోద్యానములను, సభలను, మనసుచేతనే కల్పించెను. ఉక్కుతో నిర్మించిన యావరణముగల పురమునందు తారకాసురుఁడు నివసించెను. పూర్ణచంద్రసదృశమై వెండిచేత నిర్మింపబడిన పురమునందు విద్యున్మాలి నివసించెను. స్వర్ణమయమైన పురమున మయుఁడు వసించెను. నానారత్నసమలంకృతమయమైన యప్పురములందు దానవులు దర్పితులై వసించుచుండిరి. పాతాళాదిలోకములందుండి దానవులు వచ్చియుందే క్రీడించిరి. మయుఁడొకనాడు తనకువచ్చిన దుస్స్వప్నవృత్తాంతమును రాక్షసులకుఁ దెలిపి దేవతలమీదికి రెచ్చగొట్టెను!

అసురవిహారమునలన ముల్లోకములకును క్షోభకలైను. బ్రహ్మయిచ్చిన వరమువలన మహేశ్వరుడుతక్క నొక్క బాణముచేఁ నీపురములను దహింపగలవాఁడు లేఁడని దేవతలెరింగి శంకరుని శరణొందిరి. ఈశ్వరుఁడు తన విజయయాత్రకనువైన రథమును నిర్మించుకొనిరండని దేవతలకాజ్ఞయిచ్చెను. దేవతలు రథమునిట్లు నిర్మించిరి.

## దివ్యరథము

రుద్రుని పార్శ్వచరు లిద్దరు కూబరకములయిరి. మేరుశిఖరమధిష్ఠాన మయ్యెను. (రథ మధ్యభాగ మన్నమాట) అక్షము మందరమయ్యెను. (బండి చక్రముయొక్క పంచము, ఇరుసు) చంద్రసూర్యులు బంగారు చక్రము వెండి చక్రము

లైరి. శుక్లకృష్ణపక్షములు రెండుచక్రముల అంచులఁ గావించిరి. (నేమి) కంబళాశ్వతరులను సర్పములచేఁ గట్టబడినది. శుక్రాదిగ్రహములిందు సహాయులై యుండిరి. ఆకాశము వరూధము (తొట్టె) యయ్యెను. * గంగ, సింధు, శతద్రువు, ఇరావతి, వితస్త, విపాశ, యమున, గండకి, సరస్వతి, దేవిక సరయు,అను నదులు రథమునం దడుగున పరచిన కమ్ములుగా (వేణువులుగా)నుండెను. వాసుకిప్రభృతి సర్పకులములు బాణములయ్యెను. సురస, సరమ, కద్రువు, వినత, శుచిత్రృష, బుభుక్ష, మృత్యువు, బ్రహ్మవధ్య, గోవధ్య, బాలవధ్య అనునవి గదలుగను శక్తులుగను నిండుండెను. కృతయుగము యుగము (కాడి) అయ్యెను. స్వర్ణకుండలధరులై చతుర్వర్ణములవారు సవిలాసముగా నం దధిష్ఠించిరి. వేదములు నాలుగు గుఱ్ఱములయ్యెను. అన్నాది దానములు గుఱ్ఱముల కలంకారములై యుండెను. పద్మద్వయము తక్షకుఁడు, కర్కోటకుఁడు, ధనంజయుఁడను నాగులు గుఱ్ఱముతోకలకుచ్చులైరి. ఓంకారమునుండి పుట్టినమంత్రములు, యజ్ఞములు క్రతువులు, ఉపద్రవములు, వాని శాంతిక్రియలు పశుబంధేష్టులు మొదలైన వన్నియును మణులుగా, ముత్యములుగా, పవడములుగా

* "ఆదిద్వాయం పక్షయంత్రం యంత్రమేతాశ్చ దేవతాః"
కృతం ద్విజిహ్వానయనం త్రివేణుం శాతకాంభికమ్.
మణిముక్తేంద్రనీలైశ్చవృతంహ్యష్టముఖైస్సురైః
ధృతరాష్ట్రాశ్చ యే నాగా స్తేచ వేశ్యాత్మకా కృతాః
అర్థము చింత్యము.

నా రథము నలంకరించినవి. ఓంకారము కొరడా యయ్యెను. వషట్కారము దాని యగ్రమయ్యెను. శినీవాలి, కుహువు, రాక, అనుమతి, యనునవి కళ్లెములయ్యెను. నానావర్ణములగు పతాకలు ఋతువు లయ్యెను. ధనువు సంవత్సరమయ్యెను. అంబికతోఁ గూడి అజర వింటినారియయ్యెను. కాలము రుద్రరూపము. అది సంవత్సరాత్మకము. అది ధను స్సయినపుడు రుద్రుని భార్య 'ఉమ' అజర యను పేరుతో వింటినారియయ్యెనని యర్థము. ఆమెయే కాలరాత్రి. త్రిలోచనుఁడు త్రిపురములను సగర్భముగా దహించుట కుపయోగించిన బాణము విష్ణుసోమాగ్నిరూపమై (దేవత్రయాత్మకమై) యుండెను. బాణముఖ మగ్నియయ్యెను. బాణశల్యము తమోహరుఁడైన సోముఁడయ్యెను. బాణముయొక్క తేజస్సు విష్ణువయ్యెను. వాసుకి యను సర్పరాజు తేజోవృద్ధికై దానియందు విషము ప్రసరింపఁజేసెను. దానివలన వీర్యవృద్ధియయ్యెను. ఇట్లా దివ్యరథమును సజ్జితమొనర్చి దేవతలు పరమేశ్వరునకు సమర్పింపగా శంకరుఁడది మాటిమాటికిఁ దిలకించి బాగుబాగని పలుమారులు కొనియాడెను. మరియును మీ రెట్టి రథమును సిద్ధమొనర్చిరో యిందులకు తగునట్టి సారథినిగూడ కల్పింపుఁడని పలికెను. దేవదేవుని పల్కులు దేవతలకీ యీటెపోటుల ట్లయ్యెను. సారథి యెవ్వఁడని మిగులఁ జింతించిరి. విష్ణునికంటె మరొక్కఁడు కన్పింపఁడు. అతని నుపాసించి బాణమునందు నిల్పితిమి. అని దేవతలు పర్వతాఘాతమునఁ జలించు వృషభరాజములట్లు నిట్టూర్పు పుచ్చుచు సంక్షోభించిరి. బ్రహ్మ స్వయముగా నావిర్భవించి సారథినగుదునని

పగ్గములఁ బట్టుకొనెను. అంత దేవతలు సింహనాద మొనర్చిరి. బ్రహ్మ రథ మధిష్ఠింపగనే విశ్వేశుఁడు చక్కని సారథి దొరకె నని తాను రథమెక్కెను. ఈశ్వరుఁడెక్కగనె గుఱ్ఱములు భారము నోర్వలేనివై మోకాళ్ళతో భూమిపై దిగఁబడినవి. ధూళి రేగెను. శంకరుఁడు చూచి, సుపుత్రుఁడు దుఃఖితులైన పితరులను లేవదీయునట్లు వేదరూపములైన యా గుఱ్ఱములను లేవనెత్తెను. అంతట సింహనాదములు దిక్కులు పిక్కటిల్లెను. జయజయ ధ్వానములెసంగెను. స్వయంభువు ఓంకారమయ మైన కొరడాగొని గుఱ్ఱములను నడిపించెను. అవి భూమ్యాకాశముల నొక్కటిగావించునా యనునట్లు నడువసాగినవి. నందీశ్వరుఁడు జెండాకఱ్ఱ నూతగాఁగొని నిలువఁబడెను. భార్గవాంగిరసు లిద్దరును దండధరులై సూర్యునివలె వెలుంగుచు రథచక్రములను రక్షించుచుండిరి. శేషుఁడు బాణహస్తుఁడై రథమును, బ్రహ్మాసనమును గాపాడుచుండెను. యముఁడు మహిషము నధిష్ఠించె. కుబేరుఁడు వ్యాళమును, దేవేంద్రుడు గజమును, గుహుఁడు పురివిచ్చి కిన్నరునివలె. కూయు నెమలి నధిష్ఠించి తండ్రిరథమును వెంబడించిరి. నందీశ్వరుఁడు వెనుకను పార్శ్వములందును గూడ రక్షించుచుండెను. ప్రమథగణము లగ్నులవలె వెలుంగుచు శంకరరథమును, వెంబడించిరి. భృగు, భరద్వాజ, వశిష్ఠ, గౌతమ, క్రతు, పులస్త్య, పులహ, మరీచి, భార్గవాంగిరఃపరాశరాగస్త్యాత్రి ప్రముఖులైన మహర్షులు నజేయుఁడు నజుఁడు నగు వారుని విచిత్రాలంకారములగు వచనములచే వినుతించిరి. రెక్కలతో నడచు బంగారుకొండవలె రథ మాకసమున విహరించెను.

ప్రమథగణములు సజలజలదములవలె గర్జించుచు రథమును చుట్టుకొని నడచిరి. తిమితిమింగలావృతమగు సముద్రమువలె, పిడుగులుపడునంతటి ధ్వనికలదియై రథము నడచెను.

అద్భుత రథాసీనుఁడై మంగళాకారుఁడై శంకరుఁడు బయలుదేరగనే నారదుఁడు మయునికడ కరిగి పూజితుఁడై యుత్పాతలక్షణములను వర్ణించి పిరికిమందు పోసెను. మయుడు శంకరుని శరణొందెను. త్రిలోచనుఁడది యెరుగనేయెరుగఁడు. ఐనను మయుని యభిలాష ప్రార్థనామాత్రముచేతనే నెర వేరెను.

శంకరుఁ డీలా వృతమున విడిదిచేసెను. ఇంద్రుని త్రిపుర ముల మీఁదికి పంపించెను. దానవులు తారకాసురునితో వెంబ డించి యుద్ధమునకు నడచిరి. అఖండమైన యుద్ధమారంభ మయ్యెను. విద్యున్మాలియును, నందియును తలఁబడిరి. దేవేం ద్రుఁడు వానిని దుదకు సంహరించెను. అవ్వల తారకాసురుఁడు యుద్ధమునకు వచ్చెను. ప్రమథగణములు వాని ధాకకోర్వలేక పోయిరి. వాఁ డీశ్వరసైన్యము నొక్కుమ్మడిని దహించెను. మయుఁడు మాయాబలముచే శత్రుసంహారమునకుఁ బూను కొనెను. దిక్పాలురు యుద్ధమునకు నడచిరి. మయుడు దేవబల మును ప్రహరించి మాయాబలమున విజృంభించి తనపురము నకు మరలెను.

మఱియు వాఁడు రాక్షసపరివారముతో కలిసి సమా లోచన జరిపెను. ఉత్తమౌషధులతోఁ గూడి అమృతరస పూర్ణమైన యొక దిగుడుబావిని సృష్టించెదను. అని పలికి

సంజీవనౌషధులతో బ్రహ్మ రంభను సృష్టించి నట్లొకబావిని సృష్టించెను.

చంద్రకిరణసదృశమైన జలము కలిగి పరిమిళితమై గుణపూర్ణయగు నంగనవలె నది ప్రకాశించెను. చిత్రరూపమైన కథవలె నది సోపానపరంపరతో రాణించుచుండెను. విద్యున్మాలి మొదలగు రాక్షసుల నందు ముంచి లేవనెత్తగనే యప్పటికప్పుడే హోమము చేయబడిన యగ్నివలె వెలుంగుచు రాక్షసులందుండి బయల్వెడలిరి. విద్యున్మాలి యట్లు లేచి వెంటనే రుద్రునితోఁగూడ నంది యెక్కడ ? ప్రమథులనెడి నక్కలెక్కడ ? మనకు దయ యెక్కడిది ? అని గర్జించుచు యుద్ధసన్నద్ధుఁడయ్యెను. మయుఁడును వానింగని కంట తడి పెట్టుచు స్తుతించి నా జీవితము నిన్నాధారపడియున్నది. అని వాని నుత్సాహపరచెను. అవల భయంకరమగు యుద్ధమారంభమయ్యెను.

విద్యున్మాలి యమృతరసపూర్ణమగు బావినుండి లేచి పరిపుష్టినొంది దేవదేవుని రథముమీఁదికి నడచెను. త్రిపురములందు మరల భేరీశంఖనినాదము వినిపించె. భూమి కంపించెను. రథము భూమిలోనికిఁ గ్రుంగెను. రుద్రుఁడును, సారథియగు బ్రహ్మయును గూడ సంక్షోభించిరి. వా రధిష్ఠించిన యా దివ్యరథము నిలువక సంచరించెను. ధాతుక్షీణత వచ్చినపుడు శరీరము శిథిలమైనట్లు, గ్రీష్మకాలమున జిన్నగుంటయెండినట్లు, అపకారముగాఁ బరిణమించిన స్నేహము ట్లాదేవదేవుని రథము శిథిలమైపోఁజొచ్చెను. దిగబడిపోవుచున్న త్రిలోకరూప

మగు నారథమునుగని బ్రహ్మ వెంటనే మీఁది కెగిరి యఖండ ప్రాణశక్తితో నుద్ధరించెను. బాణాసనం దధిష్ఠించియున్న విష్ణువు బయటపడి, వృషభరూపముధరించి రథమునుద్ధరించెను. తారకుఁడు ప్రక్కనున్న పర్వతము పైకెగిరి బ్రహ్మమీఁదబడగా నతఁడు ములుకోలను త్రొట్టిలోఁబెట్టి నిట్టూర్పులు విడచెను. విష్ణువు వృషభమూర్తియై దైత్యబలమును జూచి చెండాడి త్రిపురములందుఁ బ్రవేశించెను. కలువలు, తామరపూవులు మొదలగువానిగూడి మేఘమండలాకృతియైయున్న దిగుడుబావి యందలి యమృతమునంతను సూర్యుఁడు తమంబునట్లు పీల్చివైచెను. మరలవచ్చి శివబాణమునందు నిల్చెను. అంతట తారకుఁడు సంహరించిన సురబలములు నిహతులై పురంబుఁజొచ్చియు నిలువు కానరైరి. మహేంద్రుఁడు నంది, కుమారస్వామి, గణాధిపతి ప్రభృతులు సింహనాదము లొనర్చుచు జయప్రశంసచేయుచు నిలువఁబడిరి.

మయుఁడు మజిలసభచేసెను. అమృతరక్షకులువచ్చి యమృతరస మింకినవార్త మనవిచేసిరి వృషభమొక్కటివచ్చి త్రాగివేసినది కాని యా రూప మెవ్వరిదో తెలియదనిరి. మయుఁడది విష్ణువుతప్ప నన్యులు చేయరని చేయలేరని నిశ్చయించెను. మనమందరము సముద్రమునందు దాగి యుందుమనెను. త్రిపురాసులందరు మయుని యానతిచే సముద్రమున దాగిన వార్త దేవతలు బ్రహ్మకెఱింగించిరి. రథముచటకే నడపింపుమనిరి. పశ్చిమసముద్రమునకు దేవబృందము విజయయాత్ర సాగించెను.

ఇంద్రుఁడు దేవగణములతో సాగరగర్భమున యుద్ధ మారంభించెను. తారకుఁడు దేవరథము వెంబడించి తీవ్ర యుద్ధమొనర్చెను. హరుఁడొకపాదమున ఋగ్వేదమయమైన గుఱ్ఱము వీపునందును రెండవ పాదము వృషభము మీఁదనుంచి నిలువఁబడి త్రిపురసంహార సమయమునకు నిరీక్షించుచుండెను. శివపదముంచుటవలన నపుడా గుఱ్ఱముః పొదుగును, వృషభము దంతములును రాలిపోయెనఁట. అది మొదలుగ లోకమున గుఱ్ఱములకు పొదుగును, వృషభములకు దంతములు నిగూఢముల్లై కనిపింపకున్నవఁట. నందీశ్వరుఁడు తారకుని గట్టి తీసికొనివచ్చి శివసన్నిధిని నిల్పెను. మఱియు తన గండ్రగొడ్డలిని వాని శరీరముపై నూరి పదనుపెట్టెను. వాఁడును దప్పించుకొని యెదురు తిరిగెను. మయుఁడును విద్యున్మాలియు మరల విజృంభించిరి. మయుఁడు సర్వవిధముల మన మీాపురముని గాపాడుకొందమని రాక్షసులకు హెచ్చరిక చేసెను. ప్రదోష సమయమున త్రిపురములందలి యసురకోటి చంద్రోదయము నంతట యథేచ్ఛా విహారములతో నంగనలతోఁ గ్రీడించిరి.

(చూ. వర్ణన అధ్యాయము 139)

సూర్యోదయముఁ కాగానే మరల యుద్ధమారంభమయ్యె. భయంకరమైన యయ్యుద్ధమున నందీశ్వరుఁడు విద్యున్మాలిని సంహరించెను. మయుఁడు దిక్పాలుర నెదిరించి తీవ్రముగాఁ బోరుచుండెను. ప్రమథగణముల దెబ్బలకుఁ దాళజాలక యసురులు త్రిపుర[illegible]కుం బాఱిపోయిరి. దేవసైన్యమున శంఖములు, భేరులు, మర్దలములు మోాయించిరి, సింహగర్జ

నము లొనర్చిరి. అంతట బుష్యయోగము వచ్చెను. త్రిపుర ములు నశించుట కది యనుకూలమయిన సమయమయ్యెను. అంతట హరుండు దేవతాత్రయ తేజోమయంబైన బాణమును త్రిపురసంహారార్థముగాఁ బ్రయోగించెను. అది వదలగానే యాకసమంతయు సూర్యునిచే వెలింగి, బంగారురంగుగల దయ్యెను. శివుఁ డట్లు తీవ్రమైన బాణమును విడిచి వెంటనే కష్టము, కష్టము అయ్యయ్యో! ఎంతపనిచేసితినని యాక్రం దించెను. నందీశ్వరుం డిది యేమని ప్రశ్నించెను. చంద్రశేఖ రుం డార్తుఁడైనట్లు దోఁచి నందింగని, "నా భక్తుఁడు మయుడు కూడ యిందు దగ్ధుండు కానోపుఁ" అన నంది త్రిపురములం బ్రవేశించి మయునింగని, ఓయీ! త్రిపురనాశనము దారుణ ముగా సంభవించినది. నీ విపుడున్న యింటితోఁ గూడ లేచిపొమ్ము. నేను జెప్పుచున్నాను. అనినంతనే మయుండు, శివభక్తుండు గావున నందీశ్వరుని మాటచే నటనుండి తొలంగి పోయెను. శివబాణ మెందు టాకునట్లు త్రిపురములం గాల్చి వైచెను. అగ్ని, సోముడు, నారాయణుఁడు నను మూడుమూర్తుల యంశములను ధరించి యది మూడుపురములం బూది యొన ర్చెను. దుష్టుఁడగు పుత్రుని దోషముచే కులములు దగ్ధములయి నట్లు త్రిపురములు వినాశ మొందెను. (త్రిపురదాహమున రాక్షసులు, స్త్రీలు, బాలురు పొందిన దురవస్థవర్ణితమైనది. చూ. 140 అధ్యా. శ్లో. 55 నుంచి 78 శ్లో. వరకు) మయు డట్లు పారిపోయి, ధ్రువస్థానమున వసతిగొని యుండెను. కాని యట నిలువలేక ఆప్తోర్యామములను దేవతలుండు లోకముల

కేగెను. అటుఁగూడ నిలువరాదయ్యెను. అంతట మయుఁడు కోరిన శంకరుండు వానికొక గృహము నిర్మించి యిచ్చెను. ఇంద్రుఁడు వానితో వైరము మానుకొనెను. శంకరుని బూజించెను. సర్వదేవతావందితుండై పరమేశ్వరుండు బ్రహ్మాది దేవతల నాదరించి, యంతర్హితుండయ్యెను. ఈ రుద్రవిజయమును జదివినవారును, విన్నవారును సర్వకార్య జయమునంది యీశ్వరు నను గ్రహము వడయుదురు.

## —♦ యజ్ఞములందు పశుహింస తగునా? ♦—

(త్రేతాయుగ విమర్శ)

ఋషు లిట్లడిగిరి. త్రేతాయుగమున యజ్ఞము లెట్లు సాగినవి. తెలుపు మన సూతుండిట్లనియె. ఇంద్రియాత్మకులైన దేవతలు యజ్ఞములందు హావిర్భాగములు గ్రహించుటకు రాగా, అధ్వర్యుఁడు ప్రైషయిచ్చిన సమయములో మహర్షులు ఋషులందరును నిలుచఁబడి, దీనములయిన పశువులను జూచుచు, విశ్వభుక్కను నింద్రు నిట్లు ప్రశ్నించిరి. "యజ్ఞవిధియేమి? ఇది ఘోరమైన యధర్మము. ధర్మముకొఱకు హింసచేయుటయేమి? ఇది క్రొత్తదారిగానున్నది. ధర్మభిన్నమైన యిప్పని నీవారంభించితివి. హింస ధర్మమని యెక్కడను జెప్పఁబడలేదు. కావలయునన్న నీవు యజ్ఞము నాగమవిధానమున నాచరింపుము." అన నింద్రుఁడు మానమోహావశుఁడై వారి మాట నంగీకరింపఁడయ్యెను. అంతట వారికి తీవ్రమైన వాదము జరిగెను. మహర్షు లింద్రునితో వాదించుటకుఁ జాలకపోయిరి. తుదకింద్రునితో సంధిసేసికొని,

యాకసమందున్న వసువుంగని (ధ్రువుని) మధ్యవర్తిగా నిడికొని, నీ యభిప్రాయ మిమ్మని ప్రశ్నించిరి. అతఁడు వారి బలాబలములను గమనింపక వేదశాస్త్రములను మాత్ర మనుస రించి యజ్ఞతత్త్వ మిట్లనియె.

ఉపనీతులు యజ్ఞము చేయవలెను. పవిత్రములయిన పశువులచేత, ఫలమూలములచేతను యజ్ఞము చేయనగును. యజ్ఞమునకు హింసస్వభావమని నాకు దర్శనములందు గనిపించుచున్నది. *తారకాదినిదర్శనులయిన మహర్షులు దీర్ఘములయిన తపస్సులు చేసి హింసలింగములయిన యీ మంత్రముల భావించియున్నారు. ఆప్రమాణమునే నేనును చెప్పితిని; కావున మీరు శాంతివహింపుఁడు. ఓ ద్విజు లారా! మీ మీ మంత్రవాక్యములే ప్రమాణము లగునేని యట్లే యజ్ఞమును బ్రవర్తింపఁజేయుఁడు. అన్నమాట మాత్రము తప్పకూడదు. (యజ్ఞ సంకల్పము చేసి పొరపాటు పడకూడదని భావము) ఈ వాక్యమును విని తమ బుద్ధి కొలఁది విచారించి వారు రాజును శపించిరి. (వసువు నన్నమాట) వారి శాపముచే నూర్ధ్వలోక సంచారియగు నాతఁడు పాతాళలోకమునఁ బడిపోయెను. ఎంత తెలిసినవాఁ డయిన ధర్మసంశయమును దనంతటతా నొక్కఁడుగా నిర్ణయించి చెప్పరాదు. ధర్మమున కెన్నో రకములయిన వాడి యున్నది. ధర్మగతి దుర్బోధ్యము. ఎవ్వఁడైన ధర్మ మిది యింతే యని

---

* తపోదృష్టిచే తారకలను అనగా నక్షత్రమండలమును గనిపెట్టి నవారని యర్థము.

నిశ్చయించి చెప్పుటకు శక్యముగాదు. అట్లు చెప్పఁగలవారు దేవతలు, ఋషులు, స్వాయంభువు, మనువు అనువారు మాత్రమే కావున యజ్ఞమున హింస యవసరము లేదు. ఋషులు మున్నే చెప్పియున్నారు. కోట్లకొలది ఋషులు తమ తపస్సులచే స్వర్గమునందియున్నారు. కాన హింసా యజ్ఞమును మహర్షులు ప్రశంసింపరు. ఉంఛము, దుంప, పండు, ఆకుకూర, ఉదకపాత్రము మాత్రము తమకుఁ గలిగి నంత యిచ్చి స్వర్గము నందినవారు గలరు. అద్రోహము, అలోభము, దమము, భూతదయ, శమము, బ్రహ్మచర్యము, తపస్సు, శౌచము, అనుక్రోశము (జాలి) ఓర్పు, ధైర్యము, సనాతనధర్మమునకు మూలములు. ఇవి యందరికిని లభ్యము లయ్యెడి గుణములు కావు. ద్రవ్యము, మంత్రము అనువానితో గూడినది యజ్ఞము. సర్వసమత్వ రూపమయినది తపస్సు. (సమరసదృష్టి) యజ్ఞములచే దేవతల నందఁగలుగును. తపస్సుచే వైరాగ్యము రూపొందఁగలుగును. రూఢమైన వైరాగ్యముచేఁ బ్రకృతినిజయించి కర్మసన్న్యాసమువలన బ్రహ్మను, వైరాగ్యము వలనఁ బ్రకృతిలయమును, జ్ఞానమువలనఁ గైవల్యమును బొందును. ఇవి యైదుగతులు చెప్పఁబడియున్నవి. ఇట్లు యజ్ఞ ప్రవృత్తి విషయములో స్వాయంభువాంతరమున దేవతలకు, ఋషులకుఁ బెద్ద వివాద మేర్పడెను. తపస్సిద్ధులయిన బ్రహ్మ క్షత్రియులెందరో వినఁబడుచున్నారు. వారు ప్రియవ్రతోత్తాన పాదులు, ధ్రువుఁడు, మేధాతిథి, వసువు, సుధాముఁడు, విరజుఁడు, శంఖపాత్తు, రాజసుఁడు, ప్రాచీనబర్హి, పర్జన్యుఁడు, హావిర్ధా

నుఁడు మొదలయినరాజులు. వీరందరు రాజర్షులు. అందుచే యజ్ఞముకంటెఁ దపస్సు సర్వకారణములచేతను గొప్పదిగా నున్నది. బ్రహ్మ యీ సృష్టి తపస్సుచేతనే కావించెను. సర్వము తపోమూలమే కాని యజ్ఞమూలము కాదు. తపోరూపమైన యజ్ఞమే స్వాయంభువాంతరమునఁ బ్రవృత్తమయ్యెను.

## ద్వాపరయుగస్వరూపము

త్రేతాయుగధర్మము లన్నియు మారిపోవును, శ్రుతులు స్మృతులు రెండువిధములై పోవును. నిశ్చయార్థము తేలకుండపోవును. అందుచే ధర్మతత్త్వ ముండదు. ద్వాపరమున వర్ణాశ్రమాది ధర్మములు తారుమారయి కలిలోఁ బూర్తిగా నశించును. ఇందు ఒకటే వేదము నాల్గు విభాగము లగును. దృష్టివిభ్రమముగల ఋషిపుత్రులు వేదములను భిన్నభిన్నము లొనర్తురు. వారు బ్రాహ్మణాదులను జేర్చి, స్వరక్రమములనుఁ దారుమారొనర్చి ఋగ్యజుస్సామ సంహితలను సంగ్రహ మొనర్తురు. బ్రాహ్మణము, కల్పసూత్రములు, భాష్యవిద్యలు, మొదలైనవి భిన్నార్థకములై చెడును. ఆధ్వర్య్వ మొక్కటే మును పుండెను. అధ్వర్యువికి సంబంధించిన ప్రక్రియ ద్వాపరమున సామాన్యవిపరీతార్థములచే వ్యాకులమైపోవును. అథర్వణ సామమంత్రములు కొన్ని లుప్తములై, పెక్కు వికల్పములకులోనై, భిన్నదర్శకులగు పండితులచే వేదార్థము వ్యాకులమయిపోవును. దృష్టిలోపము, మరణము, వ్యాధులు, ఉపద్రవములు ద్వాపరమునఁ గల్గును.

ప్రతికరణములచేతఁ జేసిన పనులవలన నిర్వేదము కలుగును. నిర్వేదముకలిగి దుఃఖనివారణ విచారణకల్గును. విచారణవలన వైరాగ్యము,దానివలనదోషదర్శనము దానివలన జ్ఞానోదయము కలుగుచుండును. ఆయుర్వేదము, జ్యోతిషము, అర్థశాస్త్రము, హేతుశాస్త్రము, కల్పసూత్రప్రక్రియ, భాష్యవిద్యలు, స్మృతులు, ప్రస్థానములు మొదలయినవాని కెన్నో వికల్పములు విరుద్ధాన్వయములు మానవుల బుద్ధిభేదమునుబట్టి యేర్పడును. సర్వభూతములకు కాలము క్లేశకరమగును. లోభము, వాణిజ్యము, యుద్ధము,తత్త్వములయం దనిశ్చయము. వేదశాస్త్రవిపర్యాసము, వర్ణసాంకర్యము, కామద్వేషములు కల్గును. వేయి సంవత్సరములు పూర్ణాయుర్దాయమగును. మనోవాక్కాయములచే నతికష్టమువిూద వార్త జరుగును.

## — కలియుగ స్వరూపము —

మనోవాక్కాయములచే *వార్త సిద్ధింపనే సిద్ధింపదు. కలిలో రోగములు హెచ్చు. ఆకలిభయ మెక్కువ. అనావృష్టి భయము కల్గి దేశములు తారుమారగును. గర్భమునందో, యౌవనమందో, యీడుగడచియో, మధ్యకౌమారమందో, ప్రజలు చనిపోదురు. అల్పతేజస్కులు, అల్పబలులు, పాపులు, మహాకోపులు, అధర్మపరులు, అసత్యవ్రతపరులు, దుర్యాగములు, దురధ్యయనములు, దురాగమములు, దురాచారములు గలవారైన విప్రులుచేయు కర్మదోషమువలన ప్రజలకు భయ మావేశించును. హింసాదిదుర్గుణములు పెచ్చుపెరుగును. వేదాదులఁ బఠింపరు, క్షత్రియులు

* వార్త = వర్తకము.

వైశ్యులతోపాటు సంచరింతురు. శూద్రులకు బ్రాహ్మణులతో మంత్రనిమిత్తమైన సంబంధమేర్పడును. శయనాసనభోజనాదులలో శూద్రసంసర్గము కల్గును. రాజులు శూద్రబహుళులు, పాషండప్రవృత్తికలవారు. కాషాయముల ధరింతురు, * గోచీలు పెట్టరు. కపాలముల ధరింతురు, జీవనార్థము, వేదధర్మ వేషములు దాల్చి కొందరు దేవవ్రతనిష్ఠులట్లు చరించుచు ధర్మమును జెఱతురు. శూద్రులు ధర్మార్థనిపుణులై వేదములం బఠింతురు. శూద్రజులయిన రాజు లశ్వమేధయాగము లొనర్తురు. స్త్రీలను బాలురను గోవులను జంపి, యొండొరులఁ జంపుకొని ప్రజలు నశింతురు. దుఃఖమయ లోక మల్పాయుష్కము. దేశమునుండి దేశమునకు లేచి పోవుట రోగపీడ హెచ్చుగానుండును.

## తారకాసుర చరిత్ర

ఆశ్చర్యకరమును పుణ్యావహము నగు తారకాసుర వృత్తాంతము, కుమారస్వామి జన్మవృత్తాంతమును వినవలయు నని ఋషులన్న సూతుండిట్లనియె.

బ్రహ్మమానసపుత్రుండగు దక్షప్రజాపతి కరువదిమంది కూతులుగలరు. అందు దితియనునామె కశ్యపునిభార్య. ఆమె ఇంద్రజేతయగు గుమారు నిమ్మని భర్త నడిగెను. వేయేండ్లు నియమముగా నున్నచో నీ కోరిన కొడు కుదయించునని యతడు చెప్పెను. ఆమెయు పదేండ్లు వెలితిగా వ్రతమునడపి

* నిష్కచ్ఛాః - గూడకట్టు అన్నమాట.

ఇంద్రుని కాసంగతి తెల్పి, చరణము లిడుచోట తలపెట్టు
కొని పరుండెను, ఆ ధర్మలోపమును గ్రహించి యింద్రుఁ
డామె గర్భమును వజ్రాయుధముచే నేడు తునుకలు చేసెను.
ఒక్కొక్కటి మరల రెండేసి తునుకలు గావించెను. దితి
మేల్కాంచి యేమిరా! క్రూరుఁడవై యిట్టి ఘోర మొనరించితి
వని నిందించిన వాఁడును చేతులుమోడ్చి, పగటివేళ నిద్రించి
తివి. అదియును వ్యత్యస్తముగా జరిగెను. అందుచే నీ గర్భమును
ఛేదింపగలిగితిని. వారు నలుబదితొమ్మండుగురు సుతులుగా
నీ కుదయించి ఆకసమునఁ జరింతురు. వారే మరుత్తులుగా
ప్రసిద్ధిగాంతురు. అని తెల్పిన నామె మరల భర్తకడకేగి
శక్రహంతయగు కొడుకు నిమ్మనియె. పదివేలయేండ్లు నీవు
తపమ్ము చేసిన వజ్రశరీరియగు కుమారుని వజ్రాంగుఁ డనువాని
బడయుదువు పొమ్మని కశ్యపుఁడనుగ్రహించె.

అట్లే కుమారుఁడుదయించె. ఆమె వాని నింద్రసంహార
మునకుఁ బురికొల్పెను. వాఁడు, సహస్రాక్షుని బంధించి తల్లి
కడకుఁ గొనివచ్చెను. ఇంతలో బ్రహ్మవచ్చి వీనిని వదలి
వేయుము. వీఁడు నీకెందులకు? వీఁడు బ్రతికియు చచ్చిన
వాఁడే. చిక్కినక్కియున్న వీనిపై నాగ్రహించుట నీవంటి
వానికి దగదన, నాకేమియు పని లేదు, కాని తల్లియాజ్ఞ
నిర్వర్తించితిని, ఇపుడు నీమాటచే వీనిని వదలెనని వానిని
వదలెను, బ్రహ్మ వరాంగియను కన్యను సృజించి భార్యగా
వానికిచ్చెను. వాఁడు నామెతో తపంబునకేగె. వేయేండ్లు
తలక్రిందుగాఁ దపంబొనర్చె, వానిభార్యయు నిరాహారయై

ఘోరమైన తపంబుచేసె. ఇంద్రుఁడిది యెఱిగి, కోఁతిరూపొంది, యామె యాశ్రమంబును గంపింపఁజేసెను, మేకరూపున వణకించెను. పామురూపొంది యామె పాదములను బట్టుకొని దూరముగా లాగికొనిపోయెను. కాని యామె చలింపలేదు. పిమ్మట నక్కయై ఆశ్రమమును దూషించెను. మేఘమై యామెనేల తడిపివేసెను. ఎంతకును మానకున్న వీని దుర్వృత్తి గాంచి యామె తానున్న పర్వతమును శపింపనెంచెను. ఆ పర్వతము నేనుకాదు, ఇంద్రుడు నీకు ద్రోహము చేయువాఁడని తెల్పెను. ఇంతలో బ్రహ్మ సంతసించి వజ్రాంగునికి వరములిత్తు నని వచ్చెను. వజ్రాంగుఁడు బ్రహ్మకు మ్రొక్కి యిట్లనియె.

నాకు రాక్షసత్వమువలదు. నాకు పుణ్యలోకము లక్షయము లగుఁగాక, తపస్సునందే నాకు కోర్కెకలుగుగాక. శరీరము నిలిచియుండుగాక! అనియడిగిన, బ్రహ్మ వల్లెయనియె. ఆవల వజ్రాంగుఁడాకలిగొని, తన భార్యకై వెదుక నామె యాపర్వతగుహలో నేడ్చుచుండగాఁగని కారణమడిగిన నామె యింద్రుఁడని తెలిసి వజ్రాంగుఁడు కోపించి మరల తపశ్చర్య నూనె. బ్రహ్మ ప్రత్యక్షమై మరల తపమూనుటకు కారణమడిగి, తారకుఁడను బలవంతుఁడైన కొడుకు పుట్టును. వాఁడు దేవతల నుక్కడింప గలవాఁడని తెలిపివెడలిపోయె, తారకుఁడవ్వల జనించె. వాఁడు పుట్టినతోడనే ప్రచండవిక్రముఁడై, రాక్షసరాజ్యాభిషిక్తుఁడై యెసంగె.

పిమ్మట దేవతల జయింతునని, రక్కసులసహాయమున నేకరహస్యమైన గిరిగుహలో తీవ్రతపంబు సేసి, మాసమాస మునకు తనమేని మాంసము నగ్నిలో హోమముచేయ నారం భించెను. సురలడలిరి; లోకములు తల్లడిల్లెను. బ్రహ్మ వచ్చి వరముకోరుమన నెవ్వరికింగాని చంపవలనుగాని యట్లు వరంబు వేడె. బ్రహ్మ "మృత్యు వెవ్వరికిం దప్పదు. కాన దానిం దప్పించి మరొక్కటివేడు" మన నేడురోజులు వయసుగల శిశువు నన్ను జంపువాడు గావలెనని కోరిన విధి సరి యనియె.

అవల వాడు ముల్లోకముల జయించె. దేవతలు వంది మాగధులై వాని విజయము గానముచేయుచుండిరి. రణపండి తుని వాని సంహరింప కార్తికేయు డవతరించె. ఇదివిని తొలుత బ్రహ్మయిచ్చివరము నెంచి, మతిచలించి, సేనల గూర్చుకొని తొలియుద్ధంబునకు నడచె. కుమారునిగాంచి యిట్లనియె. ఓరీ ! నీవు శిశువవు, బంతియాడుకొనుటకుగాని కలహమాడు టకు రాకుము. దానవుల నెఱుగవు, కుఱ్ఱతనముచే నీబుద్ధి యిట్లు పెడతలబట్టినది. అనవిని కుమారస్వామి ఓరీ! తారకా! శాస్త్రార్థముచేయుచున్నావు. శాస్త్రములచే బ్రయోజనము యుద్ధములందు గానము. నేను శిశువునని యేల గేలిసేసెదవు ! కాలసర్పము శిశువుగాదా ! బాలభాస్కరుడు కన్నెత్తిచూడ వలనుపడునా ? అల్పాక్షరము గలది మంత్రముకాకున్నదా ? అని కుమారుడనునంతలో తారకుడు ముద్గరము విసరెను. అప్పుడు దేవదానవుల నడుమ యుద్ధం బతిభయంకర మయ్యె. దానవేశుని తీవ్రబలప్రయోగమున సురబలములు బెదరి చెద

రటగని కుమారస్వామి ఆగుహుఁడుమని శక్తిని ప్రయోగించె. షణ్ముఖప్రయుక్తమగు నాశక్తి వజ్రపర్వతతుల్యమైన యా ఘోరరాక్షసునిహృదయమును జీల్చివైచెను. వాఁడుప్రాణములు వాసి ధరపై గూలెను. లోకకంటకుఁడగు తారకుఁడు గూలినం తనే యమరులకెలవిగానిహర్షము చేకూరె. మహోత్సవంబులలరె. నిలింపు లన్నిలింపసేనాని సింపుమీర వినుతించిన ర్తించిరి. పెక్కు వరములిచ్చిరి. సుఖంబుగ స్వర్లోకము నధిగమించిరి. ఈ పవి త్రమైన కుమారవిజయమును విన్నవారును పఠించువారును కీర్తిమంతులై ఆయువు, భాగ్యము, అభయము, ద్వంద్వా తీతస్థితి పుణ్యవృద్ధియు గందురు. ఇది సర్వకామదమగు చరి త్రము. తను క్షయమయినతఱి షణ్ముఖసాయుజ్యమునందుదురు.

కుమారస్వామి జనన వృత్తాంతము వినవలతు మన సూతుండు మునులతో నిట్లనియె.

## కుమారస్వామి జననము

దేవతలు దానవసంహారమునకుఁ జాలిన సేనానాయ కుండు కావలయునని భావించి, అతఁ డీశ్వరవీర్యసంభూతుఁ డుగా నుండినగాని ప్రయోజనము లేదని యెంచి మన్మథుని ప్రేరేపించిరి. అతడును హిమవంతుని కనుంగుబిడ్డయై జనించి ఉమ యను పేరొంది తపస్సు చేయుచున్న పార్వతీదేవితో త్రిశూలి తపముచేయుచోటికరిగి పుష్పబాణము విసరెను. కామవికార ముదయించుటకు హేతువుచరసి పినాకి మూడవ కంటిమంటచే మన్మథుని భస్మముచేసెను. అవ్వల పార్వతి రూపవిభ్రమములకు హర్షించి యామెను వివాహముచేసికొ

నెను. శంభుడు పార్వతీద్వితీయుడై పెక్కువర్షములు మందర గిరియందు విహరించెను.

అచట గౌరియు చెలికత్తెలంగూడి బొమ్మలుచేసికొని క్రీడించుచుండెను. ఒకప్పుడు గౌరి పరిమిళితమైన నూనె వ్రాసికొని, నలుగు పెట్టుకొని ఆపిండితో నేనుఁగుమోముగల మానవునిగా నొక బొమ్మనుచేసి యాబొమ్మతో కొంతప్రొద్దు వినోదించి గంగలో పడవేసెను. గంగోదకములఁ బడవైచిన వెంటనే యాబొమ్మ విశాలము నున్నతమునైన శరీరముగల వాఁడై యొక బాలుఁ డుదయించెను. వానిని బుత్రునిగా భావించి గిరిపుత్రి హర్షించెను. ఆబాలుడు పార్వతీ సుతుడుగా, గంగలో జనించుట గాంగేయుఁడుగా దేవతలచేఁ గొనియాడ బడెను.

పార్వతీదేవి మరల పుత్రార్థినియై యశోకవృక్షాంకుర ములఁ జక్కఁగాఁ బెంచెను. దేవతలును మునులును వచ్చి వృక్షమును కుమారునిగా భావింతు విదియేమియని యడిగిరి. ఆమె ఉదకములేనిచోట నూయి త్రవ్వించిన పుణ్యాత్ముఁడు, నూతనెన్ని బిందువు లుండునో యన్ని యేండ్లు స్వర్గసుఖ మనుభవించును. పదికూపములతో సమానమయినది దిగుడుబావి, పదిబావులతో సమమొక మడుగు. పదిమడుగులతో సమమయిన వాఁడు కుమారుఁడు, పదిమందికొడుకుల కీడువచ్చునది వృక్షము. ఇది నా మర్యాదయని బదులు చెప్పెను. దేవతలు హర్షించి వెళ్ళిపోయిరి. ఆవల శంకరుఁ డామెనొకచేతఁ బట్టుకొని యొక సుందరవనమందిరమునకు గొనిపోయిఁ పాచికలాడి కోరిక మీర విహరించెను. అంతనొక కోలాహలము వినిపించెను,

ఇదేమని దేవి యడిగెను. వీరు గణాధిపతులు, ఈ పర్వతమున నాడుకొనుచున్నారు. నాసన్నిధికివచ్చినారు అని తెల్ప గిరిజ గవాక్షమునుండి వారినిజూచెను. వారి రూపాకారములు పెక్కు తీరుల నుండెను. మృగచర్మము ధరించి, తెల్లని మేనుగలిగి, ముంజ గడ్డితో నల్లిన మేఖలధరించి, మణిశిలకూర్చిన కల్కము ముఖమునఁ బూసికొని, కలువపూలమాలలఁ దాల్చి, మనోహరుఁడై కంచుతాళముల వాయించుచు, కింనరు లనుగమింప గణములు పాడు గీతముల నవధరించు, నీ ప్రభు వెవ్వరని యడిగిన, పార్వతికి శంకరుఁడు నాకు ప్రియుఁడైన వీరకుఁడు గణేశ్వరవిభుఁడని తెల్పిన, నద్దేవి యట్టికుమారుఁడు నాకుఁగావలె ననియె. అంతఁ జంద్రశేఖరుఁ డవ్వీరకుని బిల్చి పార్వతి కిచ్చిన, నామె యా బాలుని దరిఁజేర్చి, ముద్దాడి శిరస్సు మూర్కొని, ఒడలు తడవి, దివ్యభూషణముచేతను, కింకిణీ మేఖలాదులచేతను, అందెలచేత హారకేయూరాదులచేతను, లేఁతచిగుళ్లచేతను, నలంకరించి, రక్షగట్టి, గోరోచనాపత్ర రేఖలందీర్చి యాడుకొమ్ము పొమ్ము, గంగలో దిగకుము, భయంకరమైన యడవుల కాలువెట్టకుము. అని లాలించి బుద్ధులు చెప్పిపంపిన నతఁడు బాల్యలీలా విశేషముల నా జగన్మాతను సంతసింపజేయుచు, స్వర్గాదిలోకముల విహరించుచుండెను.

ఆవల, శివుఁడు, భవానింగని, భూతిసితమైననామేన నీవు నల్లనిమేనితోఁగూడి, చందనతరువునంటిన పాముువలె నున్నానన నామె కోపముచే నాయంత నేను తపంబుచేసి నిన్ను వరించితి

నని యింత తేలిక చేసితివి. నీవలెనేను కుటిలురాలను గాను విషమురాలనుగాను, నీవు విషముకలవాఁడవని యపఖ్యాతి పొందితివి. దోషాకరుల కాశ్రయమును, నెత్తిన శూలము దింపుకొన్న నీవు నన్ను నల్లనిదానవని గేలిసేయుదు వేటిగాఁడవ యని లేచిపోవ నుంకించెను. శివుడును బ్రతిమాలెను కాని భవాని వినక, కోపము విడక, వెళ్ళిపోనుంకించిన నీవెల్ల యవయవములచే, తండ్రికిఁదగిన కూతురువే. మేఘ మండలము నాకులముచేయు, శిఖరములతో, దురవగాహ్యుడైన నీ తండ్రి వలెనే నీహృదయము కఠినము, దుర్భోధ్యము వంకర మార్గములచే నీతిడు కూడియున్నట్లే నీవును కుటిలురాలవై యున్నావని యెత్తిపొడిచె. అందులకు శర్వాణి పాములచే, పెక్కునాలిక లుండుటయు, బూడిదచే, చంద్రునిచే హృదయ కాలుష్యము, ఎద్దుచే, దుర్బోధ్యత్వమును, స్మశానవాసముచే భయములేకుండుటయు, దిగంబరివగుటచే సిగ్గులేకుంటయు, పుర్రెల దాల్చుటచే దయలేమియు నీకచెల్లినది. అని నిందించి, శివమందిరమునుండి వెడలిపోయెను.

అట్లేగుచున్న తల్లింగని, గణములు దుఃఖించిరి. వీరకుడిది యేమి జననీ! నేనును నీవెంబడి వత్తునని వెంటబడిన నామె యతని మోమెత్తి కుమారా! అట్లుగాదు పర్వతము మీఁదనుండి పడకుము, నేను నల్లనిదానను, మీ తండ్రి యధిక్షేపించిన నోర్వక తపస్సుచేసి, గౌరినగుట కుత్సహించి పోవుచున్నాను. నేను వచ్చుదనుక నీ వీద్వారమున నుండుము. మీ తండ్రి స్త్రీలంపటుడు. కాన మరొక్కతె యిందు ప్రవే

శింపకుండ చూడుమన నతఁడట్లే తల్లియానతిచే ద్వారపాలకు డయ్యె.

## —◆ ఆడివధ ◆—

కాళీదేవి తపంబు చేయుచేరిగి అంధకాసురునికొడుకు తండ్రిని జంపెనని క్రోధముగొని, యీశ్వరుని మందిరములోనికి సర్పరూపమునఁ జొరబడెను. మృత్యువు లేకుండ ననుగ్రహింపు మని బ్రహ్మను వరమడిగి, అది వీలులేదని తెల్పిన రూపము మార్చుకొనుశక్తి నతనివలన వరముగాఁబొందెను. కాన వీడిట్లు రూపు మార్చుకొని, యొకబిలము వెంబడి లోనికేగెను. అటు పోయి, యీ రూపమువిడిచి పార్వతీరూపము వహించి శర్వుని మోసపుచ్చ నెంచెను. అవలమరల భయంకరమైన దంతములధరించి శివుని సంహారింప నెంచెను. పార్వతీరూపమున నున్న యీ యసురంగాంచి హరుడు నిజమనుకొని మఱల ప్రసన్నురాలవైతివి. వచ్చితివా నీవు లేకున్న నా గృహము శూన్యముగ నున్న దన, వాఁడాతని యభిప్రాయము గ్రహింప నేరక యేమేమో పల్కెను. శూలి వాని మర్మముగ్రహించి చిఱునవ్వు నవ్వి, పార్వతి గుర్తెఱింగినవాఁడు కాన, ఎడమప్రక్కనున్న పద్మరేఖను గానక వాఁడు రక్కసుఁడని యెఱిఁగి, తానును కపటముగొని, వజ్రాస్త్రమును సంధించి వానిని సంహారించెను.

## —◆ వీరకుని శాపము ◆—

కావలికాచు వీరకుడా సంగతియే యెఱుంగడు. నాగ దేవత తన దూతయైన వాయువుమూలమున దేవి కీ యంశ

మెఱింగించిన నామె, మనస్సులో ఖేదపడి వీరకునిగని, తల్లి నగు నా యాజ్ఞ నుల్లంఘించి శంకరుని సన్నిధికి స్త్రీలను పోనిచ్చితివి కాన నీకు హృదయము లేని జడమయిన రాయి తల్లి యగుగాక యని శపించెను. ఇట్లు శపించిన పిమ్మట క్రోధమూర్తి యగు నయ్యంబ మోమునుండి కోపము సింహరూపమున వెలు వడెను. ఆ సింహమును పంపవలయునను బుద్ధి నామెకుతోచె ను. అంత చతుర్ముఖుఁడటకు వచ్చి యేమికావలయునని యడి గెను. నాభర్త నన్ను నల్లని దానవని పెక్కుమారు లాడిపోసెను. కాన బంగరుచాయ మేను గలదాననై, నా భర్త శరీరమునఁ బ్రవేశించునట్లు వరమిమ్మన నతఁడొసఁగెను. ఆమె యట్లే భర్త యొక్క సగము శరీరము నాక్రమించెను. నీ కోపముచే జనించిన సింహము నీకు వాహనము కాగలదు. నీ జండాయందు నిది యుండుగాక. నీవు వింధ్యాద్రి కేగుము, దేవతల కార్యము నిర్వహింపుము. పంచాననుఁడను వీఁడు యక్షుఁడు లక్షమంది యక్షుల పరివారముతో నిన్ననుగమించును. పెక్కుమా యలు గలవాఁడని తెల్పిన యుమ పతిసన్నిధికిం జనియె.

వీరకుఁ డయ్యమ్మనుజూచి రూపము మారియుంటచే గ్రహింపనేరక లోనికిఁ బోనీను, మున్న రాక్షసుడు స్త్రీరూప మున లోనికేగినది మొదలుగ మిక్కిలి జాగరూకుడ వగుమని శంకరు డాన యిచ్చినాడు కాన తొలగిపొమ్మన కాత్యాయని, తాను వ్యర్థముగా వీరకుని శపించినందులకు పశ్చాత్తాపపడి ఓయీ! నేను నీ తల్లిని, నీ కిచ్చిన శాపము తప్పదు కాని, వెంటనే మరల నా సన్నిధికి వత్తువుగాని యని యనుగ్రహించిన

వీరకుఁడామెం దల్లిగానెఱిగి, పెక్కువిధములవినుతించి లోనికిఁ బ్రవేశింపఁజేసె.

## —◆ కుమారసంభవము ◆—

శ్రీ శంకరుఁ డామె రాకగని, హాస్యాదులకుంజోరనెంచి, మరలశంకించి యీ మెంజంప భయంకరమైనభైరవాకారమును దాల్చిన నామెయు భైరవియై చూపట్టె. ఆమెకు వేయి రూపములు చూపట్టె. ఆ వేయిరూపము లుపసంహృతములయి నక్షత్ర రూపముపొందిన నామెతో నిశ్శంకముగా శంకరుఁడు క్రీడించెను. ఇట్లు వారు వేయువత్సరములు రహస్యక్రీడగావించిరి. అత్తఱి దేవతలు శంకరుని దర్శింపవచ్చిరి. వీరకుఁడిదిసమయము గాద నను. వారు వెడలిపోయి మరల వేయుసంవత్సరముల కగ్నిని శంకరుని చర్య తెలియఁబంపిరి, అతఁడు కిటికీసందునుండి చిలుకరూపముతో లోనికేగి శివాసహితుఁడైన శివునిజూచెను, శంకరుఁడును శివమూర్తియైన యగ్నింజూచి యోకించుక కోపముగొని, నావీర్యము సగము దేవియందుంపబడినది. ఇంతలో నీ రాకచే సిగ్గుపడి యూరకున్నది కాన, మిగిలిన సగమును నీవు ద్రాగుమని పలికెను. అందులకు హవ్యవాహనుఁడు దోసిలొగ్గి, యా వీర్యముద్రాగెను. అందుచే వాని కుక్షియెల్ల యీశ్వరవీర్యము నిండి కడుపుభేదించుకొని వెడలి పుటముబెట్టిన బంగారువలె వెలుంగుచు, నాశ్రమమంతయు పెక్కుయోజనములు ప్రవహించి పెద్ద సరస్సయ్యెను. బంగరుతామరపూలును పెక్కుపక్షుల కిలాకిలారావములును, బంగారువృక్షములునుగలయా చెఱువుం

గని పార్వతియందు క్రీడించి యా పూవులకొప్పున బెట్టుకొని, కలికత్తెలతో, నా మడువునొద్దను నిలిచియుండలి నీరు ద్రావ కోరెను. అంతలో నందు స్నానముచేసివచ్చుచున్న కృత్తికలను నాఱ్వురంగాంచెను, తామరాకులో పోసికొనివచ్చి యిది నీకిత్తుము. నీకు గలిగిన గర్భము మా కిమ్మని కోరిరి. నామేన జనించి సర్వావయవసంపూర్ణుడైన నా కుమారుడు మీ కెట్లు కొడుకగునన వారి బాలున కాఱుశిరస్సు లుండునట్లు చేయుదుమన నామె వారిచ్చిన యుదకమును ద్రావినంత నామె యుదరదక్షిణభాగముండి అద్భుతుడు సమస్తలోకముల వెలిగించువాడును సూర్యప్రభలు గలవాడును బంగారు కాంతిగలవాడును నిర్మలమై యున్నతమైన శక్తియను నాయుధము ధరించినవాడునై యాఱుమోముల బాలుడుదయించె. కుత్సితులైన దైత్యులను మారణముచేయ బుట్టినవాడు గాన కుమారుడనియు ప్రసిద్ధివహించె.

అగ్నినుండి స్కందనముపొంది దేవియొక్క యొడమ గర్భమునుండి పుట్టి ఆరుశాఖలయిన మోములనే కృత్తికలారుగురతోగలియుట విశాఖుడని షడాననుడునని పేరొందె. చైత్రమాసము బహుళపక్షమున పంచదశియందు రెల్లు వనమున నతడు జనించెను. చైత్రశుద్ధ పంచమినాడాతనిని దేవరక్షకుడుగా నొనర్చిరి. ఆ షష్ఠియందే గంధమాల్యాదులచే ఛత్రచామరాదులచే భూషణములచే దేవసేనానాయకుడుగా బ్రహ్మేంద్రోపేంద్రాది దేవతాబృందములచే పట్టాభిషేకింపబడెను. ఇంద్రుడు తన కుమార్తెయగు దేవసేన నతనకిచ్చి

వివాహ మొనరించె. అగ్ని తేజస్సు నిచ్చెను. వాయువు కామరూపియగు కోడిని వాహనమనగా ననుగ్రహించెను. పెక్కు దేవతలు పెక్కు పరివారము నిచ్చిరి. సురలు మోకరించి యనుపమానమైన స్తుతులచే మతించిరి.

## —♦ ప్రవరానుకీర్తనము, భృగువంశము ♦—

ఋషుల నామగోత్రములు, వంశములు, వాని సామ్యాసామ్యములు, దెలుపుమన మనువునకు మత్స్యమూర్తి యిట్లనియె,

దక్షయజ్ఞమున మహాదేవుని శాపముచే మహర్షులు దేహములను వీడి మరల జనించిరి. అపుడు శుక్రుడు పదచ్యుతి నందెను. దేవమాతలు, దేవపత్నులు కూడ యప్పుడే జనించిరి. బ్రహ్మయగ్నియందు హోమము చేయగా ముందు భృగుమహర్షి పుట్టెను. నిప్పుబొగ్గులనుండి యంగిరస్సును అర్చిస్సులనుండి (కాంతులనుండి) అత్రి, మరీచులనుండి (అగ్ని కిరణులనుండి) మరీచి, కేశుడు, కపిశుడు, పులస్త్యుడు, ప్రలంబుడు, పులహుడు జనించిరి. వసుమధ్యమునుండి వసిష్ఠుడు జనించెను. భృగుమహర్షి పులోముని కుమార్తెను వరించెను. ఆమెయందాలనికి బన్నెండుగురు యాజ్ఞికులయిన దేవతలు జనించిరి. వారి పేరులు భువనుడు, భౌవనుడు, సుజన్యుడు, సుజనుడు క్రతువు, వసువు, మూర్ధ, త్యాజ్యుడు, వసుదుడు, ప్రభవుడు, అవ్యయుడు, దక్షుడు, భృగుడు, చ్యవనుడు, ఆప్నవానుడు, జౌర్వుడు, జమదగ్ని, వాత్స్యుడు, దండి, నడాయనుడు,

వైగాయనుఁడు, వీతిహవ్యుఁడు, పైలుఁడు, శౌనకుఁడు,) యునఁడు, జీవంతిక్షుఁడు, అంభోజుఁడు. పార్వణి, పై విరూపాక్షుఁడు, రౌహిత్యాయని, వైశ్వానరి, నీలుఁడు, లుబ్ధిమౌ సావర్ణికుఁడు, విష్ణుఁడు, పౌరుఁడు, బలాకి, ఐలికుఁడు, అనంతభాక్షు, మృగుఁడు, మార్గేయుఁడు, మార్కండేయుఁడు, జవి, వీతి, ముండుడు, మాండవ్యుఁడు, మాండూకుఁడు, ఫేనపుఁడు, స్థలపిండుఁడు, శిఖావర్ణుఁడు, శార్కరాక్షి, జాలధి, సౌధికుఁడు, క్షుభ్యుడు, కుత్సుఁడు, మౌద్గలాయనుఁడు, మాంకాయనుఁడు, దేవపతి, పాండురోచి, గాలవుఁడు, సాంకృత్యుఁడు. చాతకి. సార్పి, యజ్ఞపిండాయనుఁడు, గార్గ్యాయణుఁడు, గాయనుఁడు గార్హాయణుఁడు, గోష్ఠాయనుఁడు, వాత్స్యాయనుఁడు, వైశంపాయనుఁడు, వైకర్ణిని, శార్ఙరవుఁడు, యాజ్ఞేయి, భ్రాష్టకాయిణి, లాలాటి, నాకులి, లౌక్షిణ్యుఁడు, ఉపరిమండలుఁడు, ఆలుకి, సౌచికి కౌత్సుఁడు, పైంగలాయని, సాత్యాయని, మాలాయని, కౌటిలుఁడు, కౌచహస్తికుఁడు, సౌహసోక్తి, కౌవాక్షి, కౌసి, చాంద్రమసి, నైకజిహ్వుఁడు, జిహ్మకుఁడు, వ్యాఘ్రాజ్యుఁడు, లౌహవైరిణుఁడు, శారద్వతికుఁడు, నైతిష్యుఁడు. లోలాక్షి, చలకుండలుఁడు, వాగాయని, అనుమతి, పూర్ణిమామతికుఁడు, భృగువు, చ్యవనుఁడు, ఆప్నువానుఁడు, జౌర్వుఁడు, జమదగ్ని, యను వారి వైను ప్రవరలు. జమదగ్ని, విదర్భుడు, పౌలస్త్యుడు, వైజభృత్తు, ఉభయజాతుఁడు. కాయని, శాకటాయనుఁడు, జౌర్వేయులు, మారుతులు అను వారి ప్రవరలు కలవు. భృగు, చ్యవన, ఆప్నువానులను ముగ్గురుఋషుల ప్రవరలు.

వివాహ - ంబులో కలియరాదు. భృగుదాసుఁడు మార్గపథుఁడు, రూపియ్యయణి, కటాయని, అవస్తంబి, బిల్వి, నైకశి, దేవత్రైష్టి, షేణ, గార్దభి, కార్దమాయని, ఆశ్వాయని, రూపి, యను ప్రవరలు పంచార్షేయములు. భృగు, చ్యవన, అప్నవాన, ఆర్షిషేణ, రూపి యను నైదు ప్రవరలవారు నన్యోన్య వివాహములు చేసికొనరాదు. యస్క, వీతిహావ్య, మదిత, దమ, జైవంత్యాయని, మౌంజ, పిలి, చలి, భాగిల, భాగావిత్తి, కౌశాపి, కాశ్యపి, బాలాపి, శ్రమదాగోపి, సౌర, తిథి, గార్గీయ, జాబాలి, పౌష్యాయన, గ్రామాదుల ప్రవరలు త్ర్యార్షేయములు, భృగు, వీతిహావ్య, రైవస, వైవసుల ప్రవరులు కలియరాదు. శాలాయని, శాకటాక్ష, మైత్రేయ, ఖాండవ, ద్రౌణాయన, రౌక్మాయణ, ఆపిశలి, శాయని, హంస జిహ్వ లనువారి ప్రవరులు త్ర్యార్షేయములు. భృగువు, వ్యధ్రిశ్వుఁడు, దివోదాసుఁడు, అనువా రన్యోన్యము కలియఁ గూడదు. ఏకాయనుఁడు, యాజ్ఞపతి, మత్స్యగంధుఁడు, ప్రత్యూహుఁడు, సౌరి, చౌక్షి, వైకార్దమాయని, గుత్సమదుఁడు, సనకుఁడు, అనునవి యార్షేయ ప్రవరలు కలవు. భృగు, గుత్సమదములను ప్రవరలు నార్షేయములు, ఇవన్నియుఁ బరస్పర వివాహమునకుఁ బనికిరావు. వీరందరు భృగువంశజు లయినట్టి రాజవంశ గోత్రకర్తలు. ఈ గోత్ర కీర్తనమువలన సర్వ పాపములు నశించును.

## —◆ అంగిరో వంశము ◆— (196 అధ్యా)

మరీచి కుమార్తె సురూప అంగిరసునిభార్య. ఆమె కుమారులు పదిమంది దేవతలు. అత్మాయువు, దమనుడు, దక్షుడు, సదుడు, ప్రాణుడు, హావిష్మంతుడు, గవిష్ఠుడు, ఋతుడు సత్యుడు. అంగిరసు లను వీరు పదిమందియు సోమ పానము చేయువారు. సురూప సర్వేశ్వరులైన ఋషులనుగూడ గాంచెను. వారు బృహస్పతి, గౌతముడు హావర్తుడు, ఉతథ్యుడు, వామదేవుడు, అజస్యుడు, ఋషిజుడు వీరందరు గోత్రకర్తలు ఉతథ్యుడు గౌతముడు తౌలేయుడు, అభిజితుడు. సార్ధనేమి, లౌగాక్షి, క్షీరుడు, కాష్టికి, రాహుకర్ణి సౌపురి, కైరాతి, సామలోమకి, పౌషజితి, భార్గవతుడు, చైరీడవుడు కారోటికుడు, జీవి, ఉపబిందువు, సురైసింధు వాహినీపతి, వైశాలి, క్రోష్టి, ఆరుణాయని సౌమ్యాత్రాయని కాసోరు కౌశల్యులు, రాహిణ్యాయని, రేవాగ్ని, మూలవుడు పాండువు క్షపావిశ్వకరుడు, అరి, పారికారారి, అనువారు త్ర్యార్షేయులు. వారిప్రవరలు:—అంగిరస్సు. సువచోతథ్యుడు ఉశిజుడు అనువారు పరస్పరము వివాహమునకు దగరు. ఆత్రేయాయణి, సౌవేష్ట్యుడు, అగ్నివేశ్యుడు, శిలాస్థలి, బాలిశాయని, ఏకేపి, వారాహి, బాష్కలి, సౌటి, తృణకర్ణి, ప్రావహి, ఆశ్వలాయని, వారాహి, బర్హిసాది, శిఖాగ్రీవి, కారకి, మహాకవి, ఉడుపతి, కౌచకి, ధమితుడు, పుష్పాన్వేషి, సోమ తన్వి, బ్రహ్మతన్వి, సాలడి, బాలడి, దేవరారి, దేవస్థాని, హారికర్ణి, సరిద్భువి, ప్రావేపి, సాద్యసుగ్రీవి, గోమేదగంధికుడు

మత్స్యచ్ఛాద్యుఁడు, మూలహారుఁడు, ఫలాహారుఁడు, గాంగోదధి, కౌరుపతి, కౌరుక్షేత్రి, నాయకి, జైత్రద్రోణి, జైహ్వాలాయని, ఆపస్తంబి, మౌంజవృష్టి, మార్ష్టిపింగలి, పైలుఁడు, శాలంకాయని, ద్వ్యాఖ్యాయుఁడు, మారుతుఁడు, అను వీరి ప్రవరలు త్ర్యార్షేయములు. వారికి ప్రథముఁడంగిరసుఁడు, రెండవవాఁడు బృహస్పతి, మూడవవాఁడు, భరద్వాజుఁడు. ఈ గోత్రములవారు పరస్పరము వివాహములు చేసికొనఁగూడదు, కాణ్వాయనులు, కోపచయులు, వాత్స్యతరాయణులు, భ్రాష్ట్రికృత్తు, రాష్ట్రిపిడి, లంద్రాణి, సాయకాయని, క్రోష్టాక్షి, బహువీతి, తాలకృత్తు, మధురావహుఁడు. లావకృత్తు, గాలవి, గాథి, మార్కటి, పౌలికాయని, స్కందసుఁడు. చక్రి, గార్గ్యుఁడు శ్యామాయని, బాలాకి, సాహరి, అనువారు పంచార్షేయులు. అంగిరస్సు, బృహస్పతి, భరద్వాజుఁడు, గర్గుఁడు, సైత్యుఁడు, పరస్పరము వివాహమునకు తగరు. కపీతరుఁడు, స్వస్తితరుఁడు, దాక్షి. శక్తి, పతంజలి, భూయసి, జలసంధి, బిందుమాది, కుసీదకి, ఊర్వుఁడు, రాజకేసి, వౌషాడి, శంసపి, శాలి, కలశీకంఠుఁడు, కారీరయుఁడు, కాట్యుఁడు, ధాన్యాయని, భావాస్యాయని, భరద్వాజి, సౌబుధి. లఘ్వి. దేవమతి, వీరు త్ర్యార్షేయులు, అంగిరస్సు, దమవాహ్యుఁడు, ఉరుక్షయుఁడు, పరస్పర వివాహార్హులుకారు. పరస్పరాయణి, అపర్ణి, లౌక్షి, గార్గ్యహరి, గాలవి, అనువారు త్ర్యార్షేయులు, అంగిరస్సు, సంకృతి, గౌరవీతి, పరస్పరవివాహార్హులుకారు. కాత్యాయనుఁడు, హారితకుఁడు, కౌత్సుఁడు, పింగుఁడు, హాండిదాసుఁడు, వాత్స్య

యని, మౌండి, మేలి, కుబేరణి, భీమవేగుడు, శాశ్వదర్భి, అనువారు త్ర్యార్షేయులు. అంగిరస్సు, బృహాముడు, జీవనాశ్వుడు పరస్పరవివాహార్హులుకారు, బృహదుక్థుడు, వామదేవుడు, త్రిప్రవరులు, అంగిరస్సు, బృహదుక్థుడు, వామదేవుడు, పరస్పరము వివాహార్హులుకారు. మత్స్యగోత్రజులు త్రిప్రవరులు. అంగిరస్సు, సదస్యుడు, పురుకుత్సుడు, కుత్సుడు, ఇవి పరస్పరము వివాహార్హములుగావు. రథీతరులగోత్రములు త్ర్యార్షేయములు, అంగిరస్సు విరూపుడు, రథీతరుడు, వీరు రథీతరగోత్రులు, పరస్పర మవివాహ్యులు. విష్ణుసిద్ధి, శివమతి, భతృణుడు, కర్తృణుడు. వీరు త్ర్యార్షేయులు. అంగిరస్సు, విరూపుడు, వృషపర్వుడు, పరస్పరవివాహార్హులుకారు. హంసజిహ్వుడు దేవజిహ్వుడు, అగ్నిజిహ్వుడు, విరాడపుడు, ఆగ్నేయుడు, ఆస్వియుడు, పరణ్యుడు. విమౌద్గతులు, త్ర్యార్షేయులు. అంగిరస్సు, తాండి, మౌద్గల్యుడు, పరస్పర వివాహార్హులుకారు. అపాండువు, గురువు, శాకటాయనుడు, ప్రాగాధమ (స్త్రీ) మార్కండుడు, మరణుడు, శివుడు, కటువు, మర్కటపుడు, సాథాయనుడు, శ్యామానుడు, అనువారు త్ర్యార్షేయులు. అంగిరస్సు, అజామీఢుడు, కట్యుడు, పరస్పరము వివాహార్హులుకారు. తిత్తిరి, కపిభువు, గార్గ్యుడు, త్ర్యార్షేయులు. అంగిరస్సు, తిత్తిరి, కపిభువు, పరస్పర వివాహార్హులుకారు. ఋక్షుడు, భరద్వాజుడు, ఋషివంతుడు, మానవుడు, మైత్రవరుడు, పరస్పర వివాహార్హులుకారు వీరు పంచార్షేయులు. అంగిరస్సు, భరద్వాజుడు, బృహస్పతి, మిత్రవరుడు, ఋషివంతుడు,

మానవుఁడు, వివాహార్హులుకారు. భరద్వాజుఁడు, హుతుఁడు, శాంగుఁడు, శైశిరేయుఁడు, వీరు ద్వ్యాముష్యాయణగోత్రులు. పంచార్షేయులు. అంగిరస్సు, భరద్వాజుఁడు, బృహస్పతి, మౌద్గల్యుఁడు, శైశిరుఁడు అను వారన్యోన్య వివాహార్హులు కారు. వీరందరు నంగిరోవంశమునందలి ఋషిగోత్రకారులు. వీరి సంకీర్తనము పాపహారము,

—♦ అ త్రి వ ం శ ము ♦—

కర్దమాయనులు, శాఖేయులు, శారాయణులు, ఉద్దాలకి, శౌణకర్ణి, రథులిద్దరు, శౌక్రతవులు, గౌరగ్రీవుఁడు, గౌరజినుఁడు, చైత్రాయణుఁడు, అర్ధపణ్యుఁడు, వామరథ్యుఁడు, గోపనుఁడు, అస్తకి, బిందువు, కర్ణజిహ్వుఁడు, హారప్రీతి, వైద్రాణి, శాకలాయని, తైలపుఁడు, వైవేయుఁడు, అత్రి, గోణీపతి, జలదుఁడు, భగపాదుఁడు, సౌపుష్పి, ఛందోగేయుఁడు. త్ర్యార్షేయులు. శ్యావాశ్వుఁడు, అత్రి, ఆర్చనానసుఁడు పరస్పర వివాహార్హులుకారు. దాక్షి, బాలి, పర్ణవి, ఊర్ణనాభి, శిలార్దని, బీజవాపి; శిరీషుఁడు, మౌంజకేశుఁడు, గవిష్ఠిరుఁడు, భలందనుఁడు, అనువారు త్ర్యార్షేయులు. అత్రి, గవిష్ఠిరుఁడు, పూర్వాతిథి పరస్పర వివాహార్హులుకారు. అత్రి, వామరథ్యుఁడు, పౌత్రి, పరస్పర వివాహమునకుఁ దగరు. ఇది యత్రివంశము. పాపహారము.

—♦ అత్రియొక్క మఱియొక వంశము ♦—

(విశ్వామిత్ర వంశము)

అత్రికుమారుఁడు సోముఁడు. వాని వంశములోనివాఁడు విశ్వామిత్రుఁడు తపస్సుచే బ్రాహ్మణ్య మందినాఁడు. విశ్వా

మిత్రకుడు, దేవరాతుడు వైకృతి గాలవుడు, వతండుడు, శలంకులు, ఆయతాయనుడు, శ్యామాయనుడు, యాజ్ఞవల్క్యుడు, బాబాలురు, సైంధవాయనులు, బాభ్రవ్యులు, కరీషులు, సంశ్రుత్యులు, ఉలూపులు, జౌపహోవులు పయోదులు, జనపాదవులు, ఖరవాచులు, హాలయములు, సాధితులు, వాస్తుకౌశికులు, త్ర్యార్షేయులు. విశ్వామిత్రుడు, దేవరాతుడు ఉద్దాలుడు, పరస్పర వివాహములకు దగరు. దేవశ్రవుడు, దేవరాతుడు విశ్వామిత్రుడు పరస్పరము వివాహార్హులు కారు ధనంజయుడు, కపర్దేయుడు, పరికూటుడు, పాణిని, త్ర్యార్షేయులు, విశ్వామిత్రుడు, ఆద్యుడు, మాధుచ్ఛందసుడు అనువారు త్ర్యార్షేయులు. విశ్వామిత్రుడు, మధుచ్ఛందుడు అఘమర్షణుడు పరస్పర వివాహార్హులుకారు, కామలాయనిజుడు, అశ్మరథ్యుడు, వంజులి, త్ర్యార్షేయులు. విశ్వామిత్రుడు, అశ్వరథుడు, వంజులి, పరస్పరము వివాహములకు దగరు. విశ్వామిత్రుడు, లోహితుడు, అష్టకుడు, పూరణుడు, విశ్వామిత్ర, పూరణు లను వారివి రెండు ప్రవర లేర్పడినవి. పరస్పర వివాహార్హులుకారు. పూరణులు, లోహితులు, అష్టకులు త్ర్యార్షేయులు, పరస్పర వివాహార్హులు కారు. విశ్వామిత్రుడు, లోహితుడు, అష్టకుడు, అనువారు. అష్టకులు లోహితులు వివాహార్హులు కారు. ఉదరేణువు, క్రథకుడు. ఉదావహి శాఠ్యాయని, కరీరాశి, శాలంకాయని, లావకి, మౌంజాయని అనువారు త్ర్యార్షేయులు, ఖలి ఖలి, అవిద్యుడు విశ్వామిత్రుడు వివాహములకు దగరు. వీరందరు కుశిక

గోత్రజులు. (విశ్వామిత్ర గోత్రులన్నమాట) వీరి సంకీర్తనము **పాపహరము.**

## —◆ కశ్యపవంశము ◆—

మరీచికొడుకు కశ్యపుడు. అతని వంశమున గోత్రకర్తలగు ఋషులు, ఆత్రాయణి, ఋషిగణుడు, మేషకీరిటకాయనులు, ఉదగ్రజులు, మాఠరులు, భోజులు, వినయలక్షణులు, శాలాహావేయులు, కారిష్టులు, కన్యకులు, ఆసురాయణులు, మందాకినియుడు (మందాకినీ తీరమందని భావము కానోవును) మృగయులు, శ్రోతసులు, భౌతపాయనులు, దేవయానులు, గోమయానులు, అదశ్చాయులు, అభయులు, కాత్యాయనులు, శాక్రాయణులు, బర్హియోగులు, గదాయనులు, భవనంది, మహాచక్రి, దాక్షియణుడు, బోధయానులు కీర్తివయులు, హాస్తిదానులు, వాత్స్యాయనులు, నికృతిజులు, ఆశ్వలాయనినులు, ప్రాగాయణులు, శైలమాళి, ఆశ్వవాతాయనులు, కౌబేరకులు, శ్యాకరులు, అగ్నిశర్మాయణులు, మేషపులు, కైకరసపులు, చిభ్రులు, ప్రాచేయుడు, జ్ఞానసంజ్ఞేయుడు, అగ్నులు, ప్రాసేవ్యుడు, శ్యామోదరులు, వైవశపులు, ఉద్వలాయనులు, కాష్ఠాహారిణమారీచులు, ఆజిహాయనులు, హాస్తికులు, వైకర్ణేయులు, కాశ్యపేయులు, సాసిసులు, హారితాయనులు, మాంతాగినులు, భృగులు. వీరు త్ర్యార్షేయులు, వత్సరుడు, కశ్యపుడు, నిధువుడు, శైశిరుడు, ఉదవహి, సైరంధ్రి, జౌపసేవకి, యాముని, కాద్రువు, పింగాక్షి, జాతాంబి, దివావష్టులు, వీరందరు కాశ్యపగోత్రులు. వీరు త్ర్యార్షేయులు, వీరి ప్రవరలు పవిత్రములు. వత్సరుడు, కశ్య

పుడు, వశిష్ఠుఁడు, పరస్పర వివాహార్హులు కారు. సంయాతి, నభుఁడుఁ పిప్పల్యుఁడు, జలంధరుఁడు, భుజాతపూరుఁడు, పూర్యుఁడు, కర్దముఁడు, గర్దభీముఖుఁడు, హిరణ్యబాహువు, కైరాతుఁడు, కాశ్యపుఁడు, గోభిడు, కులహుఁడు, వృషకండుఁడు, మృగకేతువు, ఉత్తరుఁడు, నిదాఘుఁడు, మస్రుణుఁడు భత్స్యులు కేరలులు, శాండిల్యులు, దానవుఁడు దేవజాతులు, పైప్పలాది అనువారు సమాన ప్రవరులు, త్ర్యార్షేయులు, అసిత, దేవల కశ్యపులు, పరస్పరవివాహార్హులు కాదు. ఋషిముఖ్యుఁడగు కశ్యపునికి తాతఁణుఁవలన సర్వజగత్సంతతి కలిగెను.

## —♦ వశిష్ఠవంశము ♦—

వశిష్ఠగోత్రజులేకార్షేయులుకలరు. వసిష్ఠులే వాసిష్ఠులు. వీరువసిష్ఠగోత్రజులతో వివాహార్హులు కారు. వ్యాఘ్రపాదులు, ఔపగవులు, వైక్లబులు, శాద్వలాయనులు, కపిష్ఠలులు ఔపలోములు, అలబ్ధులు, శఠులు, కఠులు. గోపాయనులు, బోధపులు, దాకవ్యులు, వాహ్యకులు, బాలిశయులు, పాలిశయులు వాగ్గ్రంథులు, ఆపస్థూణులు, శీతవృత్తులు, బ్రాహ్మపురేయకులు, లోమాయనులు, స్వస్తికరులు, శాండిలులు, గాడిని, వాదోహాలి, సుమనుఁడు, ఉపావృద్ధి, చాలి, వాలి బ్రహ్మబలుఁడు, పౌలిశ్రవసుఁడు, పౌడవుఁడు యాజ్ఞవల్క్యుఁడు వీరేకార్షేయులు వశిష్ఠప్రవరులు. వీరు పరస్పరవివాహార్హులు కారు. శైలాలయుఁడు, మహాకర్ణుఁడు, కౌరవ్యుఁడు, క్రోధి, కపింజలులు, వాలఖిల్యులు, భాగవిత్తాయనులు, కౌలాయనులు, కాలశిఖులు, కోరకృష్ణులు, సురాయణులు, శాకాహార్యులు,

శాకధియులు, కాణ్వులు ఉపలాపులు, శాకాయానులు, ఉహాకులు, మాషశరావులు, దాకాయనులు, బాలపులు, వాకులు, గోరథులు, లంబాయణులు, శ్యామవులు, క్రోడోర రాయణులు, ప్రలంబాయనులు, జౌపమన్యవులు, సాంఖ్యాయనులు, వేదసేరకులు, పాలంకాయనులు, ఉద్గాహులు, బలేక్షువులు, మాతేయులు, బ్రహ్మబలులు, పర్ణాగరి, అనువారు త్ర్యార్షేయులు. భిగీవసువు, వశిష్ఠుఁడు, ఇంద్రప్రమది అనువారు పరస్పరవివాహార్హులు కారు. జౌపస్థలులు, స్వస్థలులు పాలులు, హాలులు, హాలులు. మాధ్యందినులు, మాక్షతులు పైప్పలాది, విచక్షుషులు, త్రైశృంగాయణులు. ఇబల్కులు, కుండినులు అనువారు త్ర్యార్షేయులు, వశిష్ఠమిత్రావరుణులు, మహాతపస్వియగు కుండినుఁడు అనువారు పరస్పర వివాహార్హులు కారు. శివకర్ణుఁడు, వయుఁడు, పాదపుఁడు, అనునవి త్ర్యార్షేయగోత్రములు. జాతూకర్ణుఁడు, వశిష్ఠుఁడు అత్రి అనువారు పరస్పరవివాహార్హులు కారు. ఈగోత్రసంకీర్తనము సర్వపాపహారము.

201అ॥ వశిష్ఠుఁడు నిమిచక్రవర్తికిఁబురోహితుఁడై యుండెను. నిమిచక్రవర్తి చేసిన యనంతములగు యజ్ఞములచే నిర్వారును నలసియుండిరి, అత్తఱి మరల రాజు యజ్ఞసంకల్పముచేసి వశిష్ఠుని యాజనమునకు రమ్మనికోరెను. అతఁడు కొంతకాలము విశ్రాంతి తీసికొమ్ము., నేనును విశ్రాంతి కై కొందునననెను. రాజు ధర్మకార్యాచరణమునకు విశ్రాంతి కూడదు. జీవిత మస్థిరమును. తోడేలు మేకపిల్లను నోటఁగరచుకొనిపోయినట్లు మృత్యువు జీవులను లాగుకొనిపోవును. మృత్యువునకు

ప్రియుఁడు, ద్వేషియన్నవారులేరు. విద్యాధనము లార్జించుపట్ల శరీరము శాశ్వతమనియు, ధర్మముచేయుపట్లనశాశ్వతమనియు భావింతును. యజ్ఞసంభారములన్నియు సేకరించుకొంటిని. నీ సన్నిధికివచ్చితి ననియె. నీవు యాజకత్వమునకు రావేని మఱియొక్కని వరించియైన యీయజ్ఞము సమాప్తిచేసికొందు ననియు తెల్పెను. ఆ మాట వినఁగానే మహర్షి కోపించి నీవు విదేహుఁడవు (దేహము లేనివాఁడవు) అయ్యెదవని శపించెను. నిమియు వశిష్ఠుని విదేహుఁడవుగమ్మని శపించెను. వారి జీవము లు బ్రహ్మదగ్గరికరిగెను. బ్రహ్మ నిమికి కంటిఱెప్పలలో స్థానమునిచ్చెను. వశిష్ఠుని మిత్రావరుణలకు గుమారుడ వయ్యెదవనెను. మిత్రావరుణుల కూర్వశియందు మోహము కల్గుటయు, వారివీర్యము కృష్ణాజినమున స్ఖలితమై దానిని పాత్రలోనుంచుటయు, వానివలన వశిష్ఠాగస్త్యు లుదయించు టయు నిదివరకే తెల్పఁబడినది. వశిష్ఠుఁడు నారదుని సోదరి యగు నరుంధతిని వివాహమాడెను. ఆమెయందు శక్తి యుద యించెను. శక్తియనువానికి పరాశరుఁడు పుట్టెను. అతని కుమారుఁడు ద్వైపాయనుఁడు. అతఁడు విష్ణువే. అతఁడు భారత వంశమున కుద్ధారకుఁడు.

## —♦ ప రా శ ర వ ం శ ము ♦—

కాండశయుఁడు, వాహానపుఁడు, జైహ్మపుఁడు, భౌమ తాపనుఁడు గోపాలి అనువారు గౌడపరాశరులు (తెల్లనివారు) ప్రాపోహాయులు, వాహ్యామయులు, ఖ్యాతేయులు, కౌతు జాతులు, హార్యశ్వి, అనువారు నీలపరాశరులు (నల్లనివారు

అన్నమాట) కార్ష్ణాయనులు, కపిమునులు, శాకేయులు, జపాతులు, పుష్కరుఁడు బాదరి, స్తంబులు, క్రోధనాయనులు, క్షౌమి అను నైదుగురు శ్యామపరాశరలు (శ్యామవర్ణము వారు) ఖల్వాయనలు, వార్ష్ణాయనులు, తైలేయులు, యూథపులు, తంతి అనువారు ధూమ్రవర్ణమువారు పరాశరులు. పరాశర గోత్రజులందరు త్ర్యార్షేయ ప్రవరులు, పరాశరుఁడు, శక్తి, వశిష్ఠుఁడనను వారు పరస్పర వివాహార్హులు కారు. పరాశర గోత్రజుల సంకీర్తనము పాపహరము.

## —♦ అగస్త్యవంశము ♦—

అగస్తులు, కరంభులు, కౌశల్యుఁడు, శకటుఁడు, సుమేధనులు, మయోభువుఁడు, గాంధారకాయణులు, పౌలస్త్యులు, పౌలహులు, క్రతువంశభువులు అను వారు త్ర్యార్షేయులు. అగస్త్యుఁడు, మహేంద్రుఁడు, మయోభవుఁడు పరస్పర వివాహార్హులు కారు. పౌర్ణమాసులు, పారణులు త్ర్యార్షేయులు. అగస్త్యుఁడు, పౌర్ణమాసుఁడు, పారణుఁడు పరస్పర వివాహార్హులు కారు. పౌర్ణమాసుఁడు పారణులతో సంబంధము చేసికొనరాదు. మునులు పులహుఁడు, పులస్త్యుడు, క్రతువు; అగస్త్యుడనను వారివంశము తెలుపుమన మత్స్యమిట్లనియె. క్రతువునకు వైవస్వతాంతరమున సంతానము లేదు. అతఁడిధ్మవాహుని పుత్రునిగాఁ గైకొనెను. అతఁడగస్త్యుని కుమారుఁడు. అందుచే క్రతువు లాగస్త్యులని పేరొందిరి. పులహుని కుమారులు ముగ్గురు. పులహుఁడు తన ప్రజను జూచి

ప్రీతినొందకి అగస్త్యకుమారుని దృఢాస్యుని పెంచి కొనెను. అందుచే పౌలహు లాగస్త్యులని పేరొందిరి. అట్లే పులస్త్యుఁడును రక్షస్సులవలన జనించిన పుత్రులంగని అగస్త్య కుమారుని దత్తుచేసికొనెను. అందుచే పౌలస్త్యులు నాగస్త్యులని పేరొందిరి. వీరందరు సగోత్రులుకనుక సంబంధములకుఁ బనికి రారు. ఆట్లు సమగ్రమయిన ద్విజగోత్రప్రవరలను పాపహార మైనదానిని దెలిపితినని మత్స్యమూర్తి మనువుతోఁ బలికెను.

## ధర్మవంశము

ధర్మునికి దాక్షాయణులవలన విస్తరించిన వంశము తెల్పెదను. అరుంధతికిఁ బర్వతాదులు మహోదుర్గములు శరీరములుగా గల సంతతి యుదయించెను. అష్టవసువులు, సోమపులు పుట్టిరి. ధరుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, ఆపుఁడు, అనలుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు, ప్రభాసుఁడు, అనువా రష్టవసువులు. ధరుకుమారుఁడు ద్రవిణుఁడు. ధ్రువుని కొడుకు కాలుఁడు. కాలుని యవయవములకు మూర్తిమంతములగు శరీరములు జనించెను. సోమునికి వర్చస్సు, ఆపునికి శ్రీమంతుఁడు నుదయించిరి. కుమారుఁ డనలునికిఁ బుట్టెను. అనిలునికిఁ బురోజవుఁడు పుట్టెను. ప్రత్యూషునికి విశ్వకర్మ పుట్టెను. అతఁడు త్రిదశులకు వడ్రంగి. లంబాపుత్రుఁడు ఘోషుఁడు. భాను కుమారులు భానువులు గ్రహములు. ఋక్షములకు మరుత్వతియందు మరుత్వంతుఁ డుదయించెను. సంకల్పకు సంకల్పుఁడు పుట్టెను. ముహూర్తకు ముహూర్తు లుదయించిరి. సాధ్య కుమారులు సాధ్యులు. మనస్సు, మనువు, ప్రాణుఁడు,

నరోపానుడు వీర్యసంభవుడు చిత్తహార్యుడు, అయనుడు హంసుడు, నారాయణుడు, విభువు, ప్రభువు అనువారు పండ్రెండుగురు సాధ్యులు, విశ్వయొక్క కుమారులు విశ్వేదేవులు, క్రతువు, దక్షుడు, వసువు, సత్యుడు, కాలకాముడు ముని, కురజుడు, వీజుడు, రోచమానుడు, అనువారు పదిమంది విశ్వేదేవులు. ఇంతవరకు ధర్మవంశము సంక్షిప్తముగాఁ జెల్పితిని. పెక్కువేలేండ్లకైన బూర్తిగాఁ జెప్పశక్యముగాదు. ఈవంశములవారిని శ్రాద్ధములలో భుజింపఁ జేయవలయును, అనంత ఫలదము.

[ఇట పితృగాథలు గానము చేయబడినవి. చూ. అధ్యాయము 203]

కృష్ణాజినదానము, వృషోత్సర్జనము, ధేనుదానము వివరింపఁబడినది. అవల మహాపతివ్రత సావిత్రిచరిత్ర రాజధర్మములు అనుజీవివర్తనము వర్ణింపబడినది. చూ. 216 అధ్యాయము వరకు.

## రాజధర్మ ప్రకరణము—సహాయసంపత్తి (217-219 అ)

### —♦ వృక్షౌషధాది సంగ్రహము ♦—

రాజు అన్నిఓషధులను, హేమ్యగయవధాన్యముల కొట్టములను, కట్టెలరాసులను సంగ్రహింపవలెను. బెల్లమును, అన్నివిధములైన తైలములను (నువ్వులనూనె, కొబ్బరినూనె, అవిశనూనె, ఆవనూనె, కుసుమనూనె, ఆముదము, వేరుశనగనూనె, మొదలగునవి) గోమూత్రము, గోమాంసము, అన్నివిధములైన వసలు (క్రొవ్వులు) మజ్జలు (ఆయాజీవములయొక్క ఎముకల

మధ్యాంశ చమురు పదార్థములు.) నరములు, ఎముకలు, గోచర్మముతో చేసిన డప్పులు మొదలగు వాద్యములు, అన్ని విధములైన శమీశూక ధాన్యములు అభ్రపటములు, యవలు, గోధుమలు, అన్నివిధములైన రత్నములును అన్నివిధములైన లోహములు, బటాణీలు, పెసలు, మాషములు, సెనగలు, నువ్వులు, అన్నిసస్యములు, ఆవుపేడబూడిద, ఆవుపేడ, జొన్నలు, తెల్లగుగ్గిలము, భుజపత్రము, జతు అను లక్క, పుడకలక్క, వెలిగారము, ఇవిగాక యింక నవసరమగు వస్తువులనన్నిటిని రాజు ప్రోగుచేయవలెను ॥39॥ సర్పాదులయొక్క విషములతో కుంభములను నిర్మించవలెను; సింహములు, సర్పములు మొదలగు ఘాతుకజాతులను, అనేకవిధములైన మృగములను, పక్షులను తన రాజాగారమున రక్షించి పోషించుచుండవలెను. అట్టిజాతులలో పరస్పర విరుద్ధము (శత్రువు)లగు జంతువులకు ప్రత్యేకస్థానములను భద్రముగ ఒండొకటితో కలహములు లేకుండునట్లు నిర్మించవలెను. ॥40॥ పైన చెప్పబడినట్టిరాజార్హ ద్రవ్యము లేవేవి తేగలవో వాటినిసంపూర్ణముగ సేకరించిప్రజా హితవును గోరురాజుభద్రముగ రక్షించుచుండవలెను. ॥42॥ జీవనము, ఋషభకము, కాకోలి, ఉసిరిక, అడ్డసరము, ముయ్యాకు పొన్న, కోలాకు పొన్న, కారుపెసర, కారుమినుము, మేద, మహామేద, తెల్లసుగంధిపాల, నల్లసుగంధిపాల, బలా, (చిట్టాముట్టి) అతిబలా (ముత్తవపులగము) నాగబలా (తుత్తురుబెండ) కాకమాచి, మంగ, పిల్లిపీచర, నేలములక, వాకుడు, కర్కటకశృంగి, (కరకపువ్వు) పరికెదుంప, తుమ్మి, గజ్జేరు, దర్భ, రేణుకలు, పెద్దమాను, నేలగుమ్ముడు, పాలగుమ్ముడు, పాలచెట్టు, బోడతరము,

మద్ది,సహదేవి,కటుకరోహిణి,ఆముదము వేళ్ళు; నాభి, మోదుగ, నీలి, ద్రాక్ష, ఎఱ్ఱమద్ది, ఖర్జూరము, గంటుభారంగి, వెమురుష్పు, తెల్లదింటెన పెగ్గుమ్ముడు, సోపు, సదాప, ముంజతృణము, చెఱకు, చెఱకురసము, తేనెపాకము, బెల్లము, పటికబెల్లము, పంచదార, ॥47॥ తెల్లములక, సహదేవి, నాగబలా, గన్నేరు ముష్టిసుధుకము, ఆరె, సదాపబాగ - శతావరి, ఇప్ప, రావి, తాటిబెల్లము, దూలగోవిల, కాయుఫల్ చెక్క, ఎద్దునాలుక, రాజశీర్షకి, (దిరిసెన) పెద్దావాలు, దనియాలు, దురదగొండి, ఉత్కాటా, (పిప్పలి భేదము) కరివేప, తామరగింజలు, గోపల్లీ, (పెద్దనేపాళము) మధు పల్లికా, (తియ్యని మాదీఫలము) గచ్చ, కాకిదొండ, సముద్రపాల, కర్బూజావోస పందిరిదోస, గుంజాతక, (బండిగురివెంద) తెల్లగజ్జేరు, నమ్మదుంప, మారేడుపిందెలు, నాగకేసరాలు, పొట్టుధాన్యములు, మెట్టపెరులు, పాలు, తేనె, మజ్జిగ, నూనె, మజ్జ, వసనెయ్యి, వేప, పెనునేము, అఖోప్, బాదము, సోమబాణకం (        ) ఈ మొదలైన యింకా మధురగణములోనున్న ద్రవ్యములను సమస్తమును రాజు తన ఆగామున సంగ్రహించవలెను. (54॥ దానిమ్మ, అంబాళము, చింత, పుల్లిప్రబ్బలి, రేగు, పుల్లరేగు, నిమ్మ వాక, అడ్డసరము మాదీఫలము, పుల్లకూర, మాలతి, కాశీరేగు, పెద్దరేగు, చిన్నరేగుపకులు, మామిడికాయ, పెద్దఅంబాళము, పుల్లబచ్చలి, నారింజ, రాచఉసిరిక, వెలగ, ఉసిరిక, చుక్కకూర, పెద్దవెలగ, నేరేడు, వెన్న, సౌవీరకము, (ధాన్యాదులువేసి సంధానము చేయబడిననీరు.) తుషోదక ధాన్యపుపొట్టువేసి సంధానముచేయబడిననీరు) మద్యము,

ఆసవము, మండము, మజ్జిగ, పెరుగు, ఓమథులు, మజ్జిగ వగయిరాలతో సంధానముచేయబడిన శుక్తములు, మొదలగునవన్నియు ఆమ్లగుణముగలవి. యివేవి యింకా యితర ఆమ్లద్రవ్యములనుకూడ రాజుసంగ్రహించవలెను. సైంధవ లవణము, చవుడుఉప్పు, పెట్లుప్పు, కాచి తయారుచేసినఉప్పు, ఉప్పు, (సాముద్రము)రోమకలవణము, సౌవర్చలవణము, కాచ లవణము, బాలకా, యవాక్షారము, భూమిమీదపండే ఉప్పు, సురేకారం, నవాసారం మొదలగునవన్నియు లవణగణము. ఇవిగాక యింకా లవణరసముగల ద్రవ్యములనన్నిటిని రాజు సంగ్రహించవలెను.

పిప్పళ్లు, పిప్పలికట్టె, చవ్యము, చిత్రమూలము, శుంఠి, నందివృక్షము, మిరియాలు, మునగ, నల్లజీడి, ఆవాలు, చెంగల్వకోష్టు, వాము, ముళ్ళదిరిసెన, ఇంగువ, ముల్లంగి, ధనియాలు, నల్లజీలకర్ర, మెంతులు, మోదుగ, తెల్లతులసి, నల్లతులసి, వనతులసి, వెల్లుల్లి, కామంచిగడ్డి, భూతులసి, స్థూలఏలకులు, కరక్కాయ, తాళకము, మణిశిల, తిప్పతీగె ఎలుకచెవి, రోహితత్రాణము, కుంకుమపువ్వు, గంజాయి, ఆముదపు చెట్టు, ఉత్తరేణు, అందుగు, గంటుభారంగి, అన్నిమృగముల పిత్తములు, మూత్రములు, పచ్చని ఆకుకూరలు, పళ్లు, చిన్న ఏలకులు, హింగుపత్రియివన్నీయింకను(చేదు)కటురసముగలవిగా జూచి రాజు సిద్ధపరచియుంచవలెను. తుంగముస్తలు, వట్టివేరు, మంచిగంధము, రేల, మానుపసుపు, పసుపు, నలగడ్డి, అవురుగడ్డి, చీకటిచెట్టు, కటుకరోహిణి, నేపాళపుచెక్క, ఆకుపత్రికము, వస, నేలవేము, చేదుఅనప, పొత్తిదుంప, అతివస, తాలీసపత్రి, గ్రంధి

తగరం, పడాకులపొన్న, కాంద్రేకు, బ్రహ్మమేడి, చేమఆగాకర, పద్మకాష్టం, గోరోమిావస, మాంసరోహిణి, జటామాంసి, పర్పాటకం. పెద్దనేపాళము, రసాంజనము, గుంటకలగర, పచ్చచందనం, భద్రముస్తలు, వాకుడు, అగరు, మామిడి, చామలు, కళింగరాష్ట్రిం, ప్రొద్దుతిరుగుడు, పులిగోరు. మంజిష్ట, పెద్దరేల, అరటి, అడవిమల్లె, మల్లె, మొల్ల, రేణుకలు. వెదురుమొలకలు, ప్రబ్బలి. ఆవప, దుష్టపు, ఆరె, మాలతి, చేసుబీర. తేలుమణి జలపిప్పలి, చెట్టతామర, తిప్ప - యివన్నియు తిక్తగణము ఇవన్నియు సంగా తిక్తరస ద్రవ్యములన్నిటిని రాజు తన దుర్గమున సంగ్రహింపవలెను.

కరక్కాయ, ఉసిరిక, తాడికాయ, వేంకణము, ఆరెపువ్వు, బూరుగ, మద్ది, వేగిస సుగంధిపాల, సౌరాష్ట్రిమృత్తిక, పెద్దమాను, కాయఫల్ చెక్క, భుజపత్రి, రాతినార, కలిగొట్టు, ఆకుపత్రికం, మాంసరోహిణి, మంజిష్ట, తెగడ, ముల్లంగి, ప్రత్తి, గైరికము, అంజనము, పగడము, మైనము, అంతరతామర, నల్లకలువ, తెల్లకలువ, మర్జి, మేడి, రావి, బూడిదమోదుగ, జమ్మి, సార, వరగోగు, కసివింద, దిరిసెన, పద్మకాష్టము, మారేడు, నెల్ల, జువ్వి, చామలు, అవిశ, తుంగముస్త, రాజాదనము, వెదురుమొలకలు, ధనిమూలు, పెద్దకడిమి, తక్కోలాలు, అశోకము, రేగు, కడిమి, చంద్ర, కంపుచంద్ర. వీటియొక్క ఆకులు, చేవ, వ్రేళ్లు, పువ్వులు, వీటిని యింకను నిట్టి కషాయరసముగల యితర ద్రవ్యములను కషాయ గణమని చెప్పెదరు. వీనినన్నిటిని రాజు తనపురమున అతిప్రయత్నముతో సంగ్రహించి యుంచుకొనవలెను. కొన్ని

విధములైన కీటములు (క్రిములు) చంపుచుండును. కొన్ని వ్యాధిని బాధలను గలుగజేయు గాలిని, పొగను, నీటిని మార్గములను దూషింపచేయుచుండును. వీటిని నశింపజేయుటకు రాజులు దుర్గమందు ధరించవలసినవానిని చెప్పెదను. అతి ప్రయత్నముతో రాజు విషములను ధరించవలెను. విషహారములైన విచిత్ర అగద (విషహారౌషధములు) ములను ధరించవలెను. రాక్షసులు, భూతములు, పిశాచములు మొదలగువానిని నశింపచేయునట్టివి పాపహారములైనట్టివి పుష్టికరములైనట్టివి అగదములను ధరించవలెను. ఈ విద్యలను తెలిసిన పురుషులను తన పురమందుంచుకొనవలెను. భయపడువాళ్ళను, కుపించినవాళ్ళను, కుపితులను, అవమానింపబడినవాళ్ళను పాపస్వభావముగల కుత్సితభృత్యులను రాజు తనపురమందు వసింపనివ్వరాదు. రాజు ఎల్లప్పుడును తన దుర్గమునందు యంత్రములు ఆయుధములు, డాలు మొదలగు రక్షక ఆయుధములను, సమస్తమైన ధాన్యములు, ఓషధులు, వీటినిన్ని, వర్తకజనము మొదలగువారితో కూడియుండు రక్షకజనమును యెల్లప్పుడు రక్షించుచు వసింపజేయవలెను.

ఇది శ్రీ మత్స్య పురాణమున ఓషధ్యాది సంగ్రహము చేయవలెనను చెప్పు రెండువందల పదునేడవ అధ్యాయము.

218 అ. మనువిట్లు చెప్పెను:—రాజు రక్షోహారములైనట్టివన్ని అగదములను వేటిని ధరించవలెనో వాటినన్నిటిని ఓ ధర్మశ్రేష్ఠుడా? చెప్పగోరుచున్నాను." అన మత్స్యమిట్లు చెప్పెను:— మారేడుపిందెలు, యవాక్షారము, కలిగొట్టు, ఇంగువ, మిరియాలు, పెద్దముస్తెడు, అందుగు

చెక్క వీటియొక్క కషాయమును విషముగల ప్రదేశ మున చల్లినయెడల ఆస్థలము లేక భాగము తక్షణము నిర్విష ముగును. యవలు, సైంధవలవణం, త్రాగునీరు, ధరించు బట్టలు, పరుండు శయ్యలు, కూర్చునే ఆసనములు, ఉపయో గించు ఉదకము, ధరించుకవచము, ఆభరణములు గొడుగు వింజామర, విసనకర్రలు, వసించుయిల్లు, వీటిని నక్కెరి, కలిగొట్టు, అతివస, మునగ, చాగ, గజ్జేరు, మంజిష్ట, అడ్డసరపువేళ్లు, వెలగ, ఎద్దురక్తము, పెద్దవెలగ, వీటి కషాయము చల్లినయెడల విషము హరించును. లక్క, ప్రేంఖణము, మంజిష్ట, ఏలకులు, రేణుకలు, అతిమధురము, చాగ, ఇవి ఎలుగుగొడ్డుపిత్తముతో కల్పినూరి ఆముద్దను ఆవుకొమ్ములో పెట్టి భూమిలో 7 రాత్రులు పాతిపెట్టవలెను. అటుపిమ్మట దానిని బంగారు నగలకు పూసియు ఆమణులను ఆభరణములను చేతితో ధరించవలెను. విషము కలిసివస్తువు లేపైనను పైమందుతో త్రాకబడినయెడల ఆవస్తువులన్నియు వెంటనే నిర్విషములగును. మణిశిల, జమ్మిఆకు, చేదుఆనప, తెల్లఆవాలు, వెలగచెక్క, చెంగల్వకోష్టు, మంజిష్ట, ఇవి కపిల గోవు పిత్తములతో కల్పి మెత్తగనూరి పైవిధముగ శునకము కొమ్ములో పెట్టి భద్రపరచినచో అదివిషహారమగును. పై ప్రకార ముగనే ధరించు రత్నములను విషహారములుగ చేయవలెను. ఎలుకచెవిఆకు, లక్క యివి చేతిలో ధరించుట విషహారము. రేణుకలు, జటామాంసి, మంజిష్ట, పసుపు, అతిమధురము, తేనె, తాడిచెట్టుయొక్కచెక్క, తులసి, లక్క, కుక్కపిత్తము, యివినూరి పైవిధముగ కొమ్ములో పెట్టి భూమిలో పాతిపెట్టి

దానితో వాద్యములు (డప్పులు రుంజలు మొదలగునవి) జెండాలు, మొదలగునవి పూయబడినచో ఆ వాద్యముల మీాద కొట్టినధ్వనిని వినిన్నీ, పతాకలు మొదలయినవి చూచిన్నీ; యిది పూసినపువ్వులువగైరా ఆఘ్రాణించిన్నీ, విషములేనివాడుగా గలడు. శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఉప్పు, సైంధవలవణం, సౌవర్చలవణం, బిడాలలవణం, ఔద్భిద లవణం, మంజిష్ఠ పసుపు, చిన్నఏలకులు, తెగడ ఆకులు వాయువిడంగములు, చేదుపుచ్చ, అతిమధురం, ప్రబ్బలి, తేనె. యివియన్నియు, మెత్తగనూరి కల్వి కొమ్ములో పెట్టి ఉంచుకొని వేడినీళ్ళతో పై ప్రకారము ఉపయోగించవలెను. ॥14॥ అడవిమొల్ల. సీమగుగ్గిలము, ఆవాలు, కూతురుబుడమ, మాల్కాంగినీ విత్తులు, స్పృక్కయను సుగంధిద్రవ్యము, మద్యము, తెల్లమద్దిపువ్వులు, వీటియొక్క ధూపము నివసించు గృహమునందు వేసినచో స్థావరజంగమవిషములు హరించును. మరియు అచట కీటకములుగాని విషముగాని, ఇంద్రగోపము మొదలగు దురదపుట్టించు కీటములుగాని,పాములు, జెర్రులు, తేళ్ళు మొదలగునవిగాని వాటి విషముగాని దుష్టులు ప్రయో గించు అకృత్యములుగాని అంటనేరవు. మంచిగంధము, పాలు, మోదుగు చెక్కబెరడు, చాగ, కూతురుబుడమ, కళింగ రాష్ట్రిము, చిర్రివేళ్ళు, కాచుంచి, వీటి కషాయమును అన్ని శుభకార్యములందును ఉపయోగించిన(ఇంటిలోచల్లిన) మంచిది గోరోచనము, ఆకుపత్రి, మణిశిల, కుంకుమపువ్వు వీటిని మెత్తగానూరి తిలకమును ధరించినయెడల నాతడు విషభాధితు గాడు. మరియుపురుషులకు, స్త్రీలకు, రాజునకు ప్రియుడై యుండును.

పసుపు, మంజిష్ఠ, ఉత్తరేణి, పిప్పళ్ళు, వేప, వీటిచూర్ణమును
ధూపము వేసిన విషజుష్టమైన శరీరము నిర్విషమగును. దిరిశన
చెక్క, కాయ, ఆకు, పువ్వు, వేరు, వీటిని అప్పుమాత్రముతో
నూరి ఉపయోగించిన సర్వవిషములు హరించును. మహేంద
ధుడు ఇక మందు చెప్పెదను వినుము. గొడ్డు ఆగాకర, విష్ణు
క్రాంతి, సింహాలీపిప్పళ్ళు (ఏనుగుపిప్పళ్ళు) శతావరి, కర్పూ
రము, తులసి, చిట్టాముట్టి, అరటి, నేదుపాట్లు, పుల్లతీగెదుంప,
పసుపు, తెలగ వృక్షము, మెట్టతామర, పెద్దగోకర, నేలములక,
శివలింగి, గజపిప్పళ్ళు, ఎద్దునాలుక, నావింట శతావరి,
మంజిష్ఠ, పండము, నెమలిజుట్టు, ఆకు, చేదుబీర, చీకటిచెట్టు,
నారచెట్టు, సురంగవృక్షము, మద్యము, బుద్ధి, గోలోమవస,
ఈశ్వరి, లింగినియమలత, పిన్నెరు, వెహరు, లక్క, విశల్య
కరణి, తెగడ, అతిమధురం, నల్లేరు, వేగ, పావిలి, జీవా
వంతము, మహామేద, గ్రంధితగరము, శుంఠి, వాకుడు,
నలగద్ది, పెద్దచేదుబీర, జాజికాయ, పొడపత్రి, బంగారము,
మహానీల కుందురువృక్షము, హంసపాది, సరస్వతీఆకు, నేల
గుమ్ముడు, గుమ్ముడుదుంప, చిర్రి, చిరుచిర్రివేళ్ళు,
సర్పాక్షి, నాచఉసిరిక, బ్రాహ్మి, కృష్ణాగరు, జీవంతి, ॥30॥
ధన్వసవృక్షము, జీవకము, మేధ, జీవంతి, కటుకరోహిణి,
అత్రపత్రి, శుంఠి, ఉసిరిక, బదనిక, నల్లతెగడ, లింగదొండ,
కాకోలి, క్షీరకాకోలి, చాగ, జటామాంసి, తేలుమణి,
తుత్తురుబెండ, పిల్లివేళ్ళు, దూసరతీగె, పెద్దమాల్కంగిని,
కురువేరు, నల్లకలువ, మెట్టకలువ, తెల్లదింటెన, గంజాయి,
బావంచి అన్నిరత్నములు మున్నగు విశేషముగ మరకతాది

మాణిక్యములున్నా, పక్షుల రెక్కలున్నా, జీవములవలనకలిగిన మణులున్నా, వీటిసన్నిటిని రాజుధరించవలెను. రక్షోహరము లున్నా, విషహారములున్నా, శత్రునాశనకరములున్నా అయిన వరనాగములను, ఆవు, గాడిద, ఒంటెలయొక్క గోళ్ళు దంతములు మొదలగునవియు, పాము, తిత్తిరిపిట్ట, నక్క, వీటియొక్క చర్మములు, వస్త్రములు అలంకారములగను, సింహము పెద్దపులి, ఎలుగుగొడ్డు, పిల్లి, ఏనుగు, కోతి, కపింజల పిట్ట, గున్నఏనుగు, గుఱ్ఱము, ఎనుబోతు, లేడి వీటినన్నిటిని ఇంకా యిట్టి అనేకములైన అవసరద్రవ్యములను తన పట్టణము నందు రాజు భద్రపరచి రక్షించుచుండవలెను. ఇట్టివిగల కోటయందు పరిశుభ్రమై సులక్షణములుగల గృహమునందు నివసించవలెను,

రాజు తన రక్షణకొరకై రహస్యముగా నుంచు కొనవలసినవి దుర్గమునందు ఏవి భద్రపరచవలెనో వానిని నాకెరిగించవలసినది అని మనువు అడిగెను. మత్స్యుడిట్లు చెప్పెను. దిరిసెన, మేడి, జమ్మి, మాదీఫలము వీటి యొక్క వేళ్ళనునూరి ఆవునేతితో కల్పి తినిన పదునైదు రోజులవరకు ఆకలివేయదు. అని పురాణపురుషులు చెప్పిరి. భద్రముస్తలు, చెఱుకు వేళ్ళు, వత్సనాభి, తెల్లగరిక వేళ్ళు, పాలు, నెయ్యి వైచి దానితో మండము (గంజివలె) తయారుచేసి దానిని సేవించిన నెలరోజులవరకు ఆకలిని అపును. ఇది సేవించినవాడు కత్తిదెబ్బలు తినినను మరణింపడు. (కల్మాష) సుగంధముగల ధాన్యమును బుట్టించు వరి మొలకలయొక్క గడ్డితో సిప్పను పుట్టించి ఆ సిప్పను ఇంటియందు మూడు

మూషలు అపసవ్యముగ త్రిప్పినచో ఆ యింటికి యెప్పుడును అగ్నిభయముండదు. సందేహము లేదు. ప్రత్తిగింజలు, పాముకు బుసముకల్పి గృహమందు ధూపమువైచిన నా యింటికి సర్ప భయ ముండదు. సముద్రలవణము, సైంధవలవణము యువలు యినిన్ని పిడుగుపడిన ప్రదేశమందలి మట్టియు కల్పి పూత పెట్టినచో నా గృహ మెప్పటికి నగ్నిచే దహింపబడదు. రాత్రింబవలు దుర్గమునందు అగ్ని యెల్లప్పుడు రక్షింపబడవలెను. గాలి హెచ్చుగవీచునప్పుడు మిక్కిలి జాగ్రత్తను తీసికొనవలెను. రాజు విషముచే నెల్లప్పుడును రక్షింపబడవలెను. అతనిని రక్షించుటకో యుక్తిని వినుము. రాజు తన వినోదముల కొరకు మృగములను పక్షులను పెంచవలెను. రాజు తినెడి అన్నమును ముందుగ అగ్నియందు వేసియు, నితర మృగపక్షులకు పెట్టియు పరీక్షించవలయును. మరియు రాజు ధరించు వస్త్రమును, పుష్పములను అభరణములను కప్పుకొనువాటిని పరీక్షించి విషజుష్టము కాకుండనున్నట్లు గ్రహించి ధరింపవలెను.

విషముపెట్టినవానికి నోరెండుచుండును. శరీరమునందు జలుపుకలిగినట్లు బెదరిచూచుచుండును. శరీరమునందు పైబట్ట జారుచుండును. మనస్సు చంచలముగ నుండును. గోడ స్తంభములు మొదలగువాటిలో నక్కుచుండును. తనలో తాను సిగ్గుచెందుచుండును. మిక్కిలి త్వరపాటు గల్గియుండును. భూమియందు గీయుచుండును. మెడ నిటునటు త్రిప్పుచుండును. తల గోకికొనును. ముఖమును చిట్లించుచుండును. విరుద్ధకార్యములయందుగూడ త్వరితగతి గలవాడుగ

నుండును. ఇట్టి లక్షణములుగలవానిని విషమిచ్చినవానినిగ గ్రహించవలెను. విషముకలిసిన అన్నమును యగ్నియందు వేల్చి చూడవలెను. విషము కలిసినచో ఆ అగ్నియందు ఇంద్రధనుస్సునందలి రంగురంగులుగల జ్వాల బయలుదేరును. మిక్కిలి తీవ్రముగ చటచట మనుచుండును. ఒకే సుడిగలిగి దుర్గంధయుక్తమై వేలుచుండును. ఆ పొగను ఆఘ్రాణించిన వానికి తలనొప్పి పుట్టును. విషముగల అన్నమువీాద ఈగలు వ్రాలవు. ఒకవేళ వ్రాలినచో చనిపోవును. విషాన్నమును చూచిన చకోరములయొక్క చూపు ఎర్రబడును. అది జూచిన కోకిల వికృతి స్వరముగలది యగును. హంస విషాన్నమును జూచి తొట్రుపాటుగ నడచును. భృంగరాజ మను పక్షి కూయుచుండును. క్రౌంచ (బెగ్గురు) పక్షికి మదముగలుగును. కోడి కూయును. చిలుక ఆక్రోశించును. గోరింక వాంతిజేసి కొనును. చామీకరము విషాన్నమునుజూచి పరుగిడును. కన్నె వేడు (కారండవ) చనిపోవును. కోతి మూత్రించును. జీవంజీవ (చకోరము) పక్షి దైన్యమునొందును. ముంగిసకు వెంట్రుకలు నిగుడుచును. పిల్లి యేడ్చును. నెమలి హర్షముబొందును. విషముగలఅన్నము చాలకాలమునకుగాని పాడువడదు. మరియు నీరుగారుచు పదునైదురోజులు నిలవయున్న అన్నమువలె నుండును. అన్నము రుచిగాని పరిమళముగాని లేక చిత్ర వర్ణము గలియుండును. కూరలు మొదలగువాటియందు విషము గలిసినచో నెండినట్లుండును. ద్రవములందు విషము గలిసినచో బుడగలువచ్చుచుండును. ఉప్పుకలిసిన ద్రవ్యములందు విషము కలిసినచో నురుగులు గ్రక్కుచుండును. పాలు విషము గలిసి

నచో పచ్చని తీగెలుగల్గిగాని నీలవర్ణముగగాని ఉండును. మద్యమునగాని నీళ్ళలోగాని విషము గలిసినచో కోకిలవర్ణము గల్గిన చారలుండును. తరవాణియందు నల్లని రంగును తేనెయందు శ్యామవర్ణమును, తక్రమునందు నీల పీతవర్ణములు గల్గియు, నేతియందు నీరువలెను, పెరుగుమీద నీల్లు పావు రాయి కంఠమురంగు గల్గియు నుండును. తేనెయందు ఆకు పచ్చనిరంగును, తైలమునందు ఎఱుపురంగును, పచ్చి కాయలు విషయుక్తమైనచో తక్షణము పండినట్లునుండును. పండినకాయలు కుళ్లును. పూవులు వడలియుండును. లోహములుగాని మణులుగాని మలముతోగాని బురదతోగాని పూయబడినట్లుండును. అనులేపములుగాని జలముగాని వైగంధ్యము నిర్వాసన గల్గియుండును. దంతకాష్టములయొక్క చర్మము నల్లగ నుండును. పల్చని సత్త్వముగల్గియునుండును. ఈ మొదలైన లక్షణములచే ఆయా ద్రవ్యములు విషయుక్తములైనవని తెలియనగును. అందుచే రాజు ఎల్లపుడును, మణిమంత్ర, ఔషధ, అగదములతో కూడినవాడై యుండవలెను. అట్టి రాజే యెట్టి ప్రమాదమువలననైనను రక్షింపబడువాడై యుండగలడు. ప్రజలనే వృక్షమునకు రాజు వేరువంటివాడు. అందుచే మూలమును రక్షించిన వృక్షము పెరుగునట్లు రాజును రక్షించిన రాష్ట్రప్రజలు వృద్ధిపొందెదరు. అన్నివిధములైన ప్రయత్నములచేతను రాజును రక్షించవలెను. రాజరక్షయను ఇది రెండు వందల పందొమ్మిదవ యధ్యాయము సమాప్తము.

## 220 అ. —♦ రాజధర్మాను కీర్తనము ♦—

రాజపుత్రుని రక్ష యొనర్పవలెను. అతని కాచార్యుని నియమింపవలెను. రాజకుమారుని కంగరక్షకులు సత్యము కూడా యుండవలయును. రాజకుమారునికి శిల్పముల నేర్పింపవలెను. కోపనులు, లుబ్ధులు, పరాభవింపబడినవారు నగు జనులతో నతనికి మైత్రియుండరాదు. యౌవనారంభమున సన్మార్గమును దప్పిపోకుండ, యింద్రియములు వశములోనుండునట్లు యువరాజునకు శిక్షణమునీయవలెను. స్వభావసిద్ధముగ నుత్తమలక్షణము లలవడని రాజకుమారుని విచ్చలవిడిగాఁ దిరుగనీయక సుఖకరమైన మేడలయందు రహస్యముగా నుండునట్లు చేయవలెను. వినయశిక్షణము నందినకొలది యున్నతాధికారములందు నియుక్తునిం జేయనగునుకాని యొక్కమారుగా సర్వాధికారములను నందింపరాదు. వేట, త్రాగుడు, జూదము, ననువానిని రాజు విడిచిపెట్టవలెను. ఈ వ్యసనములచేఁ జెడిన రాజులలెక్క యంతులేనంతగలదు. రాత్రిందివములు వృథా సంచారము చేయరాదు. మాటలోగాని శిక్షనిచ్చుటలోఁగాని కాఠిన్యము చూపరాదు. రాజు లెవ్వరింగాని చాటున నిందింపఁ గూడదు. అర్థదూషణము రెండువిధములు. అది రాజు చేయరాదు. ప్రాకారములు, దుర్గములు మొదలగువానిని నాశనము చేయుట యర్థములయొక్క దూషణ మనంబడును. విప్రకీర్ణత్వము గూడ దానిలోఁ జేరును. అర్థములయెడల దూషణము రెండవది. దేశకాలపాత్రము లాలోచింపక దానము

చేయుట యుద్ధదూషణ మనంబడును. ఇచట దూషణ మనగా నిరాదరమని భావము. కామక్రోధాదులను జయింప వలెను. ఆవల సేవకులను స్వాధీనము చేసికొనవలెను. అవల పౌరులను, పల్లెజనమును వశపఱచుకొనవలెను. అవల బాహ్యశత్రువులను గెలువవలెను. బాహ్యశత్రువులుకూడ తుల్యులు, అభ్యంతరులు, కృత్రిములు నని మూడు తెఱంగు లుగా నుందురు, అందుఁ బూర్వపూర్వులు బలవచ్ఛత్రువులు, పితృపైతామహుడయిన మిత్రము (తాతలనాటి స్నేహితుఁ డన్నమాట) శత్రునికి శత్రువైనవాఁడు కృత్రిముఁడు నని మిత్రుడును మూఁడువిధములుగ నుందురు. వీరిలోఁగూడ పూర్వపూర్వు లుత్తములు. రాజు, మంత్రి, దేశము, దుర్గము, దండము, కోశము, మిత్రులు ననునవి రాజునకు సప్తాంగములు. వీనికి రాజ్యమని పేరు. దీనికంతకు మూలము రాజు. కావున రాజరక్షణము ముఖ్యము. షడంగరక్షణము రాజు చేయ వలెను. తక్కిన యాఱంగములకు నపకారము చేసినవానికి మరణదండన విధింపవలెను, రాజు మెత్తనివాఁడుగా నుండఁ గూడదు. అట్లుండునేని పరాభవముపొందును. అట్లని మిక్కిలి దారుణుఁడయి యుండరాదు. అందువలనఁ బ్రజ లుద్వేగము పొందుదురు. అవసరమైనపుడు మృదుత్వమును, కాఠిన్యమును జూపఁగల రాజిహపరములను సాధింపఁగల్గును. భృత్యులతో నెన్నఁడును రాజు పరిహాసమాడరాదు. ఉబ్బి తబ్బిబ్బయిన రాజును భృత్యులు పరాభవింతురు. రాజు వ్యసనపరుఁడు కాఁ గూడదు. కాని లోకసంగ్రహముకొఱకు (లోకమును జేపట్టు

టకు) వ్యసనములం దిష్టముగలవానివలె నటింపవలెను. (హృదయపూర్వకముగా వానికి లొంగిపోరాదని భావము.) ఎల్లపుడు ప్రతాపశాలియై, ఉద్రిక్తస్వభావుఁడై యుండెనేని యట్టి రాజును దరిచేరవెఱచి ప్రజలు వానియెడ విరక్తులయ్యెదరు. అందరితోడను జిఱునవ్వుతో నారంభముజేసి మాటలాడవలెను. చంపఁదగిన యపరాధియెడలఁగూడ కటుబాషలు ముడివడనీయకూడదు. స్థూలలక్ష్యుఁడై యుండవలెను. అట్లున్న వానికిఁ బుడమియెల్ల స్వాధీనమగును. అనగా రాజు చేసిన పనిం బట్టి యతనియూహ తెలియవలెనే కాని, ముందుగానే యాతని యాలోచన యితరులకుఁ దెలియునట్లుండరాదు. ఎల్ల పనుల యందును రాజు దీర్ఘసూత్రుఁడుగా నుండరాదు. (ఏ పనియందైన మీనమేషములు లెక్కించుచు దీర్ఘాలోచన చేయరాదన్నమాట.) అందువలన సర్వవ్యాపారములు హానిచెందును. రాగమునందు, దర్పమునందు, మానమునందు, ద్రోహము నందు, పాపకార్యమునందు, అప్రియమైన పనియందు దీర్ఘాలోచన చేయుట మంచిది.

రాజాలోచన మిక్కిలి రహస్యముగానుంచవలెను. మంత్ర రహస్యములేని రాజు సర్వాపదల నందును, మంత్రభంగము వలన నెందరో రాజులు భంగమందిరి. ఆకారములచేత, ఇంగితములచేత, నడకచేత, చేష్టచేత, మాటచేత, కండ్లు, ముఖము ననువాని వికృతిచేత నగాధమైన మనస్సు బయలుపడును, బుద్ధిమంతు లది వెంటనే గ్రహింతురు, కావున మంత్రగోప

నముసడల రాజు జాగరూకుఁడయ్యెనేని వానికి సర్వభూమం
డలయు వశంబగును, ఒంటరిగా నాలోచన చేయరాదు,
చాలామందితోడను నాలోచింపరాదు, నావికులను బరీక్షింపక
మొదుమునుకుగానున్న నావ (ఓడ) యెక్కరాదు. శత్రువు
లన్నవారి నందరిని సామాద్యుపాయములచే లోఁబరచుకొన
వలెను. ప్రజలను గట్టెట్టి పాలింపకున్నచో రాష్ట్రమంతయుఁ
గృశించిపోవును, రాష్ట్రకార్శ్యమువలన రాజు పదభ్రష్టుఁ
డగును. బంధువులతోఁగూడ జీవితముగూడ బోఁగొట్టుకొనును.
లేగదూడ చక్కఁగాఁ బెంపఁబడి వ్యవసాయ యోగ్యమయినట్లు,
చక్కఁగాఁ బెంపబడిన రాజ్యము సర్వకార్య సమర్థంబగును.
రాష్ట్రము సమగ్రహదృష్టితోఁ జూచినవాఁడే రక్షించుకొన్న
వాఁడు కాగలఁడు, అందువలన బంగారము, ధాన్యము, మొద
లగు మహాఫలములను బొందును. తనవారికి నితరులకునుగూడ
రాజు తల్లివలెఁ దండ్రివలెఁ గనిపింపవలెను. ఇంద్రియములను
వశపఱచుకొనవలెను. తాని ప్రవృత్తిని గోపనచేయవలెను.
సర్వవ్యాపారములు దైవమానుషాధీనములయి యున్నవి.
దైవమునడక యిట్టిదని యూహింప నలవుపడనిది. పురుష
ప్రయత్నము బాహ్యముగాఁ గనిపించునది. ఈ రెండిటి సామ
రస్యమును గమనించి రాజు నిత్యము పోమరిగాక యుండవలెను.
ఇట్లు నడచిన రాజునకు ప్రజానురాగము, ప్రజానురాగమువలన
లక్ష్మీలాభము, లక్ష్మీప్రసన్నతవలన కీర్తియుఁ గలుగును.

## (221 అ.) దైవమా – పురుషకారమా?

### (ఏది ప్రధానమైనది)

మనువడుగ మత్స్యమూర్తి యిట్లనియె. దైవమా? పురుషకారమా? యేది గొప్పది? యని ప్రశ్నమునకుత్తరముగాఁ జెప్పెద వినుము. తొలిజన్మములందుఁ దాను జేసికొన్న తన కర్మమునకే దైవమనిపేరు. కావున పౌరుషమునే శ్రేష్ఠమైన దానింగా బుద్ధిమంతులు చెప్పుచున్నారు. ప్రతికూలమైన దైవమును పౌరుషముచేఁ గొట్టివేయవచ్చును. మంగళాచారవంతులు, నిత్యమును మెళకువగలిగియుండువారి కర్మము సాత్త్వికమై ఫలించును. రాజసతామసాది కర్మములు కష్టము మీఁద ఫలించును. పౌరుషములేనివారు కేవలము దైవమే దిక్కని నమ్మియుండురు. త్రికాలములందును ప్రయత్నపరుఁడై యున్నవానికే దైవము సఫలమగుచుండును. దైవసంపత్తి వలనఁ బురుషప్రయత్నము కాలానుగుణముగ ఫలవంతమగును కాన దైవము, పురుషకారము, కాలమునను నీమూఁడును. మొత్తముగా గుమిగూడి మానవునికి ఫలానుభవమిచ్చునన్న మాట. కృషికి వర్షముతోడై పంటపండును. అదికూడ యకాలమయినపుడుగాక సకాలములోనే జరుగుచున్నది. కాన పురుషుడు ప్రయత్నపరుడై యుండకతప్పదు. అలసులు కేవల దైవాధీనులునగువారిని విడిచి లక్ష్మి యుద్యోగవంతులను (ప్రయత్నవంతులనే) వెదకి వరించుచుండును.

## 222. ఉపాయప్రశంస–సామము ౧

మనువడుగ మత్స్యస్వామి యిట్లనియె. సామము,

భేదము, దానము, దండము, ఉపేక్ష, మాయ, ఇంద్రజాలము నని యేడువిధములయిన యుపాయములు ప్రసిద్ధములు. అందు తథ్యమని అతథ్యమని సామము రెండు తెఱంగులు. సాధువైన వానిని తథ్యమైన సామముచే స్వాధీనపఱచికొనవచ్చును. అతథ్యసామము సాధువులకు బాధకలిగించును గాన వారి యెడల దానినుపయోగింపఁగూడదు. ఉత్తమ వంశ్యులు, మక్కువ సూటిగా పోవువారు, ధర్మనిత్యులు, ఇంద్రియముల గెల్చినవారు సామోపాయముచే లొంగుదురు. వారియెడల "అతథ్యసామము" (అబద్ధపుసామము) ప్రయోగించుట తప్పు. తథ్యసామమనగా వారి కులము శీలము, ప్రవర్తన మొదలయినవాని వర్ణించుట. వారు చేసిన మేలు విస్మరింపక జ్ఞాపనము చేయుట. 'సామముచే రక్షస్సులయిన లొంగును' అని శ్రుతి తెల్పుచున్నది. ఈసామోపాయము నసాధువులయెడలఁ బ్రయోగించినచో నుపకరింపదు. అసాధువులు సామప్రయోగము చేసినవానిని 'అతిశంకితుఁడు' (క్షణక్షణమనుమానింపవలసినవాఁడు) అని భావింతురు. ధర్మసత్యపరులై పూర్వోక్తలక్షణములు గలవారియెడల, వినయవంతులయెడల అభిమానవంతులయెడల సామమే యుపయోగింపవలయును.

## —♦ భేదోపాయము ♦— (223 అ)

పరస్పరమును దుష్టులై, కోపులై, భయభ్రాంతులై అవమానితులై యున్న బలవంతులై యున్న యిద్దరికి నడుమ భేదోపాయము నుపయోగింపవలయును. ఎవఁడే యుపరాధము నాచరించిన నితరుల కపకారమగునో వారి కదే దోషము

నెత్తిచూపి భేదముచేయవలెను. వాని తప్పు వానికిఁదెలిపి ఎదుటివానివలన భయము రానున్నదని భయపెట్టి యిర్వురను విడదీయవలెను, అన్యోన్యము పొత్తుగా నున్నవారిని జయించు టకు భేదతంత్రము తప్ప మఱియొకటి పనిచేయదు. ఆ భేదోపాయము తనంతతానుగాగాని, యితరులద్వారమునఁగాని ప్రయోగింపవలయును. ఇతరునివలన నీ యుపాయము ప్రయోగించుపట్ల వాని నమ్మకమునుగూర్చి పరీక్షచేయవలెను. అప్పటి కప్పుడు స్వార్థపరులైనవారియెడల భేదతంత్రము పనిచేసినట్లు కనబడినను నది చివరిదాక ఫలవంతమయినట్లు నిశ్చయింప గూడదు. అంతఃకోపము బహిఃకోపము నని రెండు తెఱంగు లయిన కోపముగలదు. అంతఃక్రోధము (లోపలి స్వయంపాక మని వాడుక) రాజులకు మిక్కిలి దారుణమైన యపకారము చేయఁగలదు. సామంతరాజులు చూపు కోపము బాహ్యకోపము, రాజభార్యలు, యువరాజు, సేనాపతి, అమాత్యులు, మంత్రులు రాజకుమారుఁడు ననువారు రాజునెడల కోపము వహింతురేని యది యంతఃకోపమనఁబడును. అది చాలదారుణము, అది మిక్కిలి ఘాతచేయును. బాహ్యకోప మెంతతీవ్రమైనదైనను, ఆంతరంగికులయిన యీ చెప్పినవారు శుద్ధులై తన కనుకూలు రైనచో నారాజు తప్పక జయింపఁగలఁడు. జ్ఞాతులకుఁ దనకుఁగల యభిప్రాయభేదమును బైకి పొక్కనీయరాదు. జ్ఞాతు లుడికింపఁబడిరేని మిక్కిలి బాధింపఁగల్గుదురు. దాన మానములచే జ్ఞాతులను మిక్కిలి గంభీరమైన మనసుతో వశము చేసికొనవలయును. జ్ఞాతిభేదము మిక్కిలి భయంకర మైనది. తప్పక హానిచేసితీరును. జ్ఞాతియెడ ననుగ్రహముగాని,

విశ్వాసము గాని యుంచుకొనరాదు. భేదోపాయము నాచరణ మునం దుంచినచో నెక్కువ సైన్యాది సాధనసంపత్తి లేకుం డనే జయము పొందవచ్చును. నీతివేత్తలు మిక్కిలి యను కూలురైనవారిని విడదీయువిధానము నామోదింతురు.

## —♦ దానోపాయము ♦— (224 అ.)

మత్స్య మిట్లనియె. ఉపాయములలో దాన మత్యు త్తమము. దానమువలన నీ లోకమునేగాక పై లోకమును సాధింపవచ్చును. దాత యందరికి నిష్టుఁడై తీరును. దానము వలన శత్రువులను సులభముగా జయింపవచ్చును ఆశ లేక మిక్కిలి లోతు మనసుగలవారు సముద్రమంత యగాధహృద యముగలవారు దానమునకు లొంగనిమాట నిజమే, కాని యెంతవారైనను గొంతవరకు పక్షపాతమైనఁ జూపింపకపోరు. దానస్వభావుఁడే లోకములను బుత్రిభావముచే భరింపఁగల వాఁడు. దానపరులు భూమండలమునేకాక. దేవనివాసమైన సురేంద్రలోకమునుగూడ గెలువఁగలరు.

## —♦ దండోపాయము ♦— (225 అ.)

ఈ తెల్పిన మూఁడుపాయములు పనిచేయనపుడు, నాల్గ వది 'దండము' అను నుపాయము ప్రయోగింపవలయును. సహా యులతోఁగూడి బుద్ధిశాలియగురాజు ధర్మశాస్త్రమును దప్పక దండన విధింపవలయును. ఆశ్రమ ధర్మపరుఁడుగాని, వర్ణానుసా రము నడచువాఁడుగాని, పూజ్యుఁడుగాని, గొప్ప గురువుగాని యెవఁడైనను దండన విధింపఁగూడనివాఁడు లేనేలేఁడు. అపరాధి

యను నెల్లవాండును దండింపవలసినవాండే యున్నవాండు. వాని ప్రస్తావమున జరించుచు నాని నేను వసు మడుగులు లేక నిష్పరిగ్రహులై (ఏమియు పుచ్చుకొననివారై) యుండి ధర్మ శాస్త్రవిశారదులై యున్నవారిని దనదేశమందుఁగాని విదేశము లందుఁగాని వసించువారిని వెదకి తెచ్చి 'దండన' విధానము నిర్ణ యము చేయింపవలయును. అదండ్యులను దండించినను, దండ్యు లను దండింపకున్నను నట్టి రాజిహలోకమున రాజ్యభ్రష్టుండగు టయేకాక రాజ్యాంతమున నరకమును గూడ పొందును. అం దుచే రాజు విధేయుండై ధర్మశాస్త్రానుసారముగ లోకాను గ్రహబుద్ధితో (అపరాధుల యెడల ద్వేషబుద్ధితో గాదు) దండన విధింపవలయును. నల్లని యెఱ్ఱని చూపు గలదియునై పాపము తొలగింపఁజాలు దండనమను దేవత యెందు సంచరించునో యా రాజ్యమందలి ప్రజలు పొరపాటు పడరు. రాజునకు ధర్మమును న్యాయము కరతలామలకముగ నుండును. బాలురు, వృద్ధులు, రోగాద్యాతురులు, యతులు ద్విజులు, స్త్రీలు, విధవలు మాత్స్య న్యాయమున భక్షించి వేయుదురు. పెద్దచేప చిన్నచేపల గ్రమిం గును. ఆకలితో నున్నపుడు చేప తన పిల్లలను దానే తిని వేయును. అట్లే రాజు సరిగా దండనము విధింపకుండినచో నీ మున్ను చెప్పిన బాలురు మొదలగు సాధుస్వభావులను గూడ చెలరేగి తినువారిని, తమ్మాశ్రయించిన వారిని [illegible] బలహీనులయిన వారిని సులభముగా తినివేయుదురని భావము దేవతలు, దైత్యులు, భూతములు, పక్షులుగూడ దండన విధిం పఁజాలని రాజు రాజ్యమున నుచ్ఛృంఖలులుగఁ జెలరేగి హద్దు మీరిపోవుదురు. ఈ దండము బ్రహ్మభిశాపములందు, సర్వ

విధ శస్త్రాస్త్రములందు సర్వపరాక్రమములందు సర్వకోప ములందు సర్వయత్నము లందును నావహించియుండును. దండనముగలవారు దేవతలచేఁగూడ పూజింపఁబడుదురు. దండించుటచేతగానివా రందరిచేతను నవమానింపఁబడుదురు. దండోపాయము న్యాయపద్ధతిని నడిపింపగలరాజు రుద్రుని, అగ్నిని, ఇంద్రుని, సూర్యచంద్రులను, విష్ణువును, దక్షిణ దేవ గణములను బూజించినవాఁడగును. దండన విధింపనేరని రాజు రాజ్యమున నున్నమానవులు సర్వకర్మములు మానివేయుదురు. బ్రహ్మను, విధాతను, పూషుని, అర్యముని గూర్చి యెట్టి యారాధనముగాని చేయరు, (అందువలన వర్షము, పంటలు, సుఖము, భోగములు మొదలయినవాని ననుగ్రహింపగల యాయా దేవతలు పలుకనేపలుకరు, దుర్భిక్షాదులు నీతిబాధలు గలుగునని భావము) ప్రజలను దండమే శాసింపగలది. దండమే సర్వప్రజలను రక్షింపగలది, దండము నిద్రపోవువారిని లేపును, దండమే ధర్మరూపము, రాజదండనకు వెఱచి కాదే పాపాత్ములు పాపములు చేయకుండుట, రాజదండనకు వెఱచి కొందఱు, యమదండనకు వెఱచి కొందరు, ఒకరికొకరు వెఱచి మరి కొందరు పాపముచేయుట మానివైతురు. కావున మొత్తము మీఁద నీలోకమున దండోపాయముమీఁదనే సర్వము నాధార పడియున్నది. దండింపకూరకున్న రా జంధతమస్సులందు మునిఁగిపోవును. దండము దమించును. దండము దండించును. కావున దండము అనుపదము దీనికి సార్థము. (దమించుట యనగా నదుపాజ్ఞలలో నుంచుట) దండము చూపుటచేతనే దేవతలందరిచేత శూలికి (రుద్రునకు) యజ్ఞభాగమీయఁబడినది.

సుకుమార కుమారుఁడైన కుమారస్వామికి సేనాపతిత్వమిచ్చు టకుఁగారణ మతనిలో రూపొందిన 'దండోపాయ' పటిష్ఠతయే.

## —• రాజు లోకపాలు రందరియొక్క సమిష్టిరూపము •—

స్వాయంభువుఁడు రాజును దండనమును బ్రయోగించుటకే సృష్టించెను. ఆ సృష్టించుటలో నతఁడు సర్వదిక్పాలుర యంశములను సంగ్రహించి రాజునందుఁ బ్రతిష్ఠించెను. అట్టి బలముచేతనే రాజు సర్వభూత సంరక్షణచేయఁ గల్గినవాఁడు తేజశ్శాలియగు రాజును మఱొక్కఁడు కన్నెత్తి చూడఁ జాలఁడు. అందుచేఁ బ్రభువు సర్వసమర్థుఁడై సూర్యునివలెఁ బ్రతాప ప్రచండుఁడై వెలుంగును. లోకమీ ప్రభువుదర్శనము కోరి యాతని ప్రాసాదమునకువచ్చినపుడు వారి కన్నులకు జల్లగాఁ గానిపించుచు చంద్రునివలె వెలుంగును. రాజు 'యమ వ్రతము' నాచరింపవలయును. యమవ్రత మనగా యముఁ డెట్లు ప్రియమునుగాని ద్వేషమునుగాని కాలము వచ్చినపు డనుభవింపఁ జేయునో యట్లే రాజుగూడ ప్రజల పుణ్యమునకు పుణ్యఫల రూపమయిన ప్రియమును, పాపమునకుఁ బాప ఫల రూపమయిన ద్వేషమును సమముగాఁ బక్షపాతము లేకుండ పంచి కుడిపింపనగునన్నమాట. అతఁడు వారుణవ్రతము నాచరింపవలయును. వారుణ వ్రతమనగా వరుణుఁడెట్లు తన పాశములచే బంధించునో యట్లు లోకములను గట్టుబాటులోనుంచి పాపులను నిగ్రహించుట యన్నమాట. పున్నమనాటి చందమామంజూచి మానవుఁ డెట్లాహ్లాద పడునో యట్లు రాజుయొక్క సత్ప్రకృతులు నతనింజూచి రంజింతురేని యాతఁడు

రాజాంగములు చెప్పబడెను (సప్తప్రకృతులనగా, రాజు, మంత్రులు, ధనాగారము, రాష్ట్రము, దుర్గము, సేన, యనునవి) సాదృశ్యముచేతం బ్రతాపము వెలయించుచుం దేజశ్శాలియై రాజు ప్రకాశింపవలయును, దుష్టులగు సామంతరాజులయెడ హింసాపరులైన ప్రజలయెడల నిట్లగ్నివలె వెలుంగునేని యది ఆగ్నేయవ్రతమనంబడును. భూమి యేరీతి నెల్ల భూతములనెల్ల పోషించుచున్నదో రాజు సర్వప్రజల నట్లు భరించుట పార్థివవ్రతమనంబడును. ఇంద్రుడును, సూర్యుడును, వాయువు, యముడును, వరుణుడును, చంద్రుడును, అగ్ని అను వారి తేజములందనకుండగా వెలయించుకొని యా యా కార్యరంగములందు రాజు వ్యవహరించుట తేజోవ్రతమనబడును. ఇంద్రుడు వార్షికములయిన నాలుగునెలలు నెట్లు వర్షించునో రాజట్లు తనరాజ్యప్రజలకెల్ల కోరికలను కురియించు నేని యది యింద్రవ్రతమనంబడును. ఎనిమిదిమాసములు సూర్యుడు కిరణములచే నీరు నెట్లాకర్షించునో యట్లు రాజు ప్రజలనుండి పన్నుల నాకర్షించుటకు అర్కవ్రతమని పేరు. వాయువెట్లు సర్వభూతములందుం జొచ్చి సంచరించునో యట్లే రాజు గూఢచారుల రూపమున నెల్లెడల సంచరించి ప్రజారహస్యముల గ్రహించుట వాయువ్రతమనంబడును. ఇటుపై యే నేరముల కెంతెంత జరిమానా విధింపవలెనో యేయే శిక్షలు వేయవలెనో వర్ణింపబడినది. (చూడుడు అధ్యాయము 227).

## —◆ శాంతి పౌష్టిక విధానము ◆— (228 అ.)

మనువడిగిన మత్స్యమూర్తి యిట్లనియె, దివ్యములు,

ఆంతరిక్షములు, భౌమములునని యుత్పాతములు మూఁడువిధ
ములు. వీనికి శాంతి మూఁడువిధములుగాఁ జెప్పఁబడినది. అంత
రిక్షోత్పాతములు కలిగినపుడు 'అభయ' అను శాంతిని దివ్య
ములయిన యుత్పాతములు కలిగినపుడు 'సౌమ్య' అను శాం
తిని జేయవలెను. జయముగోరినవాఁడు ఐశ్వర్యకాముఁడు,
శత్రులచేఁ దిరస్కృతుఁడై వారలను నాశనము చేయవలె నను
వాఁడు, అభిచారభయము పొందినవాఁడు 'అభయ' యను
శాంతిని జేయవలెను. కుష్ఠు మొదలయిన భయంకరవ్యాధులు
గలిగినపుడు 'సౌమ్య'యను దివ్య శాంతిచేయవలెను యజ్ఞము
చేయవలె నన్నపుడును సౌమ్యశాంతినే చేయనగును. భూకం
పము, అన్నలోపము, అతివృష్ట్యనావృష్టులు, మిడతలు
మత్తులు, దొంగలు మొదలైనవారివలని భయము శాంతించు
టకు 'వైష్ణవి'యను శాంతి నొనర్పవలెను. పశునాశము,
దారుణమైన జననాశము, భయంకరమైన భూతములు కనిపిం
చినపుడు 'రౌద్రి'యను శాంతి యుచితము. వేదనాశనము
కలిగినపుడు, జనులందరు నాస్తికులై పోయినపుడు, అపూజ్యు
లైనవారికిఁ బూజలు జరుగుచున్నపుడు (నీచులకు గౌరవము
హెచ్చినపుడన్నమాట) 'బ్రాహ్మి'యను శాంతి ప్రశస్తము.
పట్టాభిషేకము జరుగఁబోవుచుండఁగా శత్రుభయ మాసన్నమై
నను, తన రాష్ట్రములోని ప్రజ ఎదురుతిరిగినపుడు, శత్రు
సంహారము చేయవలసినపుడు 'రౌద్రి' యను శాంతి నాచ
రింపఁజేయవలెను. మూఁడురోజులు దాటికూడ భయంకరమైన
గాలివీచినపుడు, ఆహారము నీచతరమైనపుడు, వాయు సంబంధ
మైన ప్రకోపము గల్గినపుడు 'వాయవి'యను శాంతి చేయు

వలెను. వర్షములు కురియునపుడు, వికృతవర్షములు కురిసి
నపుడు (అకాలవర్షము, రంగుల వర్షము మొదలయినవి.)
చెఱువులు మొదలయినవి వికారస్థితి చెందినపుడు (చెడి
పోయినపుడు) 'వారుణి' శాంతి చేయునగును. శాప
భయము కలిగినపుడు 'భార్గవి'యను శాంతి యర్హము.
సంతానవిషయమున వికృతికల్గినపుడు ప్రాజాపత్య శాంతి
ప్రశస్తము. సాధనసంపత్తికి భంగము కలిగినపుడు 'త్వాష్టి'
శాంతి చేయవలెను. (త్వష్ట దేవతను గూర్చి యిల్లు మొదలయిన
వాని సామగ్రికి నాశనము గల్గినపుడు శాంతి చేయవలెనన్న
మాట) పిల్లలకు శాంతికలుగవలెనన్న 'కౌమారి' యను
శాంతి నాచరింపవలెను. అగ్నిభయము కలిగినపుడు 'ఆగ్నేయి'
శాంతినొనర్పవలెను. రాజాజ్ఞకు భంగము కల్గుచున్నప్పుడు,
నౌకరులు మొదలగువారికి నాశనము కల్గినపుడు, ఆశ్వములకు
శాంతి కావలసినపుడు 'గాంధర్వి' యను శాంతి చేయవలెను.
గజ శాంతికి 'ఆంగిరసి' యను శాంతిప్రశస్తము. పిశాచాది
బాధలలో 'నైరృతి' యను శాంతి సముచితము. అపమృత్యు
భయము, దుస్స్వప్నాదులు, నరకభీతి గల్గినపుడు 'యామ్య'
యను శాంతి నొనరింపవలయును, ధనహానికి 'కౌబేరి' యను
శాంతి సిద్ధి నొసంగును. వృక్షములు, ధనసాధనములు చెడి
నపుడు 'పార్థివ' యను శాంతి కల్పింపవలెను. మొదటియామ
మునందు పగలుగాని, రాత్రిగాని, హస్త, స్వాతి, చిత్త, పునర్వసు
అశ్విని, ఉత్తర, మృగశిరలయందు వాయవ్య శాంతియొనర్ప
వలెను. పగలుగాని, రాత్రిగాని రెండవజాములో పుష్యమి,
కృత్తిక, విశాఖ, మఖ, భరణి, పుబ్బ యను నక్షత్రములం

దద్భుతములు కలిగిన ఆగ్నేయి యను శాంతి చేయవలెను. మూడవజామున రోహిణి, శ్రవణము, జ్యేష్ఠ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, యను నక్షత్రములందయిన యద్భుతములకు 'ఐంద్రి' యను శాంతి నాచరింపవలెను. నాల్గవజాములో ఆశ్లేష, రేవతి, ఆర్ద్ర, ఉత్తరాషాఢ, మూల, శతభిషము అను నక్షత్రములందుఁ దటస్థించిన యుపద్రవములకు 'వారుణి' యను శాంతి చేయవలెను. సూర్యమండలమునంచులందద్భుతము లేవైన గనిపించినచో రెండుశాంతులు చేయవలెను. నిర్విఘ్నముగా శాంతి నాచరించినచో నది బాణముల దెబ్బలు మొదలయిన యుపద్రవములు రానీయక శాంతినొసంగును. ధర్మపరులయిన వారికి దైవోపఘాతములు రావు.

## — ♦ అద్భుత శాంతివిధానము ♦ — (229 అ.)

మత్స్య మిట్లనియె. వృద్ధగర్గుఁ డత్రిమహర్షికిఁ దెల్పిన యద్భుత శాంతివిధానము తెల్పెదవినుము. సరస్వతీతీరమున సుఖాసీనుఁడై యున్న గర్గాచార్యు నత్రిమహర్షి ప్రశ్నించెను. నరులు, నగరము, రాజులు తమ పూర్వరూపము చెడి వికారము చెందుటకుఁ గారణమేమి ? అనిన గర్గుండిట్లనియె. పురుషుఁడపచారము చేయుటవలన దేవతలు కోపింతురు. అందువలన దేవతోపద్రవములు తటస్థించును. అద్భుతములు దివ్యములు, అంతరిక్షములు, భౌమములు నని మూఁడు తెఱంగులు. అంతరిక్షాద్భుతము లేవియన గ్రహములు నక్షత్రములు మొదలయిన వానియందు వికృతి, కొఱవులుపడుట (ఉల్కాపాతము)

దిశలందు మంటలు, సూర్యునిచుట్టు గ్రహములచుట్టు పరి
వేషము (గుడికట్టుట) గంధర్వనగరములు, వికృతమైన వృష్టి
అనునవి. చరభూతము స్థిరముగుట, స్థిరభూతము చరమగుట
భూకంపము, పిడుగులు మొదలయినవాని వికారము ననునవి
భౌమాద్భుతములు. భౌమములయిన యీ యద్భుతములు
చిరకాలమునకు స్వల్పఫలమునే యిచ్చును. అంతరిక్షము
లయిన యద్భుతములు మధ్యమఫల మొసంగును. అవి మధ్య
కాలమున ఫలించును. అద్భుతము కనిపించినతర్వాత నేడు
రోజులలోగా శుభప్రదమైన వర్షము కురిసెనేని యీ యద్భు
తము నిష్ఫలమగును. అది పనిచేయదు. అద్భుతములు శాంతి
కర్మచేతంగాని శాంతినొందవు. అద్భుతము మూడు సంవత్సర
ములకు భయమును గోచరింపజేయును. రాజుయొక్క శరీర
మందు, రాజ్యమునందు, పురద్వారమున, పురోహితులందు,
రాజపుత్రులందు, కోశాగారమందు, వాహనములందు ఋతు
స్వభావమును బట్టి యద్భుతములు పరిపాక దశనందును. ఇంక
శుభాద్భుతములం దెల్పెదనినుము. చైత్ర వైశాఖములందు
పిడుగులుపడుట, భూకంపము సంధ్యాసమయమున పిడుగుల
ధ్వనులు, సూర్యునిచుట్టు గుడికట్టుట, ధూళి, పొగ, సూర్య
బింబ మెఱ్ఱగానుండుట, చెట్లనుండి జిగురు, పండ్లతోనిండిన
వృక్షములు, గోవులు, పక్షులు, దేన వృద్ధిచెందుట, అనునవి
శుభాద్భుతములు గ్రీష్మఋతువునందు నక్షత్రపాతములు మొద
లయినవానిచేఁ గలుషితమై, జేగురురంగుగా సూర్యచంద్రులు
కనిపించుటనలువు తెలుపుకలిసిగాని, పసుపుపచ్చగాగాని, ధూస
రవర్ణముతోఁగాని ఎఱుపుతోఁగాని ఎఱ్ఱగాగాని సంధ్యాకాశము

సంక్షోభించు సముద్రమట్లు కనిపించుట, నదులలో నీరెండుట అనునవి శుభాద్భుతములు ఇంద్రధనుస్సు, పరుల నై కనిపించుట. మెఱుపులు, ఉల్కలు మొదలగునవి కనిపించుట, భూకంపము, భూమి మీఁది కూగుట, భూహాసనము భూమి బద్దలగుట, నదులు, సరస్సులు, నూతులు మొదలయిన వానియందు దేదుపందులోడలు దులువుకొనుట, యాడుట, దాటుట, మొదలయినవి వర్షర్తువునందుఁ బొడసూపుట శుభము. చల్లగాలులు, మంచుతుంపురులు, మృగములు, పక్షులు ధ్వనించుట రక్షోభూతపిశాచములు కనిపించుట, అమానుషవాక్కు వినిపించుట, దిక్కులందుఁ గావిరి గమ్మి యాకాశము, వనములు, పర్వతములు చీకటులు గమ్ముట, సూర్యోదయము సూర్యాస్తమయము రెత్తులో సగుట, హేమంతమున శుభఫలదము లగును. దివ్యస్త్రీరూపములు గంధర్వులు విమానములు కనిపించుట, గ్రహనక్షత్రతారాగ్రహములు స్వచ్ఛముగాఁ గనిపించుట, అమానుషవాక్కు వినిపించుట, గీతవాద్యఘోషములు వనపర్వతసానుభాగములనుండి వినిపించుట, సస్యాభివృద్ధి రసోత్పత్తి శరత్కాలమున శుభాద్భుతములు. మంచుగురియుట, శీతవాయువులు వీచుట, వాయువైరూప్యము, నల్లని కాటుకరంగులో నాకాశము కనిపించుట, తారలు ఉల్కలుపడుట, స్త్రీలయందు, గోవులు, మేకలు, మృగములు, పక్షులు ననువానియందు, చిత్రమైన గర్భములుకలుగుట, ఆకులు, మొలకలు, తీగలు మొదలయిన వానియందు వికారములు గోచరించుట, శిశిర ఋతువువందు

శుభములు. ఈ చెప్పిన ఋతువుల స్వభావముబట్టి కాక యితర సమయములందీ యద్భుతములు గోచరించినయెడల విధివిధానముగా శాంతి నొనరింపక తప్పదు.

230 అ. దేవతావిగ్రహములు నృత్యముచేయుట, వణకుట, మంటలుపుట్టుట, అగ్నిని కక్కుట, పొగ జిమ్ముట, నూనెరక్తము గారుట, క్రొవ్వుగారుట, అరచుట, ఏడ్చుట చెమట పట్టుట, లేచి నిలువబడుట, కూర్చుండుట, పరువు లెత్తుట, ఉబ్బుట, తినుట, ఆయుధములు, జెండాలు మొదలగు వానిని విసరిపారవేయుట, పెడమొగము తిరుగుట, ఒకచోటికి గదలుట, మొదలగు వికారములు కనుపించును. అట్టిలింగముల సన్నిధిని • దేవాలయములసమీపమునను నివసింపరాదు. అవి రాజునకు నా దేశమునకు నాశనము సూచించును. దేవయాత్రలందుకూడ యశుభములయిన యుత్పాతములు గన్పించినవుడు దేశనాశము గలుగునని చెప్పవలెను.

పశువులకుత్పాతములు రుద్రునివల్లను, రాజులకుత్పాతములు లోకపాలురవల్లను, సేనాధిపతులకరిష్టములు కుమారస్వామినిమిత్తముగను, లోకములకు విష్ణువసుదేవేంద్ర విశ్వేదేవులవలనను గణములకు, (సంఘములకు) గలిగినయుత్పాతములు గణపతివలనను దేవతల నౌకరులవలన రాజుల నౌకరులకును, దేవతాస్త్రీలవలన రాజస్త్రీలకును, గ్రహములకు వాసుదేవకారణముగను గల్గినవని నిర్ణయింపవలయును. దేవతా

• 'పితామహస్య హార్మ్యేషు తత్రవాసం న కారయేత్' ఇటపితామహశబ్దము బ్రహ్మను జెప్పునా? బ్రహ్మకాలయములందునా? యని సందేహము.

సంబంధములయిన వికారములు గల్గినపుడు వేదవిదుఁడగు బ్రాహ్మణుఁడు (పురోహితుఁడు) దేవాలయమునకేగి విగ్రహములను స్నానముచేయించి వస్త్రములొసగి భూషణము లలంకరించి గంధమాల్యాదులను నన్నమును నివేదించి మధుపర్కమిచ్చి యేడురాత్రులు హోమములాచరించి బ్రాహ్మణులను మధురములగు నన్నపానములచేఁ దృప్తిఁజెంది దక్షిణ యొసంగి యెనిదవదినమునఁ బగలు గోభూదానాదులకాను బంగారముతోఁగలిపి యొసంగినచో పాపమంతయు శమింపును.

**231** అ. అగ్ని లేకుండనే కట్టెలు మండినను, అగ్ని యున్నప్పటికి నవి మండకపోయినను నా రాష్ట్రమునకు శత్రు రాజులవలనఁ బీడ గల్గునని చెప్పవలెను. తడిమాంసముకూడ నీటిలోమండుట (ప్రాకారతోరణ ద్వారములు, రాజగృహమున) మండినను, దేవాలయములందీపని జరిగినను, రాజునకుఁ బ్రమాదము గల్గును. ఈచెప్పినవి వైద్యుతాగ్నివలన (పిడుగు పడినసిప్పుచే) కాలిపోయినను సామాన్యాగ్నివలన కాలిపోయి నను రాజునకు భయము తప్పదు. దుమ్ముధూళి లేక, రాత్రి కానప్పుడు, చీఁకటులు గ్రమ్మినను, అగ్నిలేకుండగనే పొగ కన్పించినను, మహాభయము కలుగనున్నదని యెఱుంగనగును. మేఘములేని మెఱవు కన్పించినను, రాత్రి నక్షత్రములు కన్పించకున్నను, పగలు చుక్కలు పొడిచినను, భయము తప్పదు. గ్రహములు, నక్షత్రములు, తారలు, వికృతముగాఁ గనిపించినను, పుర, వాహన, రథాది యాన, చతుష్పాజ్జంతు, పక్షికూటములందు, ఆయుధములందు మంటలు పొగ

చూపట్టినను. కోశమునుండి (ఆయుధాదిశాల) నుండి యివి లేచిపోయినను యుద్ధభయము త్వరలోc గల్గును. అగ్ని లేకుండ మిణుగురులు లేచి కనిపించినను, ధనుస్సులు వికృతముగాc బూరింపcబడినను, ఆయుధములందిట్టి వికారములు కన్పించినను యుద్ధము కలుగును. ఇట్టి యుత్పాతములు గల్గినపుడు పురోహితుడు మూడురోజు లుపవసించి, క్షీరవృక్షముల సమిధలతోడను, నావాలతోడను, నేతితోను, మిక్కిలి శ్రద్ధగా నగ్ని దేవతాకములయిన మంత్రములచే హోమము చేయవలెను. బ్రాహ్మణభోజనము పెట్టవలెను. బంగారము, గోవులు, వస్త్రములు భూమి మొదలగువానిని దానమీయవలెను. ఇందువలన నగ్నివలనc గల్గిన యుత్పాతములు శమించును.

(231 అ.) పట్టణములందున్న చెట్లు దేవప్రేరణచే నేడ్చినను, నవ్వినను, బహువిధరసములను స్రవింపజేసినను, యేరోగము లేకయే, గాలివేయకుండనే కొమ్మలు విరిగి పడినను, నకాలమున ఫలమూలాదులను మూడేడ్లుదాక గోచరింపcజేసినను, క్షీరము, నూనె, రక్తము, తేనె, నీరు, స్రవింపcజేసినను, రోగము లేక హఠాత్తుగా నెండిపోయినను, నెండిపోయినవి తటాలున నంకురించినను, పడిపోయి వెంటనే లేచినను, నిలువబడియున్నవి తటాలున గూలిపోయినను, విపరీత ఫలములనొసంగును. చెట్లేడ్చినచో వ్యాధిభయము, నవ్వినచో దేశవిభ్రమము (దేశమంతయు తారుమారగుట కొమ్మలు పడిపోయిన యుద్ధమున భటులు కూలుట, శేత ముక్కలు

పుష్పించిన మిక్కిలి లేతవయసులో సన్న యావుపిల్లలు రజస్వలగుట లేక నశించుటయు జరుగును. పూవులు లేక పండినచో రాష్ట్రనాశమగును. క్షీరముగారిన సర్వక్షయమగును, నూనెగారినఁ గఱవులు వచ్చును. ఎండినవి చెట్లూను చిగిరించినచో వీర్యవత్తరమయిన యన్నము నశించును. పడిపోయినవి తమంతట లేచి నిలువఁబడినచో మిత్రభేదనిమిత్తమయిన భయముగల్గును. ఒకచోటనుంచి మఱియొకచోటికి కదలినచో దేశము భంగము చెందును. చెట్లేడ్చినను, మండినను ధననాశమగును. పుష్పములు ఫలములు వికృతములయినచో రాజనాశమగును. ఈవృక్షోత్పాతము కలిగినపుడు వానిని వస్త్రాదులచేఁ గప్పి గంధమాల్యాదులచే నలంకరించి యా చెట్టుమీాద గొడుగుపట్టిన యెడల పాపము శమించును. శివపూజ చేయవలెను. పశువును పశుపతికి నివేదించుట కూడ మంచిదే. 'రుద్రేభ్యః' అని హోమము చేయవలెను. రుద్రజపముకూడ చెయవలెను. తేనతో, నెయ్యితో పాయసము బ్రాహ్మణులకు పెట్టవలెను. భూదానము చేయవలెను. గీతవాద్యాదులచే శివారాధన చేయవలెను.

(233 అ) అతివృష్టి, అనావృష్టి, కఱవులు అకాలములో పగ లెడతెఱపి లేకుండ వర్షములు కురియుట, మేఘము లేక మెఱపు మెఱసినను రాజమరణము గల్గును. చలి, వేడిమి విపర్యాసముగా (ఉండవలసినపుడుండక కూడని యపుడు గల్గినచో) రాజులకు శత్రుభయము కల్గును. రక్తవర్షము కురిసినచో శస్త్రభయము కలుగును. బొగ్గులు దుమ్ము వర్షించి

నచో పురనాశనము కల్గును. కొవ్వు: ఎముకలు, చమురు, మాంసము వర్షించినచో జనులకు మృత్యువు కల్గును. ఫల పుష్పాదులు ధాన్యము వర్షించిన శత్రుభయము కల్గును. దుమ్ము, పురుగులు, రాళ్ళు వర్షించినచో రోగభయము తటస్థించును. అన్నవర్షము కనిపించిన పంటలుపోవును. సూర్యుడు స్వచ్ఛముగా మేఘావరణ లేకయుండినపుడుగూడ నీడ కనిపించకున్నను, ఒకవేళ నది తారుమారుగా కనిపించినను దేశోపద్రవము కల్గును. మబ్బులేనపుడు రాత్రివేళ యామ్యోత్తరదిశలందు (దక్షిణోత్తరముగా) నింద్ర ధనస్సుగాని ఉల్కాపాతముగాని (కొరవులుపడుట) దిక్కులు మండిపోవుటగాని, గంధర్వనగరముగాని గానిపించినచో శత్రు భయము దేశోపద్రవము గల్గునని చెప్పనగును. అట్టిసమయ ములందు సూర్యుడు, చంద్రుడు, వాయువు నను వారిం గూర్చి యాగము చేయవలెను. గో భూ హిరణ్యాదిదానము లాచరించవలెను. అందువలనఁ పాతకము నశించి శాంతి సిద్ధించును.

234 అ. నదులు, మడుగులు, వాగులు పట్టణమునకు దూరముగాఁబోయినను, మిక్కిలి దూరములో నున్నవి దగ్గరకు వచ్చినను, ఇంకిపోయినను, రంగుమారినను, కలుషమయినను, కాగినను, నురుగు బుడగలు తేరినను జంతుసంకులములైనను, నూనె, పాలు, కల్లు, రక్తము ననువానితో నాకులములయినను నాలుమాసములలోనా దేశము శత్రువులచేనాక్రమింపఁబడును, నీటిమడుగులు ధ్వనించినను, వీనిలో మంటలు లేచినను,

దుమ్ము క్రమ్మినను, క్రొవ్వొకయే నీరు పొంగినను, జంతుబాహుళ్యమున్నను, సంగీతధ్వనులు వినిపించినను జనులకు మృత్యుభీతి గల్గును. దివ్యోదకముతోఁగూడిన నెయ్యి, తేనె, నూనె, యనునవి చల్లి వారుణమంత్రము జపించి యాపస్తువులచే నీటిమీఁదనే హోమము చేయవలెను తేనె, నెయ్యి మొదలగు నుత్తమపదార్థములతో బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను. గోవులు, తెల్లని వస్త్రములు ఉదకకుంభములు దాన మీయవలెను. ఇందువలన నుదకశాంతి యగును.

235 అ. స్త్రీలకాలమునఁ బ్రసవించుట, కాలాతీతమయినతరువాత సంతానముగనుట, వికృతాకారముగలయిన బిడ్డలంగనుట, కవలంగనుట, మనుష్యరూపము లేక, నోరు లేక అందవికలురై బిడ్డలు జనించుట, పశుపక్షిగర్భాసులయందును నిట్టి వికారోత్పత్తికలుగుటయును వానివలన కులములు, దేశములు నశించునని చెప్పవలెను. అట్టివారిని దేశము వెడలగొట్టి, స్త్రీలను బూజింపవలయును. బ్రాహ్మణసంతర్పణము చేయవలెను. (236 అ.) గుఱ్ఱములు నెద్దుకట్టకుండనే బండ్లునడచుట, అవికట్టినవి నడువకుండుట జరిగినచో నింతింతనరాని భయము చెప్పవలయును. వాద్యములు వాయించినపుడు మ్రోగవు. వాయించినపుడుఁ మ్రోగును. కదలునవి కదలవు. కదలనివి కదలును. ఆకాశమునఁ దూర్యములు వినిపించును. సంగీతము గంధర్వధ్వని వినిపించును. కర్రలు, తెడ్లు, గొడ్డళులు మొదలయినవాని వికారము, గోవులకు కోతులపూఁకలు, స్త్రీలకు స్త్రీలు ఘాతచేయున

ఇంట సామాగ్రి చెడిపోవును. ఇట్టివి కలిగినపుడు ఘోరమైన శస్త్రభయము కలుగును. వేలపిండితో వాయుదేవుని బూజింపవలెను. వాయుదేవతాకములయిన మంత్రముల జపింపవలెను. దక్షిణతో బ్రాహ్మణ సంతర్పణ చేయవలెను. అంతట శాంతి గల్గును.

237 అ. అరణ్య జంతువులు, పక్షులు గ్రామము నందుం బ్రవేశించుట, గ్రామమునందలివి యారణ్యముం జొచ్చుట, నీటి లోనుండునవి మెట్టకును, మెట్టమీదివి నీటి లోనికింబోవుటం ఘోరముగానార్చుట, రాజపురద్వారము లందు నక్కలార్చుట, రాత్రి చరించునవి పగలు, పగలు చరించునవి రాత్రి తిరిగినను దేశమునకు దుపద్రవము కల్గును. సంధ్యాకాలములందు పశుపక్షులు గుంపులుగట్టి వికృతస్వరముగా నార్చినను గ్రామము సర్వశూన్యమగును. సూర్యోదయమున సూర్యాభిముఖమై నక్క యార్చినచో మంగళము కలుగను, భయముకల్గును. పావురము యింటిలో దూరినను, గ్రద్ద నెత్తిమీద వ్రాలినను, తేనెటీగలింటిలోం బట్టు పెట్టినను, గృహయజమానికి హానిచెప్పవలెను. ప్రాకార ద్వారముల మీంద, బజారువీధులందు, జెండా, గొడుగు, ఆయుధములు మొదలయినవానియందు గ్రద్దవ్రాలినను, పుట్టలు పోసినను అందుండే తేనె స్రవించినను నాయాదిశలు నశించును. రాజు హానిచెందును. ఎలుకలు, మిడుతలదండు హెచ్చుగాం గనిపించినచో దేశమందు దాకలిబాధ హెచ్చును. కాకులు ధాన్యమును నోటగఱచునేని కఱవుగల్గును. కుక్కలు, కల్లెలు,

నిప్పుకోతులు, ఎముకలు, కొమ్ములు, నోటకరచుకొని తిరుగునేని దేశమునకు దారిద్ర్యముపట్టును. యుద్ధములుకల్గును. తెల్లకాకి మైధునముచేయుచుం గనిపించినచో రాజు నాశనము దేశనాశనము గల్గును. రాజద్వారమునందు గుడ్లగూబ గనిపించినచో రాజనాశము తప్పదు. ఇంట వ్రాలిన యజమాని నశించును. ధననాశ మగును. మృగపక్షి సంబంధమగు నుపద్రవము కలిగినపుడు హోమము చేయవలెను. "దేవాః కపోతా" అను మంత్రము నైదుగురు బ్రాహ్మణులు జపము చేయవలెను. గోభూహిరణ్యాదులు వస్త్రములు, ఉత్తరీయములు నొసంగవలెను.

238 అ. గట్టిగానున్న ప్రాసాదములు, తోరణములు, అట్టాలకములు, ద్వారములు, ప్రాకారములు, ఇళ్లు నిర్నిమిత్తముగా కూలుట రాజనాశనమునకు సూచకము. దుమ్ము, పొగ గ్రమ్మి దిశలన్నియు నాకులములై ఆదిత్యచంద్ర నక్షత్రములు వెలవెలపోవునచో భయమగును. ఎచట రాక్షసులు, ధర్మదూరులయిన బ్రాహ్మణులు కనిపింతురో, ఋతువులు తారుమారగునో, అపూజ్యులు పూజింపబడుదురో, నక్షత్రములు దూరదూరములయి విడిపోవునో యాచోటున మహాభయము కల్గును. కేతువు కనిపించుట ఉపరాగము సూర్యచంద్రులలో ఛిద్రములు గోచరించుట, ఉపరాగము గ్రహనక్షత్ర వికారముగల్గిన భయమగును. స్త్రీలు కలహప్రాయులగుట, పిల్లలు పిల్లలను గొట్టుకొనుటట, ఉచితములయిన క్రియలు సాగకుండ విచ్ఛిత్తిజెందుట, హోమాగ్ని ప్రజ్వలింపకుండుట, చీమలు, గ్రద్దలు, నుత్తరదిశగా నేగుట, పూర్ణకుంభములు కారి

పోవుట, హావిస్సు తటిగిపోవుట, మంగళవచనములు వినిపింప కుండుట దేవతల నట్లు బ్రాహ్మణుల నారాధింపకుండుట, వాద్యములు మందధ్వనులు గలవియు, వికృతస్వరములు కలవియునగుట నరులుగురువులను మిత్రులను ద్వేషించి శత్రువులను బూజించుట బ్రాహ్మణులను, సుహృదులను, మాన్యులను పరాభవించుట, శాంతి మంగళ హోమాదులవలన బ్రయోజనములేదని నాస్తిక ప్రబోధము గావించుట మొదలగు వాని వలన దేశపాలకుడు నశించును, రాజనాశనమునకు ముఖ్యమైన లక్షణములో మొదటిది బ్రాహ్మణద్వేషము, బ్రాహ్మణ ద్రవ్యముల హరించుట, బ్రాహ్మణహింస, మేలును జ్ఞాపకముంచుకొనకుండుట, యాచింపబడినపుడు కోపము పొందుట, బ్రాహ్మణనిందచేసి విని సంతోషపడుట, బ్రాహ్మణస్తుతిని సహింపకుండుట, ఎన్నడును విని కని యెఱుంగని క్రొత్త క్రొత్తపన్నులను ప్రజలమీద రుద్దుట మొదలగునవి మహోపద్రవములు ఇట్టివి తటస్థించినపుడు శచీ సమేతుండగు నింద్రుని బూజింపవలయును. దేవతలకు బలులు వేయవలెను. విప్రులకు భోజనములు పెట్టవలెను. సాధువులను విప్రులను నారాధింపవలెను. వారికి దానము లీయవలెను. గోభూహిరణ్యాది దానములు చేయవలెను. హోమము లాచరింపనగును. దేవతల బూజింపవలెను. అందువలన నీ పాపము నశించును.

—♦ గ్రహయజ్ఞము ♦— (239 అధ్యాయము)

లక్షహోమము

మత్స్య మిట్లనియె. లక్షహోమముతో గ్రహయజ్ఞము చేయు విధానము తెల్పెదనని యిట్లనియె. నదీసంగమమున

దేవతా సన్నిధిని సమప్రదేశమునందు జ్యోతిషికులతో, గురులతో ఋత్విక్కులతో భూపరీక్ష చేయవలెను. ఒకమూర లోతున కుండము త్రవ్వవలయును. లక్షహోమమునకు ద్విగుణము కోటిహోమమునకుఁ జతుర్గుణము నుండవలెను. ఎనిమిది మంది వేదపారగులు ఋత్విక్కులుగా వలయును. కందమూల ఫలములు, దధిక్షీరము లాహారముగాగలవారై యుండవలెను, వేదికయందు రత్నములుంచవలయును. అశ్వాల నగ్నిని ప్రతిష్ఠింపవలయును. గాయత్రితోఁ బదివేలు 'మానస్తోకేన' అనుమంత్రముచేఁ దానికారురెట్లు నవగ్రహాదిమంత్రముల చేఁ నాలుగురెట్లు కూష్మాండహోమము లయిదురెట్లు కుసుమాదులచే పదునారురెట్లు, బాదరములచే (రేగుపండ్లు) పదివేలు, హోమము చేయవలెను. పదునాల్గువేలు శ్రీమంత్రముచే ఇంద్ర దైవత్యములచేత మిగిలిన యైదువేలు హోమము చేయనగును. ఇట్లు లక్షహోమము ముగించి పుణ్యస్నానము చేయవలెను. పదునారు బిందెలతో బంగారము మొదలయిన మంగళద్రవ్యములతోఁ గూడిన యుదకముచే యజమాని నభిషేకింపవలయును. అది శాంతికలిగించును. దక్షిణ యీయవలెను. దీనివలన గ్రహశాంతి తప్పక కలుగును. యథావైభవముగా దక్షిణ యేర్పడియున్నది లక్షహోమ మొకమాసము పట్టును.

## —♦ కోటిహోమము ♦—

గంగ, యమున, సరస్వతి, నర్మద, దేవిక అను నదుల తీరములందు కోటిహోమము చేయవలెను. అందుకూడ ఋత్విక్కులు పదునాఱుగురు, ఋత్విగాచార్యులతో సంవత్సర

దీక్ష చేయవలెను. చైత్రము, కార్తికము అను మాసములలో నారంభము చేయనగును యజమానులు పాలు త్రావి ఫలముల దినియుండవలెను. యవాదిధాన్యము, మాషములు, తిలలు, ఆవాలు, పాలాశ (మోదుగ) సమిధలు గావలయును. వసుధారయు నుండవలెను. మొదటినెలలో ఋత్విక్కులకు క్షీరభోజనము పెట్టవలెను. రెండవనెల కృసరము మూడవనెల సంయావము, నాల్గవనెల మోదకములు, అయిదవనెల పెరుగన్నము, ఆఱవనెల పేలపిండి, ఏడవనెల అప్పములు (అపూపములు) ఎనిమిదవనెల నేతిఅరిసెలు, తొమ్మిదవ నెలలో షష్ట్యోదనము పదియవనెలలో యవషష్టిక పదకొండవ నెలలో మాషములతోగూడిన భోజనము, పండ్రెండవ నెలలో షడ్రసోపేతభక్ష్యభోజ్యాదులు పెట్టవలెను. ప్రతిమాసమున దక్షిణలీయవలెను. శుచివస్త్రములందాల్చి మధ్యాహ్నముదాక హోమములు చేయవలెను. ఇంద్రాదిదేవతాప్రీతికై యగ్నిష్టోమము చేయింపవలెను. అవ్వల పూర్ణాహుతి దేవపితృప్రీతి చేయవలెను. తాను భార్యయు బంగారముతో వెండితో తులయందు దూగి దానముచేయవలెను. రాజసూయఫలము కలుగును. దేవమానుషోపద్రవముల కిది శాంతి.

## —• 241 242 అ. దేహస్పందనఫలము (అదరుట) •—

చైత్రయాత్రావిధానమునందు ప్రసంగవశమున దేహస్పందనఫలము చెప్పబడినది. కుడివైపు నదరిన నుత్తమఫలము. మూర్ధమున భూలాభము, లలాటమున స్థానవృద్ధి, కనుబొమలు ముక్కున, మిత్రలాభము, కంటియందుం భృత్యలాభము,

మధ్యమున (నడుమున) అర్థసిద్ధి, పిరుదులకు [illegible], కంటికొన స్త్రీలాభము, చెవియందు ప్రియవాక్య శ్రవణము, ముక్కునందు ప్రీతి, సౌఖ్యము, అధరోష్ఠమున సంతాన లాభము. కంఠమున భోగము, మూపురములందు భోగవృద్ధి, బాహువులయందు మిత్రప్రాప్తి, హస్తమున ధనాగమము, పృష్ఠమున పరాజయము, వక్షఃస్థలమున సద్భోజనము, కుక్షియందు ప్రీతి, స్తనమునందు స్త్రీలాభము, నాభిదేశమున స్థానభ్రంశము తరువాత ధనలాభము, మోకాలిసంధిలో శత్రుసంధి, లోపిక్కలందు రాజ్యభాగమున నాశనము, పాదస్ఫురణమున నుత్తమస్థానము, పాదతలమున లాభము, ప్రయాణము. పుట్టుమచ్చ, పిటకము (పొక్కు) కనిపించుచున్ననిదేఫలము. స్త్రీల కెడమప్రక్క నీఫలము గల్గును.

ఇటమీద దుస్స్వప్నములు తెలుపబడినవి. దుస్స్వప్నములను ఒరులకుఁదెలుపక మరల నిద్రపోవలెను. కల్కస్నానము తిలహోమము, బ్రాహ్మణపూజ, వాసుదేవస్తుతి, గజేంద్రమోక్షము వినుట యనునవి దుస్స్వప్నదోషమును హరించును. మొదటిజామునవచ్చిన కల సంవత్సరమునకు ఫలమిచ్చును. రెండవజామున కల యాఱుమాసములకు, మూడవజాము మూడుమాసములకు, నాల్గవజాము కల మాసమాత్రముననే ఫలించును. అరుణోదయమునవచ్చినకల పదిరోజులలో సిద్ధించును. మంచిస్వప్నమువచ్చిన తర్వాతిస్వప్నము మంచిది కాదు. ఈమీఁద శకునములు వర్ణింపబడినవి.

## — వాస్తు కల్పము — (252–257 అ)

ప్రాసాదములు, భవనములు మొదలయినవాని నిర్మాణముం గూర్చి ఋషులడుగఁగా సూతుండిట్లనియె. భృగువు, అత్రి, వసిష్ఠుఁడు, విశ్వకర్మ, మయుడు, నారదుఁడు, నగ్నజిత్తు, విశాలాక్షుఁడు, పురందరుఁడు. బ్రహ్మ, కుమారస్వామి, నందీశ్వరుఁడు, శౌనకుఁడు, గర్గుఁడు, వాసుదేవుఁడు, అనిరుద్ధుఁడు, శుక్రుఁడు, బృహస్పతి, యను వారు వాస్తుశాస్త్రోపదేశకులు. మనువునకు మత్స్యము సంక్షేపముగానిట్లుపదేశించెను. అంధకవధసమయములో రుద్రుని లలాటమందలి చెమటచుక్క భూమిపై రాలెను. అందుండి యతిభయంకరమైన భూతము జనించెను. అది భూమ్యాకాశముల మ్రింగునట్లయి, యంధకులరక్తము ద్రావెను. దానికంతమాత్రమున తృప్తికలుగదయ్యెను. అది శివునిగూర్చి తపస్సు నారంభించెను. భైరవుఁడందుకు హర్షించి, ముల్లోకములను మ్రింగునట్టి వరమిచ్చెను. అది ముల్లోకములందు విజృంభింపగా బ్రహ్మాదిదేవతలు, దానవాసురరక్షస్సులు నంతట నాక్రమించి నిలువబడిరి. ఆభూతమునకు వారు "వాస్తు మధ్యమున వేసిన బలి నీకాహారమగును. వాస్తుపూజ చేయనివారు నీ కాహార మగుదురు. అజ్ఞానమువలన యజ్ఞముచేసినవాడు నీ కాహారము" అనిరి. అతడు శాంతించెను. అదిమొదలు వాస్తుయజ్ఞము చేయు నాచార మేర్పడెను. అది శాంతికారణము.

## —♦ గృహారంభసమయము ♦—

చైత్రమున గృహారంభముచేసిన వ్యాధియు, వైశాఖమున ధేనురత్నలాభము, జ్యేష్ఠమున మృత్యువు, ఆషాఢమున భృత్యరత్నలాభము, భాద్రపదమున హాని, ఆశ్వయుజమున భార్యాహాని, కార్తికమున ధనధాన్యసమృద్ధి, మార్గశిరమున గృహనాశము, పుష్యమున చోరభయము మాఘమున బహులాభము గలుగునుగాని యగ్నిభయముమాత్రము కలుగును. ఫాల్గునమున బంగారము, పుత్రలాభము కలుగును. అశ్విని, రోహిణి, మూల, ఉత్తరాత్రయము (ఇందునక్షత్రము) స్వాతి, హస్త, అనూరాధ, అను నక్షత్రములు మంచివి! భాను, భౌమవారములు పనికిరావు. వ్యాఘాతశూలలు వ్యతీపాత, అతిగండము, వర్జ్యములు, విష్కంభ, గండ, పరిఘ, వజ్ర యోగములు పనికివచ్చును. శ్వేత, మైత్ర, మాహేంద్ర, గంధర్వ, అభిజిత్ రోహిణ వైరాజసావిత్రము లను ముహూర్తములు యోగ్యములు సూర్యచంద్ర బలముగల్గిన శుభలగ్నమును జూడవలయును. ఇట్టిసమయములందు స్తంభప్రతిష్ఠ చేయవలయును. వాపీ కూపాదులకు నిదేసమయము.

## —♦ భూ ప రీ క్ష ♦—

విప్రులకు తెల్లనిది, రాజులకు ఎర్రనిది, వైశ్యులకు పసుపుపచ్చనిది, శూద్రులకు నల్లనిదియు నగు నేలమంచిది. తీపి, కారము, చేదు కషాయము అను రుచులుగల మన్ను నాల్గు వర్ణములకు వరుసగా ప్రశస్తము. అరత్నిమాత్రము వయినగోతిలో, చక్కగా పూతపెట్టి మంటి మూకుడులో

నేయిపోసి నాల్గు వత్తులువేసి దీపము పెట్టవలెను. అది సర్వ వస్తువులను, తూర్పు మొదలయిన దిశలంకుఁ బ్రకాశింప చేయుటంజట్టి బ్రాహ్మణాది వర్ణములు నాల్గింటికి యోగ్య మయిన భూమిగా నిర్ణయింపవలెను. నాగలితో దున్ని బీజము లను జల్లగా మూడు, అయిదు, ఏడు రోజులలో నవి మొలచు నేని మంచినేలగా నిర్ణయింపవలెను.

ఏకాశీతి పదవాస్తు నిర్ణయము.

మూలము ౨౫౩ అధ్యా. ౧౯ శ్లోకము మొదలు ౫౧ శ్లోకముదరకుఁ దెల్పఁబడిన విషయము 1 వ చక్రములోఁ జూపితిని.

ఇల్లు కట్టే భూమిని చక్రముపోవలె 81 భాగములు వేసి, గృహారంభ క్షేత్రమున మధ్యనున్న నవపదములలో బ్రహ్మస్థాన మును, బ్రాహ్మస్థానమందున్న 32 పదముల ప్రదేశము విడిచి, మిగిలినస్థానములందు గృహనిర్మాణము చేయవలెను. మర్మ సంధులయందు గోడ పాదములు పెట్టరాదు. మరియు శల్యోద్ధ రణముచేసినపుడు ఏకాశీతిపద వాస్తుదేవతలనర్చించిన శుభము. నగర గ్రామ దేశనిర్మాణమునందుఁగూడ యిది చూడవలెను.

ఒక్క విశేషము

గృహారంభ సమయమందు గృహయజమాని తనశరీర ములో నే యవయవమందు తాకునో, లేక దురదకల్గునో, ఆ యవయవమునుఁబట్టి యీ చక్రమునందలి వాస్తుపురుషుని యా యవయవము గలచోట శల్యములున్నట్లు గ్రహించి వెంటనే వానిని దీసివేయింప వలయును.

## ——♦ చతుశ్శాలాది స్వరూపము ♦——

చతుశ్శాలము — నాల్గు ద్వారములు, నాలుగు ముంగిలి వాకిళ్లు కలది. దీనికి సర్వతోభద్రము, సర్వతోముఖమునవియు నామాంతరము లున్నవి. దేవాలయములు, రాజగృహములు నిట్లు కట్టవలెను.

నంద్యావర్తము:— పడమటివైపుమాత్రము ద్వారముండును.

స్వస్తికము; — తూర్పు గుమ్మముండదు. రుచక ముత్తర ద్వారము లేనిదైయుండును

ఉత్తరవైపు శాలలేని త్రిశాలమునకు ధనృకమని పేరు. అది క్షేమవృద్ధులను, బహు పుత్రఫలముల నొసంగును, తూర్పువైపుశాల లేని దానికిసుక్షేత్రమని పేరు. ఇది ధన్యము, యశస్యము, ఆయుష్యము, శోకమోహావినాశకమై యలరును. దక్షిణవైపు శాలనేనిది విశాలమని పేరు కులనాశనముచేయును, సర్వవ్యాధిభయములను గూర్చును. పడమటివైపు శాలలేనిది పక్షఘ్నము. బంధుమిత్ర సుతాదులను సంహరించును. సర్వభయములను గలిగించును. పశ్చిమోత్తర శాలికము అనగా వాయవ్యమూలను శాలగలది యమసూర్యమని పిలువంబడును. అది రాజభయము, అగ్నిభయము కలిగించును. కులనాశనముచేయును. ఉత్తరతూర్పుగా ననగా నీశాన్యమూల శాలగలది యకాలమృత్యువును గలిగించును. దానికి దండమని పేరు. పూర్వదక్షిణములుగా ననగా నాగ్నేయముగా శాలగలది ధనమని పేరుగలగృహము, శస్త్రభయమును, అవమానము నిచ్చును. పంటశాల, తూర్పునగాస, పడమరగాని

యున్నచో మృత్యుసూచనియగును. వైధవ్యమును అనేకవిధం భయములను నొసంగును. ఉత్తరమునగాని, దక్షిణమునగాని వంట్రపాయ్యి యున్నచో భయము నిచ్చును. ఆగ్నేయమూల ప్రశస్తము. దక్షిణమున పడకగదులుండవలెను. ఈపైన రాజాదుల కైదురకములయిండ్లు వాని వైశాల్యము వర్ణితము. అది 2 వ చక్రమునఁ జూడవలయును. పంచుటెటుకలగోడ యింటివెడల్పులో 16 వవం తుండవలెను. క్రలతోగాని, మట్టితోగాని గోడపెట్టవచ్చును. అన్నివాస్తులందును గర్భము కొలతనుబట్టియే లెక్కించవలెను. (అనగా ఉల్లోపల లెక్కపెట్టవలెను.) గృహము యొక్క వ్యాసములో(పొడుగు) ఏబదియవ వంతునకుఁ బదునెనిమిది అంగుళములు కలిపిన నెంతయుండునో అంత గుమ్మము వెడల్పుండవలెను. దానికి రెట్టింపుయెత్తు ఉండవలెను. ద్వారబంధముఎత్తు ఎన్నిచేతులున్న నన్ని అంగుళముల దళసరికలదైగుమ్మముకమ్మియుండవలెను.

## —♦ స్తంభమాన నిర్ణయము ♦—

ఇంటియెత్తులో నేడవవంతు స్తంభముపొడ వుండవలెను. ఎనుబదియవవంతు స్తంభములా వుండవలెను. నాల్గు పలకల స్తంభమునకు రుచకమనియు, నెనిమిది పలకలు గలదానికి వజ్రమనియు, పదునారు పలకలు గలదానికి ద్వివజ్రమనియు, ముప్పది రెండు పలకలు గలదానికి ప్రలీనకమనియు, పేరులుగలవు. మధ్యప్రదేశమం దెత్తవలసిన గుండ్రని స్తంభమునకు వృత్తమనిపేరు. ఈ యైదు మహాస్తంభములును సర్వవిధ వాస్తువులందును ప్రశస్తములు, వీనిమీదఁ

బద్మములు, వల్లులు, లతలు, కుంభములు (గుండ్రని కడవల రూపముగా) ఆకులు, అర్ధములు చెక్కవలెను. స్తంభము యొక్క తొమ్మిదవ భాగమున నెడముపెట్టి పద్మములు, కుంభములు చెక్కవలెను. రెండు స్తంభముల మధ్య ప్రదేశము స్తంభముయొక్క నిడివికి సరిపోయియున్నచో తులయనియు, తక్కువయున్నచో ఉపతులయనియు, చెప్పబడును. మూడవవంతు నాల్గనవంతుతక్కువయున్నచో ఉపతుల యన్నమాట.

## ద్వారములు

తూర్పుద్వారములుగ, ఇంద్రము, జయంతము ననునవి ప్రశస్తములు. యామ్యము, వితథము అనునవి దక్షిణద్వారములు ప్రశస్తములు. పుష్పదంతము, వారుణము ననునవి పడమటి ద్వారములు త్తమములు. భల్లాటము సౌమ్యము ననుత్తరద్వారములు ప్రశస్తములు, ద్వారవేధలు పనికిరావు. ద్వారమున కెదురుగా వీథియున్నచో సర్వకుల క్షయ మొనర్చును.(వీథిశూల యుండగూడదు) సింహద్వారమున కెదురుగా చెట్టున్నచో శత్రుద్వేషము హెచ్చుగా నుండును. బురద యున్నచోశోకముగల్గును.నూయియుండినఅపస్మారము(మూర్ఛ) గల్గును. నీటిగుంటయున్నచో వ్యథకలుగును. మేకున్నచో నగ్ని భయముగల్గును. దేవతయున్నచో (గుడియున్నచో) నాశనము గల్గును. స్తంభమున్నచో స్త్రీనిమిత్తముగా నాశము గల్గును. ఒకయింటిశూలమఱియొకయింటికి దగిలినచోగృహయజమానికి నష్టము గల్గును. పాకీదొడ్డిగాని, అవసర్కము (పెంటకుప్ప) యొక్కగాని శూలవలన గృహిణి జారిణి యగును, చండాలుని

యిల్లు ఎదురుగానున్నచో శత్రువులవలన భయముకలుగును.
ఇంటిఎత్తుకు రెట్టింపు స్థలమువదలిన యెడల యీశూలదోషము
హరించును. ద్వారమును స్వయముగా పెల్లగించినచో పిచ్చి
యెత్తును. ద్వారమును మూసియుంచినచో కులనాశనమగును.
ద్వారబంధముకొలతకు మించియున్నచో రాజభయము, తగ్గి
యున్నచోఁ దస్కరభయము తప్పదు. ద్వారముమీఁద
ద్వారమున్నచో నది యంతకముఖ మనఁబడును. ఇంటిమధ్య
ద్వారము సింహద్వారముకంటె పెద్దదయియున్నచో వజ్ర
మనబడును. ఇవి నష్టము కలిగించును. కడవల యాకారముల
చేతను శ్రీకర్ణిలతలచేతను (చెక్కడపుపనులచే) సింహద్వారము
శోభింపఁజేయవలెను. దానిని అక్షతోదకముల చేతను బలుల
చేతను నిత్యమును బూజింపవలెను.

## —◆ గృహపరిసర వృక్షములు ◆—

ఇంటికిఁ దూర్పున మఱ్ఱిచెట్టు సర్వాభీష్టముల నిచ్చును.
దక్షిణమున బ్రహ్మ మేడిచెట్టు,(ఉదుంబర) పడమట పిప్పలము
(రావి) ఉత్తరమున ప్లక్షమును (జువ్వి) శుభముల నిచ్చును.
ముళ్లచెట్టు, పాలచెట్టు. ◆ ఆసనము, (వేగిస) * ఫలవృక్షము
(గుమ్ముడు) శేసు లేదా జిల్లేడు ఇవి భార్యకును సంతతికిని
హాని కలిగించును వాటిని నరికివేయుట కిష్టము లేనిచో
వానికిని యింటికిని నడుమ మఱియొకరకము శుభకరములయిన
చెట్లను నాటించవలెను. పున్నాగము, అశోకము, (వంజులము=

---

◆ ఆసనము : వేగిసచెట్టు, హరిద్రువు- పచ్చచందనము * జంబీరము అనిగూడ యున్నది పాటలము = కలిగొట్టు 2 పొన్నచెట్టు పున్నాగ= సుల్తాన్ సంపెంగ 2 తిలకపుచెట్టు 3 సురపొన్న.

వేము) వకులము, (బొగడ) జమ్మి, తిలకము, చంపకము (సంపెంగ), దానిమ్మ, పిప్పలి, (తీగె) ద్రాక్ష మొదలయినవి పూలపందిళ్ళు) జంబీరము, [నిమ్మ,] పోక, పనస, మొగలి, జాజి, తామర, శతపత్రి (నూరు రేకులుగల తామరపువ్వు) మల్లి, కొబ్బరి, అరటి, పాటలము మొదలయినవి పెరటిలోనున్నచో లక్ష్మి సంపత్తి గలిగించును.

256 అ. ఇల్లు ఉత్తరవాలుగా నుండవలెను. అనగా నా స్థలములో నీటివాలు ఉత్తరముగానుండవలెనన్నమాట శిఖరము (నడికప్పు) సమముగా నుండవలెను (వాలుగా నుండరాదన్న మాట), దేవాలయములు, ధూర్తులయిండ్లు [జూదగాండ్రు మొదలయినవారియిండ్లు, మంత్రులిండ్లు] చుట్టుచుట్టునుగలచోట్ల నిల్లు కట్టకూడదు. ఒకవేళ కట్టినను నా యింట్లకుముందు నాల్గుహస్తము లెడ ముండవలెను. వెనుకను కూడ యింతే యుండవలెను. ఒక యింటినానుకొని కుడివైపుగా నిళ్ళుకట్టుకొని రావలెనుగాని యెడమవైపుగా నిళ్ళు కట్టరాదు. అనగా సవ్యావర్తము మంచిది అపసవ్యావర్తము పనికిరాదు. దక్షిణమునందారంభించిన శీర్షక మనంబడును. ఇతరదిక్కులందారంభించిన సంపూర్ణ మనబడును. అది సర్వకామఫలదము. శుభముహూర్తమునందు సర్వబీజములు రత్నములు మొదలయిన మంగళద్రవ్యములను శుభ్రవస్త్రములను సంపాదించి, పనివారితో వేదవిదులతో, సర్వౌషధులతోఁగూడ స్తంభప్రతిష్ఠ చేయవలెను. బ్రాహ్మణులకు పాయసాన్నముచే విందొనర్పవలెను. సూతము పుట్టినపుడు, ప్రతిష్ఠయందు గుమ్మమెత్తినపుడు

గృహప్రవేశసమయమందు వాస్తూపశమనమునందు (ఇల్లు ముగించునపుడు) నిట్లు చేయవలెను. పై సమయములందై దింటి యందుచేయు నీ క్రియకు వాస్తుయజ్ఞమని పేరు. ఈశాన్య మూలసూత్రము పట్టవలెను. ఆగ్నేయమున స్తంభమెత్త వలెను. ప్రదక్షిణముగా వాస్తుచక్రమును కుడిచేతిచూపుడు వ్రేలు, నడిమివ్రేలు, బొటనవ్రేలు కలిపి వ్రాయవలెను. పవడములు, రత్నములు, బంగారము ననువానితో వాస్తుపదము వ్రాయవలెను. పండ్లరసముకూడ యుపయోగింపనగును. బూడిద, బొగ్గులు, కఱ్ఱ, గోరుగల్లు, చర్మము, కొమ్ములు, ఎముకలు కపాలము ననువానిచే వాస్తుచక్రముగాని యింటి యాకారముగాని వ్రాయరాదు. స్తంభప్రతిష్ఠాదులు చేయు నపుడు పక్షి సూర్యుని కెదురుగాఁ దిరిగి కటువుగా కూసిన సమయములో యజమాని తన శరీరమందే భాగమును దాకునో వాస్తుపురుషుని యా యవయవభాగమునందు శల్యములున్నట్లు తెలిసికొనవలెను. అంకనములు ఏర్పరచిన తర్వాత నాస్థలములో నేనుగు, గుఱ్ఱము, కుక్క అను జంతువుల యడుగుజాడలు పడినచోట శల్యము లున్నట్లు గ్రహింపవలెను సూత్రముపట్టినపుడా త్రాడును కుక్కలు, నక్కలు, దాటినను వాని యఱపు వినిపించినను శల్యమున్నదని యెఱుంగవలెను. ఈశాన్యమూల కాకి యఱచెనేని యచట ధనము పాతున్నట్లు తెలియవలెను. గృహయజమాని నిలబడియున్న మూలలో నట్లు జరిగినను నచట ధనమున్నట్లే గ్రహింపవలెను. సూత్రము తెగినచో మృతియగును. కీల అధోముఖముయినచో వ్యాధిగల్గును. బొగ్గులు కనిపించినఁ బిచ్చిపట్టును

కపాలములు గనిపించిన మనస్తిమితము తప్పును. శల్యాదులు కనిపించిన నాయింటి యాడుది జారిణియగును. పనివాడు తడబడెనేని యజమానికి నింటికిని నష్టముచెప్పవలెను. స్తంభము జారిపడెనేని శిరోవేదన గల్గును. స్తంభమున కడుగునఁబెట్టిన కుంభము చెడిపోయినచో సర్వకులమునకు నాశముగల్గును. స్తంభముక్రింది కుంభముచోటునుంచి కదలిన మృత్యువును, పగిలినచో బంధమును చెప్పవలెను. హస్తసంఖ్య తప్పినచో యజమానికిముప్పుగల్గును. ఓషధులు, బీజములు లేకపోయినచో భూతభయము గల్గునని చెప్పవలెను. ఇట్టి విఘ్నములుగలిగినపుడా స్తంభములను దీసివేసి వేఱొక స్తంభమును ప్రతిష్ఠింపవలెను. స్తంభప్రతిష్ఠ ప్రదక్షిణముగాఁ జేయవలెను. పండ్లతో నిండిన చెట్టుకొమ్మను స్తంభములమీద నుంచవలెను. అది స్తంభోపద్రవములను శాంతింపఁజేయుటకు రక్షగా నుండును. తూర్పునఁ బ్రారంభించి పడమరవైపుగా స్తంభములనుగాని, యిల్లుకు పడకటిల్లుగాని ముగింపవలయును, అది సంపద్వృద్ధి కలుగఁజేయును. దిజ్మోహ్యముచేయరాదు. ఇంటిని పెంచవలసి వచ్చినచో నలుమూలలందును బెంచవలయును, తూర్పున మాత్రమే పెంచినచో వైరము తెచ్చును. దక్షిణమునందుఁ బెంచినచో మృత్యువు గల్గును. పడమటఁ బెంచినచో నర్థనాశనము గల్గును. ఉత్తరమునఁ బెంచిన మిక్కిలి సంతాపము కల్గును. అగ్నేయమున నగ్నిభయము, నైఋతిమూల శిశునష్టము, వాయవ్యమున వాతరోగభయము, ఈశాన్యమునఁ బెంచిన సస్యహానియు కలుగును. ఈశాన్యమూల దేవుఁడు గూడు, శాంతిగృహమును, ఆగ్నేయమున వంటయిల్లును

దానియుత్తరపార్శ్వమున నుయ్యి, ఇంటి చెత్తచెదారము, పాకీదొడ్డి నైఋతిమూలను నుంచవలెను. వధ్యస్థానము (మాంసాహారులు మేకలు మొదలయినవానిని జంపుస్థానము) ఇంటియావరణకు వెలుపల నుంచవలెను. స్నానముల గది, ధనధాన్యాదులను వాయవ్యమునం దుంచవలెను. కర్మశాల దాని వెలుపలగా నుండవలెను.

—♦ గృహనిర్మాణమునకుఁ గావలసిన కలప తెచ్చుట ♦—

నూతన గృహనిర్మాణమునకు కలప తెచ్చుటకు ధనిష్ఠా పంచకము వదలివేయవలెను. వనమున కేగి వృక్షమునకు బలి పూజ చేయవలెను, పూర్వోత్తరము గాఁ బడిన కఱ్ఱమంచిది. దక్షిణ దిక్కుగా బడినది మంచిదిగాదు. పాలువచ్చే చెట్లకలప యింటికిఁ బనికిరాదు, పక్షు లెక్కువగా నివసించెడిచెట్లు, గాలి, అగ్నివలనఁ బీడింపఁబడినది, ఏనుగు విఱచినది, పిడుగుదెబ్బ తిన్నది, సగమెండినది. విరిగి యెండిపోయినది. గోపురము లందు, దేవాలయములందు మొలచినది, నదీ సంగమస్థానమునఁ బుట్టినది, స్మశానములు నూతులలో మొలచి లందు నున్నది, చెఱువులు మొదలయిన వానియందు బయలుదేరిన వియునగు కఱ్ఱలను లాభము కోరువాఁడు వాడకూడదు. ముళ్లచెట్లు, నీప, వేప, విభీతకము, శ్లేష్మాతకము, (నక్కెర) మామిడి, యనునవి యింటికలపకు పనికిరావు. అసన, అశోక, విప్ప (మధుక) సర్జశాలము (ఏపి) యివి శుభదములు. చందనము, పనస, సురదారు (దేవదారు) హరిద్రుమము (పచ్చ చందనము)నను నవి మంచివి. ఒకటి, రెండు, మూడు రకముల దాక కఱ్ఱలను వాడవచ్చును, అంతకంటె మించి యెక్కువ

రకములు వాడినచో ననేకవిధములైన భయములుకల్గును. శింశుపము (ఇరుగుడుచేవ) శ్రీపర్ణి, తిందుకి శేషు (తుమికి) అను నవి యితరజాతులతో గలుపక యొక్కటిగా వాడినచో శుభ కారకములు, స్యందనము, (నెమ్మికర్ర) పనస, సరల, (దేవ దారు) అర్జున, (మద్ది) పద్మకములుగూడ యితర జాతులతో గలుపక వాడినచో శుభప్రదములు. చెట్టు కోసినపుడు గర్భము మిగుల పసుపుపచ్చగానున్నచో దాని తొఱ్ఱలో నుడుము నున్న దని చెప్పవచ్చును. మంజిష్ఠపు (పసుపు) రంగున్నచో కప్ప యున్నట్లు తెలియవలెను. నీలవర్ణమువలన సర్పమున్నట్లు చెప్ప వలెను. అరుణవర్ణమైనచో తొండయున్నట్లు గ్రహింపవలెను. ముత్యపు రంగులోనున్నచో జిలుకయున్నట్లు, కపిల(తేనెరంగు) వర్ణమైనచో నెలుకలున్నవని తెలియవలెను. ఖడ్గమురంగులో నున్నచో నీరున్నట్లు తెలియవలెను. ఇట్టి రంగులు గర్భమునకల కర్రలను గృహ నిర్మాణమున నుపయోగింపరాదు.

## —♦ ఆయవినిర్ణయము ♦—

ఇంటి విస్తారముచేత దైర్ఘ్యమునుగుణించి (వెడల్పుచే పొడుగును గుణించియున్నమాట.) యెనిమిదిచే భాగింపగా మిగిలిన శేషము 'ఆయము' అనంబడును. దానినిబట్టి 1 ధ్వజము, 2 ధూమము, 3 సింహము, 4 శ్వానము, 5 వృషభము, 6 ఖరము, 7 హస్తి, 8 ధ్వాంక్షము (కాకము) అనునవి ఎని మిది విధములగు నాయము లేర్పడినవి. తూర్పు మొదలుగ నీ యాయములను లెక్కింపవలయును. ఇందు ప్రతి యాయము నకు నైదవస్థానము శత్రుస్థానమని చెప్పబడెను. విషమా

యము (బేసి సంఖ్యగలది) శుభము, సమాయము దుఃఖకరము. స్వస్థానముపొందినవి బలిష్ఠములు. అన్యస్థానముపొందినవి యశుభములు. వాపీకూపసరస్సులకు వృషభసింహ గజాయములు ప్రశస్తములు. సింహాయము నాసనస్థానమందును, గజాయము శయనగృహమునందును, వృషభాయము వంటయింటను, ధ్వజాయము ఛత్రాది స్థానములందును వినియోగింపవలెను.

అగ్నిశాలలకు, నానావిధవస్తువులచే జీవించువారి యిండ్లకు ధూమాయము శ్రేష్ఠము. మ్లేచ్ఛాదిజాతులకు శునకాయ ముత్తమము. వైశ్యగృహములకు ఖరాయము తక్కినవారి యిండ్లకు వృషభాయము, ప్రాసాదములు, పురమునందలి ప్రధానగృహములకు వృషసింహాయములు మంచివి. గజధ్వజాయములు ఏనుగులశాలకును, నశ్వశాలకు ఖరధ్వజ వృషభాయములు తగినవి; బంగారము, వెండి మొదలగు ధాతువులకు ధ్వజాయము శ్రేష్ఠము. బ్రాహ్మణగృహములకు ధ్వజాయము తూర్పుముఖము నుత్తమము, రాజగృహములకు సింహాయము. ఉత్తరాభిముఖము, వైశ్యగృహములకు వృషభాయము తూర్పుముఖము, శూద్రగృహములకు గజాయము దక్షిణముఖము శ్రేష్ఠములు. సింహాయముగల యింట ప్రతాపము స్వల్పసంతానము గల్గును. ధ్వజవృషభాయములు సర్వసిద్ధుల నొసంగును. గృహనిర్మాణమునకు 'నవవర్గ' గణితము చేసికూడ ఫలనిర్ణయము చేయవలయుననియుఁగలదు. గృహముయొక్క పొడుగు వెడల్పులను గుణింపగా వచ్చిన మొత్తమునకు పదమనిపేరు. దానికే క్షేత్రఫలమని, ధ్రు

మనియుఁ బేర్లుగలవు. దీనిని 3 చే గుణించి 10 చే భాగింపగా మిగిలినది 'ధనము' అనబడును, పదమును మూఁటిచే గుణించి యెనిమిదింట భాగింపగా వచ్చినది. 'ఋణము' అనఁబడును. ఆపదమును మరల తొమ్మిదిచే గుణించి యెనిమిదింట భాగింపగా 'ఆయము' అగును. (వాస్తుపూజావిధానము మొదలగు నకంములు సవిస్తరముగా మూలమునుండి గ్రహింపవలసి యున్నవి.)

258 మొదలు 270 అధ్యాయమువరకు దేవాలయ ప్రాసాదములలోని భేదములు, వాని నిర్మాణవిధి, దేవతా విగ్రహముల కుపయోగింపవలసిన ధాతువులు, వాని కొలతలు, దేవతాపీఠాధినిర్ణయము. దేవతామూర్తులు, తత్ప్రతిష్ఠావిధానము మొదలగు విషయములు సవిస్తరముగా వర్ణింపఁబడినవి (ఆగమప్రతిష్ఠాకల్పము అను పేర నది ప్రత్యేక గ్రంథముగా రచించిన భాగుండునని యిందు విడిచితిని,)

## —: భవిష్య కలియుగ రాజవంశావళి (271 అ) :—

ఋషులు సూతుంగని యిట్లనిరి. నీవు పూరువంశమును భవిష్యద్రాజులతోఁగూడ తెల్పితివి. (పూరువంశము చంద్రవంశము). ఇఁక సూర్యవంశమున రాఁబోవు రాజులను దెలుపుము. అదేరీతిగా యాదవవంశమున కలిలో రాఁగల రాజులనుగూడ యెఱింగింపుము. ఆయావంశములచివర నేయే జ్ఞాతులు రాజ్యమును బొందుదురో వారినిగూడ యథాక్రమముగా సంక్షేపముగా నెఱుఁగజేయుము. అంతట సూతుండు మునీంద్రుల కిట్లనియె. (1) బృహద్బలుఁడు, వానిదాయాదుఁడు

(కుమారుఁడు) (2) ఉరుక్షయుఁడు. వానికుమారుఁడు (3) వత్స ద్రోహుఁడు. (4) ప్రతివ్యోముఁడు (5) దివాకరుఁడు. వాని ప్రధాననగర మయోధ్యయే. వాని కుమారుఁడు. (6) సహదేవుఁడు. (7) ధృవాశ్వుఁడు (బృహదశ్వుఁడు). (8) ప్రతీపాశ్వుఁడు. (భానురథుఁడో యను ప్రతీపాశ్వు కి ముందున్నట్టు పురాణపాఠాంతరము) (9) సుప్రతీపుఁడు (10) మరుదేవుఁడు. (11) సునక్షత్రుఁడు. (12) కిన్నరాశ్వుఁడు. (కిన్నరుఁడని పాఠాంతరము) (13) అంతరిక్షుఁడు (అనాధగక్షు) (14) సుషేణుడు (సుప్రాణుఁడు అని పాఠము) (15) సుమిత్రుఁడు (అమిత్రజిత్ అని పాఠము) (16) బృహద్రాజు (బృహద్భ్రాజ అని పాఠము) (17) కృతంజయుఁడు (రిపుంజయుఁడు) (18) రణంజయుఁడు. (19) సంజయుఁడు (20) శాక్యుఁడు. (21) శుద్ధోదనుఁడు. (22) సిద్ధార్థుఁడు. (సింహుఁడు అని పాఠము) (23) పుష్కలుఁడు (రాహులుఁడు అని పాఠము) (24) ప్రసేనజిత్తు. (25) క్షుద్రకుఁడు (కహుద్రక అని పాఠము). (26) కులకుఁడు (కుండకుఁడు) (27) సురథుఁడు. (28) సుమిత్రుఁడు. వీరు ఐక్ష్వాకులని చెప్పఁబడుదురు. కలియుగమున సూర్యవంశీయులగు నీరాజులు రాగలరు. (16 వ బృహద్రాజు తరువాత ధార్మికుఁడను వాఁడు మరొకరాజున్నాఁడని పురాణాంతరము లందున్నట్లు కొందరనుచున్నారు. అది విశేషణముగామాత్రమే యన్వయించునని కొందరు) ఈరాజుల క్రమము సరియైనదనుటకు అనువంశముగా నొక శ్లోకమిట్లు పురాతనులగు విప్రులచే కీర్తింపబడుచున్నది.

"ఇక్ష్వాకూణామయం వంశః సుమిత్రాంతో భవిష్యతి
సుమిత్రం ప్రాప్య రాజానం సంస్థాం ప్రాప్స్యతి వై కలౌ".

ఇక్ష్వాకువంశము సుమిత్రునితో సమాప్తము గాగలదు. సుమిత్రునిదనుక కలిలో సుస్థిరముగా నుండగలదు. సూతుం డిట్లనియె. ఇట్లు మనువంశము మీకుం దెల్పితిని. ఇంక మగధ వంశీయులయిన బృహద్రథులవంశము తెల్పెద వినుఁడు. జరాసంధుని మొదలు సహదేవుని వంశపరంపరగా నడచిన, నడచుచున్న, రాబోయిన రాజులను దెల్పెద వినుండు.

—: మగధలో బృహద్రథవంశీయుల క్రమము :—

జరాసంధునితరువాత వానికుమారుఁడు ¶ సహదేవుఁడు భారతయుద్ధమునఁగూలెను, వాని దాయాదుఁడు (1) సోమాధి (మార్జారియని పాఠము) గిరివ్రజమునందు రాజయ్యెను. అతఁడు 58 సంవత్సరములు పాలించెను. అవల (2) శ్రుతశ్రవుఁడు 64 సంవత్సరములు, (3) అప్రతీపి 36 సంవత్సరములు (4) నిరమిత్రుఁడు 40 యేండ్లు (5) సుకక్షుఁడు 56 సం (58 అని పురాణాంతరములో) (6) బృహత్కర్మ 23 సం (7) సేనాజిత్తు 50 సంవత్సరములును పాలించిరి ♦ ఇంక మీఁదట (8) శ్రుతంజయుఁడు 40 సం. (9) విభుఁడు, 28 సం. (మహాబలుఁడు అని పాఠ- వీని రాజ్యకాలము 35 సంవత్సరములు పాలించినటు పాఠములు గన్పించుచున్నవి (10) శుచి 64 సం, (11) క్షేముఁడు 28 సం. (12) అనువ్రతుఁడు (సువ్రతుఁడు) 64 సం. (13) సునేత్రుఁడు (ధర్మనేత్ర, 35 సం. (14) నివృతి 58 సం, (15)

---

¶ కృష్ణుఁడు యుధిష్ఠిర పట్టాభిషేకానంతరము జరాసంధుని మనుమని సోమాధిని గిరివ్రజమునఁ బట్టాభిషేకించెను. అని భారతము.

♦ సేనాజిత్తు సమయమున లో వ్యాసభగవానుఁడు మత్స్యపురాణము రచించెనని చెప్పఁబడుచున్నది.

త్రినేత్రుఁడు. (సువ్రత) 28 సం. (33 అని పురాణాంతరం) (16) ద్యుమత్సేనుఁడు (దృఢసేనుఁడు) 48 సం. (17) మహీనేత్రుఁడు (సుమతి) 33 సం. (18) అచలుఁడు. 32 సం. (22 అని పురాణాంతరం) (19) రిపుంజయుఁడు 50 సం. (18 వ అచలుని తరువాత 19 సునేత్రుఁడు 40 సం. అని పాఠం) (20) సత్యజిత్ 80 సం. (21) వీరజిత్ (విశ్వజిత్) 35 సం, (22) రిపుంజయుఁడు 50 సం. అని పాఠాంతరము కనిపించుచున్నది. (సునేత్ర సత్యజిద్వీరజిత్తులు అను రాజులు వారి రాజ్యకాలము మొత్తము 158 సంవత్సరములు. ఇది నాగరిలిపి వెంకటేశ్వరప్రెస్సులో క్రి. శ. 1895 సం.లో ముద్రిత మయినప్రతిలో కనిపించుటలేదు. ఇవి బ్రహ్మాండపురాణం అను వంగపాదము పాఠములోన వాయు పురాణములోను గనిపించుచున్నవి)

బృహద్రథ వంశీయులగు రాజులు వీరిరువదియిద్దరు వేయి సంవత్సరములు సంపూర్ణముగా రాజ్య మేలుదురు.

## —♦ ప్రద్యోత వంశము ♦— (272 అ)

బృహద్రథ వంశానంతర మవంతి దేశస్థులైన వీతిహోత్ర వంశీయులలో(ప్రద్యోతులనునామాంతరముగలవారు) పులకుఁ డనువాఁడు (మునికుఁడని నామాంతరము) మగధ రాజును జంపి (రిపుంజయుని) తన కుమారుని పట్టాభిషేకించును. ఆ కుమారునిపేరు (1) ప్రద్యోతుఁడు (బలాకుఁడు అని పాఠము) 23 సంవత్సరములు పాలించును. వానితరువాత (2) పాలకుఁడు 28 సం. (24 సం.లని పురాణాంతరము) (3) విశాఖయూపుఁడు 53 సం. [50 సం॥లని వాయు బ్రహ్మాండ పురాణములు]

[4]సూర్యకుఁడు 21 సం. *5.నందివర్ధనుఁడు(సూర్యకుని కొడుకు) 30 సంవత్సరములు పాలించును. మొత్తము ప్రద్యోతులయిదుగురు నూటయేబది రెండేండ్లు పాలింతురు. వాయు బ్రహ్మాండపురాణములలో నూటముప్పదియెనిమిదియేండ్లు వీరి రాజ్యకాలమని పాఠము గనిపించుచున్నది.

— ♦ శిశునాగ(క)వంశము ♦ —

1. ♦ శిశునాగుఁడు ప్రద్యోతులనుజయించి మగధ రాజ్యమును స్వాధీనముచేసికొని దాని ముఖ్యపట్టణమగు గిరివ్రజమునందుఁ దాను పట్టాభిషిక్తుఁడై తన కుమారుని తన సొంతమగు కాశీరాజ్యమునందు నిలిపెను. (1) శిశునాగుఁడు 40 సం. (2) కాకవర్ణుఁడు 26 సం. (36 అని వాయుపురా.) (3) క్షేమధర్ముఁడు 36 సం. (4) క్షేమజిత్ 40 సం. (5) వింధ్యసేనుఁడు 28 సం. (28 అని వాయుపురా. పా.) వీనికి విధిసార, బింబిసార అని పాఠాంతరములు పురాణాంతరములలోఁ గనిపించుచున్నవి. (6) కాణ్వాయనుఁడు 9 సం. (7) భూమిమిత్రుఁడు 14 సం. (8) అజాతశత్రుఁడు 27 సం. (9) వంశకుఁడు (దర్శకుఁడు పురాణాంతరము) 24 సం, (25 సం. అని పాఠాంతరము) 10

---

* భవిష్యతినృపత్రింశత్తత్సుతో నందివర్ధనః। 1907 సంవత్సరములో నచ్చువేయఁబడిన ఆనందాశ్రమ మత్స్యపురాణప్రతిలో నీ పాఠమున్నది. 1905 ప్రతిలో నీమాటలేదు. ద్విపంచాశచ్ఛతంభక్ష్యాప్రపన్నాః పంచతే నృపాః ఇదికూడ పై ప్రతిలోనేకలదు.

♦ హత్వా తేషాం యశఃకృత్స్నం శిశునాకో భవిష్యతి
వారాణస్యాం సుతంస్థాప్య శ్రేయిష్యతి గిరివ్రజమ్॥
వాయు బ్రహ్మాండపురాణములు.

* ఉదాసిశిశిసం.(శదయున,ఉదాసీనఉదయి అనిపాఠాంతరములు) (అతఁడు రాజ్యమునకు వచ్చిన నాల్గవసంవత్సరములో గంగా దక్షిణతీరమున కుసుమపురము* అను పేర పట్టణమును గట్టించును. అని వాయు బ్రహ్మాండపురాణములు చెప్పుచున్నవి) (11) నందివర్ధనుఁడు 40 సం (12) మహానంది 43 సం. ఇట్లు శిశునాగులు పండ్రెండుగురు మూడువందల యఱువది సంవత్సరములు మొత్తము పరిపాలింతురు.

వీరితో సమకాలికులుగా ఇక్ష్వాకువంశరాజు లిరువది నల్గురు, పాంచాలు రిర్వదియేడుగురు, కాశేయు లిరువది నల్గురు హైహాయు లిరువదియెనమండుగురు, కలింగులు ముప్పది యిద్దరు, అశ్మకు లిరువదియైదుగురు, కురువు లిరువదియార్గురు మైథిలు లిరువదియెనమండుగురు, శూరసేను లిర్వదిమూగ్గురు అవంతిదేశీయులు వీతిహోత్రు లిరువదిమంది [వీరి కూటము నుండి విడినవారే మగధను జయించి పాలించిన ప్రద్యోతాతాదులును] భారతభూమిని చెదురుచెదురుగా రాజ్యమేలుదురు. అవ్వల

## మౌర్యవంశము

మహానందికి శూద్రస్త్రీయందు కలికాంశమున మహాపద్మనందుఁడు జనించును. అక్కడినుండి శూద్రకులజులు రాజులగుదురు. భవిష్యత్ప్రయోజనమునకై (శూద్రసంకర మగుటకు) మహాపద్మఁడు తక్కినరాజులందరిని జయించి యేక

---

* "సవై పురవరం రాజాపృథివ్యాంకుసుమాహ్వాయం గంగాయాదక్షిణే కూలే చతుర్థేబ్దే కరిష్యతి".

చ్ఛత్రాధిపతియయ్యెను. అతఁడెనుబదియెనిమిది సంవత్సరములును, అతనికుమారులెనమండుగురు సుకల్పాదులు (సుమాల్యాదులు) పండ్రెండేండ్లును పాలింతురు. ఈనవనందులు మొత్తము నూరేండ్లు పాలకులగుదురు. దీనికి నందవంశమని పేరు, మహాపద్మనందుని రెండవభార్య మురా. ఈమెయందుఁ గలిగిన కుమారుఁడు చంద్రగుప్తుఁడు. ఇతని వంశమునకు 'మౌర్యవంశము' అని పేరు తల్లివలన వచ్చినది. కౌటిల్యుఁడను (చాణక్యుఁడను నామాంతరము) బ్రాహ్మణుఁడు నందవంశమువలన అవమానింపబడి, ఆవంశములోని రాజకుమారులను నిర్మూలించి రాజ్యమును మౌర్యచంద్రగుప్తునికి బట్టాభిషేకముచేసెను.

## —♦ మౌర్యవంశము ♦—

♦ 1. చంద్రగుప్తుఁడు 34 సంవత్సరములు పాలించును. 2. భద్రసారుఁడు (బిందుసారుఁడు అని పాఠము) 28 సం. 3, అశోకుఁడు 36 సం, 4. కునాలుఁడు (సుపార్శ్వ సుయానయని పాఠములు) 8 సం. 5. దశరథుఁడు (బంధుపాలితుఁడు అని పాఠము) 8 సం. 6. ఇంద్రపాలితుఁడు 70 సం. 7. హర్షవర్ధనుండు 8 సం. 8. సమ్మతి (సంగత అని పాఠము) 9 సం. 9. శాలిశూకుఁడు 13 సం. 10. సోమశర్మ (దేవశర్మ) 7 సం. 11. శతధన్వుఁడు 6 సం. (9 అని, 8 సంవత్సరములని పురాణాంతరములు) 12. బృహద్రథుఁడు (బృహదశ్వుఁడు) 70 సం.

---

♦ చతుస్త్రింశత్సమారాజా చంద్రగుప్తో భవిష్యతి" అని వాయు బ్రహ్మాండ పురాణములు చెప్పుచున్నవి. చతుర్వింశత్సమారాజా" అను పాఠమొకటి కనబడుచున్నది. కాని "చతుర్వింశత్" అను శబ్దము సాధువు

[87 సంవత్సరములని పురాణాంతర పాఠము] ఇట్లు పండ్రెండు గురు మౌర్యులు మూడువందల యెనిమిది సంవత్సరములు పరిపాలించినట్లు కనబడుచుండగా మూలము "ఇత్యేతే దశమౌర్యాస్తు యే భోక్ష్యంతి వసుంధరాం। సప్తత్రింశచ్ఛతం పూర్ణం

---

కాదు. అదిగాక యీ చంద్రగుప్త మొదలు శతధన్వునిదాక గల మౌర్యవంశరాజుల పేరులు నాగరలిపి మత్స్యపురాణములో (1895) ముద్రితప్రతిలో లేవు. గ్రంథాక్షరములోనున్న మత్స్యపురాణములో పైన నేను వ్రాసిన రాజవంశం సుస్పష్టముగానున్నది. కావున యిది ప్రమాణము. మరియు నేను తీసికొన్న మత్స్యపురాణప్రతి 1895లో నాగరలిపిలో ముద్రితమైనది. ఆ ఆనందాశ్రమ ప్రతిలో నీ దిగువ విధమున మౌర్యవంశమునుగూర్చి తెల్పబడినది.

1. శతధన్వుడు 6 సం॥రములు, 2. బృహద్రథుడు 70 సం॥రములు, 3 శకుడు 36 సం॥రములు, 4 వాని మనుమడు (నప్త) 70 సం॥రములు, సప్తానాందశ 10 × 7, 5 దశరథుడు 8, 6 వాని కుమారుడు పేరులేదు 9, 7. వాని కొడుకు పేరులేదు 70 సం॥రములు. మొత్తము మౌర్యుల సంఖ్య 7, పాలనకాలము మొత్తం 269 సంవత్సరములు మాత్రమే వచ్చినవి.

ఇత్యేతే దశమౌర్యాస్తు యే భోక్ష్యంతి వసుంధరాం।
సప్తత్రింశచ్ఛతం పూర్ణం తేభ్యశ్శుంగాన్ గమిష్యతి॥

అనగా మౌర్యులు 10 మంది 137 సం॥రములు పాలింతురనియున్నది. పైనచెప్పినరాజులు 7 గురు మాత్రమే వచ్చినారు వారికాలము కూడగా 269 వచ్చినది ఇందులో చెప్పబడని ముగ్గురు రాజులు వారికాలము 47 సంవత్సరములు కలిపినచో 316 మౌర్యులకాలము వచ్చును. కావున చివర చెప్పిన 6 గురు రాజులు 137 సంవత్సరముల కాలమున్న మాట పొరబాటు. టి. యస్. నారాయణశాస్త్రిగారియొద్దనున్న మత్స్యపురాణము గ్రంథలిపివ్రాత ప్రతిలోనున్న పాఠము ప్రకారమున్నూ, "ద్వాదశైతే నృపా మౌర్యా చంద్రగుప్తాదయో మహీం। శతాని త్రీణి భోక్ష్యంతి దశషట్చ సమాః కలౌ॥" అన్న కలియుగరాజవృత్తాంతము ప్రకారమూ 12 మంది మౌర్యులు 316 సంవత్సరములు రాజ్యము చేసినట్లు నిశ్చయింపదగియున్నది. వాయుపురాణము బ్రహ్మాండపురాణము కూడా యిట్టితప్పు పాఠముతో నేయున్నవి.

తేభ్యశ్శుంగాన్ గమిష్యతి" అను శ్లోకము మౌర్యులు పది మందిమాత్రమేయనియు వారికాలము మొత్తము 307 సం॥ లని చెప్పుచున్నది. ఇది సరికాదు.

## *—♦ శుంగవంశము ♦ —

మౌర్యవంశములో చివరిరాజును నిర్మూలించి వాని సేనాపతి యగుచున్న 1. పుష్యమిత్రుడు, 36 సం॥ 2. వసుజ్యేష్ఠుడు, 7 సం॥ 3. వసుమిత్రుడు, 10 సం॥ 4. అంతకుడు, 2 సం॥ 5. పులిందకుడు 3 సం॥ 6 వజ్రమిత్రుడు, 9 సం॥ 7. సమాభాగుడు, 32 సం॥ 8. దేవభూమి, 10 సం. శుంగవంశములోని చివరవాడగు దేవభూమినిజంపి వానిమంత్రి కాణ్వుడగు వసుదేవుడు రాజగును.

## —♦ సరియైన శుంగవంశక్రమము ♦— ♦

1. పుష్యమిత్ర, 60 సం॥ 2. అగ్నిమిత్రుడు, 50 సం 3. వసుమిత్రుడు, 36 సం. 4. వసుజ్యేష్ఠుడు, (సుజ్యేష్ఠుడు) 17 సం. 5. భద్రకుడు (అంతిక, అంధక అని పాఠములు) 30 సం॥ 6. పులిందకుడు 33 సం. 7. ఘోషావసు, 3 సం. 8. వజ్రమిత్రుడు, 29 సం॥ 9. సమాభాగుడు, (భాగవతుడు)

---

* ఈ శుంగవంశముయొక్క క్రమములో నెవరెందు రాజులకు ప్రత్యేకముగా నివ్వబడిన రాజ్యకాలముల మొత్తము 99 సంవత్సరములు మాత్రమే వచ్చుచున్నది. కాని చివరిశ్లోకములో రాజులు 10 మంది యని చెప్ప

32 సం, 10. దేవభూమి, (దేవభూతి, క్షేమభూపతి) 10 సం॥ రములు, పదిమంది యీ శుంగరాజులు నూటపండ్రెండు సంవత్సరములు మొత్తము పాలింతురు.

ఈ క్రమము నారాయణశాస్త్రిగారి గ్రంథమునందు జూపఁబడిన వారి మత్స్యపురాణ ప్రతి ననుసరించి యిచ్చినది. మూలశ్లోకము లిట్లున్నవి.

---

కాలము 300 సం॥లనియు చెప్పబడినది. ఇది పూర్వోత్తర విరుద్ధముగా నున్నది. ఇదివరలో వర్ణించిన మౌర్యవంశ గణితముకూడాయిట్లే గందరగోళముగానున్నది. T. S. నారాయణ శాస్త్రిగారి యొద్దనున్న గ్రంథలిపి మత్స్యపురాణ వ్రాతప్రతిలోనును; 'కలియుగ రాజ వృత్తాంతము' (భవిష్య పురాణ భాగమని వారే వ్రాసినారు) అను గ్రంథమునందలి పాఠములోను యీ శుంగవంశ్యరాజులు పదిమందియనియు వ, వారి కాలము 300ల సంవత్సరములున్నూ సరిగా సరిపోవుచున్నవి. అదిగాక, అన్ని పురాణములందును నైకగ్రీవముగా రాజులకాలమును సరిచూచుకొనుటకు, ఏమాత్రము తప్పకుండుటకు నివ్వబడిన సప్తర్షి చలనమునుబట్టి చెప్పబడిన లెక్కకును పై రెండు పురాణప్రతుల పాఠములు సరిపోవుచున్నవి. మత్స్యపురాణ ముద్రిత ప్రతులలో ఇతర పురాణములలోను చెప్పబడిన రాజుల రాజ్యకాలములు ఆ పురాణములలోనే వర్ణింపబడిన సప్తర్షి మండలచలనము ననుసరించిన కాలమునకు సరిపోవుటలేదు. కావున మౌర్య శుంగ కాణ్వవంశముల రాజులసంఖ్య వారి రాజ్యకాలములును సంబంధించినంతవరకు నేడు ముద్రితములయిన పురాణములను వదలి T. S. నారాయణ శాస్త్రిగారి యొద్దనున్న మత్స్య పురాణ ప్రతియు, కలియుగ రాజవృత్తాంత గ్రంథమును ననుసరించియు పై మూడు వంశముల చరిత్రలను నిచ్చితిమి. ఈ ముద్రిత పురాణములలో భారత వర్ష ప్రాచీనచరిత్ర కాలమును దగ్గించుట కుద్దేశించిన వ్యక్తులచే నీ పురాణ శ్లోకములు తారుమారుచేసియు, కొన్ని తీసివేసియు, కొన్ని యపపాఠములు కలిపియు భ్రష్టము చేయఁబడినట్లు స్పష్టముగా కనిపించు చున్నది. శతంపూర్ణం శతేద్వేచ అని 300 సం॥లని స్పష్టముగా నుండగా శతంపూర్ణం దశద్వేచ (112 సం॥) అని దిద్ది శుంగ కాలము తగ్గించబడినది.

పుష్యమిత్రస్తు సేనానీ స్సముద్ధృత్య బృహద్రథాత్
కారయిష్యతి వైరాజ్యం సమాఃషష్టిం మహాబలః 31
తస్యపుత్రోఽగ్నిమిత్రశ్చ పంచాశ ద్భోక్ష్యతే క్షితిం
వసుమిత్రశ్చ తత్పుత్ర ష్షట్త్రింశచ్చ సమాన్నృపః. 32
వసుమిత్ర సుతోభావ్యో దశవర్షాణి వైనృపః
భవితాఽపి వసుజ్యేష్ఠ స్సప్త వర్షాణివై పునః 33
తతోఽతక స్సమాస్త్రింశత్ తస్య పుత్రో భవిష్యతి
భవిష్యతి సమాస్త్రింశ త్త్రింశ్యేం స పులిందకః 34
భవితాత్రీణి వర్షాణి రాజాఘోషవసు స్తతః
వజ్రమిత్రస్తుతత్పుత్ర స్త్వే కోనత్రి శతం సమాః 35
ద్వాత్రింశచ్చ మహాభాగః సమాభాగ స్తతో నృపః
భవిష్యతి సుత స్తస్య దేవభూమి స్సమాః దశ. 36
దశైతే శుంగరాజానో భోక్ష్యం తీమాం వసుంధరామ్
శతంపూర్ణం శతే ద్వేచ తేభ్యః కణ్వాన్ గమిష్యతి. 37

## — ♦ కాణ్వవంశము ♦ —

+ వసుదేవుఁడను కాణ్వవంశీయుఁడు శుంగవంశము నందలి చివరిరాజగు దేవభూమిని సంహరించి మగధకు రాజ

---

\+ "అమాత్యో వసుదేవస్తు బాల్యా ద్వ్యసనినం నృపమ్
దేవభూమి మథోత్సాద్య శౌంగం స భవితా నృపః 1
భవిష్యతి సమాస్త్రింశత్ సచ కాణ్వాయనో నవ
భూమిమిత్ర స్సుత స్తస్య చతుర్వింశ ద్భవిష్యతి. 2
నారాయణ స్సుత స్తస్య భవితా ద్వాదశైవతు
సుశర్మా తత్సుతశ్చాఽపి భవిష్యతి దశైవతు. 3

— మత్స్యపురాణ ప్రాతపతి.

గుహ. (1) వసుదేవుడు 9 సం. [39 సం. అని పురాణాంతరములు] [2] భూమిమిత్రుండు 24 సం. [3] నారాయణుడు, 12 సం. [4] సుశర్మ, 10 సం. వీరు శృంగభృత్యులు, కాణ్వాయను లని పేరుగలవారు నలుగురు. నలుబదియు నలుబదియైదును కలిసి మొత్తము 85 సంవత్సరములు వీరుపాలింతురు. వీరి తరువాత నీ రాజ్య మాంధ్రుల వశమగును. కాణ్వులు ధర్మపరులై సామంతరాజులను వశము చేసికొని పాలించిరి. వీరి పాలన కాలము 85 సం॥ లనుటకు "మూలములో" ♦ చత్వారింశద్ద్విజా హ్యేతే కాణ్వా భోక్ష్యంతి వై సమాః । చత్వారింశత్పంచ

"ఏవం సలోక విద్విష్టం దేవభూమిం రహో నిశి
విషకన్యకయా హత్వా వసుదేవోద్విజోత్తమః
భవిష్యతి సమాస్త్రింశన్నవకాణ్వాయనో నృపః ।
భూమిమిత్ర స్తతో భోక్తా చతుర్వింశతి వత్సరాన్
భవితా ద్వాదశ సమాస్తతో నారాయణో నృపః
సుశర్మా తత్సుతశ్చాపి భవిష్యతి సమాదశ
చత్వారఏతే భూపాలాః కణ్వగోత్ర సముద్భవాః
ధర్మేణ భోక్ష్యంతి మహీం పంచాశీతిం తు వత్సరాన్.
నేతా భృత్యస్తు కాణ్వానాం శాతవాహన వంశజః
సింహకస్స్వాతిఃకర్ణాఖ్యః సిముకో నృపతో బలీ
సమానీతైః పరితస్తాజాచాంధ్రవంశై స్స్వసైనికైః
కాణ్వాయనం సుశర్మాణం నిహత్యస్వామినం నిజమ్
శుంగానాం చైవ యచ్ఛేషం క్షపయిత్వాతదప్యసౌ
ఆంధ్రవంశప్రతిష్ఠాతా భవిష్యతి తతో నృపః"

—కలియుగరాజ వృత్తాంతము

'భవిష్యతి సమాస్త్రింశత్ నవకాణ్వాయనో నృపః' అను శ్లోకపాదము చే వివరము కుంఠ లేకుండ తెగిపడియున్నది. (చూడుడు 1895 ప్రతి

చైవభోక్ష్యంతీమాం వసుంధరామ్” అని యున్నది. [40+45=85 సం ]

—♦ ఆంధ్ర రాజులు ♦— (227 అ)

కాణ్వాయనవంశుడగు సుశర్మకు శుంగరాజులలో మిగిలియున్న రాజులను నశింపజేసి శిశుకుడను నాంధ్రరాజు మగధకుం బ్రభువగును. (1) శిశుకుండు (సింహక శ్రీశాతకర్ణి) 23 సం. (శ్రీముఖ, సింధుకయని పాఠకులు) (2) శిశుకుని కుమారుండు శ్రీమల్లకర్ణి 10 సం (శిశుకునికిని శ్రీమల్లకర్ణికిని నడుమ శ్రీకృష్ణ శాతకర్ణి 18 సంవత్సరములు పాలించినట్లు పురాణాంతరమున నున్నది) (3) పూర్ణోత్సంగుండు 18 సం. (4) శాతకర్ణి (శ్రీశాతకర్ణి) 56 సం. [5] లంబోదరుండు 18 సం [శ్రీశాతకర్ణికిని లంబోదరునికిని నడుమ 'స్కంద స్తంభి' యనురాజు 18 సం.ములు పాలించినట్లు పురాణాంతరము] [6] ఆపీతకుండు 1 సం. [7] మేఘస్వాతి 18 సం. [8] స్వాతి 18 సం. [వీనికి 'శాతస్వాతి' యను పేరు కొన్నింట గన్పించుచున్నది] [9] స్కందస్వాతి 7 సం. [10] మృగేంద్ర స్వాతికర్ణుండు 3 సం. [11] కుంతలస్వాతికర్ణుండు 8 సం. [12] ♦ సౌమ్యస్వాతికర్ణుడు 1 సం. [పుష్పసేనుండని పాఠం]

♦ సౌమ్యస్వాతి కర్ణుండు 12 సంవత్సరములనియు వాని తరువాత శాతస్వాతికర్ణుండు 1 సంవత్సరమనియు వాని తరువాత పులోమస్వాతికర్ణుండు (మొదటిపులోమాండు) 36 సంవత్సరములనియు వాని తరువాత మేఘస్వాతి 38 సం. అరిష్టస్వాతి 25 సం. అని పురాణాంతరశుద్ధప్రతులందు గన్పించుచున్నది.

[12 సంవత్సరములని పురాణాంతరమున] [13] రిక్తస్వాతి కర్ణుడు 25 సం. ♦ [14] హాలుడు 5 సం. [15] మండులకుడు, 5 సం. [16] పురీంద్రసేనుడు [17] సౌమ్యుడు [వీని రాజ్యకాలపరిమితి మూలమున లేదు.] [18] సుందరస్వాతికర్ణుడు 1 సం. [19] చకోరస్వాతి 6 మాసములు [20] శివస్వాతికర్ణి 28 సం [చకోరునకు శివస్వాతికి నడుమ మహేంద్రశాతకర్ణి 6 మాసము లేలినట్లున్నది.] [21] గౌతమీపుత్రస్వాతికర్ణి 21 సం. [25 సంవత్సరములని పాఠాంతరములందు] [22] పులోముడని పులోమావి యని రూపాంతరము 28 సంవత్సరములు, [ఈ రెండవ పులోముడు 32 సంవత్సరములని పాఠాంతరము] [23] శివశ్రీశాతకర్ణి 7 సం. [24] శివస్కందుడు [వీని పాలన కాలము లేదు] 7 సంవత్సరములని పాఠాంతరములందున్నది. [25] యజ్ఞశ్రీశాతకర్ణి 29 సం. [19 సంవత్సరములని పాఠాంతరము] [26] విజయశ్రీశాతకర్ణి 6 సం. [27] చంద్రశ్రీ శాతకర్ణి [చండశ్రీయని పాఠం] 10 సం. [3 సంవత్సరము లేనని పాఠాంతరము] [28] పులోమస్వాతికర్ణ [మూడవ పులోముడన్నమాట] 7 సంవత్సరములు. వీరు మొత్త మిరువది తొమ్మండుగురు.

'ఏకోనవింశతి' అనుపాఠము మూలములోనున్నది కాని మీ యాంధ్రుల రాజ్యకాలము నాల్గువందలు సంవత్సరములు♦

---

♦ బ్రహ్మాండపురాణమునుబట్టి పురాణాంతరములనుబట్టి ఆంధ్రులు 32 మొత్తము 506 సంవత్సరములు పాలించిరని లెక్క కన్పించుచున్నది.

♦ ఆంధ్రశాతవాహనసామ్రాజ్యమును వారి తరువాత 'ఆంధ్రభృత్యులు' అనుపేర నేడుగురు పాలింతురు. వారిం గూర్చి యింతకంటె మూలములో లేదు. వీరు గుప్తరాజులు, అని పేరొందిరని వివరముగా 'కలిరాజవృత్తాంతము' అను గ్రంథ మిట్లు తెల్పుచున్నది.

## —♦ ఆంధ్రభృత్యవంశము ♦—

శ్రీపర్వతప్రాంతమున ననగా నేపాల దేశమునం గల శ్రీపర్వతప్రాంతమువారు ఆంధ్రభృత్యులని పేరొందిరి. అనగా నాంధ్రరాజుల సామ్రాజ్యములలో వారివద్ద మంత్రి సేనానాయకాదిపదవులలో నున్నవారనియు, వీరిలో మొదటి వాడు చంద్రగుప్తుడు అనువాడు చంద్రశ్రీయను ఆంధ్రరాజు నొద్ద సేనాపతిగానుండి, యతనిని, యతని మైనరుకుమారుని పులోముని సంహారించి తాను రాజయ్యెను.

**1.** చంద్రగుప్తుడు 7 సంవత్సరములు పాలించెను. (ఘటోత్కచగుప్తుని కుమారుడు, శ్రీగుప్తుని మనుమడు, ఇతని భార్యపేరు కుమారదేవి. (నేపాలరాజుకూతురు.) ఇతని రెండవభార్య విచ్ఛలీయవంశరాజు కుమార్తె. ఆంధ్రచక్ర వర్తియగు 'చంద్రశ్రీ' భార్యకు చెల్లెలు. వీనికి 'విజయాదిత్య'

---

♦ 'ఆంధ్రభృత్యులు' 7 గురు. అని చెప్పి వీరి తరువాత పేర్కొన్న రాజులు ఆంధ్రభృత్యుల తరువాతివారుగా వరుసగా లెక్కపెట్టుటకు వీలులేదు. వెనుక మగధవంశీయులగు రాజుల సమకాలికులతో నిక్ష్వాకు వంశము మొదలగువారి వంశములను చెప్పినట్లే, మహాపద్మనందుని దగ్గరనుండి ఆంధ్రరాజుల చివరివానివరకు వారి సమకాలికులుగా నాభీరులు మొదలయిన రాజులు వారిరాజ్యకాలములు మూలమందు చెప్పబడెను.

అను బిరుదు కలదు, వీనిపేరుతోనే గుప్తశకము క్రీ. పూ. 327 లో నారంభమయినది.

2. సముద్రగుప్తుడు 51 సం. 'అశోకాదిత్య' అని బిరుదుగలవాడు. ఇతడు ఆసేతుహిమాచలమేకాక పర్షియా దాకా ఆక్రమించెను 'సెల్యూకస్' దండెత్తిరాగా వానిని నోడించి తరిమెను, ఇతడు గాయకుడు, కవి, కవిగాయక పోషకుడు అశ్వమేధయాగకర్త.

3. రెండవచంద్రగుప్తుడు, 86 సం. 'విక్రమాదిత్య' అను బిరుదుకలవాడు, కవిగాయకపోషకుడు. సింధునదిదాటి ఉత్తరబాహ్లికము (బాక్ ముఖ్యపట్టణము. ఇప్పుడు లేదు.) దాకా జయించి యంత దాకాగల హూణ, శకాది మ్లేచ్ఛరాజుల జయించి వారివల్ల కప్పములు పుచ్చుకొనెను. 'మహేంద్రాదిత్య' బిరుదముగలవాడు.

4. కుమారగుప్తుడు. 42 సం. (రాజ్యకాలము) బాక్ నుంచి సురాష్ట్రముదాకా జయించెను. ఏకఛత్రాధిపతి. అశ్వమేధయాగము చేసెను.

5. స్కందగుప్తుడు, 25 సం. 'పరాక్రమాదిత్య' అని బిరుదుగలవాడు. హూణులను జయించెను. పుష్యసేనుండను రాజును జంపెను.

6. నృసింహగుప్తుడు, 40 సం. 'బాలాదిత్యుడు' అని బిరుదుకలవాడు. ఇతడు స్కందగుప్తుని సోదరుని కుమారుడు. (నృసింహగుప్తుడు ప్రకాశాదిత్యుడనే స్థిరగుప్తుని కుమారుడు)

7. కుమారగుప్తుడు, 44 సం. 'విక్రమాదిత్య' అను బిరుదుగలవాడు. హూణులతో నిరంతరము పోరాడినవాడు. వీరందరు మహారాజాధిరాజశ్రీ పర్వతీయాంధ్రభృత్యు లను పేరుగలవారు.

అవ్వల ఆర్యులు, మ్లేచ్ఛులు పర్యాయముగా రాజులయి తుద కందరు లుబ్ధులు, అసత్యవాదులు నయి నాశమందుదురు. కల్కియవతరించి యీ మ్లేచ్ఛులను అధర్ములగు నార్యులనుగూడ సంహరించును. కలియుగాంతసంధిలో ప్రజలు కొద్దిమంది మిగిలి ధర్మము నశించి, యసాధువులయి. బలహీనులయి వ్యాధిశోకపీడితులయి అనావృష్టివలనఁ దపించి యొకరినొకరు పొడిచికొని చావ నుద్యమించుచు; దిక్కులేక యిల్లు, వాకిళ్ళు లేక భయభ్రాంతులై ఘోరమైన సంకటమునఁ దగుల్కొని నదీ పర్వత ప్రాంతముల వసించుచు ఆకులు దుంపలు, పండ్లు భక్షించుచు చెట్టుపట్టలు, ఆకులు, తోళ్ళు గట్టుకొని జీవనముకొరకు భూమిలో నటు నిటు తిరుగుచుందురు. కలియుగాంతమున యుగముతోబాటుగ నీ ప్రజ లందరు నశింతురు.

కలియుగము వేయి దివ్యసంవత్సరములు. అవ్వలఁ గృతయుగారంభమగును. ఇట్లు నడచిన. నడచుచున్న, నడువంబోయిన రాజవంశములను విస్తరించి పలికితిని. వంశములనుగాక యందలి ప్రతి రాజుచరిత్రము నింతను

మించి వి స్తరించిపలుకుట యసాధ్యము. *పరీక్షిత్తు జననము మొదలు మహాపద్మనందుని పట్టాభిషేకమువరకు 1500 సంవత్సరములని తెలియును. ♦ ఆప్రకారము మహాపద్మ నందునికిని పౌలోములయిన ఆంధ్రుల ప్రారంభమువరకును మధ్యనున్న యంతరము 836 సంవత్సరములు. పరీక్షిత్తుజన నము మొదలు ఆంధ్రులు రాజ్యమునకు వచ్చు కాలమువరకు మధ్యగల కాలము (1500 + 836) 2336 సంవత్సరము లగునని భావింపవలసియున్నది. ఈ యంశము ప్రశుతర్జులు, పురాణజ్ఞులు నగు మహానుభావులు భవిష్యద్రాజవిషయముగాఁ దెల్పియు న్నారు.

---

* "మహాపద్మాభిషేకాత్తు యావజ్జన్మ పరీక్షితః
ఏవం వర్షసహస్రంతు జ్ఞేయం పంచాశదుత్తరమ్."
273 అ. 35 శ్లో.

అనియున్నది. ఈ పాఠము నాగరిలిపి 1896 సం॥ర ముద్రిత ప్రతిలోఁ గన్పట్టుచున్నది. లోగడ 1877 సం॥రములో పువ్వాడ వెంకటరాయార్యునిచే మద్రాసులో తెలుగులిపిలో ప్రకటింప బడిన మత్స్యపురాణ ప్రతిలో 'జ్ఞేయం పంచశతోత్తరమ్' అనగా 1500 సం॥ లనియే కనిపించుచున్నది. పరీక్షిత్తుజననము మొదలు రాజుల రాజ్యకాలములుకూడినను 1500 సం॥రములు సరిగా వచ్చుచున్నవి. ఎట్లన పరీక్షిత్తు జనన సంవత్సరమే భారతయుద్ధ సంవత్సరమైయున్నది. ఆ యుద్ధమైన పిమ్మట మగధరాజ్యములో మొట్టమొదట పట్టాభిషిక్తుఁడైన రాజు (జరాసంధుని మనుమఁడు, బార్హద్రథ వంశీయుఁడు) సోమాధి. వాని మొదలు

| | |
|---|---|
| రిపుంజయునివరకు నిరువదియిద్దరు రాజులు | 1006 |
| ప్రద్యోతవంశము 5 గురు రాజులు | 138 |
| శిశునాగవంశము 10 „ | 360 |
| | 1498 |

పురాణము మొత్తముగా 1500 లు అని చెప్పుచున్నది. దానిని '1050' అనుట పొరపాటు. లెక్కలు తెలిసిన వారు దీని నంగీకరింపఁజాలరు. కావున నా పాఠము 1500 సంవత్సరములను నర్థమిచ్చు 'పంచశతోత్తరమ్' కాని 1050 అనే యర్థమిచ్చు 'పంచాశదుత్తరమ్' అని కాదు. మఱియు నా యధ్యాయమందే

♦ పౌలోమాస్తు తథాంధ్రాస్తు మహాపద్మాంతరే పునః
అనంతరం శతాన్యష్టౌ షట్త్రింశత్తు సమాస్తథా. 38
తావత్కాలాంతరం భావ్య మాంధ్రాంతాదాపరీక్షితః
భవిష్యే తే ప్రసంఖ్యాతాః పురాణజ్ఞై శ్శ్రుతర్షిభిః॥ 39

అని యున్నది. ఈ శ్లోకము స్థూలముగాఁ జూచినతోడనే, ఆంధ్రుని చివరినుండి పరీక్షిత్తునివరకు నిదివరలో చెప్పిన 2336 సం॥ రముల మొత్తముగునని భాషాపాండిత్యము చాలని వారికిఁ గనిపించును. కాని 'ఆంధ్రాంతాత్' అనుచోట బహువ్రీహిసమాసము చెప్పినచో ఆంధ్రుడు అంతమందుగలకాలము అని యర్థము వచ్చును. కావున ఆంధ్రులు వచ్చుకాలము వరకునని చెప్పి, పరిక్షిత్తు మొదలు ఆంధ్రులు వచ్చుకాలము వరకు 2336 సంవత్సరములని నిర్ణయించుట సమంజసముగాఁ గన్పట్టుచున్నది.

## సప్తర్షిమండలచలనమునుబట్టికూడ రాజవంశముల కాలనిర్ణయము

పరీక్షిత్తుకాలమున (భారతయుద్ధకాలమున) సప్తర్షిమండలము అగ్నిదైవత్యమయిన మఘయందుండెను. ఆంధ్రుల రాజ్యకాలములో 2700 సంవత్సరములలో 27 నక్షత్రముల చక్రమును దిరిగి, తిరిగి మఘకు వచ్చును. ఒక్కొక్క నక్షత్రమందుం బ్రవేశించినతరువాత రెండవ నక్షత్రమునకు వెళ్ళుటకు దానికి నూరు సంవత్సరములు పట్టును. అనగా సప్తర్షులు దేవమానముచే $7\frac{1}{2}$ దివ్యసంవత్సరములలో ($7\frac{1}{2} \times 360$) నక్షత్రమండలమును జుట్టుదురు. అనగా $7\frac{1}{2} \times 360$ 2700 మానవసంవత్సరములు పట్టునన్నమాట. (సప్తర్షులలో) దూర్పునుండెడి రెండు నక్షత్రములు (క్రతువు – పులహుడు) అర్ధరాత్రమం దుదయింపగా వారికి సూటిగా నుత్తరముగా సరళరేఖగా ధ్రువనక్షత్రముండును. ఆముగ్గురిలో మధ్యనుండు క్రతువునుండి పులహునిమీదుగా దక్షిణముగాగల నక్షత్రమండలమువైపుకు సరళరేఖ గీసినచో నది యేనక్షత్రములోనికిఁబోవునో యానక్షత్రమున సప్తర్షు లున్నారని చెప్పవలయును. అందువారు నూరు సంవత్సరములదాక యుందురు. ఇదియే సప్తర్షిమండలము నక్షత్రమం దుండు ననుటకు నిదర్శనము. పరీక్షిత్తుకాలమున మఘలోనున్న సప్తర్షులు అందు నూరేండ్లుగడపి, యిరువదినాల్గవ యాంధ్ర రాజు శివశాతకర్ణి) కాలమునకు మరల మఘలోనికి వచ్చి

నూరు సంవత్సరము లుందురు. * పరీక్షిత్తు కాలములో మఖలోనున్న సప్తర్షిమండలము ఇరువదినాల్గవ యాంధ్రరాజు కాలమునకు 2700ల మానవసంవత్సరములు గడచి తిరిగి మఖలోనికి రాగలదని తాత్పర్యము. అప్పుడీ లోకము మిక్కిలి యాపదలకు లోనగును. అబద్ధములు నధర్మములు మితిమీరును. వర్ణాశ్రమాచార సంపత్తియు, శ్రౌతస్మార్త

---

* ఇందుమూలములో 1835 ప్రతిలో

"సప్తర్షయో మఘాయుక్తాః, కాలేపారీక్షితే శతమ్
బ్రాహ్మణాస్తు చతుర్వింశా భవిష్యంతి శతం సమాః,"
అనియున్నది, ఇందులో 'బ్రాహ్మణాస్తు' అను పదము అర్థ శూన్యముగానున్నది. ఇతర పురాణములు అనగా వాయు బ్రహ్మాండ పురాణములలో 'బ్రాహ్మణాస్తు చతుర్వింశా' అను పదములకు బదులు 'అంధ్రాంశే స చతుర్వింశే' అని యున్నది. బ్రాహ్మణాస్తు అనుపదము ఎవరిచేతనో చొప్పింపబడినట్లున్నది. పరీక్షిత్తు కాలములో మఖలోనున్న సప్తర్షులు, ఆంధ్రాంశే = ఆంధ్రరాజుల రాజ్య ప్రారంభమునకు 24 వ నక్షత్రమునకు (ఆర్ద్రకు) రాగలరని యర్థము, అట్లే యాంధ్ర రాజుల ప్రారంభమునకు భారతయుద్ధమునుండి 2836 సంవత్సరములయినవని లోగడ చెప్పియున్నది. ఆ ప్రకారమే సప్తర్షిమండల చలనము ననుసరించికూడా చెప్పబడినప్రకారము భారతయుద్ధమునుండి 24 వ శతాబ్దమునకు వచ్చియున్నది. ఇప్పటికిలభించిన సామగ్రితో నిది యుపపత్తిసహముగా గన్పించుచున్నది,

సదాచారపద్ధతియు తారుమారయి సంకరమగును. అల్పబుద్ధులు, నల్పాయుష్కులునై ప్రజలు నశింతురు. బ్రాహ్మణులు శూద్రప్రాయులగుదురు శూద్రులు మంత్రయోనులగుదురు, శూద్రులు బ్రాహ్మణాచారములు గావింతురు. బ్రాహ్మణులు జీవనార్థ మన్యులను సేవింతురు. కృష్ణనిర్యాణము జరిగిననాడే కలియుగారంభము. మనుష్యమానముచే కలి 432000 సంవత్సరములు. ఇది దివ్యమానముచే వేయి సంవత్సరములు. ♦ సంధి సంధ్యంశములతో కలిసి 1200 దివ్యసంవత్సరములన్నమాట. అవల కృతయుగారంభము.

ఇక్ష్వాకువంశముతో నారంభమయిన క్షత్రియవంశము సుమిత్రునితో సమాప్తమగును. ఐలునితో నారంభమయిన చంద్రవంశము క్షేమకునితో సమాప్తిచెందును. * దేవాపియు నుపౌరవుఁడును (పూరువంశమువాఁడు) ఐక్ష్వాకువునునను నిద్దరు రాజులు కలాపగ్రామముననుండి క్షత్రియవంశకర్తలయి ✓యిరు

♦ సంధి=ద్వాపర కలియుగముల నడుమ 100 సం॥ములు.
సంధ్యంశ=కలియుగ కృతయుగములనడుమ 100 సం॥
కలి సంధి సంధ్యంశల మొత్తము 200 సం॥రములు అన్నమాట.

* దేవాపి శంతనునియన్న. ఇతఁడు తండ్రికిజ్యేష్ఠుఁడయ్యు రాజ్యముఁ ద్యజించి తపోవనమున కరిగెను.

✓ ప్రకృతము ఇరువదియొనిమిదవ మహాయుగము నడచుచున్నది. కృతాదియుగములు నాల్గుకలిసి యొక మహాయుగ మనబడును.

పదితొమ్మిదవమహాయుగమున రాణింతురు. (రాజోవృషమహాయుగమునందిన్నమాట) మనువుకుమారుఁడు సువర్చుఁ డిక్ష్వాకు వంశమున మొదటిరాజగును. దేవాపి కుమారుఁడు సత్యుఁడా యుగమున చంద్రవంశ పక్షమునఁ మొదటిపరిపాలకుఁడగును. ఈయిద్దరును భవిష్యద్రాజవంశములకు మరల మూలపురుషులగుదురన్నమాట. కలియుగాంతమున సప్తర్షులు సృష్టియందలి ధర్మగతికి బీజభూతులయి యుందురు. ఇక్ష్వాకువంశము ఐలవంశములపాలనము త్రేతాయుగమున నారంభమయి కలిలో నశించును. ఐలము, ఐక్ష్వాకువంశమునను రెండును సర్వక్షత్రియవంశములకుఁ బ్రకృతులు (మూలములు) అని తెల్పఁబడియున్నది. భోజులు, ప్రతివింధ్యులు నాగులు హయులు ధార్తరాష్ట్రులు, జనమేజయులు బ్రహ్మదత్తులు వీరులు కురువులు పాంచాలురు కుశికశాదులు సీవులు శశబిందువులు మొదలగు రాజులవంశములు నూరేసి పురుషాంతరము లిదివరకు విస్తరిల్లినవి. ఈ వంశీయులందరు యజ్ఞాచరణపరులు. ధర్మాత్ములై రాజర్షులని పేరుగాంచిరి. ఈ రాజవంశముల పూర్వాపరసంతానములు తెల్పుట కెంతమాత్రము శక్యముగాదు. ఈరాజవంశాను కీర్తనమువలన నాయువు, కీర్తి ధనము స్వర్గము పుత్రులు ననునైదువరములు లభింపగలవు.

## — ♦ తులాపురుషాది షోడశ మహాదానములు ♦ — 274 - 289

సూతుండు మునులకిట్లనియె. మున్ను మనువడుగగా మత్స్యమూర్తి యిట్లనియె. షోడశ మహాదానములను దెల్పెద

వినుము. వీనిలో మొదటిది 'తులాపురుషయోగము' అను దానము, అయన పుణ్యకాలములందు, విషువత్తున వ్యతీపాత యందు, దినక్షయమందు, యుగాదులందు, గ్రహణసమయము లందును, మన్వంతరములందు, సంక్రాంతి. వైధృతి, చతుర్దశి, అష్టమి, శుక్ల పూర్ణిమ, పర్వకాలము, ద్వాదశి, అష్టకలు, యజ్ఞోత్సవ వివాహములందు దుస్స్వప్నములు, అద్భుతములు కనిపించినపుడు ద్రవ్యలాభము, బ్రాహ్మణలాభము సిద్ధించినపుడు, శ్రద్ధకలిగినపుడు తీర్థక్షేత్రములందు గోశాల యందు కూపారామ సరిత్ప్రతిష్ఠలందు, ఇంటిలోగాని దేవాలయమందుగాని చెఱువుదగ్గరగాని సంసారభయనివారణకు మహాదానములు చేయవలయును. జీవిత మనిత్యము, ద్రవ్య సంపద చంచలము కావున మృత్యువుచే నీడ్వంబడు వాడు వోలె త్వరపడి సత్కార్మాచరణము చేయవలయును.

తులాపురుషదానము, బ్రహ్మాండదానము, కల్పపాదప దానము, గోసహస్రదానము, హిరణ్యకామధేనుదానము, హిరణ్యాశ్వదానము, హిరణ్యాశ్వ రథదానము హిరణ్యహస్తి రథదానము, పంచలాంగల ప్రదానము, హేమపృథివీదానము, విశ్వచక్రదానము, హేమకల్పలతాదానము సప్తసాగరదానము రత్నధేనుదానము మహాభూతఘటదానము అను దానములు. వర్ణితములు. చివర చూడుము మత్స్యపురాణ పరిష్టము.

## —◆ 30 కల్పముల పేరులు ◆—

ఆయా మన్వంతరములు, కల్పములు మొదలగు వాని కాలమానమును గూర్చి వర్ణితమైనది. కల్పముల పేరులు వర్ణింప

బడుచున్నవి. ౧. శ్వేతకల్పము ౨. నీలలోహితము ౩. వాసుదేవము ౪. రథంతరము ౫. రౌగవరము ౬. దేవము ౭. బృహత్కల్పము ౮. కందర్పము ౯. సద్యఃకల్పము ౧౦. ఈశానము ౧౧. తమఃకల్పము ౧౨. సారస్వతము ౧౩. ఉదానము ౧౪. గారుడము ౧౫. కౌర్మము (ఇది బ్రహ్మమానమునకుఁ బూర్ణిమ.) ౧౬. నారసింహము ౧౭. సమానము. ౧౮. ఆగ్నేయము ౧౯. సోమము ౨౦. మానవము ౨౧. తత్పురుషము ౨౨. వైకుంఠము ౨౩. లక్ష్మీకల్పము ౨౪. సావిత్రకల్పము ౨౫. అఘోరము ౨౬. వారాహము ౨౭. వైరాజము ౨౮. గౌరీకల్పము ౨౯. మహేశ్వరము (ఇందుఁ త్రిపురసురసంహారము జరిగినది.) ౩౦. పితృకల్పము (ఇది బ్రహ్మకమావాస్య యన్నమాట.) ఇవి సంకీర్ణములు, రాజసములు, తామసములు, సాత్త్వికములు నని విభజింపఁబడినవి. ఇట్టిముప్పదికల్పములు *క్షయకల్పములతో కలిసి బ్రహ్మకొక మాసము పూర్తియగును. ఏ కల్పమునందే మహిమ మొదట వ్యక్తమగునో యా కల్పమున కాపేరు సార్థకమయి యున్నది. సంకీర్ణకల్పమునందు (సత్త్వరజస్తమోగుణసంకీర్ణము అన్నమాట.) సరస్వతి, పితరులు నను వారి మహిమ యెక్కువగా నుండును, తామసములం దగ్ని సూర్యుఁడు శివుఁడు నను వారి ప్రభావ మెక్కువ. రాజసకల్పములందు బ్రహ్మయొక్క ప్రభావ మధికము. ఏయే కల్పమునందు బ్రహ్మ మున్నె పురాణము చెప్పెనో యాయా కల్పాధిదేవతల ప్రభావ మా పురాణము నందు విశేషముగా వర్ణింపబడినది. సాత్త్వికపురాణములందు

* క్షయకల్పము=బ్రహ్మకురాత్రి. ఒకకల్పము బ్రహ్మకొక యహోరాత్రము.

విష్ణుమహిమ యెక్కువగా వర్ణితమైనది. బ్రాహ్మపాద్మ పురాణములను బఠించువారికి ధర్మబుద్ధిని బ్రహ్మప్రసాదించును. సంపదయు ననుగ్రహించును. ఈ పురాణములను బంగారు ప్రతిమతో దానముచేసినవారికి ననంతఫలము గల్గును.

బ్రహ్మయొక్క యొక సంవత్సరము శైవమునకు నొక దినమగును. శైవదివసములు నూరుకలిసి యొక విష్ణుని మేష మగును. విష్ణువు మేళకువగా నున్నప్పుడే జగత్తు నడచును. అతఁడు నిద్రింపగా నిది లయించును. ఇట్లు పలుకుచు మత్స్య స్వామి మునులందరు చూచుచుండగనే యంతర్ధాన మొందెను. సూర్యవంశవర్ధనుఁడగు వైవస్వతమనువు సకలలోక మును సుఖకరముగాఁ బాలించెను. (291) ఈ పురాణము పుణ్యతమము. సర్వశాస్త్రశిరోభూషణము. ధర్మకామాది పురుషార్థసాధనము. ఈ పవిత్రమగు మహాపురాణమునం దొక శ్లోకముగాని, పాదముగాని, యందులో సగముగాని పఠిం చినవాఁడు విన్నవాఁడు శ్రీనారాయణస్థానమునందును, సుఖిం చును. సర్వమంగళములు నందును, శుభమగుంగాక!

శ్రీ: శ్రీ: శ్రీ:

నమ శ్శ్రీవిష్ణురూపాయ, వ్యాసాయ పరమాత్మనే.

వేదధర్మ ప్రతిష్ఠాత్రే సాత్త్వద్భగవతే నమః

మంగళము.

## —◆ మత్స్య అధ్యా 253 శ్లో. 20_48 ఏకాశీతి పదవాస్తు చక్రము 1 ◆—

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| శిఖీ<br>శిరః | పర్జన్య<br>ద. నేత్రం | జయన్త<br>ద. శ్రోత్రం | ఇంద్ర<br>ద. అం | రవిః<br>ద. బా | సత్య<br>బా. మూలం | భృశః<br>బా. మధ్యం | ఆకాశం<br>ద. కపోలం | (అగ్నిః)<br>ప్రకోష్ఠం |
| దితిః<br>వామనేత్రం | ఆపః<br>ముఖం | | | | | | సావిత్రః అం<br>గుళీమూలం | పూషా ద.<br>మణిబంధం |
| అదితిః<br>వా. శ్రో | | అపవత్స<br>వక్షస్థలం | | అర్యమా<br>దక్షిణ స్తనం | | సవితా<br>అంగుళ్యగ్రం | | వితథః<br>ద. పార్శ్వం |
| సర్పః<br>వా. అం. | | | బ్ర | బ్ర | బ్ర | | | గృహక్షతః<br>ద. పార్శ్వం |
| సోమః<br>వా. బా | | పృథివీధరః<br>వామ స్తనం | బ్ర | బ్రహ్మ<br>హృదయం | బ్ర | వివస్వాన్<br>దక్షిణజఠరం | | యమః<br>ద. ఊరూ |
| భల్లాటః<br>బా. మూలం | | | బ్ర | బ్ర | బ్ర | | | గంధర్వః<br>ద. జానూ |
| ముఖ్యం<br>బా. మధ్యం | | రాజయక్ష్మ<br>అంగుళ్యగ్రం | | మిత్రః<br>వామజఠరం | | విబుధాధిపః<br>జయం మేఢ్రం | | భృంగరాజః<br>ద. జఘనం |
| నాగః<br>వామకపోలం | రుద్రః అం<br>గుళీమూలం | | | | | | జయః, ఇంద్రః<br>మేఢ్రం | మృగః<br>ద. స్ఫిక్ |
| రోగః<br>ప్రకోష్ఠం | పాపః వా.<br>మణిబంధం | శోషః<br>వా. పార్శ్వం | అసురః<br>వా. పార్శ్వం | వరుణః<br>ఊరూ | పుష్పదంతః<br>జానూ | సుగ్రీవః<br>జంఘః | దౌవారికః<br>స్ఫిక్ | పితృగణః<br>పాదా |

(మాత్స్య అధ్యా 254 శ్లో॥ ౧౪-౩౬) —♦ అయిదురకముల గృండ్ల పరిమాణములు ♦—

| జాతి | హ | అం | హ | అం | హ | అం | హ | అం | హ | అం | ప్రమాణం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బ్రాహ్మణ | ౩౨ | ౦ | ౨౮ | ౦ | ౨౪ | ౦ | ౨౦ | ౦ | ౨౬ | ౦ | విస్తార |
| | ౪౦ | ౦ | ౩౫ | ౦ | ౩౦ | ౦ | ౨౫ | ౦ | ౨౦ | ౦ | దైర్ఘ్య |
| క్షత్రియ | ౩౫ | ౧౬ | ౩౦ | ౮ | ౨౬ | ౦ | ౨౨ | ౧౬ | ౧౭ | ౮ | విస్తార |
| | ౪౪ | ౨౪ | ౩౦ | ౨౦ | ౩౨ | ౧౨ | ౨౬ | ౨౨ | ౨౦ | ౧౪ | దైర్ఘ్య |
| వైశ్య | ౩౭ | ౮ | ౩౨ | ౧౬ | ౨౮ | ౦ | ౨౩ | ౮ | ౧౮ | ౧౬ | వి |
| | ౪౬ | ౧౬ | ౪౦ | ౨౦ | ౩౩ | ౦ | ౨౯ | ౪ | ౨౩ | ౮ | దై |
| శూద్ర | ౪౦ | ౦ | ౩౫ | ౦ | ౩౦ | ౦ | ౨౫ | ౦ | ౨౦ | ౦ | వి |
| | ౫౦ | ౦ | ౪౩ | ౧౮ | ౩౭ | ౧౨ | ౩౧ | ౬ | ౨౫ | ౦ | దై |
| రాజు | ౧౦౮ | ౦ | ౧౦౦ | ౦ | ౯౨ | ౦ | ౮౪ | ౦ | ౭౬ | ౦ | వి |
| | ౧౩౫ | ౦ | ౧౨౫ | ౦ | ౧౧౫ | ౦ | ౧౦౫ | ౦ | ౯౫ | ౦ | దై |
| మంత్రి | ౬౦ | ౦ | ౫౬ | ౦ | ౫౨ | ౦ | ౪౮ | ౦ | ౪౪ | ౦ | వి |
| | ౬౭ | ౧౨ | ౬౩ | ౦ | ౫౮ | ౧౨ | ౫౪ | ౦ | ౪౯ | ౧౨ | దై |
| రాజ మహిషి | ౩౦ | ౦ | ౨౮ | ౦ | ౨౬ | ౦ | ౨౪ | ౦ | ౨౨ | ౦ | వి |
| | ౩౩ | ౧౮ | ౩౧ | ౧౨ | ౨౯ | ౬ | ౨౭ | ౦ | ౨౪ | ౧౮ | దై |
| సేనాపతి | ౬౪ | ౦ | ౫౮ | ౦ | ౫౨ | ౦ | ౪౬ | ౦ | ౪౦ | ౧౮ | వి |
| | ౭౪ | ౧౬ | ౬౭ | ౧౬ | ౬౦ | ౧౬ | ౫౩ | ౧౬ | ౪౦ | ౦ | దై |

| జాతి | హ | అం | హ | అం | హ | అం | హా | అం | హ | అం | ప్రమాణ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యువరాజు | ౮౦ | ౦ | ౭౪ | ౦ | ౬౮ | ౦ | ౬౨ | ౦ | ౫౬ | ౦ | వి |
| | ౧౦౬ | ౧౬ | ౯౮ | ౧౬ | ౯౦ | ౧౬ | ౮౨ | ౧౬ | ౭౪ | ౧౬ | దై |
| యువరాజు | ౪౦ | ౦ | ౩౭ | ౦ | ౩౪ | ౦ | ౩౧ | ౦ | ౨౮ | [illegible] | వి |
| తమ్ములు | ౫౩ | ౮ | ౪౯ | ౮ | ౪౫ | ౮ | ౪౧ | ౮ | ౩౭ | ౮ | దై |
| సామంతు | ౪౮ | ౦ | ౪౪ | ౦ | ౪౦ | ౦ | ౩౬ | ౦ | ౩౭ | ౮ | వి |
| లు | ౬౭ | ౧౨ | ౬౨ | ౦ | ౫౬ | ౧౨ | ౫౧ | ౦ | ౩౨ | ౦ | దై |
| కంచుకి | ౨౮ | ౦ | ౨౬ | ౦ | ౨౪ | ౦ | ౨౨ | ౦ | ౨౦ | ౦ | వి |
| వేశ్యలు | ౨౮ | ౮ | ౨౬ | ౮ | ౨౪ | ౮ | ౨౨ | ౮ | ౨౦ | ౮ | దై |
| దూతి | ౨౦ | ౦ | ౧౮ | ౦ | ౧౬ | ౦ | ౧౪ | ౦ | ౧౨ | ౦ | వి |
| | ౩౯ | ౪ | ౩౫ | ౧౬ | ౫౨ | ౪ | ౨౮ | ౧౬ | ౨౫ | ౪ | దై |
| దైవజ్ఞ | ౪౦ | ౦ | ౩౬ | ౦ | ౩౨ | ౦ | ౨౮ | ౦ | ౨౪ | ౦ | వి |
| | ౪౬ | ౧౬ | ౪౨ | ౦ | ౩౦ | ౮ | ౩౨ | ౧౬ | ౨౮ | ౦ | దై |

మానము — విస్తారః — వెడల్పు. దైర్ఘ్యమ్ = పొడవు

1 అంగుళము 8 యవలు అడ్డముగా పెట్టినంత (8 యవోదరములు)

12 అం॥ 1 వితస్తి

24 అం॥ 1 హస్తము

96 అం॥ 1 చాపము (ధనుస్సు)

2 చాపములు 1 నాడి

106 అం॥ 1 దండము

1000 ధను 1 క్రోసు

2 క్రోసులు 1 గవ్యూతి

2 గవ్యూతి 1 యోజనము

# —: మత్స్యపురాణపరిశిష్టము :—

## (274 అ.) —♦ తులాపురుషదానవిధి ♦—

పుణ్యతిథియందు బ్రాహ్మణ వాచన మొనరించి, పదునారు, పది, పండ్రెండుగాని అరత్నుల మేర కొలిచి మండపమొనరించి యందు చతుర్భద్రమను నాసనము వేయవలెను. ఏడు హస్తముల యరుగు వేయవలెను. నడుమ కొలత నైదు హస్తము లుండవలెను, దాని మధ్య తోరణము నిర్మింపవలయును. అది సారవత్తరమయిన దారువుతో నిర్మింపవలెను. నాల్గుదిశలందు నాల్గు కుండములు నిర్మింపవలయును. వానికి మేఖల, యోనియు కల్పింపవలయును. వానిదగ్గర పూర్ణకుంభములు నాలుగు నాసనములు నాల్గు నాల్గు దిశలందు నుంచవలయును. వానికి సమీపమున రెండు రాగిపాత్రలు, యజ్ఞపాత్రలు (స్రుక్స్రువాదులు) దర్భాసనములు నుంచవలయును. ఆసనములు మూర వెడల్పు పొడుగు గలిగి యుండవలయును. నువ్వులు, నేయి, ధూపములు, పుష్పాలు, ప్రసాదసామగ్రియు నచట నుండవలెను. పూర్వోత్తర దిశలం దొక హస్త ప్రమాణమయిన వేదికయందు గ్రహారాధనము చేయవలెను. ఇంద్రుని గూడ యటనే పూజింపవలయును. అచటనే ఫలములు, పూలమాలలు, నూతన వస్త్ర[illegible] బ్రహ్మ విష్ణు శివారాధన చేయవలెను, ఆ యా దిక్పా[illegible]లనుబట్టి ఆ యా దిశలందు పతాకలు గట్టవలయును ద్వా[illegible]లందు తోరణములు కట్టవలయును. క్షీరవృక్షముల శాఖలతో నీతోరణములు కట్టవల

యును. ద్వారములందు గంధమాల్య రత్నవస్త్రాలంకృతము లగు రెండేసి కుంభములు స్థాపింపవలయును. సాల, ఇంగుది, చందన, దేవదారు, శ్రీపర్ణి,బిల్వ, ప్రియ, కాంచనములను దారువులతో రెండు మూరలు లోతును నైదు మూరలెత్తును గల రెండు స్తంభములను పాతి వాని నడుమ నాల్గు మూరలు దూరముంచి పైనఁజెప్పిన దారువులతోఁ జేసిన తుల (కాటా) నిర్మించి బంగారుతో పురుషమూర్తి చేసి నడుమ స్థాపింపవలయును. ఆ కాటా నాల్గుమూరలు పొడవుగలిగి, పదియంగుళములు దళసరిగల్గి సువర్ణ పట్టికాలంకృతమై లోహపాశములచే గట్టబడినదిగా నుండవలయును. స్వర్ణమయమైన రత్న హారము నలంకరింపవలయును. గంధ మాల్యాదులు పూయవలెను. పద్మాకారమైన చక్రము దానిమధ్య లిఖింపవలయును. మీఁద చాందినీ కట్టవలయును, అది పంచవర్ణములలో నుండవలెను. పువ్వులు, పండ్లునుగూడ వ్రేలాడ గట్టవలయును. రూపము, కులము, వంశముకల యుత్తమ విప్రులను ఋత్విజులుగా నాహ్వానింపవలెను, అందరును దాన విధానమునందు బరిజ్ఞానము గలవారుగా సమర్థులుగానుండి ప్రసన్న గంభీరముగ మాటలాడ నేర్పుగలవారై తెల్లనివస్త్రములు, కుండల హేమ సూత్ర కేయూర కంఠాభరణాదులు ధరించి యుండవలెను. తూర్పున ఋగ్వేద విదు లిద్దరు, దక్షిణమున యజుర్వేద విదు లిద్దరు, ఇద్దరు సామవేదులు పడమట, ఇద్ద రథర్వవిదు లుత్తరమున నుండవలయును. విఘ్నేశ్వరపూజ, దిక్పాలపూజ, అష్ట వసుపూజ, ద్వాదశాదిత్యారాధన, మరుత్పూజ, త్రిమూర్తులు

సూర్యుడు, వనస్పతులు అనువారిపూజ, యాయా దేవతా మంత్రములచే నాజ్యేసి హోమములు నాచరింప వలయును. ఆ యా దేవతా సూక్తముల జపముగూడ చేయవలయును. హోమ మయినతరువాత మంగళ వాద్యములు మోగుచుండగా బలిపుష్ప ధూపము నుపయోగించి లోకపాలుర నావాహనింపవలయును.

— దిక్పాలపూజ —

"ఏహ్యేహి సర్వామర సిద్ధసాధ్యై రభిష్టుతో వజ్రధరో౽మరేశః సం వీజ్యమానో౽ప్సరసాంగణేన రక్షాధ్వరంనో భగవన్ నమస్తే॥

"ఓమ్ ఇంద్రాయనమః" అని సర్వదేవాధీశుడగు నింద్రుని

ఏహ్యేహిసర్వామరహవ్యవాహ! మునిప్రవీరై రభితో౽భిజుష్టః! తేజస్వినా లోకగణేన సార్థం మమాధ్వరం రక్ష కవే! నమస్తే॥

'ఓమ్ అగ్నయే నమః' అని అగ్నిని

ఏహ్యేహివైవస్వత! ధర్మరాజ! సర్వామరైరర్చితదివ్యమూర్తే శుభా౽శుభానందశుచామధీశ శివాయ నః పాహిమఖం నమస్తే॥

ఓం యమాయ నమః అని యముని

ఏహ్యేహిరక్షోగణ నాయక స్త్వం స్వర్వైస్తుబేతాలపిశాచసంఘైః మమాధ్వరం పాహిశుభాదినాథ! లోకేశ్వర స్త్వంభగవన్నమస్తే

నిర్ ఋతయే నమః అని నిర్ ఋతుని

ఏహ్యేహి యాదోగణ వారిధీనాం గణేన పర్జన్య మహా ప్సరోభిః
విద్యాధరేంద్రామరగీయమానపాహిత్వమస్మాన్ భగవన్!నమస్తే
ఓం వరుణాయ నమః అని వరుణుని
ఏహ్యేహియజ్ఞే మమరక్షణాయ మృగాధిరూఢః సహాసిద్ధసంఘైః
ప్రాణాధిపః కాలకవేఃసహాయోగృహాణపూజాంభగవన్!నమస్తే
ఓం వాయవే నమః అనివాయువును
ఏహ్యేహియజ్ఞేశ్వర ! యజ్ఞరక్షాంవిధత్స్వ నక్షత్రగణేనసార్థం
సర్వౌషధీభిః పితృభిస్సహైవ గృహాణపూజాం భగవన్!నమస్తే
ఓం సోమాయనమః అని సోముని
ఏహ్యేహివిశ్వేశ్వర! నస్త్రిశూలకపాలఖట్వాంగధరేణసార్థం
లోకేశ !యజ్ఞేశ్వర! యజ్ఞసిద్ధ్యైగృహాణపూజాంభగవన్!నమస్తే
ఓం ఈశానాయనమః అని యీశానుని
ఏహ్యేహిపాతాలధరాధరేంద్ర నాగాంగనాకిన్నరగీయమాన!
యక్షోరగేంద్రామర లోకసార్థ మనన్త ! రక్షాధ్వర మస్మదీయమ్
ఓం అనన్తాయనమః అని యనంతున
ఏహ్యేహివిశ్వాధిపతే! మునీంద్ర లోకేన సార్థం పితృదేవతాభిః
సర్వస్యధాతాఽస్యమితప్రభావ! విశాధ్వరం నో భగవన్నమస్తే.
ఓం బ్రహ్మణే నమః అని బ్రహ్మను
త్రైలోక్యే యానిభూతాని స్థావరాణి చరాణిచ
బ్రహ్మవిష్ణుశివైః స్సార్థం రక్షాం కుర్వంతు తాని మే
దేవదానవ గంధర్వా యక్షరాక్షసపన్నగాః

ఋషయో మనవో గావో వేదమాతరఏవ చ
సర్వే మమాధ్వరే రక్షాం ప్రకుర్వంతు ముదాన్వితాః

అని యాయా దిక్పాలదేవతా హ్వానముచేసి ఋత్విక్కులకు స్వర్ణ భూషణము లొసంగవలెను. కుండలములు, మురుగులు సూత్రములు, ఉంగరములు,వస్త్రములు, మంచములు,పరుపులు, నొసంగవలెను. రెట్టింపుగురున కర్పింపవలెను, జాపకులు శాంత్యధ్యాయమును జపింపవలయును, బ్రాహ్మణవాచనము జరుగవలయును. పిమ్మట మంగళ వాద్యములతో వేదపుంగవులు స్నానము చేయింప శుచియై శుభ్రవస్త్రముల ధరించి కుసుమాంజలి గ్రహించి ప్రదక్షిణము చేసి, తుల నభిమంత్రించి

నమస్తే సర్వవేదానాం శక్తి స్త్వం సత్య మాస్థితా
సాక్షిభూతా జగద్ధాత్రీ నిర్మితా విశ్వయోనినా
ఏకత స్సర్వ సత్యాని తథాఽనృతశతానిచ
ధర్మాధర్మ కృతాంమధ్యే స్థాపితాఽసి జగద్ధితే
త్వం తులే! సర్వభూతానాం ప్రమాణ మిహ కీర్తితా
మాం తోలయంతీ సంసారా దుద్ధరస్వ న మోఽస్తు తే
యోఽసౌతత్త్వాఽధిపోదేవః పురుషః పంచవింశకః
సఏకోఽధిష్ఠితో దేవి! త్వయితస్మాన్న మోనమః
నమోనమస్తే గోవింద! తులాపురుష సంజ్ఞక!
త్వం హరేధారయ స్వస్మానస్మాత్సంసారకర్దమాత్

తా॥ ఓతులాదేవీ! నీవు వేదశక్తివి, సాక్షివి, బ్రహ్మ నిన్ను సత్యాసత్యములు ధర్మాధర్మముల మధ్యవర్తినిగా లోకో

పశ్చారమునకు స్థాపించెను. సర్వభూత ప్రమాణమవు, న న్నీసంసారమునుండి లేవనెత్తుము. పంచవింశకుఁడగునాత్మ నీయం దధిష్ఠితుఁడై యున్నాడు. తులాపురుష నాముఁడగు గోవిందునికి నమస్కారము, ఈ భవకర్దమ మందుండి యుద్ధరింపుము.

అని వినుతించి మరల ప్రదక్షిణముచేసి తులలో కూరు చుండవలెను, ఖడ్గముకవచము మొదలయినవి సర్వాభరణములు ధరించి తులారోహణము చేయవలెను. సూర్యునితోఁగూడ బంగారముతోఁచేసిన ధర్మరాజమూర్తి (యమునిరూపును) రెండుచేతుల ధరించి హరిముఖము దర్శించుచు కూర్చుండ వలయును. రెండవప్రక్క బంగారము మొదలయిన ద్రవ్యము నుంచవలయును. పుష్టికాముఁడైనవాఁ డవ్వలిభాగము నేలనంటు దనుక ద్రవ్యముంచవలయును. ఇట్లు క్షణముండి దిగి మరల వెనుకటి స్తోత్రము పఠించి గురులకు ఋత్విక్కులకు భూసువర్ణ మణి దుకూలాది దానము లాచరింపవలెను. ఇది స్వర్గాది సుఖ ప్రదము. విన్నవారును విష్ణులోకమందురు.

— హిరణ్యగర్భదానము — (275 అ.)

తులాపురుష దానమునకు వలెనేఋత్విగాది సంభారములు సేకరింపవలయును. ఉపవసించి లోకపాలాద్యావాహన మట్లేచేయ వలెను. స్వర్ణకుంభము విప్రులచేఁదెప్పింపవలయును. బంగారు తామరపూవు చెక్కబడి యాకుంభము డెబ్బదిరెండంగులముల యెత్తుండవలెను, అందు మూడవవంతు వైశాల్యముండవలెను. నెయ్యి పాలు దానిలో నింపవలయును. పదియంచులు గల రత్నములు, తులసి, నూది, బంగారపునాళము, సూర్యసహిత

మైన పీఠకము. నాభికుపవీతము ప్రక్కన బంగారుపండము, కమండలువు పద్మరూపమైన మూత పద్మరాగ సహితమగు ముత్యాలపేరు నలంకరింపవలెను. ఆకుంభమును కుంచెడు నువ్వుల మీద నుంచవలెను. మంగళ ఘోషములు వేదఘోషములతో సర్వౌషధి మిశ్రములైన పవిత్రతీర్థములచే స్నానముచేసి పుష్పాంజలిపట్టి, యిట్లు నుతింపవలెను.

నమో హిరణ్యగర్భాయ హిరణ్యకవచాయచ
సప్తలోకసురాధ్యక్ష! జగద్ధాత్రే నమోనమః
భూలోక ప్రముఖా లోకా స్తవ గర్భే వ్యవస్థితాః
బ్రహ్మాదయ స్తథా దేవా నమ స్తే విశ్వధారిణే
నమ స్తే భువనాధార నమ స్తే భువనాశ్రయ!

## బ్రహ్మాండదానము (276 అ.)

సర్వసంభారములు తులాపురుషదానమందు వలెనే సంపాదింపవలెను, రెండు సువర్ణకలశములచే బ్రహ్మాండకల్పనము చేయవలెను, ఎనిమిది దిగ్గజములు, నాలు వేదాంగములు అష్టదిక్పాలురు, అందరికి నడుమ బ్రహ్మయు, శివుఁడు, విష్ణువు శిఖరములుగను, ఉమా లక్ష్మీ సమేతముగను, వసువులు, ఆదిత్యులు, మరుత్తులు గర్భమందును, నాహ్వానించి రత్నములచే నలంకరింపవలయును, వితస్తి మొదలు అంగుళశతముదాక యీ కుంభములపరిమాణ ముండవలయును. పట్టువస్త్రములు కప్పవలయును. కుంచెడు నూవులుపోసి దానిమీఁద నీకుంభద్వయముప్రతిష్ఠింపవలెను. పదునెనిమిదిరకములయినధాన్యములు

చుట్టును బోయవలెను. తూర్పున అనంతశయనుని, దక్షిణమున ప్రద్యుమ్నుని, దక్షిణదిశను ప్రకృతిని, అవ్వల సంకర్షణుని, పడమట నాల్గువేదములను, అవ్వల ననిరుద్ధుని, అగ్నినుత్తరదిశను, అవ్వలిదిశ వాసుదేవుని బెల్లపు అచ్చులమీఁద స్థాపించి పూజింపవలయును. వారి విగ్రహములు స్వర్ణముతోఁ జేయవలెను. పదిపూర్ణకుంభములు, పదిగోవులు నలంకరించి ఈయవలెను, పాదుకాదిదానములు చేయవలెను. హోమము, అధివాసనము నయినతరువాత స్నానముచేసి విప్రులకుఁ బ్రదక్షిణించి,

శ్లో॥ నమోఽస్తు విశ్వేశ్వరవిశ్వధామ జగత్సవిత్రే భగవన్నమస్తే
సప్తర్షిలోకామరభూతలేశ గర్భేణసార్థం వితరాభిరక్షామ్ ॥
యే దుఃఖితాస్తే సుఖినోభవంతు
ప్రయాంతుపాపాని చరాఽచరాణాం
త్వద్దానశస్త్రాహతపాతకానాం
బ్రహ్మాండదోషాః ప్రలయం వ్రజంతు॥

అని పఠించి యచటమంటపమును బదిభాగములుచేసి రెండుభాగములు గురునకిచ్చి మిగిలినవి ఋత్విక్కులకుసమవిభాగముగ నొసంగవలెను. ఏకాగ్నివిధానముచే గురువొక్కఁడే హోమము చేయవలెను. ఇది విష్ణుప్రీతికరమైనదానము. ఏడు తరము లుద్ధరించును. ఇది పఠించుట వినుటయుగూడ యుత్తమ జ్ఞాన సంపత్తికి సాధనమగును.

## (277 అ) —◆ క ల్ప పా ద ప దా న ము ◆—

అంతయుఁ తులాపురుష దానముల్లే చేయవలెను. బంగారు వృక్షము, పండ్లు, పక్షులు మొదలయిన వానితోఁగూడ కొన్నట్లు చేయించవలెను. యథాశక్తి మూడు పలములు మొదలు వేయి పలములదాక బంగారము వినియోగించి యిది చేయింపవలెను. బెల్లపురాశిమీద నిడి యుంచవలెను. తెల్లని వస్త్రము లలంకరింపనగును. త్రిమూర్తులు, సూర్యునితోఁగూడ మైదుకొమ్మ లుండ వలయును. రతీమన్మథుల విగ్రహములు క్రింద నుండవలయును. పైఁజెప్పిన బంగారములో నాల్గవ వంతుపెట్టి సంతానమను కల్పవృక్షము చేయించి తూర్పునను, మందారమును దక్షిణమునను స్థాపింపవలయును. లక్ష్మీదేవితో గూడ వీనిని నేతిపాత్రియం దావాహనింపవలయును. పడమట దెస పారిజాతము సావిత్రితోఁ జీలకఱ్ఱమీద నిల్పవలయును. సురభియను కామధేనువుతో హరిచందనమును తిలలమీద నుత్తరమున స్థాపింపవలెను, చెఱకుగడలు, పట్టువస్త్రములు మొదలయిన వానిచే నలంకరింప నగును. ఎనిమిది పూర్ణకలశలు పాదుకలు, పీటలు, చెంబులు దీపములు, పాదుకలు, ఛత్రి చామరాదులు, పండ్లు, పూలమాలలు, పదునెనిమిది విధముల ధాన్యములు సిద్ధముచేయవలెను. హోమాదికమయిన తరువాత,

"నమస్తే కల్పవృక్షాయ చింతితార్థ ప్రదాయినే
విశ్వంభరాయ దేవాయ నమస్తే విశ్వమూర్తయే.
యస్మాత్త్వ మేవ విశ్వాత్మా బ్రహ్మస్థాణుర్దివాకరః
మూర్తో ౽మూర్తః పరం బీజ మతః పాహి సనాతన !

త్వమే వామృతసర్వస్వ మనంతః పురుషోఽవ్యయః
సంతానాద్యైరుపేతోఽస్మాన్ పాహి సంసార సాగరాత్ ॥

అనిపఠించి పురోహితునికిఁ గల్పవృక్ష మొసఁగవలెను. నల్గురుఋత్విక్కులకు సంతానాది కల్పవృక్షములను నాల్గింటి నీయనగును. ఏకాగ్ని విధానమున్న బురోహితుఁడు హోమము నాచరించవలెను. ఇదియశ్వమేధ ఫలదము, విష్ణులోకమిచ్చును. విన్నవారు కూడ మన్వంతరకాల మింద్రలోక మందుదురు.

నమో హిరణ్యగర్భాయ గర్భే యస్య పితామహః
యత స్త్వమేవ భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః
తస్మాన్మాముద్ధరాశేష దుఃఖసంసారసాగరాత్.

అని పఠింపవలయును. (భావము సుగమము) ఉత్తరాభిముఖుఁడై ధర్మరాజ చతుర్ముఖమూర్తులను గుప్పిటఁబట్టి మోకాళ్ళ నడుమ తలవంచి అయిదుసార్లుచ్ఛ్వాసములుచేసి, గర్భాధాన, పుంసవన సీమంతోన్నయనాది సంస్కారములను హిరణ్యగర్భున కొనరించి, విప్రులచే గురునిచే లేవదీయఁబడి, జాతకర్మాదిగ పదునాఱు సంస్కారము లొనరించి నూది మొదలయిన వస్తువులు పురోహితుని కీయవలయును. అట్టమీఁద,

నమో హిరణ్యగర్భాయ విశ్వగర్భాయ వై నమః
చరాచరస్యజగతో గృహాభూతాయవై నమః
యథా హంజనితః పూర్వం మర్త్య ధర్మా సురోత్తమ!
త్వద్గర్భసంభవా దేవ దివ్యదేహోభవామ్యహమ్.

ఆన నవ్వాల సర్వాభరణ భూషితులగు నల్గురు బ్రాహ్మణులు నాల్గు తీర్థకలశముల నందుకొని 'దేవస్యత్వా' అనుమంత్రముచే యజమాని నిట్లు బంగారుపీటమీఁద నభిషేకింపవలయును,

"అద్య జాతస్య తేఽంగాని అభిషేక్ష్యామహే వయమ్
దివ్యే నానేన వపుషా చిరం జీవ సుఖీ భవ"

అవ్వాల హిరణ్య గర్భరూపమయిన యా పూర్ణకుంభ మును ద్విజుల కివ్వవలెను. పాదుకలు మొదలయిన యచ్చటి యుపకరణము లన్నియును బురోహితుని కర్పింపవలయును. గ్రామముగాని, దేశముగాని యీ సమయములో యథాశక్తిగ నీయవలెను, ఇదిబ్రహ్మలోక సుఖము నొసంగును. కలికలుషము నిస్తరించును, తరతరములవారు తరింతురు. ఈ దానవిధి పఠించి నను విన్నను సిద్ధసాధ్యాదులచేఁ బూజితుండగును.

—: గోసహస్రదానము :—(278 అ.)

త్రిరాత్రము పాలుమాత్రమే త్రావి (పయోవ్రత మొనర్చి) తులాపురుషదానమున కట్లు దిక్పాలాది పూజయొనర్చి పుణ్యాహవాచనము, హోమము చేయవలయును. చక్కని వృష భమును దానవేదిక దగ్గరనుంచి యలంకరింపవలయును. గోసహా స్రమును సుగంధ వస్త్రమాల్యాదులచే నర్చించి కొమ్ములకు బంగారు తొడుగు, కాలిడెక్కలకు వెండి తొడుగును దొడిగి బంగారు ఘంటికలు మెడలోఁగట్టి స్వర్ణరత్నమయములయిన కొమ్ములకు చామరము లలంకరించి పాదుకాదులతోఁబదిగోవుల నొకగుంపుగాచేర్చి, వానినడుమ స్వర్ణమయమయిన నంది విగ్ర

హాము సర్వాభూషణాలంకృతముసేసి, ద్రోణపరిమాణ మయిన లవణరాశిపై నిలిపి చెఱకులు మాలలు పండ్లు మొదలయిన వానితో నేబది పలములు మొదలు వేయిపలముల బంగారముతో నివియన్నియుఁ జేయించి, పుణ్యాడలాభిషిక్తుఁడై, పుష్పాంజలియై,

నమోఽస్తు విశ్వమూర్తిభ్యో విశ్వమాతృభ్య ఏవచ
లోకాదివాసినీభ్యశ్చ రోహిణీభ్యో నమోనమః
గవా మంగేషు తిష్ఠంతి భువనా న్యేకవింశతిః
బ్రహ్మాదయ స్తథా దేవా రోహిణ్యః పాంతు మాతరః
గావో మే అగ్రతః సంతు గావః పృష్ఠత ఏవచ
గావ శ్శిరసిమేనిత్యం గవాం మధ్యే వసామ్యహమ్
యస్మా త్త్వం వృషరూపేణ ధర్మ ఏవ సనాతనః
అష్టమూర్తే రధిష్ఠాన మతః పాహి సనాతన!

అని పఠించి నందికేశ్వరునితో గోవుల నొసంగవలెను. పదిగానీ, ఇరువదిగాని, నూరుగాని యిట్లు దాన మీయవచ్చును. మిగిలిన సంభారములు పూర్వము తెల్పిన దానములకు వలెనే యీయవలెను. ఒక్కగోవు ననేకులకుఁ బంచి యీయఁగూడదు. ఇది శంకరుని సాయుజ్య మొసంగ గలదు.

కామధేను దానము (279 అ.)

సర్వసంభారములు పూర్వమువలెనే. లోకపాలాద్యారాధనము తొలుత చెప్పినట్లే. వేదికయందు బెల్లము రాశిపై కృష్ణాజినము పఱచి, రత్నాలంకృతమైన ధేను ప్రతిమ నుంచి,

ఎనిమిది కలశములు నిలిపి, రాగితో జేసిన పాలచెంబు నునిచి యలంకరించి, ప్రదక్షిణించి, దర్భపాణియై,

త్వంసర్వ దేవ గణమందిర మంగభూతా
విశ్వేశ్వరి త్రిపథ గో దధి పర్వతానాం
త్వద్దాన శస్త్ర శకలీకృత పాతకౌఘః
ప్రాప్తోఽస్మి నిర్వృతి మతీవ పరాం నమామి
లోకేయథేప్సిత ఫలార్థవిధాయినీం త్వా
మాసాద్య కో హి భువి దుఃఖ ముపైతి మర్త్యః
సంసారదుఃఖశమనాయ యతస్వ కామం
త్వాం కామధేను మితి వేదవిదో వదన్తి.

అని పఠించియు బంగారుధేనువునొసంగి, యంగభూత ముగ ననేకదానసంతతి నొనర్చి శివలోకము నందును.

హిరణ్యాశ్వదానము (280)

బంగారముతో గుఱ్ఱమురూపు చేయించవలెను. కృష్ణాజినముపై దానిని స్థాపింపవలెను. ఓషధీస్నాన మాచరించి, పుష్పాంజలియై,

"నమస్తే సర్వదేవేశ ! వేదాహరణలంపట !
వాజిరూపేణ మామస్మా త్పాహి సంసారసాగరాత్,
త్వమేవ సప్తధా భూత్వా ఛందో రూపేణ భాస్కర !
యస్మాద్భాసయసే లోకా నతఃపాహి సనాతన !

అని పల్కి యశ్వదానము చేయవలెను, ఈదాన మాచ రించిననాడు తైలము (నువ్వులనూనె) భక్షింపరారు. ఇది విష్ణు లోక ప్రదము.

అశ్వరథ దానము (281)

కృష్ణాజినమునఁ దిలలు పోసి, బంగారురథము గుఱ్ఱము లతో స్థాపించవలెను. గుఱ్ఱములెనిమిది గాని నాల్గుగాని యుండ వలెను. ఇంద్ర నీలమణితో రథకుంభము నిర్మింపవలెను. అష్ట దిక్పాలురు పద్మరాగదళములతో నాల్గుకలశలు, పదునెని మిది విధముల ధాన్యములు నం దుంచవలయును. ఇదిస్తుతి.

నమోనమః పాపవినాశనాయ
విశ్వాత్మనే వేదతురంగమాయ
ధామ్నా మధీశాయ దివాకరాయ
పాపౌఘ దావానల దేహి శాంతిమ్॥
వసన్వష్ట కాదిత్య మరుద్గణానాం
త్వమేవ ధాతా పరమం నిధానమ్
యత స్త తో మే హృదయం ప్రయాతు
ధర్మైక తానత్వ మఘౌఘనాశాత్ ॥

(282 అ) —♦ హేమగజరథదానము ♦—

ఉపవాస ముండి పుష్పరథము రూపము చేయించి, నాల్గుచక్రములుంచి, కృష్ణాజినముల, తిలద్రోణముమీదస్థాపించి మధ్యను నారాయణదేవుని నిల్పి, లక్ష్మీపుష్టి దేవతల నతనితో

నిల్పి పూర్వోక్తమంగళ ద్రవ్యములుంచి, నాల్గు కలశ లుంచి, వినాయకుని గూడనిల్పి, నాల్గుసువర్ణ గజప్రతిమల నలంకరించి, ఏనుగులతోఁగూడ పూజింపవలెను.

నమోనమ శ్శంకర పద్మజార్క లోకేశవిద్యాధర వాసుదేవైః
త్వం సేవ్యసే వేదపురాణయజ్ఞైః తేజోమయస్యందనపాహితస్మాత్
యత్తత్పదం పరమగుహ్యతమం మురారే
రానంద హేతుగుణ రూపవిముక్తమంతః
యోగైకమానస దృశోమునయస్సమాధౌ
పశ్యంతి తత్త్వమసినాథ రథాధిరూఢః
యస్మాత్త్వమేవ భవసాగర సంప్లుతానా
మానందభాగమృత మధ్వగ పారిపాత్రమ్
తస్మాదఘౌఘ శమనేన కురు ప్రసాదం
చామీకరేభరథ! మాధవ! సంప్రదానాత్

అని పఠించి యతీంద్రియమైన చంద్రమకుటుని స్థానము నందును.

( 283 అ ) —: పంచలాంగలకదానము :—

ఖర్వాటము, ఖేటకము, గ్రామముగాని ( ఇవన్నియు గ్రామములోని రకముల పేర్లు ) సస్యసమృద్ధమైన దానిని మొదు బంగారు నాగళ్లతో వ్యవసాయ సామగ్రితో, వృషభములు ప దింటితో నలంకరించి, భూమి, ఆదిత్యులు, రుద్రులు అనువారికి పాయస చరువును హోమముచేసి, తులాపురుషదాన

మునుపు వలెనే లోకపాలాదిపూజనేసి, బ్రాహ్మణదంపతులను మంగళవాద్యములతో రావించి, సువర్ణ సూత్రాంగుళీయకాదులచే నలంకరించి గో భూ హిరణ్యాదులతో గూడి ప్రదక్షిణించి.

యస్యాం దేవగణాస్సర్వే స్థావరాణి చరాణి చ।
ధురంధరాంగే తిష్ఠంతి తస్యా ద్భక్తి శ్శివేఽస్తుమే.
యస్మాచ్చ భూమి దానస్య కలాం నార్హంతి షోడశీం
దానాన్యన్యాని మే భక్తి ర్ధర్మ ఏవ దృఢా భవేత్.

అని పఠింపవలెను. ఏడుమూర కొలదండము. ముప్పది దండము లొకనివర్తనము. * నివర్తనములో మూడవ వంతు తక్కువది 'గోచర్మము' అని భూమి కొలతపద్ధతి. ఈ మాసములో నిట్లు భూదానము చేసినవాడు శివలోకమందును. ఇది పఠించినను విన్నను సర్వసంపదలు గల్గును.

—♦ భూ దా న ము ♦— (284 అ)

బంగారముతో భూప్రతిమ చేయించవలెను. మర్యాదా పర్వతములు, నడుమ మేరువును గుర్తింపవలెను. వర్షములు తొమ్మిది గుర్తింపవలెను. నదీనదములు, సప్త సాగరములు, కల్పింపవలెను, వసు రుద్రాదిత్య సహితముగా నైదుపలములు మొదలుగ సహస్రపలముల బంగారముతోఁ బ్రతిమ చేయించవలెను. కృష్ణాజినముమీఁద తిలలు, అష్టాదశధాన్యములు లవణాది షడ్రసములు, ఎనిమిది కలశలు నుంచవలయును. మిగిలిన యలంకారాదికము మునుపటివలెనే కల్పింప వలయును.

*నివర్తనశతంవాపితదర్థంవాపిశక్తితః।నివర్తనమన్న దిభూమికొలతలోవిశేషము